ఆంధ్రప్రదేశ్ శాసనసభ కార్యకలాపాలు

LEGISLATIVE ASSEMBLY DEBATES

అధికార నివేదిక

OFFICIAL REPORT

శనివారము, మార్చి 27, 2010

13 వ శా. స. IV సమావేశము, వాల్యూం -- V నంబరు --4

శక సంవత్సరము – 1932, చైత్రం – 6

SATURDAY, THE 27th MARCH, 2010

13 L.A. IV SESSION, VOL—V No. - 4

6 - Chaitra, 1932 - S.E.

#

శాసనసభ సచివాలయము

పబ్లిక్ గార్డెన్స్

హైదరాబాదు – 500 004.

LEGISLATURE SECRETARIAT
PUBLIC GARDENS
HYDERABAD
500 004.

ఆంధ్రప్రదేశ్ శాసనసభ
ప్రధాన అధికారులు

సభాపతి	ః	శ్రీ ఎన్. కిరణ్ కుమార్ రెడ్డి
ఉప సభాపతి	:	శ్రీ నాదెండ్ల మనోహర్
కార్యదర్శి	ః	శ్రీ ఎస్. రాజ సదారాం
సంయుక్త కార్యదర్శులు	ః	శ్రీ డి.శివరావు శ్రీ ఎం.వి.వి.సత్యానందం
ఉప కార్యదర్శులు	ః	శ్రీ పి. సత్యనారాయణ శ్రీ కె. సుభాష్ చంద్రబోసు శ్రీమతి వి.గిరిజాసుందరి
సహాయ కార్యదర్శులు	ః	శ్రీ ఎస్. జయరాం శ్రీ కె. సత్యనారాయణరావు శ్రీ మహ్మద్ జహీరుద్దీన్ శ్రీమతి ఎ. సత్య సాయిలక్ష్మి శ్రీ జి. వెంకటకృష్ణ శ్రీ పి. బాలకృష్ణమాచార్యులు శ్రీమతి వి. ప్రభ శ్రీమతి వై. వెంకట రమణమ్మ శ్రీమతి బి. నర్సమ్మ శ్రీ పి. రవీందర్ రెడ్డి శ్రీమతి ఎ. బెనడిక్టా స్వామి శ్రీమతి టి. సుశీల శ్రీ ఎమ్.వి.ఎస్. బాపిరాజు
చీఫ్ రిపోర్టర్	ః	శ్రీ ఎల్. తిరుమలరావు

ఆంధ్రప్రదేశ్ శాసనసభ చర్చలు

అధికార నివేదిక

(13వ శాసనసభ : **)**

(4వ సమావేశము : **28** వ రోజు**)**

శనివారము, మార్చి **27, 2010**

సభ ఉ. గం. **9.00** లకు ప్రారంభమైనది

(గౌ. సభాపతి అధ్యక్ష స్థానములో ఉన్నారు)

విషయ సూచిక

1. సభా కార్యక్రమము

   26.3.10న జరిగిన తెలుగుదేశం పార్టీ సభ్యుల సస్పెన్షన్ గురించి

2. సభా కార్యక్రమము

   వాయిదా తీర్మానముల అనుమతి గురించి

3. సభా కార్యక్రమము

   వాయిదా తీర్మానముల అనుమతి గురించి (కొనసాగింపు)

4. నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు – వాగ్రూప సమాధానములు

5. నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు – వాగ్రూప సమాధానములు(కొనసాగింపు)

6. నక్షత్రపు గుర్తులేని ప్రశ్నలు – వ్రాతపూర్వక సమాధానములు(అనుబంధం –1)

7. స్వల్పవ్యవధి ప్రశ్నలు

8. ప్రకటన

   ముస్లిం మైనారిటీలకు 4% రిజర్వేషన్లు వర్తింపచేయుటకై సుప్రీంకోర్టు ఉల్తర్వుల గురించి ముఖ్యమంత్రి ప్రకటన (అనుబంధం –2)

9. ప్రకటన

   సమాచార మాధ్యమంచే సభాకార్యకలాపాల కవరేజిపై గౌ.సభాపతి ఆదేశం

10. సభాసమక్షంలో పెట్టిన పత్రం

11. ప్రభుత్వ ప్రతిపాదనలు

    i) జోనల్/డివిజనల్ రైల్వే వినియోగదారుల సంప్రదింపుల కమిటీలకు సభ్యుల ఎన్నిక గురించి

    ii) రాష్ట్ర కోఆర్డినేషన్ కమిటీ సభ్యులుగా జరుపురు సభాసభ్యులను ఎన్నుకొనుట గురించి

12. ప్రకటన

    జోనల్/డివిజనల్ రైల్వే వినియోగదారుల సంప్రదింపుల కమిటీలకు సభ్యుల ఎన్నికలకు షెడ్యూలు గురించి

13. ప్రభుత్వ బిల్లులు

    i) 2010, పారిశ్రామిక వివాదాల (ఆంధ్రప్రదేశ్ సవరణ) బిల్లు (ప్రవేశపెట్టబడినది)

    ii) 2010, ఆంధ్రప్రదేశ్ మోటారు వాహనాల పన్ను విధింపు (సవరణ) బిల్లు (ప్రవేశపెట్టబడినది)

    iii) 2010, ఆంధ్రప్రదేశ్ ఉద్యాననర్సరీల రిజిస్ట్రేషన్ (క్రమబద్ధీకరణ) బిల్లు (ప్రవేశపెట్టబడినది)

14. 2010–2011 సంవత్సరానికి వార్షిక ఆదాయ వ్యయ పట్టిక (బడ్జెట్) గ్రాంట్లకొరకు అభ్యర్థనలు (అనుబంధం – 3)

15. సభాకార్యక్రమము

    జీరో అవర్ ప్రస్తావనల అనుమతి గురించి

16. లఘుచర్చ

    ఆంధ్రప్రదేశ్‌లో మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధిహామీ చట్టం అమలుపై చర్చ (కొనసాగింపు)

&&&&&&&

(గౌరవ సభాపతి అధ్యక్ష స్థానంలో ఉన్నారు)

....

సభా కార్యక్రమము

26.03.10న జరిగిన తెలుగుదేశం పార్టీ సభ్యుల సస్పెన్షన్ గురించి

శ్రీ మోత్కుపల్లి నర్సింహులు (తుంగతుర్తి) : సార్, మా సభ్యుల్ని మొత్తం సస్పెండ్ చేసిన ఘనత మీకే దక్కింది. తప్పు చేసింది వాళ్లు, సస్పెన్షన్‌కి గురయ్యింది మేము.

MR. SPEAKER: Suspension is done with the approval of the House.

సభా కార్యక్రమము

వాయిదా తీర్మానముల అనుమతి గురించి

(1) The Adjournment Motion given notice of by Sri M. Narasimhulu garu and others regarding the alleged irregularities and corruption in Group-I Appointments of APPSC is disallowed.

(2) The Adjournment Motion given notice of by Smt. B. Sobha Nagi Reddy garu and others regarding the drying up of crops due to cut in free power to ryots is disallowed.

(3) The Adjournment Motion given notice of by Sri G.Mallesh garu and others regarding the alleged irregularities in APPSC and discrimination towards backward classes candidates is disallowed.

(4) The Adjournment Motion given notice of by Sri G. Kishan Reddy garu regarding the hardships being faced by common man due to drought, power cuts and rising prices of essential commodities is disallowed.

(5) The Adjournment Motion given notice of by Sri Julakanti Ranga Reddy garu regarding the need to conduct enquiry into the alleged irregularities and corruption in APPSC is disallowed.

We have got a very busy schedule today. I request all the Members to co-operate so that we can finish our schedule on time.

శ్రీ మోత్కుపల్లి నర్సింహులు: పేద వర్గాల వారికి ఉద్యోగాలు ఇవ్వకుండా చేస్తున్నారు.

డా.ఎన్. జనార్థన్ రెడ్డి (నాగర్‌కర్నూల్): సార్ ఇది అన్యాయం.

MR. SPEAKER: Please co-operate. Let us not waste the time.. మనకి బిజీ షెడ్యూల్ ఉంది. We have got two important subjects. We have got Question-Hour. Please co-operate.

శ్రీ మోత్కుపల్లి నర్సింహులు: సార్ ఒక్క నిమిషం.

MR. SPEAKER: Please co-operate.

శ్రీ జి. కిషన్ రెడ్డి (అంబర్‌పేట): సార్, పవర్‌కట్, డ్రాట్ .....

MR. SPEAKER: We have got two important subjects. ఉపాధి హామీ పథకం ఇష్యూని కంప్లీట్ చేసుకోవాలి. ఫ్రైస్ రైస్ ఉంది.

(INTERRUPTIONS)

I request you to please co-operate. Please resume your seats. Please resume your seats. Please resume your seats. Please resume your seats. Please resume your seats.

శ్రీ ఎల్. రమణ(జగిత్యాల): సార్, చాలా అన్యాయం జరిగింది.

మిస్టర్ స్పీకర్ : మనకు బిజీ షెడ్యూల్ ఉంది. I request all the opposition parties to co-operate. Please co-operate.

శ్రీ జి. జయపాల్ యాదవ్(కల్వకుర్తి): సార్, ఏ.పి.పి.ఎస్.సి ఇష్యూ.

MR. SPEAKER: I request you to co-operate. Please resume your seats. నిన్న కూడా మనం విలువైన సమయాన్ని కోల్పోయాము. Again today we are losing time. I request you to co-operate.

(ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీకి చెందిన శాసనసభ్యులు ''ఏపిపిఎస్‌సి ఛైర్మన్‌ను వెంటనే శిక్షించాలి'' అంటూ నినాదాలు చేశారు)

You come in some other form. Please resume your seats.

శ్రీ పి. రాములు(అచ్చంపేట): సార్, మమ్మల్ని సస్పెండ్ చేయడానికి అయితే ప్రభుత్వం వెంటనే స్పందిస్తుంది. దీని పైన కూడా స్పందించమనండి.

MR. SPEAKER: Please resume your seats. Please resume your seats.

(ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీకి చెందిన శాసనసభ్యులు ''ఏపిపిఎస్‌సి ఛైర్మన్‌ను వెంటనే తొలగించాలి" అంటూ నినాదాలు చేశారు)

MR. SPEAKER: Dharmana Prasada Rao, do you want to make an appeal?

శ్రీ ధర్మాన ప్రసాద రావు (రెవిన్యూ శాఖ మంత్రి) : అధ్యక్షా, మనకి ఇంకా మూడు రోజులు మాత్రమే ఉంది. ఒక వైపు అపోజిషన్ పార్టీలు ఇచ్చిన వాయిదా తీర్మానాలను మీరు ఇప్పటికే తిరస్కరించారు. వేరే రూపంలో రండి, పరిశీలిస్తామని మీరు వారికి విజ్ఞప్తి కూడా చేశారు. సమయం అయిపోతుందని వారు చెబుతున్నారు. అన్ని అంశాలను చర్చకు రావాలి అని కోరుకుంటూనే మళ్లీ తిరస్కరించిన విషయాలపై చర్చకు పట్టుబట్టడం వల్ల ఏ విధమైన ప్రయోజనం ఉంటుంది? ఇష్యూస్ చర్చకు రావడం లేదని చెప్పడం వెనుక సమయాన్ని వారే వృధా చేసుకుంటున్నారని విజ్ఞప్తి చేయడం జరుగుతుంది. క్వశ్చన్ అవర్ కానివ్వండి. ఇతర రూపంలో రమ్మని చెప్పండి. ఏ విషయం పైన చర్చించినా ప్రభుత్వం ఆన్సర్ చేయడానికి సిద్ధంగా ఉందని మనవిచేస్తున్నాను.

ఉ.9.10

శ్రీ మోత్కుపల్లి నర్సింహులుః (మైక్ లేకుండా) అధ్యక్షా, ఒక్క నిమిషం సార్.

(ఏపీపీఎస్సీ ఛైర్మన్‌ను వెంటనే తొలగించాలని తెలుగుదేశం సభ్యులు నినాదాలు చేయసాగారు)

MR. SPEAKER: Please resume your seats. Please resume your seats. Please resume your seats. Please resume your seats.

(Interruptions)

You are wasting valuable time of the House. I request you to co-operate. Q. No. 1836.

(Interruptions)

You are wasting valuable time of the House.

(At this juncture, most of the Hon'ble Members belonging to the TDP rushed to the Podium of the Hon'ble Speaker.)

MR. SPEAKER: I do not allow such things. The House is adjourned for ten minutes.

(The House then adjourned at 9.11 A.M of the Clock of the House.)

ఉ.09.30

(విరామానంతరం సభ తిరిగి ఉ. 9.39 గంటలకు ప్రారంభమైనది)

(గౌరవ సభాపతి అధ్యక్షస్థానంలో ఉన్నారు)

సభా కార్యక్రమము

వాయిదా తీర్మానముల అనుమతి గురించి (కొనసాగింపు)

(తెలుగుదేశం పార్టీకి చెందిన గౌరవ సభ్యులు తమ స్థానాల ముందు నిలబడి ఎపీపీఎస్సీ అక్రమాలపై ఎంక్వైరీ చేయాలని నినాదాలు చేయసాగారు)

MR.SPEAKER: You are wasting valuable time. I request you to cooperate. Please resume your seats.

(తెలుగుదేశం పార్టీ సభ్యులచే అంతరాయం)

ఉ. 9.40

(అప్పటికే తమ స్థానాలను విడిచి ముందుకు వచ్చిన కొందరు తెలుగుదేశం పార్టీ సభ్యులు ' ఏపీపీఎస్సీ ఛైర్మన్ పైన యాక్షన్ తీసుకోవాలి ' అంటూ నినాదాలు చేస్తూ, తేదీ. 27.03.2010 న కొన్ని తెలుగు దిన పత్రికల్లో వచ్చిన వార్తల పేపర్ క్లిప్పింగులను గౌరవ సభాపతి గారికి చూపిస్తూ సభకు అంతరాయం కలిగించసాగారు)

MR. SPEAKER: I request you to cooperate. Please resume your seats.

శ్రీ జి. జయపాల్ యాదవ్ : సార్, చాలా అక్రమంగా వుంది. (మైకు లేకుండా)

MR. SPEAKER: I too read the said news item. It's not correct. Please resume your seats. Valuable time పోగొట్టుకుంటున్నాం. Our Agenda is very tight. చాలా ముఖ్యమైన అంశాలున్నాయి. You are wasting valuable time of the House. Come in some other form, I will allow. You are wasting valuable time.

(సార్, ఇది తీరని అన్యాయం సార్... అంటూ ప్రధాన ప్రతిపక్ష సభ్యులు అనసాగారు)

శ్రీ జి. జయపాల్ యాదవ్ : సార్, బీసీ, ఎస్సీ, ఎస్టీ విద్యార్థుల భవిష్యత్తు సార్ ఇది. (మైకు లేకుండా)

మిస్టర్ స్పీకర్ ః వాల్యుబుల్ టైం పోతోంది. Please resume your seats... మనకు 3 working days వున్నాయి. ఇంపార్టెంట్ ఇష్యూస్ వున్నాయి. ఈ రోజు ఎంప్లాయిమెంట్ గ్యారంటీ స్కీము, ప్రైస్ రైజ్ పూర్తి చేయాలి. If you don't cooperate, I cannot help it.

శ్రీ జి. జయపాల్ యాదవ్ ః సార్, ఉద్యోగాల్లో ఇంత అవినీతి వుంటే ఎట్లా? (మైకు లేకుండా)

MR. SPEAKER: Please resume your seats.. Yes, CM garu.

శ్రీ కె. రోశయ్య (ముఖ్యమంత్రి)ః అధ్యక్షా, పబ్లిక్ సర్వీస్ కమీషన్ యాక్టివిటీస్ మీద కొన్ని పత్రికల్లో తీవ్రమైన ఆరోపణలు వచ్చాయి. ప్రభుత్వం కూడా ఆరోపణలేవో పత్రికల్లో వచ్చాయి, వస్తే వచ్చాయిలే అని అవతల పడెయ్యటం గాని,లేకపోతే పత్రికల్లో వచ్చింది కాబట్టి, వెంటనే తుపాకీ తీసుకుని అవతల వాళ్లని కాల్చేయడం గానీ రెండూ సబబైన పద్ధతులు కావు.

(ఈ సందర్భంలో తె.దే.పా. సభ్యులు శ్రీ ఎం. లింగారెడ్డి గారు ' తుపాకీ ఎవరు తీసుకోమన్నారు, చర్యలు తీసుకోమన్నారు' అని అన్నారు)

MR. SPEAKER: See, although I have rejected the Adjournment Motion, to accommodate your feelings, he is responding. Please sit down Linga Reddy garu.

డా. కె. రోశయ్య ః అధ్యక్షా, మిత్రులకు నేను ఒక్కటే మనవి చేస్తున్నాను. మామూలుగా మీ బాధ్యతలు మీరు నిర్వహించాలి, మా బాధ్యతలు మేము నిర్వహించాలి. మీరు...

(ప్రధాన ప్రతిపక్ష సభ్యుల నుంచి అంతరాయం)

MR. SPEAKER: You go on commenting. It is unfair. ఇప్పుడూ.. మీ ఫీలింగ్స్ అకామడేట్ చేసే దానికి అడ్జార్న్‌మెంట్ మోషన్స్ రిజెక్ట్ అయినా కూడా సీఎం గారు రియాక్ట్ అవుతున్నారు to accommodate your feelings. You should not comment on that.

శ్రీ కె.ఇ. ప్రభాకర్ (పత్తికొండ) ః సార్, ఈ ఒక్క రోజన్నా అలౌ చేయండి.

MR. SPEAKER : Please sit down. you are a senior member of this house, come in some other form. I will allow.

శ్రీ కె.ఇ. ప్రభాకర్ ః సార్, ఇది వెనుకబడ్డ వర్గాల అభివృద్ధి మీద ప్రభావం చూపిస్తుంది. (మైకు లేకుండా)

(ఈ దశలో అధికార పక్ష సభ్యులు కొందరు – వెనుకబడ్డ వర్గాల్లో నువ్వు ఒక్కడివే వున్నావు, ఇంకెవరూ లేరు, కూర్చోవయ్యా! అని అన్నారు)

MR. SPEAKER : Please sit down. Yes,.....

డా. కె. రోశయ్య ః అధ్యక్షా... అధ్యక్షా... గవర్నమెంట్ కూడా దీన్ని తీవ్రంగానే తీసుకుని చూస్తూ వున్నాం. ఏం చర్యలు తీసుకోవాలన్నప్పటికీ కూడా....

(ఏం చూస్తున్నారు? అని తె.దే.పా. సభ్యులు శ్రీ గాలి ముద్దు కృష్ణమ నాయుడు గారు అన్నారు)

ఏం చూస్తున్నామా? మీ ముఖారవిందం చూస్తున్నాం. మీ ముఖారవిందాలను చూసి ఆనందిస్తున్నాం. ఇదేమన్నా శాసనసభ అనుకుంటున్నారా, ఏమనుకుంటున్నారు? పొరపాటున మీకు శాసన సభ్యులుగా ఓట్లు వేస్తే ఇక్కడకొచ్చి ఈ సభా గౌరవాన్నంతా భ్రష్టు పట్టిస్తున్నారు.

(ఈ దశలో తె.దే.పా. సభ్యులు శ్రీ గాలి ముద్దు కృష్ణమ నాయుడు గారు తమ స్థానం వద్ద నిలబడి తీవ్ర అభ్యంతరాలు వ్యక్తం చేస్తూ సభకు అంతరాయం కలిగించసాగారు)

కూర్చో, కూర్చో... నువ్వో పంతులివి. నువ్వు బడిపంతులివి. ఇదేనా నేర్చుకుంది?...

(అంతరాయం)

సార్, వాళ్లకు సభ మీద ఇంట్రస్ట్ లేదు. సభ నడపాలని లేదు. గిల్లికజ్జాలు పెట్టుకోవాలని, సభా సమయాన్ని మొత్తాన్ని కూడా.. వాళ్ల దగ్గర సరుకులేక, మాట్లాడేందుకు అర్హత లేక, ఆరోపణలు రుజువు చేయలేక ఇలా వ్యవహరిస్తున్నారు. చర్యలు తీసుకుని సభను సవ్యంగా నడపవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ గాలి ముద్దు కృష్ణమ నాయుడు(నగరి) ః మాకు పొరపాటున ఓట్లు వేశారా?(అధికారపక్ష సభ్యులనుద్దేశించి)

(అంతరాయం)

MR.SPEAKER: Please resume your seats....

శ్రీ గాలి ముద్దు కృష్ణమ నాయుడు ః మాకు పొరపాటున ఓట్లు వేశారనడం తప్పు. (మైకు లేకుండా)

(ఈ దశలో తె.దే.పా. సభ్యులు శ్రీ గాలి ముద్దు కృష్ణమ నాయుడు మరియు అధికార పక్ష సభ్యులు శ్రీ ఆనం రాంనారాయణ రెడ్డి మరియు దానం నాగేందర్ గార్ల మధ్య పరస్పరం వాగ్వివాదం చోటు చేసుకోవడంతో సభకు అంతరాయం)

శ్రీ గాలి ముద్దు కృష్ణమ నాయుడు ః పొరపాటున మాకు కాదు, దోపిడీ దారులకు ఓట్లు వేశారు. (మైకు లేకుండా)

MR.SPEAKER: Please resume your seat....

శ్రీ ఆనం రాం నారాయణ రెడ్డి(పురపాలకశాఖ మంత్రి) ః కూర్చోవయ్యా...

శ్రీ గాలి ముద్దు కృష్ణమ నాయుడు : నువ్వు ముందు కూర్చోవయ్యా ..

(అంతరాయం)

MR.SPEAKER : Please resume your seats....

శ్రీ గాలి ముద్దు కృష్ణమ నాయుడుః మాకు తెలుసు లేవయ్యా, ఏమనుకుంటున్నావు నువ్వు? పొరపాటున ఓట్లు వేశారా మాకు? (శ్రీ ఆనం రాం నారాయణ రెడ్డి గారిని ఉద్దేశించి)

(అప్పటికే తమ తమ స్థానాల వద్ద నిలబడి అభ్యంతరం వ్యక్తం చేస్తున్న అధికార పక్ష సభ్యులు శ్రీ ఆనం రాంనారాయణ రెడ్డి, దానం నాగేందర్ గార్లు, తె.దే.పా. సభ్యులు శ్రీ గాలి ముద్దు కృష్ణమ నాయుడు గారితో పరస్పరం వాగ్వివాదానికి దిగడంతో సభకు అంతరాయం)

MR.SPEAKER : Please resume your seats.... Please resume your seats ..... Muddu Krishnama Naidu garu... Please resume your seat.

(Interruptions continued)

Please.... Please... This is not required అండీ. Please come in some other form, I will consider it. Please leave it here. Q.No.....

డా. కె. రోశయ్య : అధ్యక్షా, నేను మనవి చేసేది ఒక్కటే. నేను మాట్లాడుతున్నప్పుడు....

శ్రీ కె.ఇ. ప్రభాకర్ : రెచ్చగొట్టే విధంగా మాట్లాడవద్దు...(మైకు లేకుండా)

డా. కె. రోశయ్య : ప్రభాకర్... ప్రభాకర్... మర్యాదగా వుండమని నాకు చెప్పే ముందు మన మిత్రుల ప్రవర్తన కూడా ఒకసారి నువ్వు చూడు. నేను మాట్లాడుతూ వున్నా... ఏంటి చూచేదంటే! ఏంటి చూచేదా? ఏమిటి చూచేదా? అది విజ్ఞతా? చంద్రబాబు నాయుడు గారు మాట్లాడుతున్నప్పుడు నేను ఎంత ఆసక్తిగా వింటున్నాను?

(ఆ... ఆ... అని కొందరు ప్రధాన ప్రతిపక్ష సభ్యులు అనసాగారు)

ఆ... ఆ... ఓ... ఏమిటండీ ఇది? ఆహా... ఓహో... అంటే వద్దంటారా? వారి పట్ల గౌరవభావం వుంచొద్దు అంటారా? మీకు లేకపోతే పోయింది, మాకన్నా వుండనివ్వండీ ! అధ్యక్షా, నేను మనవి చేసేది ఒక్కటే. ప్రభుత్వం వైపు నుంచి దీనిపైన లోతుగా పరిశీలన చేస్తున్నాం. తప్పు జరిగి వుంటే శిక్షించే దానికి కావాల్సినటువంటి చట్టపరమైనటువంటి చర్యలు తీసుకోవడంలో వెనకాముందు ఆలోచన వుండదు. రెండు, ఒక పత్రికలో ఏదో వచ్చింది కాబట్టి....

శ్రీ ఎర్రబెల్లి దయాకర్ రావు(పాలకుర్తి) : అంటే తప్పు జరిగిందని అంటున్నారా, లేదా? (మైకు లేకుండా)

(ఈ సందర్భంలో 'వినే ఓపిక కూడా వుండాలి' అని అధికార పక్ష సభ్యులు శ్రీ దానం నాగేందర్ గారు అన్నారు)

డా. కె. రోశయ్యః అధ్యక్షా, మిత్రులు దయాకర్ గారు తప్పు జరిగింది అనంటే జరిగింది, తప్పు జరగలేదంటే జరగలేదు. ఇక ఆయనే సుప్రీంకోర్టులో ఫుల్ బెంచ్. ఎట్లా? అది కాదండి. సార్, మేము పరిశీలన చేస్తున్నాం. తప్పు జరిగితే వెనకేసురావడమనే ప్రశ్న లేదు. తప్పు జరక్కపోతే, విచారణ చేసి కావాలంటే సభకు కూడా నెక్స్ట్ ఆపర్చ్యూనిటీ వచ్చినప్పుడు చెప్పడానికి కూడా నాకేమీ అభ్యంతరం లేదు.

శ్రీ మోత్కుపల్లి నర్సింహులు ః సార్, ఏపీపీఎస్సీ ఛైర్మన్‌ను తొలగించడానికి ఒక రెసల్యూషన్ పాస్ చేద్దాం. (మైకు లేకుండా)

డా. కె. రోశయ్య ః సార్, నేను ఇందాకటి నుండి కూడా మనవి చేస్తున్నది అదే. కూర్చుని, నర్సింహులు గారూ.. you are a senior member. మీరు మాట్లాడుతుంటే, మేము వింటాం. మీకెందుకు ఆ రన్నింగ్ కామెంట్రీ?

శ్రీ మోత్కుపల్లి నర్సింహులు ః సార్, సలహాలిస్తున్నాం. (మైకు లేకుండా)

డా. కె. రోశయ్య ః మీకో నమస్కారం, మీ సలహాలకో నమస్కారం. సలహాలిచ్చే పాపం ఆయన్ను (ప్రధాన ప్రతిపక్ష నాయకుణ్ణి) అంతవరకు తీసుకొచ్చావు. నీ సలహాలిచ్చే అంతవరకు తీసుకొచ్చావు.

(సభలో నవ్వులు)

మిస్టర్ స్పీకర్ ః ప్లీజ్.... ప్లీజ్.....

డా. కె. రోశయ్యః సార్, నేనేమంటున్నానంటే దీనిపైన సమయాన్ని వృధా చేసుకోవద్దు. మనకున్నటువంటిది.. సార్, ఇవాళ పోతే ఇంకా రెండు రోజులు మాత్రమే కూర్చుంటున్నాం. బిజినెస్ చాలా వుంది. Let us get into the Business. దీన్ని ప్రభుత్వం పరిశీలన చేసి, చట్టపరమైనటువంటి రీతిలో తప్పుంటే తప్పుని ఏ రకంగా డీల్ చేయాలి అనేది కూడా వుంది. విశ్వాసం వుంచండి, ఆ విశ్వాసానికి తగ్గ రీతిలో వ్యవహరిస్తాం.

MR. SPEAKER: Q.No. 1836, Minister for Revenue.

(ఈ సందర్భంలో ప్రధాన ప్రతిపక్ష సభ్యులు కొందరు తమకు అవకాశమివ్వాలని గౌరవ సభాపతిని కోరసాగారు)

I think, we will leave it here. We will leave it here. On Adjournment Motion, to accommodate your feelings, C.M. has come forward. It is not on request. Adjournment Motions have been rejected.

(ఈ దశలో తె.దే.పా. సభ్యులు శ్రీ మోత్కుపల్లి నర్సింహులు, శ్రీ కె. ఇ. ప్రభాకర్, శ్రీ ఎల్. రమణ గార్లు తమ స్థానాల వద్ద నిలబడి తమకు మాట్లాడేందుకు అవకాశమివ్వాలని గౌరవ సభాపతి గారిని కోరసాగారు)

Adjournment motions have been rejected. It is not required. Please sit down..

శ్రీ మోత్కుపల్లి నర్సింహులు : సార్, ఒక్క నిమిషం. ఇది చాలా అవసరం సార్.. (మైకు లేకుండా)

మిస్టర్ స్పీకర్ : అవసరం లేదిప్పుడు. సీఎం గారు చాలా క్లియర్‌గా చెప్పారు. We will examine it and take appropriate action అని చెప్పారు. Please resume your seats. Let's go on into Business.

(ప్రధాన ప్రతి పక్ష సభ్యుల నుంచి తిరిగి అంతరాయం)

You are wasting valuable time... Yes,...

(ఈ దశలో ప్రధాన ప్రతి పక్ష సభ్యుల నుంచి అంతరాయం నడుమ రెవిన్యూ శాఖామంత్రి సమాధానమివ్వడం ప్రారంభించారు)

శ్రీ మోత్కుపల్లి నర్సింహులు : సార్, ఒక్క నిమిషం మైకివ్వండి.

MR. SPEAKER: Please leave it here. We have to leave it here.

(INTERRUPTIONS CONTINUED FROM SRI. MOTHKUPALLI NARSIMHULU)

నక్షత్రపు గుర్తు గల ప్రశ్నలు - వాగ్రూప సమాధానాలు

శ్రీ వెంకటేశ్వర సహకార గృహనిర్మాణ సంస్థకు భూమి కేటాయింపు

ప్రశ్న నెం. 261 (1836)

డా. డి.ఎల్. రవీంద్రారెడ్డి (మైదుకూరు) - గౌరవనీయులైన రెవిన్యూ శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా;

అ) బంజారాహిల్స్‌లో శాసన సభ్యుల కోసం ప్రభుత్వం, శ్రీ వెంకటేశ్వర సహకార గృహనిర్మాణ సంస్థకు మొత్తం 104 ఎకరాల విస్తీర్ణం మేరకు భూమిని కేటాయించిన విషయం వాస్తవమేనా;

ఆ) ఇప్పటి వరకు సదరు భూమిని క్రమబద్ధీకరించ లేదన్న విషయం కూడా వాస్తవమేనా ;

ఇ) వాస్తవ కేటాయింపుదారుల ప్రయోజనం కోసం ఆ మొత్తం విస్తీర్ణం మేరకు గల భూమిని క్రమబద్ధీకరించేందుకు ప్రతిపాదన ఏదైనా ప్రభుత్వం వద్ద వున్నదా; లేదా ఏదేని అదనపు భూమిని కేటాయిస్తారా?

రెవిన్యూ శాఖామంత్రి (శ్రీ ధర్మాన ప్రసాదరావు):

అ) అవునండీ. ప్రభుత్వం, మామూలు కేటాయింపు షరతులకు లోబడి ఎకరాకు రూ. 8,500/-ల చొప్పున మార్కెటు విలువ చెల్లింపుపై, 09.02.1982 తేదీ గల రెవిన్యూ (క్యూ) శాఖ,

జీ.ఓ.ఎం.ఎస్. నెం. 176, 8.11.1991 తేదీ గల రెవిన్యూ (అసైన్ . III) శాఖ, జీ.ఓ.ఎం.ఎస్.నెం.1013 లలో వరుసగా శ్రీ వెంకటేశ్వర సహకార గృహ నిర్మాణ సంస్థ పేరిట 100 ఎకరాలు మరియు 4.00 ఎకరాల విస్తీర్ణం మేరకు గల ప్రభుత్వ భూమిని కేటాయించింది.

ఆ) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

ఇ) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

ఉ. 9.50

(At that juncture Dr. Nagam Janardhan Reddy, Sri M. Narasimhulu were repeatedly making gesticulations towards the Hon'ble Speaker suggesting to give opportunity to the Leader of Opposition Sri N. Chandra Babu Naidu and he was also gesticulating seeking opportunity)

MR.SPEAKER: I request you that no controversy should be there.

(ఈ సందర్భంలో గౌరవ మంత్రివర్యులు శ్రీ దానం నాగేందర్‌గారు, శ్రీ ఆనం రామనారాయణ రెడ్డిగారు, శ్రీ గాదె వెంకటరెడ్డిగారు, శ్రీ వట్టి వసంతకుమార్‌గారు లేచి నిలబడి అభ్యంతరాలు వెలిబుచ్చసాగారు)

MR.SPEAKER: He is not going into the subject. Whatever he has to say, let him say.

(At that juncture Sri Danam Nagender raised objection)

MR. SPEAKER: It is not about Adjournment Motion. They asked Mike for one minute. After listening to him, you react.

SRI N. RAGHUVEERA REDDY (MINISTER FOR AGRICULTURE): It will become a precedent.

MR. SPEAKER: He is not talking about Adjournment Motion.

శ్రీ నారా చంద్రబాబు నాయుడు (కుప్పం) ః ముఖ్యమంత్రిగారు మాట్లాడిన దానిమీద స్పందిస్తున్నాను.

మిస్టర్ స్పీకర్ ః ముఖ్యమంత్రిగారు మీ ఫీలింగ్స్‌ని రిఫ్లెక్ట్ చేసేదానికి రస్పాండయ్యారు. It is a gesture from their side to accommodate your feelings.

శ్రీ నారా చంద్రబాబు నాయుడు ః కాదండీ.. ఆయన gesture, positive gesture ఏదైతే express చేశారో దానికి మేం thanks చెప్పాలి కదా!

మిస్టర్ స్పీకర్ ః అవసరం లేదు. I will tell on your behalf.

(అంతరాయం)

శ్రీ నారా చంద్రబాబు నాయుడు : అందరూ అడుగుతారండీ, ఏం తప్పులేదు అందరూ అడుగుతారు.

(అంతరాయం)

MR.SPEAKER: Yes Chandrababu naidu garu..

శ్రీ నారా చంద్రబాబు నాయుడు : అధ్యక్షా, ఇది చాలా ఇంపార్టెంట్ ఇష్యూ. ఎందుకంటే, ముఖ్యమంత్రిగారు లైట్‌గా ఒక పేపర్లో వచ్చిందని చెప్పారు. పేపర్లో కాదు. ఇది ఆర్‌టీఐ ప్రకారం ఇన్ఫర్మేషన్ తీసుకొని అవన్నీ కూడా సర్క్యులేట్ చేశారు. మొత్తం మార్కులన్నీ కూడా మీరు చూస్తే, రాత పరీక్షలో 687 వస్తే ....(అంతరాయం)

MR.SPEAKER: We are not going into the subject. Chandrababu Naidu garu, we are not going into the subject. I have made it very clear.

శ్రీ నారా చంద్రబాబు నాయుడు : అదే ఇంటర్వ్యూలో 585 వస్తే.....(అంతరాయం)

వాటి డీటెయిల్స్ అన్నీ చాలా స్పష్టంగా ఉన్నాయి.

మిస్టర్ స్పీకర్ : ఆ డీటెల్స్ అన్నీ పంపించండి. I will forward them.

శ్రీ నారా చంద్రబాబు నాయుడు : వెనుకబడిన వర్గాల భవిష్యత్తుకు సంబంధించినది. ఎస్సీ, ఎస్టీ వర్గాల భవిష్యత్తుకు సంబంధించినది. దీని పైన చాలా ఆందోళన ఉంది. నేను ఒకటే మిమ్మల్ని అడుగుతున్నాను. ఏదో మీరు రొటీన్ ప్రాసెస్‌లో దీనిమీద యాక్షన్ తీసుకుంటామనేది కాకుండా, దీని పైన థరో ఎంక్వైరీ ఎవరినిస్తారో, ఒక enquiry వేసి మొత్తం వాస్తవాలను పరిశీలించాలని కోరుతున్నాను. చట్ట ప్రకారం, ఈరోజు మనకు ఒక ఉన్నతమైన పబ్లిక్ సర్వీస్ కమీషన్, చాలా పవిత్రంగా భావించబడుతుంది. రాష్ట్ర ప్రభుత్వం కూడా ఇంటర్‌ఫియర్ కావడానికి వీలు లేకుండా వుంది. ఆరోపణల్లో వాస్తవాలంటే ప్రెసిడెంట్ ఆఫ్ ఇండియాకు మాత్రమే తొలగించే అధికారం ఉంది. నేను మిమ్మల్ని అడిగేది, వెంటనే రిక్రూట్‌మెంట్స్ అన్నీ ఆపండి. ఫర్దర్‌గా రిక్రూట్‌మెంట్స్ చేస్తే ఇంకా డ్యామేజ్ అవుతుంది. అది ఆపి, దీనిపైన ఎంక్వైరీ చేసి తక్షణమే యాక్షన్ తీసుకోండి.

(ఈ సందర్భంలో అధికార పక్ష సభ్యులు అభ్యంతరాలు వ్యక్తం చేయసాగారు)

MR.SPEAKER: Please send it to me. You are again getting into controversy. Once I give mike, you make it controversy. Please send it to me. I will forward it.

శ్రీ నారా చంద్రబాబు నాయుడు : ఒక టైమ్ బౌండ్ ప్రోగ్రాం పెట్టమనండి. ఎందుకంటే అంతటా ఆందోళన ఉంది కాబట్టి, నిర్ధిష్టంగా ఇంత టైములో చేస్తామని టైమ్ బౌండ్ ప్రోగ్రాం పెట్టమనండి. మాకేమీ అభ్యంతరం లేదు. దానిపైన మేము కూడా ఫాలో అవుతాము.

(అంతరాయం)

MR.SPEAKER : It is not correct. Chandrababu Naidu garu, you leave it there. Please send it to me.

శ్రీ నారా చంద్రబాబునాయుడు : నేను చెప్పేది ఒక టైమ్ బౌండ్ ప్రోగ్రాం పెట్టుకోని చేయమని ఒకటి. రెండవది ముఖ్యమంత్రి గారిని కోరేది, మీరు ఇంకా కొంచెం బ్యాలెన్స్‌డుగా ఉండాలి. మీరు బాధ్యత కలిగిన వ్యక్తులు. బాధ్యత కలిగిన వ్యక్తులు బ్యాలెన్స్‌డుగా ఉండక పోతే సమస్యలొస్తాయి. దయచేసి మేము పొరపాటున గెలవలేదు. డైరెక్ట్ ఎలక్షన్లలో అందరం కూడా ప్రజలు ఓట్లు వేస్తే గెలిచాం తప్పా ఇంకొకటి కాదు. ఆ విషయం గుర్తు పెట్టుకోమని ముఖ్యమంత్రి గారిని కోరుతున్నాను.

మిస్టర్ స్పీకర్ : డీ.ఎల్.రవీంద్రా రెడ్డిగారూ..

(ఈ సందర్భంలో తమకు అవకాశమివ్వాల్సిందిగా గౌరవ మంత్రివర్యులు శ్రీ ఎన్. రఘువీరా రెడ్డిగారు గౌరవ సభాపతిగారిని అభ్యర్థించసాగారు)

మిస్టర్ స్పీకర్ : రఘువీరారెడ్డిగారూ..

శ్రీ ఎన్.రఘువీరారెడ్డి : అధ్యక్షా..

(ఈ సందర్భంలో తామిచ్చిన అడ్జర్న్‌మెంట్ మోషన్ పై తమకు అవకాశమివ్వాల్సిందిగా గౌరవ సభ్యులు శ్రీమతి వంగా గీతావిశ్వనాద్ మరియు శ్రీమతి భూమా శోభా నాగి రెడ్డి గార్లు గౌరవ సభాపతిగారిని అభ్యర్థించసాగారు)

శ్రీ ఎన్.రఘువీరారెడ్డి : అధ్యక్షా, ఇప్పుడు ఒక అడ్జర్న్‌మెంట్ మోషన్ ఇచ్చినారు. ఇచ్చిన తరువాత మీరు వాయిదా వేశారు. వాళ్లు వచ్చి సభను అటకాయిస్తే, మీరు డిస్‌అలౌ చేసినారు. అయినా గౌరవ ముఖ్యమంత్రిగారు ఒక అత్యున్నతమైన ఒక సంస్థ గురించి వివాదం చేసే ప్రయత్నం చేసినప్పుడు, ఇది కరెక్ట్ కాదు, మేం మొత్తం దానిని చూస్తాము, మంచుంటే మంచని చెబుతాము, చెడుంటే దానిని చెడుగా కూడా తీసుకోవడానికి తయారుగా ఉన్నామనే మాటను చెప్పడం జరిగింది ఒక్కటి. మళ్లీ ఈరోజు రిజక్ట్ అయిన తరువాత అవకాశమిచ్చేటుపంటి సందర్భాలు లేవు, కరెక్ట్ కూడా కాదు. ఇప్పుడు మళ్లా పీఆర్‌పీ పార్టీకి చెందిన సభ్యులు కూడా లేస్తున్నారు. రేపటి నుంచి ఇదే ఒక ప్రిసిడెంట్ అవుతుంది.

MR.SPEAKER: I will see that it does not become a precedent.

SRI N.RAGHUVEERA REDDY: More than that, ఈరోజు వాళ్లంటున్నారు. ఇదొక రాజ్యాంగ పరమైన పోస్టు అంటే వాళ్లు ఏమి ఇన్‌సిస్ట్ చేస్తున్నారు. ఛైర్మన్‌ను తొలగించండి అని అడుగుతున్నారు. ఛైర్మన్‌గా ఉన్న వ్యక్తిని జెఎన్‌టీయు వీసీగా చేసింది ఎప్పుడూ..

MR.SPEAKER: We will leave it there.

(అంతరాయం)

శ్రీ ఎన్.రఘువీరారెడ్డి : ఆరోజు ఆతను.. ఒక నిమిషం సార్.. I am not going into subject. 2004లో అదే వెంకటరామిరెడ్డిని తెలుగుదేశం పార్టీ నుండి ఎంపీగా అనంతపురం నుంచి పోటీ చేయమని గిరగిరా తిరిగిందెవరు? మీరు కాదా!

(ఈ సందర్భంలో ప్రధాన ప్రతిపక్షానికి చెందిన గౌరవ సభ్యులు అభ్యంతరాలు వెలిబుచ్చసాగారు)

MR.SPEAKER: We will leave it there.

శ్రీ ఎన్.రఘువీరారెడ్డి : కాదా.. కదంటారా మీరు..

MR.SPEAKER: We will leave it there Minister garu..

(ఈ సందర్భంలో కూడా ప్రధాన ప్రతిపక్షానికి చెందిన సభ్యుల నుండి తీవ్ర అభ్యంతరాలు కొనసాగాయి)

శ్రీ ఎన్.రఘువీరారెడ్డి : నేను ఏమంటున్నానంటే, వీళ్లు కేవలం రాజకీయ లబ్ధికోసం ఒక ఉన్నతమైన హోదాలో ఉన్నటువంటి వాళ్లను కించపరచడం భావ్యం కాదు.

MR. SPEAKER: Raghuveera Reddy garu, don't get excited. Please sit down.

(ఈ సందర్భంలో ప్రధాన ప్రతిపక్షానికి చెందిన సభ్యులు తమ సీట్లను విడిచి ముందుకు వచ్చి నిలబడి ' మంత్రిగారికి ధైర్యం ఉంటే చర్చకు తీసుకోమనండి సార్ ' అంటూ తీవ్ర అభ్యంతరాలు వెలిబుచ్చ సాగారు)

MR.SPEAKER: Let us now go into Question Hour.

డా. డి.ఎల్.రవీంద్రా రెడ్డి : అధ్యక్షా, 1978 సార్..

(తీవ్ర అభ్యంతరాలు కొనసాగాయి)

గౌరవనీయ ముఖ్యమంత్రి రోశయ్యగారు ఫౌండర్ ప్రెసిడెంట్‌గా శ్రీ వెంకటేశ్వర హౌసింగ్ సొసైటీ ఫర్ లెజిస్టేటివ్స్ ఫాం అయ్యింది. అప్పుడు మేమంతా క్రొత్తగా శాసనసభ్యులమైనాము.

(తీవ్ర అభ్యంతరాలు కొనసాగాయి)

MR.SPEAKER: We can't discuss on Public Service Commission. Please sit down.

(At that juncture Sri M. Narasimhulu rushed to the Podium raising objections)

I will have to name you. Please go back.

(ఈ సందర్భంలో ప్రధాన ప్రతిపక్షానికి చెందిన గౌరవ సభ్యులు గౌరవ సభాపతిగారి పోడియం వద్దకు రాసాగారు)

You go on disturbing the House.

The House is adjourned for 15 minutes.

(The House then adjourned at 10.00 AM)

ఉ.10.40

(విరామానంతరం సభ తిరిగి ఉ. 10.40 కి సమావేశమైనది. గౌరవ సభాపతి అధ్యక్ష స్థానంలో ఉన్నారు)

నక్షత్రపు గుర్తు గల ప్రశ్నలు - వాగ్రూప సమాధానాలు (కొనసాగింపు)

ప్రశ్న నెం. 261 (1836) (కొనసాగింపు)

MR.SPEAKER: Yes, D.L.Ravindra Reddy Garu.

డా. డి.ఎల్.రవీంద్రారెడ్డిః అధ్యక్షా, 1978 వ సంవత్సరంలో మేమంతా గౌరవ శాసన సభ్యులుగా కొత్తగా ఎన్నికై వచ్చాము. అప్పుడు గౌరవ ముఖ్యమంత్రి రోశయ్యగారు సొసైటీకి ఫౌండర్ ప్రెసిడెంట్‌గా ఉన్నారు. ఆ విధంగా సొసైటీ మొదలైంది. సొసైటీలో శాసన సభ్యులమే కాకుండా చాలా మంది కేంద్ర మంత్రులు, ముఖ్యమంత్రులు కూడా ఉన్నారు. ఈ సందర్భంగా ఒక విషయాన్ని మీ ద్వారా సభకు తెలియజేయదల్చుకున్నాను. అందులో రోశయ్యగారు కూడా మెంబరు. రోశయ్యగారు మాకందరికి ప్లాట్లు ఇప్పించారు. అప్పుడు మేమందరం రోశయ్య గారిని కూడా సొసైటీలో ప్లాటు తీసుకోమని అడిగితే నాకు వద్దయ్యా ఎందుకంటే నాకు ఆల్‌రెడీ ప్లాటు ఉన్నది కనుక బైలాస్ ప్రకారం తీసుకోకూడదని చెప్పారు. వారు అంత నిక్కచ్చిగా ఉండే వ్యక్తి. సొసైటీకి ఈ సందర్భంగా వంద ఎకరాలు ఇచ్చారు. అయితే, 1978 సంవత్సరంలో సొసైటీ మొదలయింది. 1985 ఇన్ ప్రిన్సిపుల్‌గా గవర్నమెంట్ వంద ఎకరాలు ఇస్తామని చెప్పారు. దానికి సొసైటీ లే– అవుట్‌ను తయారు చేసింది. తయారు చేసిన లే- అవుట్‌లో 104 ఎకరాల విస్తీర్ణం కావాలని తేలింది. అయితే తర్వాత కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పుడు 1991 వ సంవత్సరంలో మళ్లీ నాలుగు ఎకరాలు ఇచ్చారు. అయితే, కారణాలేమిటో తెలియవు కాని ఇప్పటివరకు 104 ఎకరాల స్థలం ఇచ్చిన తర్వాత కూడా ఒరిజినల్ అప్రూవ్డ్ లే–అవుట్ ఏదైతే 1985 సంవత్సరంలో మునిసిపల్ కార్పోరేషన్‌కిచ్చారో ఆ అప్రూవ్డ్ లే అవుట్‌లో ఉన్న స్థలాలకు సంబంధించి ఇంకా కొన్ని స్థలాలను రెవెన్యూ డిపార్టుమెంటు వారు ఎంక్రోచర్స్‌గా చూపిస్తున్నారు. నేను మీ ద్వారా మంత్రిగారిని స్పెసిఫిక్‌గా అడిగేదేమిటంటే మీరేమైనా థరోగా మళ్లీ సర్వే చేయించి ఇచ్చిన 104 ఎకరాలు 1985 సంవత్సరంలో ఇచ్చిన లే అవుట్‌కు సరిపోతుందా లేదా? లేదంటే ఇంకా ఏమైనా కావాలా? లేదంటే సొసైటీ వారేమైనా మిస్ యూజ్ చేసి కొన్ని స్థలాలను అమ్ముకుని నిజంగా ఒరిజినల్ అప్రూవ్డ్ లే అవుట్‌లో ఉన్న మెంబర్లను ఎంక్రోచర్స్‌గా చూయిస్తున్నారా అని మీ ద్వారా మంత్రిగారిని అడుగుతున్నాను.

శ్రీ ధర్మాన ప్రసాదరావుః అధ్యక్షా, సొసైటీకి పంద ఎకరాలు ఒకసారి, నాలుగు ఎకరాలు ఒకసారి మొత్తం కలిపి 104 ఎకరాలు సొసైటీకి ఇవ్వడం జరిగింది. సభ్యులు కూడా అదే విషయం చెప్పారు. దీంట్లో కొంతమంది ఎంక్రోచర్స్ ఉన్నట్లుగా రెవెన్యూ డిపార్టుమెంటు గుర్తించింది. దీనికి సంబంధించి ఇటీవల ప్రభుత్వం 166 కింద ఇటువంటి ప్రభుత్వ భూములు, అబ్జెక్షన్ లేనటువంటివి ఆక్రమణలో ఉన్నప్పుడు రెగ్యులరైజ్ చేయడానికి ఒక జి.ఓను విడుదల చేసిన విషయం సభ్యులందరికీ తెలుసు. ఇదే విషయాన్ని గత సమావేశాలలో కూడా చర్చకు వచ్చినప్పుడు చెప్పాను. పర్టిక్యులర్ సొసైటీలో సొసైటీ కేటాయించిన దానికంటే అదనంగా రెవెన్యూ భూములు ఆక్రమణ చేసిన 76 మంది దరఖాస్తులు ఈ జి.ఓ క్రింద ప్రభుత్వానికి రెగ్యులరైజ్ చేయమని అప్లికేషన్ పెట్టుకున్నారు. దీనిని రెవెన్యూ డిపార్టుమెంటు వారు ఎంక్వైరీ చేశారు. దీంట్లో సుమారు ముప్పై రిపోర్టులు ఇప్పటికే తహశీల్దార్ లెవల్ నుంచి ప్రాసెస్ అయి కలెక్టర్‌కు చేరినట్లుగా నాకు సమాచారం ఉన్నది. మిగతా అప్లికేషన్స్‌ను ఒకవైపు దర్యాప్తు చేస్తున్నాము.

సభ్యులు రవీంద్రారెడ్డి గారు అడిగిందేమిటంటే సమగ్రంగా ఇచ్చిన అలాట్‌మెంట్ మీద అదనంగా ఉన్నదీ లేనిదీ తెలియడానికి మళ్లీ దర్యాప్తు చేయించమంటున్నారు. ఇది తప్పనిసరైతే నాకెలాంటి అభ్యంతరం లేదు గాని అనేక సార్లు చూశాము, డెబ్భై ఆరు మంది కూడా అంగీకరిస్తున్నారు. సభ్యులు దర్యాప్తు చేయించాలని పట్టుబడితే నాకేం అభ్యంతరం లేదు. సొసైటీ నుంచి కూడా ఒక రిక్వెస్టు తీసుకొని ఎగ్జిస్టింగ్ సొసైటీలు ఏమున్నాయో చూసుకొని అన్నింటితో కలిపి దర్యాప్తు చేయించడానికి ప్రభుత్వానికి ఎలాంటి అభ్యంతరం లేదు. ఇది చాలా సంవత్సరాల క్రితం ఇచ్చింది, క్లియర్‌గా ఉన్నటువంటిదే. వారు దర్యాప్తు చేయించాలని కోరారు కనుక మళ్లీ ఎస్టాబ్లిష్ చేయడానికి చేయాల్సిన ప్రయత్నమంతా చేసి సీనియర్ అధికారులకు అప్పజెప్పడం జరుగుతుంది.

డా. డి.ఎల్. రవీంద్రారెడ్డిః అధ్యక్షా, ధర్యాప్తు నెం.77/22 Vide Lr.No.2498/M/LAYOUT/8/82 Dt. 10.3.1985 సంవత్సరంలో లే అవుట్ అప్రూవ్ అయింది. ఆ లే-అవుట్ ప్రకారమే ఖచ్చితమైన ఒరిజినల్ మెంబర్లకు ఆన్యాయం జరగకుండా చూడాలని మీ ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

శ్రీ ధర్మాన ప్రసాదరావుః రెవెన్యూ డిపార్టుమెంటుకు సంబంధించిన భూముల వివరాలను మేము చూస్తాము. ఇంకా సొసైటీలో ఏమైనా ఇర్రెగ్యులారిటీస్ ఉంటే గనుక అది వారికే రిఫర్ చేస్తాము. అది వారిచేత అవసరమైన చర్యలు తీసుకోమని చెబుతాము.

శ్రీ పయ్యావుల కేశవ్ (ఉరవకొండ): (మైకు లేకుండా)ః అధ్యక్షా, ఒక్క నిమిషం మాట్లాడేందుకు అవకాశమివ్వండి.

MR.SPEAKER: Yes, Keshav Garu.

శ్రీ పయ్యావుల కేశవ్ః సార్, మంత్రిగారు ఫైనల్‌గా ఎంక్వైరీ చేయిస్తున్నారా లేదా అన్నదానికి సరిగా స్పష్టత రాలేదు. రవీంద్రారెడ్డి గారు అడిగిందే నేనూ రిపీట్ చేస్తున్నాను. అది ఏమిటంటే అసలు సభ్యులకు ప్లాటు రాకుండా ఎంక్రోచర్స్‌కు రెగ్యులరైజ్ చేస్తే అది ప్రమాదకరమైనది. దానిని నివారించి అసలు సభ్యులకు ఏ ఉద్దేశ్యంతో కేటాయించారో వాళ్లకు న్యాయం జరిగేటట్లు చేసే విధంగా ప్రభుత్వం చర్యలు చేపట్టాలి. అది రెవెన్యూ శాఖ ద్వారా చేసినా లేక కో-ఆపరేటివ్ సొసైటీ ద్వారా చేసినా అసలు సభ్యులకు దాంట్లో బెనిఫిట్

జరగాలి. ఎంక్రోచర్స్‌కు మేమేదో కొత్త జి.ఓ ఇచ్చాము కనుక దాని ప్రకారం రెగ్యులరైజ్ చేశామని అంటే మళ్లీ అసలు సభ్యులే నష్టపోయే పరిస్థితి ఉంటుంది కాబట్టి ఆ కాన్సెప్ట్‌ను రెండు ప్రభుత్వ శాఖలకు కలిపి రెండు కొత్త వివాదాలు సృష్టించకుండా తగిన చర్యలు తీసుకోమని మీ ద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ కురసాల కన్నబాబు (కాకినాడ రూరల్)ః అధ్యక్షా, వెంకటేశ్వరా సహకార సంఘం గృహ నిర్మాణానికి సంబంధించిన భూమికి జూబ్లీహిల్స్ కో-ఆపరేటివ్ సొసైటీకి సంబంధించిన భూమి మధ్యలో ఓవర్‌ల్యాప్ జరిగిందనే సమాచారం అందింది. నిజంగా అటువంటిది ఉన్నదా? ఉంటే ఎంత విస్తీర్ణంలో ఓవర్‌ల్యాప్ ఉన్నది? రెండింట్లో కూడా అదే భూమిని ఎన్ని చోట్ల చూపిస్తున్నారనే సమాచారం ఉంటే చెప్పాలని మీ ద్వారా మంత్రిగారిని అడుగుతున్నాను.

శ్రీ ధర్మాన ప్రసాదరావుః అధ్యక్షా, సొసైటీ మరియు దాని పరిధి కూడా కో-ఆపరేటివ్ డిపార్ట్‌మెంటుకు ఉంటుంది కనుక కో-ఆపరేటివ్ శాఖకు రెఫర్ చేయడం జరుగుతుంది. ప్రభుత్వ భూమి ఏదైతే ఆక్రమణలో ఉన్నదో ఆ భూమి వరకు ప్రభుత్వానికి అభ్యంతరం లేనిదైతే 166 కు లోబడి సభ్యుల వరకు ఎన్నుకోబడుతున్నది. నేను floor of the Houseలో చెబుతున్నదేమిటంటే సభ్యులు కానటువంటి వారికి furuther disputes లేకుండా చూస్తున్నాము. పిల్‌ఫరీలో ఉన్నవి మాత్రం సభ్యులకు సంబంధం లేకుండా చేసే కార్యక్రమం అయితే చేయము. పిల్‌ఫరీ దాటితే మాత్రం జి.ఓ అనుమతించదు కనుక ఆ జి.ఓ ప్రకారం చేయడం జరుగుతుంది.

సభ్యులు ఇంకా ఇతర సొసైటీలకు సంబంధించి అడిగారు. నిజంగానే ఇంకా కొన్ని సొసైటీలున్నాయి. ఇవన్నీ కోర్టు పరిధిలో ఉన్నాయి. జి.ఓ. 249 క్రింద యమునా నగర్ సొసైటీకి 12 ఎకరాల ఒక గుంట, గ్రేటర్ బంజారాకు 5 ఎకరాల 36 గుంటలు, అలాగే సోమయ్య అనే దానికి 3.20 గుంటలు, గవర్నమెంట్ ఆఫీసర్స్ క్వార్టర్స్ కోసం 4 ఎకరాలకు ఒక జి.ఓను విడుదల చేయడం జరిగింది. ఈ సొసైటీలలో కూడా ఒకదాని మీద ఒకటి ఓవర్‌ల్యాప్‌లున్నాయని కోర్టుకు వెళ్లాయి. ఈ జి.ఓ ను కూడా ప్రస్తుతానికి నిలుపుదల చేసింది. ఫర్దర్ జడ్జిమెంట్ వచ్చిన తర్వాత దానిపై ప్రభుత్వం తగిన చర్యలు తీసుకుంటుందని తెలియజేస్తున్నాను.

MR.SPEAKER: Question No.262 (2243) Minister for Housing.

ఐ.ఏ.వై. లబ్ధిదారులకు నిధులు

ప్రశ్న నెం . 262(2243)

సర్వశ్రీ రావుల చంద్రశేఖర్ రెడ్డి (వనపర్తి), గాలి ముద్దుకృష్ణమ నాయుడు, సత్యవతి రాథోడ్ (డోర్నకల్), సి.హెచ్.ప్రభాకర్ (దెందులూరు), జి.రామానాయుడు (మాడుగుల) – గౌరవనీయులైన గృహ నిర్మాణ శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా;

అ) కేంద్ర ప్రభుత్వ నిధులను రాష్ట్రంలోని ఇతర కార్యక్రమాలకు ప్రభుత్వం మళ్లించిన విషయం వాస్తవమేనా;

ఆ) అయితే, ఇందిర ఆవాస యోజన క్రింద లబ్ధిదారులకు కేటాయిస్తున్న మొత్తం ఎంత;

ఇ) నిధులను మళ్లించడానికి కారణాలేమిటి?

గృహ నిర్మాణ శాఖ మంత్రి (శ్రీ బొత్స సత్యనారాయణ):

అ) లేదండీ

ఆ) 2009-10 సంవత్సరంలో ఒక్కొక్క గృహం యూనిట్ వ్యయాన్ని రూ. 35,000/-గా నిర్ధారించడమయింది. రాష్ట్ర వాటాతో కలుపుకొని ఇందిర ఆవాస యోజన (ఐ.ఎ.వై) క్రింద 2009-10 సంవత్సరంలో మొత్తం రూ. 1301.94 కోట్లను కేటాయించడమయింది.

ఇ) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

MR.SPEAKER: Yes, Ravula Chandrasekhar Reddy Garu. I think in last session we had very elaborate discussion on this subject.

శ్రీ రావుల చంద్రశేఖర్ రెడ్డిః అధ్యక్షా, మీరన్నది కరెక్ట్. లాస్ట్ సెషన్‌లో ఎలాబరేట్ డిస్‌కషన్ జరిగింది. లాస్ట్ సెషన్‌లో ఒక కామెంట్‌ను కూడా అప్పటి ముఖ్యమంత్రిగారు చెప్పారు. ఇందిరా ఆవాస్ యోజనలో ఇందిర పేరున్నది, ఇందిరమ్మలో కూడా ఇందిర పేరున్నది కాబట్టి కలిపేశామని చెప్పారు. నా ప్రాబ్లమ్ కూడా అదే. ఇప్పటికి కూడా అదే సమస్య కొనసాగుతున్నది. ఇందిరా ఆవాస్ యోజన కింద ఇండ్లు సెపరేట్‌గా కొన్ని క్యాటగిరీలకు మాత్రమే ఇవ్వాలి. కూలిపోయినా, కాలిపోయినా, వరదల్లో గాని ఇండ్లు పోయిన వారికి వికలాంగులకు బిలో పావర్టీలైన్ అనేది చివరి క్యాటగిరీ . అటువంటి వారికి కాకుండా ఇప్పుడు ఇందిరమ్మ పథకంలో కలిపేసి రాష్ట్ర ప్రభుత్వం ఇందిరమ్మ పేరు మీద కట్టే ఇండ్లకు కేంద్ర ప్రభుత్వం ఐ.ఏ.వై కింద ఇచ్చే సబ్సిడీని డైవర్ట్ చేసి టోటల్‌గా సబ్సిడీలో ఉండే ఇండ్లను కూడా ఇందిరమ్మ స్కీమ్‌లో కలిపేయడం వల్ల నిజమైన లబ్ధిదారులకు అన్యాయం జరుగుతున్నది మొదటి నుంచి కూడా పర్సిస్టెంట్‌గా, కన్‌సిస్టెంట్‌గా చెబుతున్నాను.

ఉ. 10.50

ఇటీవల కేంద్ర ప్రభుత్వం నుంచి కూడా, అంటే ప్లానింగ్ కమీషన్ నుంచి ఇద్దరు అధికారులు, నిపుణులు రాష్ట్రానికి వచ్చారు. ఉత్పల్ మరియు అవినాష్ అనే నిపుణులు వచ్చారు. వాళ్లిద్దరు కూడా కామెంట్స్ చెప్పారు. ఏమిటంటే, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఇందిరా ఆవాస్ యోజన క్రింద మంజూరు చేసే ఇళ్లను డైవర్ట్ చేస్తున్నారని, అందులో క్లియర్‌గా తప్పులు దొర్లుతున్నాయని కేంద్రం లోని ప్లానింగ్ కమీషన్ తరుపున వచ్చిన పెద్దలు ఇక్కడ చెప్పినారు. వారు చెప్పినప్పటికి రాష్ట్ర ప్రభుత్వం దిద్దుబాటు చర్యలు ఏమి తీసుకోలేదు. ఇవాల్టికి కూడా లబ్ధిదారులు అయోమయ పరిస్థితిలో వున్నారు. వాళ్లకు ఇళ్లు ఇందిరా ఆవాస్ యోజన క్రింద మంజూరు అయిందా, లేదా ఇందిరమ్మ పథకంలో ఇళ్లు మంజూరు అయిందా అనే అయోమయంలో, తెలియని స్థితిలో లబ్ధిదారులున్నారు. కేంద్ర ప్రభుత్వం 2009-10వ సంవత్సరానికిగాను రూ.1310.00 కోట్లను ఇందిరా ఆవాస్ యోజన క్రింద నిర్మించే ఇళ్ల నిర్మాణానికి నిధులను కేటాయించింది. మొత్తం కేంద్ర ప్రభుత్వం రాష్ట్రానికి కేటాయించిన నిధులతోటే ప్రభుత్వం ఈ ఇందిరమ్మ గృహ నిర్మాణాన్ని నడిపిస్తుంది గానీ, నిజమైన ఐ.ఎ.వై. లబ్ధిదారులకు అన్యాయం జరుగుతోంది. రెక్టిఫై చేయడానికి ప్రభుత్వం ఏమి చర్యలు తీసుకున్నదనేది నా మొదటి ప్రశ్న సార్.

శ్రీ గనిరెడ్డి రామానాయుడు: అధ్యక్షా, చాలా బాధకరమైన విషయం. ఈ మధ్య కాలంలోనే నా నియోజకవర్గంలోనే, అంటే విశాఖపట్టణం జిల్లాలోని మాడుగుల నియోజకవర్గంలోని వివిధ గ్రామాల్లో దాదాపు అరవై ఇళ్ల మేరకు కాలిపోయాయి. వాళ్లు ఇప్పటికి కూడా, ప్రభుత్వం గృహ నిర్మాణం క్రింద రూ.35,000/- లను ఇచ్చినప్పటికి కూడా ఇళ్లు నిర్మించుకోలేనటువంటి పరిస్థితిలో అక్కడ వాళ్లు వున్నారు.

మేము ప్రభుత్వాన్ని ఒకటే ప్రశ్న అడుగుతున్నాం, ఏమిటంటే, కేంద్ర ప్రభుత్వం కాలిపోయిన ఇంటికి ఇందిరా ఆవాస్ యోజన పథకం క్రింది ఇస్తున్నటువంటి నలభై వేల రూపాయల వరకు ఇస్తున్న మొత్తం ఏదైతే వుందో, ఆ పథకంలో లబ్ధిదారుడు ఏ విధంగా కూడా ప్రభుత్వానికి ఆ మొత్తంలో ఏ ఒక్క రూపాయి కూడా అప్పు లేనటువంటి విధంగా నగదు ఇస్తున్నారు. మేము చాలా సార్లు జిల్లా కలెక్టర్ గారిని కలిసి విన్నపించాం. ఏమిటంటే, ప్రభుత్వం తరుపున మంజూరు అయినటువంటి ఇళ్లు కాలిపోయిన వ్యక్తికి, మీరు ఇందిరమ్మ పథకం క్రింద కాకుండా, కేంద్ర ప్రభుత్వ పథకమైన ఇందిరా ఆవాస్ యోజన పథకం క్రింద ఇళ్లును మంజూరు చేసినట్లైతే, ఆ లబ్ధిదారునికి దాని క్రింద వచ్చే డబ్బుతో అప్పు లేకుండా ఇంటిని నిర్మించుకునే పరిస్థితి వుంటుందని కలెక్టరు గారిని కోరాం. దయచేసి వున్నటువంటి పథకాన్ని పేద వర్గాల ప్రజలకు అందించమని కలెక్టరు గారిని కోరినప్పటికి, వారు అసలు ఈ ఇందిరా ఆవాస్ యోజన పథకం అనేదే లేదని, జిల్లా పరిషత్ నందు జరిగిన సమీక్ష సమావేశంలో చెప్పడం జరిగింది. దయచేసి మేము ప్రభుత్వాన్ని ఒకటే కోరుతున్నాం, ఏమిటంటే, నిరుపేద ప్రజలకు మంజూరు చేసిన ప్రభుత్వ ఇళ్లు మంటల్లో కాలిపోతే, కట్టుకోలేని పరిస్థితిలో వారుంటే, ప్రభుత్వం దానిపై ప్రత్యేక దృష్టి సారించాల్సింది పోయి, ఇందిరమ్మ పథకంలో ప్రభుత్వం ఇల్లునిస్తుంది. మీరు కట్టుకోగలిగే శక్తి వుంటే నిర్మించుకొండి. ఇందిరమ్మ పథకంలో ఇళ్లు మంజూరు అయితే, లబ్ధిదారుడు అప్పులపాలవుతున్నాడు తప్పితే, ఆ ఇంటిపై అతనికి ఏ విధమైనటువంటి అజమాయిషీ లేకుండా పోతోంది. దయచేసి కేంద్ర ప్రభుత్వం క్రిందకు వచ్చే ఇందిరా ఆవాస్ యోజన పథకం క్రింద లబ్ధిదారులకు ఇండ్లను మంజూరు చేయవలసిందిగా నేను మీద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

శ్రీ గాలి ముద్దుకృష్ణమ నాయుడు: అధ్యక్షా, ఇందిరా ఆవాస్ యోజన పథకం క్రింద 60% ఇళ్లను షెడ్యూల్డ్ కులాలు మరియు షెడ్యూల్డ్ తెగలకు చెందిన పేద ప్రజానీకానికి మంజూరు చేయాలని కేంద్ర ప్రభుత్వ నిబంధన వున్నది. కానీ, మంత్రిగారు మాట్లాడుతూ, మేము ఆ విధంగా చేయలేదు, స్యాచ్యురేషన్ పాయింట్ వచ్చింది కాబట్టి మొత్తాన్ని కలిపేశామని ఇంతకు ముందు వారు చెప్పారు. మేము మంత్రిగారిని అడిగేదేమిటంటే, ఇప్పుడు ఇందిరమ్మ ఇండ్లు ఏమైతే ఫేజ్-1, ఫేజ్-2 మరియు ఫేజ్-3 క్రింద ఎన్నింటిని మంజూరు చేశారు, అందులో యస్.సి., యస్.టి., మరియు బి.సి. కులాలకు ఎన్ని ఇండ్లను ప్రభుత్వం మంజూరు చేసిందనేది మొదటిది.

రెండవ విషయమేమిటంటే, నిర్మాణం పూర్తి అయిన ఇండ్లు ఎన్ని, వాటిలో యస్.సి., యస్.టి., మరియు బి.సి.కులాలకు చెందిన వాళ్లు ఎన్నింటి నిర్మాణం పూర్తిచేసుకున్నారు?

మూడవ విషయమేమిటంటే, ఇందిరా ఆవాస్ యోజన పథకం క్రింద ఇంటి మంజూరు అధికారాన్ని (sanctioning authority) జిల్లా కలెక్టర్లకు కేంద్ర ప్రభుత్వం ఇచ్చింది. రాష్ట్ర ప్రభుత్వానికి ఆ అధికారం లేదు. కానీ, ఇప్పుడు అలా జరగడం లేదు. ఇందిరా ఆవాస్ యోజన పథకం క్రింద వచ్చే నిధులను ఇందిరమ్మ పథకంలో కలిపి వేసింది ఈ ప్రభుత్వం. అది డివియేషన్.

ఇక నాలుగవ విషయమేమిటంటే, మునిసిపాలిటీలు, నగర మునిసిపల్ కార్పొరేషన్లు రాష్ట్రంలో వున్నాయి. అక్కడ నిర్మిస్తున్న ప్రభుత్వ గృహాల్లో పది శాతం మేరకు కూడా పనులు పూర్తికాలేదు. ఇంతవరకు ఎన్ని గృహాల నిర్మాణం మునిసిపాలిటీల క్రింద పూర్తయినాయో, ఎన్ని గృహాలు కార్పొరేషన్ పరిధిలో పూర్తయినాయో,పూర్తయినవాటిలో ఎన్నింటిని లబ్ధిదారులకు ప్రభుత్వం మంజూరు చేసిందో, అదేవిధంగా మంజూరు చేసిన వాటిల్లో ఎన్నింటిని యస్.సి., యస్.టి., మరియు బి.సి. కులాలకు ఇచ్చారో, అదేవిధంగా ఇండ్ల నిర్మాణం పూర్తి అయిన వాటిలో ఎన్ని యస్.సి., యస్.టి., మరియు బి.సి. కులాలకు ఇచ్చిన ఇండ్లు పూర్తయినాయో, వివరంగా తెలియజేయవలసిందిగా నేను మీద్వారా మంత్రి గారిని కోరుతున్నాను.

శ్రీ సి.శిల్పా మోహన్‌రెడ్డి (గృహనిర్మాణ శాఖ మంత్రి): అధ్యక్షా, పెద్దలు, గౌరవ శాసనసభ్యులు, శ్రీ రాపుల చంద్రశేఖర్‌రెడ్డి గారు మాట్లాడుతూ, మంజూరు పద్ధతి ఐ.ఎ.వై.లో డిఫరెంట్‌గా వుంది, ఇందిరమ్మలో ఈ యొక్క ఐ.ఏ.వై. పథకాన్ని ప్రభుత్వం కలిపిందనే విధంగా మాట్లాడారు. ఈ సభ ద్వారా ఒకటి గౌరవ సభ్యులందరు కూడా అర్థం చేసుకోవాల్సింది, మీద్వారా ఈ సభకు తెలియజేస్తున్నదేమిటంటే, అంతకు ముందేమో ఇందిరమ్మ ఇంటికి, ఈ ఐ.ఏ.వై. పథకం క్రింద మంజూరైన ఇంటికి చాలా ఎక్కువగా వ్యత్యాసం వుండేది. ఇప్పడు ప్రభుత్వం ఇందిరమ్మ పథకం క్రింద మంజూరైన ఇంటికేమో రూ.34,250/-లను, అదేవిదంగా ఐ.ఏ.వై. క్రింద మంజూరైన ఇంటికి రూ.35,000/- లను లబ్ధిదారులకు ఇస్తోంది. ఆ డిఫరెన్స్‌లో చాలా వరకు సబ్సిడి వచ్చిందా, లేదా, అనేది తెలియడం లేదని, ఆ విధంగా మంజూరు జరగడం లేదనే విధంగా గౌరవ సభ్యులు ప్రస్తావిస్తున్నారు.

(తెలుగుదేశం పార్టీ సభ్యుల నుంచి అంతరాయం)

MR.SPEAKER: Let the Minister complete.

శ్రీ సి. శిల్పా మోహన్‌రెడ్డి: అధ్యక్షా, ఈ రూ.34,250/- ల మొత్తాన్ని ఇందిరమ్మ పథకం క్రింద మంజూరైన ఇంటికి ఇవ్వడమే గాకుండా, గౌరవ సభ్యులందరు అడుగుతున్నట్టుగా మంజూరు పద్ధతిని కూడా సభలో వున్నటువంటి సభ్యులందరికి మీద్వారా తెలియపర్చాల్సినటువంటి బాధ్యత ప్రభుత్వం తరుపున నాపైన వుంది.

ఐ.ఎ.వై.పథకం క్రింద మంజూరు చేసే పద్ధతికి సంబంధించి, యస్.సి., యస్.టి., కులాలకు, అదేవిధంగా యస్.సి., యస్.టి. యేతర బి.పి.ఎల్. గ్రామీణ కుటుంబాలకు, ఎక్స్ సర్వీస్ మెన్ మరియు శారీరక, మానసిక వికలాంగులకు, ప్రకృతి వైపరీత్యాలు, అగ్నిప్రమాదాల్లో సర్వస్వం కొల్పోయిన వాళ్లకు ఇండ్లను మంజూరు చేయాలనే నిబంధనలున్నాయి. అందులో యస్.సి., యస్.టి., కులాలకు 60% మేరకు ఇండ్లను మంజూరు చేయాల్సి వుంది. 2009వ సంవత్సరంలో ప్రభుత్వం ఒక జి.వో.ను విడుదల చేయడం వల్ల, ఆ జి.వో. ప్రకారం మైనారిటీలకు 15% ఇండ్లను మంజూరు చేయాలని వుంది. మిగిలిన ఇతర కులాలకు చెందిన వారికి అంటే బి.సి., ఓ.సి.లు ఎవరైనా కావచ్చు, వారికి మిగిలిన 25% మేరకు ఇండ్లను మంజూరు చేయాలని ప్రభుత్వ నిబంధనలున్నాయి.

ఇందులో సంవత్సరం వారీగా ఎన్ని ఇండ్లను ఆ పథకాల క్రింద ప్రభుత్వం మంజూరు చేసిందనే విషయానికొస్తే, ఎప్పుడెప్పుడు ఎంత శాతం మేరకు లబ్ధిదారులకు ఇండ్లు మంజూరు అయినాయనే విషయాన్ని కూడా సభకు తెలియజేయాల్సిన బాధ్యత నాపైన వున్నది. గౌరవ సభ్యులు మాట్లాడుతూ, యస్.సి.,యస్.టి.,కులాలకు ఎంత శాతం మేరకు ప్రభుత్వం గృహలను మంజూరు చేసిందని, వాటి వివరాలను తెలుపమని కోరడం కూడా జరిగింది.

ఈ సంవత్సరం మొత్తం, 2004వ సంవత్సరానికి ముందు 10,54,746 ఇండ్లను ప్రభుత్వం మంజూరు చేయడం జరిగింది. ఇందులో ఖర్చు చేసిన మొత్తం రూ.1541.00 కోట్లు. అందులో 1985వ సంవత్సరం నుంచి 2004వ సంవత్సరం వరకు కూడా యస్.సి., యస్.టి.లకు 6,12,191 గృహలకు రూ.894.00 కోట్లు ఖర్చు చేయడం జరిగింది. అందులో 2004వ సంవత్సరం నుంచి 30వ తేదీ జనవరి 2010 నాటికి కూడా 11,22,833 గృహలను యస్.సి., మరియు యస్.టి. కులాలకు మంజూరు చేయడం జరిగింది. మంజూరు చేసినటువంటి వాటిలో 10,25,402 గృహలకుగాను రూ.3220.00 కోట్లను ఖర్చు చేయడం జరిగింది. అయితే, 2004వ సంవత్సరం నుంచి 30, జనవరి 2010 నాటికి యస్.సి.,మరియు యస్.టి., కులాలకు మంజూరు చేసింది 6,11,551 గృహలకు గాను ఖర్చు చేసిన మొత్తం రూ. 1988.00 కోట్లు.

ఇందులో ఒక విషయాన్ని గౌరవ సభ్యులందరికి కూడా మీద్వారా తెలియజేసేదేమిటంటే, ఐ.ఎ.వై. పథకంలో కూడా రాష్ట్ర వాటా 25% మేరకు వుందనేది కూడా గమనించాలి. ఇది మొత్తం కేంద్ర వాటానే కాదు. 75% మేరకు మాత్రమే ఐ.ఎ.వై.లో కేంద్ర ప్రభుత్వ వాటా వుంటుంది. 25% సబ్సిడి రాష్ట్ర వాటా వుంటుంది. ఈరోజు యస్.సి., యస్.టి.లకు ఇండ్ల నిర్మాణం నిమిత్తం రూ.34,250/- లను ఇవ్వడమే గాకుండా, గతంలో దివంగత ముఖ్యమంత్రిగారైన డా.వై.ఎస్.రాజశేఖరరెడ్డి గారు అదనంగా రూరల్ ఏరియాస్‌కు మరో ఇరవై వేల రూపాయల చొప్పున ప్రతి ఇంటికి ఫేజ్-1 కు ఇవ్వాలనే నిర్ణయం ప్రకారం, గౌరవ ముఖ్యమంత్రిగారైన డా.కె.రోశయ్య గారి నాయకత్వంలో జనవరి 16వ తేదీ నుంచి ఈ రూ.34,250/- లే గాకుండా అదనంగా మరో ఇరవై వేల రూపాయలను ప్రభుత్వం ఇస్తోంది. ఈ విషయాన్ని గౌరవ సభ్యులు గమనించాలని నేను మీద్వారా వారిని కోరుతున్నాను. రూ.54,250/- లు ఎక్కడా? ఈ రూ.35,000/- లెక్కడ. వ్యత్యాసాన్ని గమనించాలని కోరుతున్నాను. మీకు ప్రభుత్వం రూ.35,000/- లే ఇస్తుంది, రూ.54,250/- లు ఇవ్వదంటే, ఏ లబ్ధిదారుడు కూడా ముందుకురాడు.

ఇరవై వేల రూపాయల అప్పు అయిన కూడా ఈరోజున లబ్ధిదారుడు రూ.54,250/- లు కావాలని కోరుతున్నారు. తప్ప, అడగని వాళ్లకు కూడా ప్రభుత్వం ఆ అవకాశాన్ని కల్పిస్తోంది.

(అంతరాయం)

అధ్యక్షా, గౌరవ సభ్యులకు కావాలంటే ఉదాహరణ కూడా నేను చెబుతాను. గౌరవ సభ్యులు, శ్రీ గాలి ముద్దుకృష్ణమనాయుడు గారు మాట్లాడుతూ ఎంత కేటాయించారని అడిగారు. ఉదాహరణకు 2006వ సంవత్సరం నుంచి 2007వ సంవత్సరం వరకు జరిగిన కేటాయింపులు చూస్తే, ప్రభుత్వం టోటల్‌గా 2006వ సంవత్సరంలో మొత్తం 1,38,000 గృహల్లో, యస్.సి., యస్.టి.లకు సంబంధించి 81,000 గృహలను వారికి కేటాయించింది. అంటే 59% మేరకు ఆ, యా వర్గాలకు గృహలను ప్రభుత్వం కేటాయించింది. అదేవిధంగా

2007-08వ సంవత్సరానికి 1,92,000 గృహాలు ఐ.ఏ.వై.పథకం క్రింద మంజూరైతే, యస్.సి., యస్.టి.లకు 1,10,000 గృహాలను అంటే 57% ఆ, యా వర్గాలకు కేటాయించడం జరిగింది. 2008-09వ సంవత్సరానికి 2,60,000 గృహాలు మంజూరైతే, అందులో 1,60,000 గృహాలను యస్.సి., యస్.టి.,లకు అంటే 61% మేరకు ప్రభుత్వం ఆ, యా వర్గాలకు కేటాయించింది. అదేవిధంగా 2009-10వ సంవత్సరానికి 3,71,982 ఇండ్లు మంజూరైతే, యస్.సి., మరియు యస్.టి. వర్గాలకు 2,64,471 గృహాలను 71% చొప్పున కేటాయించడం జరిగింది.

(మైక్ లేకుండా, తెలుగుదేశం పార్టీకి చెందిన గౌరవ సభ్యులు, శ్రీ ఎర్రబెల్లి దయాకర్‌రావు గారు లిస్ట్‌ను వెబ్ సైట్‌లో వుంచమని కోరారు).

శ్రీ సి.శిల్పామోహన్‌రెడ్డి: లిస్ట్‌ను వెబ్ సైట్‌లో వుంచడం జరిగిందని నేను మీద్వారా గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను. కావాలంటే మీరు ఆన్‌లైన్‌లో చూసుకోవచ్చు. ఇందుమూలంగా గౌరవ సభ్యులకు తెలియపరిచేదేమిటంటే, గృహ నిర్మాణ కార్పొరేషన్‌కు చెందిన వెబ్ సైట్‌లో వివరాలను చూసుకోవచ్చని మీద్వారా తెలియజేస్తున్నాను. ప్రతి లబ్ధిదారుని యొక్క లిస్ట్‌ను కూడా తీసుకొండి. ఏమైనా పొరపాట్లు వుంటే ప్రభుత్వం దృష్టికి తీసుకురండని కూడా నేను వారికి తెలియజేస్తున్నాను.

ఉ. 11.00

అధ్యక్షా, 71 శాతం ఇచ్చాం. ప్రతి గౌరవ సభ్యుడికి కూడా నేను తెలియపరిచేది ఏమంటే మీరు ఆన్‌లైన్‌లో ఈ వివరాలను చూసుకోవచ్చు. మా కార్పొరేషన్ వైబ్‌సెట్లో చూడండి. ప్రతి లబ్ధిదారుని యొక్క లిస్టు కూడా తీసుకోండి. పొరపాటు ఉంటే మమ్మల్ని అడగవచ్చునని అడుగుతున్నాము.

శ్రీ రావుల చంద్రశేఖర్ రెడ్డిః అధ్యక్షా, మంత్రి గారు సమాధానం చెబుతూ సభ్యులకు అర్థం కావాలని అన్నారు. నా ప్రశ్న ఆయనకు అర్థం అయినట్లుగా నేను అనుకోవడం లేదు. ఇందిరమ్మలో అప్పు ఉంది, ఐఏవైలో టోటల్ సబ్సిడీ ఉంది. దయచేసి ఆయన అర్థం చేసుకోవాలి. రెండవది అక్టోబర్‌లో ఫ్లడ్ వచ్చింది. ఐఏవై ఇళ్లు కాలిపోయిన, కూలిపోయిన వరదలలో నష్టపోయిన వారికి ఇవ్వాలని స్పెసిఫిక్ గైడ్‌లైన్ ఉంది సార్. మొన్న గౌరవనీయులైన చంద్రబాబు నాయుడు గారు మహబూబ్ నగర్, కర్నూలు రెండు జిల్లాలకు వచ్చారు. వరదలు వచ్చి ఇప్పటికి ఆరు నెలలు అయింది. రాజోలి గ్రామాన్ని వారు చూడడం జరిగింది. మేమందరం ఎంఎల్ఏ లం అక్కడికి వెళ్లాం. ఆ సందర్భంగా అక్కడ ఒక మోడల్ ఇళ్లు కడితే చంద్రబాబు నాయుడు గారు వస్తున్నారని సాయంత్రానికే ఆ ఇళ్లకు రంగులు వేశారు. ఆ ఇళ్లకు వెళ్లడానికి ఎవరికీ ఇష్టం లేదు. మోడల్ ఇంటిని IAY Specification ప్రకారం మీరు చెప్పిన 68 వేల రూపాయలు ఖర్చు పెట్టినట్లైతే ఆ ఇంటిలోకి ఎవరూ వెళ్లే పరిస్థితి లేదు. ఇందిరమ్మ ఇళ్ల గురించి నేను ఎక్కువ లోతుగా చెప్పను. ఇంతకు ముందు ఒకసారి అన్నాను, మీరు ఇచ్చే ఇందిరమ్మ ఇళ్లకు పెరిగిన ధరలతో కప్పు పడదు గాని, చేతిలో అప్పు మాత్రం మిగులుతుంది. ఆ ఇళ్లను మీ కార్యకర్తలు కాగితాల మీద కట్టుకొని తీసుకున్నారు తప్ప, వాస్తవంగా ఈ రోజు ఎవరికీ రాలేదనేది ఈ రోజు ఏ ఊరికైనా పోద్దాం. We are willing to prove.

సెకండ్ పార్ట్ సార్, అక్టోబర్ 19 న రాష్ట్ర ప్రభుత్వం ఒక జీఓ నెంబర్ 26 ఇచ్చింది. పెద్దలు రోశయ్య గారు అలంపూర్‌కు వస్తే అక్కడికి మేమందరం పోయాం. లక్ష ఇళ్లు ఆరు నెలల్లో నిర్మిస్తామని అన్నారు. ఆరు

ఇళ్లు కూడా నిర్మించలేదు. ఇప్పటికీ భూ సేకరణ జరుగుతుంది. ఐఏపై క్రింద మనకు కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన డబ్బులు నిజంగా డైవర్ట్ కాకుండా ఉండి ఉంటే ఈ ఇళ్ల నిర్మాణం ఇప్పటికి అయిపోయి ఉండేది కదా, మీరు ఇచ్చిన జీఓ నెంబర్ 26, తేదీ 19.10.2009 ఇప్పటికి ఇంప్లీమెంట్ కాలేదు. అవునో, కాదో మంత్రి గారు చెప్పాలి. తర్వాత నేను ప్లానింగ్ కమిషన్ సభ్యుల గురించి వాళ్ల కామెంట్స్ గురించి అడిగాను. మంత్రి గారు మాకు అర్థం కాలేదు కాని, ఆయనకు అర్థం అయితే ప్లానింగ్ కమిషన్ రిపోర్ట్ గురించి కూడా ఒక మాట చెప్పమనండీ.

శ్రీమతి బి. శోభా నాగిరెడ్డి(ఆళ్లగడ్డ)ః అధ్యక్షా, ఈ ఐఏపై ఇళ్లు గతంలో ఏదైనా ఫైర్ యాక్సిడెంట్‌లు జరిగినప్పుడు ఏదైనా విపత్తులు వచ్చినప్పుడు తక్షణంగా ఆదుకోవల్సినటువంటి ఐఏపై ఇళ్లను ఈ రోజు ఇందిరమ్మ ఇళ్లుగా కన్‌పర్ట్ చేయడం వల్ల జిల్లాలలో ఫైర్ యాక్సిడెంట్లైతే ఇంతకు ముందు కలెక్టర్లకు శాంక్షన్ అర్డర్లు ఉండేది, తక్షణమే శాంక్షన్స్ జరిగేటివి. దానిని ఇప్పుడు మీరు ఎండి లకు శాంక్షన్ అథారిటీ పెట్టడం వల్ల ఫైర్ యాక్సిడెంట్‌లు జరిగి మూడు, నాలుగు నెలలు అయినప్పటికీ కూడా ఐఏపై ఇళ్లు శాంక్షన్స్ కావడం లేదు. మీరు ఐఏపై గైడ్‌లైన్స్ ప్రకారం వాటిని ఎందుకు శాంక్షన్స్ చేయడం లేదు? వాటిని ఎందుకు డైవర్ట్ చేస్తున్నారని నేను ప్రభుత్వాన్ని అడుగుతున్నాను. అదేకాకుండా గతంలో మీరు రేషన్ కార్డ్ హెడ్ ఆఫ్ ఫ్యామిలీకి ఉంటే, ఫ్యామిలీలోని ముగ్గురు, నల్గురు కొడుకులు ఉన్నా కూడా అందరికీ ఇళ్లు ఇవ్వమని చెప్పి ఇళ్లు శాంక్షన్స్ చేశారు. ఇళ్లు మొదలు పెట్టుకున్నారు, రెండు విడతలుగా బిల్లులు ఇచ్చారు. ఇప్పుడేమో రూల్స్ అన్ని మార్చి వేసి ఒక్క రేషన్ కార్డ్ ఉంటే ఒకటే బిల్లు ఇస్తామని చెప్పటం వల్ల దాదాపుగా కొన్ని వేల ఇళ్లకు సంబంధించిన బిల్లులు పెండింగులో పడిన విషయం వాస్తవమా, కాదా అని నేను మీ ద్వారా మంత్రి గారిని అడుగుతున్నాను. గతంలో మీరు హెడ్ ఆఫ్ ఫ్యామిలీకి రేషన్ కార్డ్ వుంటే బిల్లులు ఇవ్వమని చెప్పారో దాని ప్రకారంగా మొదలు పెట్టిన ప్రతి ఇంటికి కూడా బిల్లులు వచ్చే విధంగా మీరు చర్యలు తీసుకోవాలని మీ ద్వారా మంత్రి గారిని అడుగుతున్నాను. ఈ రోజు ఎస్.సి., లు గాని, ఎస్.టి., లు గాని బిల్లు కంప్లీట్ కాకపోయినా అదనంగా 20 వేల రూపాయలు అప్పుగా ఇచ్చి కంప్లీట్ చేయిస్తున్నారు. దాంట్లో కూడా అందరికీ ఇవ్వడం లేదు. ఎవరైనా కూడా బయట అప్పుగా తీసుకొని వచ్చి ఇళ్లు కంప్లీట్ చేసుకుంటే అతనికి రావడం లేదు. అతని ప్రక్కన ఇళ్లు అసంపూర్తిగా నిర్మించుకునే వాళ్లకి ఇస్తున్నారు. ఏదో బయట ఎక్కువ వడ్డీలకు అప్పులు తీసుకొని వచ్చిన వాళ్లకు బిల్లులు ఇవ్వడం లేదు. ఆ విధంగా కాకుండా ఎస్.సి., ఎస్.టి., ప్రతి ఒక్కరికి కూడా 20 వేల రూపాయలు మంజూరు చేయాలని మీ ద్వారా మంత్రి గారిని కోరుతున్నాను.

శ్రీ జూలకంటి రంగారెడ్డి (మిర్యాలగూడ)ః అధ్యక్షా, ఇప్పుడు ఢిల్లీ ఇందిరమ్మ ఇళ్లు ఏవో, హైదరాబాద్ ఇందిరమ్మ ఇళ్లు ఏవో ఇప్పుడు అర్థం కావడం లేదు. అవీ, ఇవీ రెండు కలిపి వేశారు. అందుకనే కేంద్ర ప్రభుత్వం నుంచి వచ్చినటువంటి ఐఏపై ఇళ్లను separate గా దాన్ని ఉంచండి. తర్వాత కాలిపోయినప్పుడో, వరదలకు ఎఫెక్ట్ అయినప్పుడో ఆ రకంగా ఎమర్జెన్సీకి చేయడానికి కలెక్టర్స్‌కు పవర్ ఉండేది. కాని ఇప్పుడు వాళ్ల చేతులలో కూడా ఏమీ లేకుండా అయింది. దయచేసి ఐఏపై ఇళ్లు మాత్రం సెపరేట్‌గా ఏ ఉద్దేశం కోసం అయితే కేంద్ర ప్రభుత్వం ఆ స్కీమ్స్‌ను తీసుకొని వచ్చిందో, ఆ ఉద్దేశం నెరవేరాలంటే దానిని అదే పద్ధతిలో మెయిన్‌టెన్ చేయండి. రెండవది ఏమిటంటే ఇప్పుడు కనీసం లక్ష రూపాయలు అయినా పెట్టకపోతే ఎస్.సి., ఎస్.టి.,ల ఇళ్లు పూర్తి అయ్యే పరిస్థితిలో లేదు. ఎందుకంటే రూ.35,000 లు లేబర్ ఛార్జీలకే సరిపోని పరిస్థితి ఉంది. ఈ ఐఏపై ఇళ్ల క్రింద వచ్చే ఈ రూ.35,000 లకు ఇంకొక రూ.35,000 లు స్టేట్ గవర్నమెంట్ నుంచి కూడా యాడ్ చేసి ఆ రకంగా మీరు కేటాయించినట్లైతే వాళ్లు ఇళ్లు పూర్తి చేసుకోవడానికి అవకాశం ఉంటుంది. ఎందుకంటే రూ.20,000 లు మీరు అదనంగా ఇస్తున్నారు. కాబట్టి రూ.35,000 లకు ఇంకొక రూ.35,000

లు స్టేట్ గవర్నమెంట్ నుంచి ఇచ్చి ఆ ఇళ్లు పూర్తి చేయడానికి ఏర్పాట్లు చేయండి. నిజమైన పేద వాళ్లు, నిజమైన కూలీలు ఇళ్లు కట్టుకోలేకపోతున్నారు, అప్పుల పాలవుతున్నారు. ఇది వాస్తవం. గౌరవ ముఖ్యమంత్రి గారు దీనిని ప్రత్యేకంగా దృష్టిలో తీసుకొని ఆ రకమైన నిర్ణయం తీసుకోవాలని కోరుతున్నాను.

جناب سید احمد پاشاہ قادری (Sri Ahmed Pasha Quadri, Charminar Constituency): جناب اسپیکر صاحب! ہاؤزنگ کے لئے یہ جو بجٹ الاٹ کیا جارہا ہے، اور ہاؤزنگ کے جتنے بھی allotment ہورہے ہیں، جیسا کہ منسٹر صاحب نے ابھی بتایا، اس میں میرا ایک چھوٹا سا سوال ہے، جیسا کہ سابقہ چیف منسٹر، ڈاکٹر وائی۔ایس۔ راج شیکھر ریڈی صاحب نے بھی اعلان کیا تھا کہ مسلمانوں کو بھی ہاؤزنگ میں برابر کا حصہ دیا جائے گا، ان کو بھی برابر کا allotment ملے گا۔ تو میں یہ جاننا چاہتا ہوں کہ اس اسکیم میں مسلمانوں کو کتنا حصہ دیا گیا ہے، ہاؤزنگ میں ان کو کتنا percentage دیا گیا ہے، اور آئندہ کتنا حصہ دینے کی تجویز ہے، اس کی وضاحت منسٹر صاحب فرمائیں۔

శ్రీ గుండ మల్లేష్ (బెల్లంపల్లి) ఃఅధ్యక్షా, ఐఏపై ఇళ్లలో ఇది వరకు కలెక్టర్ గారు క్రింద నుంచి వచ్చిన రిపోర్ట్ ఆధారంగా పేద వాళ్లకు ఇళ్లు కేటాయించే పరిస్థితి ఉండేది, ప్రత్యేకంగా fire victims, flood victims ఎక్కడైతే ఉంటారో అటువంటి ప్రాధాన్యత కలిగినటువంటి వారికి ఇచ్చే విధానం ఉన్నది. అది లేనందు వల్ల ఇప్పుడు నిజమైన fire victim లకు కూడా నిధులు రానటువంటి పరిస్థితి జిల్లాలలో నెలకొన్నది. అందువల్ల తమరి ద్వారా ప్రభుత్వాన్ని అడిగేది ఏమింటంటే తిరిగి కలెక్టర్లకే ఆ అధికారం ఇస్తారా, లేదా అని ప్రశ్నిస్తున్నాను.

శ్రీమతి సత్యవతి రాథోడ్ఃఅధ్యక్షా, ఐఏపై ఇళ్లు ఉన్నప్పుడు, ఈ రోజు ప్రకృతి వైపరీత్యాలు జరిగినప్పుడు కాలిపోయిన, కూలిపోయిన లేక వరదలు వచ్చి ఇళ్లు కోల్పోయిన వారికి ఇచ్చే వారు. ఈ రోజు నిజంగా కాలిపోయిన ఇండ్లు ఏమన్నా ఉంటే అవి ఎస్.టి., తండాలే. ఎందుకంటే ఎక్కడ ఫైర్ యాక్సిడెంట్ అయినా తండాలలో గుడిసెలు వేసుకున్న పేద వాళ్లు ఇళ్లు కోల్పోతున్నారు. ఈ రోజు ఇందిరమ్మ పథకం వచ్చిన తర్వాత ఐఏపై ని ఇందిరమ్మలో కలిపి వేయడంతో మంత్రి గారు రెండు కూడా సమానమైనవి. కాబట్టి రూ.35,000 లు దానికి రూ.32,000 లు కాబట్టి కలిపి వేశామని అన్నారు. దీనికి పూర్తిగా ఫ్రీ అధ్యక్షా, చాలా మంది గిరిజనులకు ఉచితంగా వచ్చే ఇండ్లను ఇందులో కలుపడంతో వాళ్ల అవకాశాన్ని వాళ్లు కోల్పోయారు. ఎన్నికల తర్వాత కాంగ్రెస్ పార్టీ రెవ్యూలో కూడా డోర్నకల్ నియోజక వర్గం ఈ రాష్ట్రంలో అతి ఎక్కువ అవినీతి జరిగిన నియోజక వర్గంగా మీ పార్టీలో కూడా చెప్పారు. దాదాపు 5 వందల తాండాలు ఉన్న నియోజకవర్గం నాది. ఇప్పటికీ తండా వాసులు మొదటి విడత, రెండవ విడతలో కూడా ఇళ్లు కట్టుకోకుండా అనేకసార్లు రోడ్లు ఎక్కి ధర్నా చేశారు. మొదటి విడతలో కంప్లీట్ చేసుకొని వాళ్లు ఇంకా బిల్లులు రాక ఇబ్బందిపడుతున్నారు. వాళ్లవి అన్ని కూడా ఐఏపై అంటే మంత్రి గారు ఇది కూడా కలిపారు కాబట్టి చెబుతున్నాను. ఈ రోజు స్లాబ్స్ పడ్డాయి కాబట్టి ఆ రూ.20,000 లు ఇచ్చే అవకాశం లేదని అన్నారు. ఆ రోజు వర్క్ ఇన్స్‌పెక్టర్ రెకమెండ్ చేస్తే కోట్ల రూపాయలు ఇచ్చారు. ఈ రోజు ఒక డి.ఈ., రెకమెండ్ చేసిన మీరు ఎం.డి., దగ్గరికి పంపించి నెలల తరబడి వాళ్లకు బిల్లులు రాకుండా ఇబ్బంది పెడుతున్నారు. కాబట్టి ఇప్పటికైనా గిరిజనులకు మొదటి విడత, రెండవ విడతలో ఇళ్లు పూర్తి కాని వారికి ఐఏపై క్రింద టేకప్ చేసి పూర్తి చేయవల్సిందిగా నేను మిమ్మల్ని కోరుతున్నాను.

ఉ. 11.10

శ్రీ ప్రత్తిపాటి పుల్లారావు(చిలకలూరిపేట)ః అధ్యక్షా, ఇటీవల 2009 అక్టోబర్‌లో వరదల వల్ల దెబ్బతిన ప్రాంతాలలో ముఖ్యమంత్రి గారు ఆ రోజు స్పష్టంగా లక్ష గృహాలు నిర్మిస్తామని ప్రకటించడం జరిగింది. దాని కోసం రూ.68,450 లు ఒకొక్క యూనిట్‌తో, లక్ష ఇళ్లు నిర్మాణం చేస్తామని చెప్పారు. కాని, ప్రభుత్వం మాత్రం ఇప్పుడు రూ.50,000 లతోనే నిర్మాణం చేస్తామని చెప్పుతున్నట్లు తెలుస్తున్నది. ఐఏపై క్రింద కూడా రూ. 265 కోట్లు, రాష్ట్ర ప్రభుత్వం రూ.217 కోట్లు, మిగిలినవి రూ.175 కోట్లు రుణంగా ఇస్తారని చెప్పారు. పంచాయితీ రాజ్ నుంచి కూడా మరుగుదొడ్ల కోసం సుమారు రూ.27 కోట్లు కేటాయించారు. ఈ లక్ష ఇళ్లు ఏదైతే ప్రభుత్వం ప్రకటించిందో వాటిలో ఎన్ని దెబ్బతినటువంటి ఇళ్లు ఉన్నాయి? వరద ప్రాంతాలలో అవి ఎప్పటిలోగా నిర్మాణం చేస్తారనేది మీ ద్వారా మంత్రి గారికి తెలియజేస్తున్నాను. రెండవది ఫేస్–I,II,III లలో మిగిలిపోయినటువంటి non started houses ఏమి అయితే ఉన్నాయో అవి అన్ని క్యాన్సిల్ చేస్తున్నామని చెప్పారు. ఎన్నికలు అయిపోయిన రెండు, మూడు నెలల్లో ఏవైతే non started houses ఉన్నాయో అవి అన్ని స్టార్ట్ చేసుకోవచ్చు, నెట్‌లో ఉన్న పేర్లు అన్ని చెప్పారు. ఇప్పుడు ఏమో నెట్‌లో పేర్లు ఉన్న కూడా స్టార్ట్ చేయడానికి అవకాశం లేదని చెప్పుతున్నారు. బెల్ట్ లెవల్ వరకు ఎవరైతే వేశారో వాటికి శాంక్షన్స్ ఇస్తామని చెబుతున్నారు. కాని, అవి అయినా కూడా ఇప్పుడు ఒకొక్క నియోజక వర్గంలో 1,000 నుంచి 15,000 ఇళ్లు non started houses క్యాన్సిల్ చేయడమనేది జరిగింది. ఇది చాలా ముఖ్యమైనది ఎందుకంటే బెల్ట్ లెవల్ వరకు ఇళ్లు వచ్చి ఇంతవరకు కూడా నిర్మాణం ముందుకు పోనటువంటి పరిస్థితిలో ఉన్నాయి. హౌసింగ్ డిపార్టుమెంట్ అధికారులను అడిగితే హైదరాబాద్‌కు శాంక్షన్స్ కోసం పంపించామని అంటున్నారు. ఏదైతే బెల్ట్ లెవల్ వరకు వచ్చాయో నెక్ట్స్‌లో శాంక్షన్స్ ఉన్న పేర్లు నిర్మాణం చేయవచ్చా, లేదా స్పష్టంగా ఆదేశాలు ఇవ్వవల్సిందిగా నేను మీ ద్వారా కోరుతున్నాను.

శ్రీ ద్రోణంరాజు శ్రీనివాసరావు (విశాఖపట్నం సౌత్) : అధ్యక్షా, రాష్ట్రంలో అర్హులైన పేదలందరికీ కూడా ఇందిరమ్మ ఇళ్లు నిర్మించాలని గుడిసేతర రహిత రాష్ట్రంగా తీర్చిదిద్దాలని వరసగా అయిదు సంవత్సరాలలో అప్పటి ముఖ్యమంత్రి డా.వై.ఎస్. రాజశేఖర రెడ్డి గారు దానిని ప్రారంభించడం, ఇప్పటి ముఖ్యమంత్రి గారు కొణిజేటి రోశయ్య గారు దానిని ఎంతో క్రమబద్ధీకరించి ఒక పద్ధతిలో, పారదర్శకంగా ఈ ఇందిరమ్మ గృహాలు, ఈ ఐఏపై ఇంకా ఇతర అర్బన్ ప్రాంతాలలో JNNURM నుంచి గృహ నిర్మాణం ఇవి అన్ని కూడా ఒక పద్ధతిగా చేయాలనే ఉద్దేశంతో దాదాపు ఈ బడ్జెట్‌లో 1800 కోట్ల రూపాయలు నిధులు దీనికి కేటాయించి ఒక పద్ధతిగా దీనిని గుడిస రహిత రాష్ట్రంగా తీర్చిదిద్దాలని తీసుకోవడం ఇది చాలా ఆనందదాయకం. మనం రూ.70,000 లు మనం ఇస్తున్నాం, రూ.50,000 లు ప్రభుత్వం నుంచి ఇస్తున్నాం, రూ.30,000 లు బ్యాంకు నుంచి రుణం కల్పిస్తున్నాం. ఆ రూ.30,000 లు కూడా బ్యాంకు నుంచి కొంత మందికి రావడం లేదు. దాని గురించి గతంలో కూడా ముఖ్యమంత్రి గారి దృష్టికి తీసుకొని వెళ్లాం. గౌరవమంత్రి గారు బ్యాంకర్స్‌ను కూడా మీటింగ్‌కు పిలిచి ఆ జిల్లాలో ఎవరైతే బ్యాంకర్స్ ముందుకు రావడం లేదో వారికి ఆదేశాలు జారీ చేయాలని కోరుతున్నాం.

శ్రీ కోసూరి కాశీ విశ్వనాధ వీర వెంకట సత్యనారాయణ రెడ్డి (రంపచోడవరం)ః అధ్యక్షా, మా రంపచోడవరం నియోజక వర్గంలో ఇందిరమ్మ ఇళ్లు ఎస్.సి.,లకు, ట్రైబల్స్‌కు ఎక్కడా ఇవ్వడం లేదండీ. అవి ఇప్పించల్సిందిగా మీ ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

శ్రీ గొల్ల బాబూరావు (పాయకరావుపేట)ః అధ్యక్షా, ఈ రోజున రాజశేఖర రెడ్డి గారు పేదల పెన్నిది ఈ రోజున ప్రపంచంలో ఎక్కడ లేని విధంగా సుమారు 70 లక్షల ఇళ్లు .....

(తెలుగు దేశం పార్టీ సభ్యుల నుంచి అంతరాయం)

మీకు నవ్వుగా ఉండవచ్చు. పేదవాళ్లు అంటే నవ్వుగా ఉండవచ్చు. నిజంగా ఈ రోజున రాజశేఖర రెడ్డి గారు పేదల పెన్నిది అయితే గౌరవనీయులు కొణిజేటి రోశయ్య గారు పేదల ఆపద్బాందువులు. ఈ రోజు ఎస్.సి., ఎస్.టి., లకు 20 వేల రూపాయల చొప్పున ఇందిరమ్మ పథకం మొదటి ఫేస్‌లో, రెండవ ఫేస్‌లో, మూడవ ఫేస్‌లో కట్టుకోలేక బాధ పడుతుంటే ఈ రోజున నా నియోజక వర్గం గురించి నేను స్పష్టంగా చెబుతున్నాను. ఈ రోజున వందలాది ఇళ్లు వాళ్లు కట్టుకొన్నారు. జీవితంలో ఎప్పుడు కూడా ఒక కళ ఇది. ఆ కళను నెరవేర్చుకున్నే విధంగా వారందరూ కూడా సుఖ జీవనం చేస్తుంటే, ఒక రకంగా పేదలకు సేవలు చేస్తుంటే వారు ఈ రకంగా మాట్లాడడం భావ్యంగా లేదు. నేను ఒక విషయం చెబుతున్నాను, ఎందుకంటే ప్రభుత్వంలో 24 సంవత్సరాలు పని చేశాను. కాని, ఈ రోజున కాంగ్రెస్ ప్రభుత్వం ఇన్ని లక్షల ఇళ్లు కట్టి పేదల హృదయాలలో చిరస్థాయిగా నిలిచిందని సభా ముఖంగా నేను మీ దృష్టికి తీసుకొని వస్తున్నాను.

శ్రీ పోచారం శ్రీనివాసరెడ్డి (బాన్స్‌వాడ): అధ్యక్షా, గౌరవ మంత్రి గారికి గత సంవత్సరం 3,71,982 ఇళ్లు ఐఏపై క్రింద కేటాయించారు. నేను గౌరవ మంత్రి గారిని మీ ద్వారా ప్రశ్నించేది ఏమిటంటే beneficiaries కు మీరు ఇందిరమ్మ ఇళ్లు, ఐఏపై ఇళ్లు రెండు వేరు వేరుగా ఉన్నాయి, కాబట్టి 3,71,982 ఇళ్లు లాస్ట్ ఇయర్ అవుట్‌కమ్ బుక్ ఇది. దీంట్లో జిల్లాల వారిగా IAY Proceedings తో ఇందిరమ్మ ప్రొసీడింగ్స్‌తో కాదు, IAY Proceedings తో ఏ జిల్లాకు ఎన్ని ఇళ్లు మంజూరు చేశారు? IAY ఇళ్లు అనేటటువంటివి ఇవి చాలా పేద వారికి, కాలిపోయిన వారికి, కూలిపోయిన వారికి ఇచ్చేవి. కాబట్టి జిల్లాల వారిగా కేటాయింపులు ఎంత? జిల్లాల వారిగా పూర్తి అయిన ఇళ్లు ఎన్ని? ఇంతకు ముందు గౌరవ సభ్యులు బాబూరావు గారు అడిగారు. ఈ దేశంలో కాని, మన రాష్ట్రంలో కాని ప్రక్కా ఇళ్ల నిర్మాణం మొదలు అయిందే స్వర్గీయ ఎన్ టి రామారావు గారు ముఖ్యమంత్రి అయిన తర్వాతనే.

(తెలుగు దేశం పార్టీ సభ్యుల నుంచి చప్పట్లు)

వారి హయాంలోనే కూడు, గూడు, గుడ్డ అనే నినాదాముతోనే రోటీ, కపడా, మకానో అనే నినాదాముతో అంతకు ముందు ముఖ్యమంత్రులు గాని, ప్రధాన మంత్రులు ఉన్నారు. కాని, పేద వాడికి ఒక ప్రక్క ఇళ్లు రావాలి. తలదాచుకోవడానికి, విశ్రాంతి తీసుకోవడానికి ఒక ప్రక్కా ఇళ్లు రావాలి.

MR. SPEAKER: We will leave it there.

శ్రీ పోచారం శ్రీనివాసరెడ్డిః అధ్యక్షా, మొట్టమొదట ఆలోచించినటువంటి వ్యక్తి ఎన్ టి రామారావు గారు.

MR. SPEAKER: Question Hour we should not go into parties please. The reason for me to allow the Question Hour to drift is …….. non party basis discussion జరుగుతుంది. కాబట్టి I am allowing you.

SRI POCHARAM SRINIVASA REDDY: O.K., Sir.

(అంతరాయం)

సార్, వారు చెప్పారు కదా ఇక్కడ. వారు చెప్పారు కాబట్టి చెప్పాల్సి వస్తుంది.

(అంతరాయం)

ఈ స్కీమ్‌ను మేము తప్పుపట్టడడం లేదు. నిరుపేదలకు ఇళ్లు కట్టించాలి అన్న దాంట్లో మేము వారితో ఏకీభవిస్తున్నాము. కాని, నిరుపేదల పేరుతో బినామీ పేరు పెట్టుకొని ఇళ్లు కట్టకుండా అధ్యక్షా, నా దగ్గర పేర్లు ఉన్నాయి.

మిస్టర్ స్పీకర్ఃపంపించండి. Send it to me.

శ్రీ పోచారం శ్రీనివాసరెడ్డిఃఅధ్యక్షా, పంపించాం. ఇప్పటికీ చర్య లేదు. ఆరు మాసాలు అయింది. ఎంక్వైరీ చేస్తున్నారు. నా నియోజక వర్గంలో కొత్తపలిలో పంద ఇళ్లు కట్టకుండా తీసుకున్నారు.

MR. SPEAKER: You send it.

శ్రీ పోచారం శ్రీనివాసరెడ్డిఃఅధ్యక్షా, దయచేసి వీటి మీద ఎంక్వైరీ చేసి రికవరీ చేయించండి. నిజమైన నిరుపేదలకు న్యాయం చేయండి.

శ్రీ కొత్తకోట దయాకర్ రెడ్డి (మక్తల్): అధ్యక్షా, మీ ద్వారా మంత్రి గారి దృష్టికి రెండు విషయాలు తీసుకొని వస్తున్నాను. గతంలో ఇందిరమ్మ పథకం పేరుతో ఫేస్ 1, ఫేస్ 2 లో చాలా చోట్ల ఇళ్లు ఇచ్చారు. రేషన్ కార్డ్‌తో ఆ ఇళ్లు ఇచ్చారు. ఇప్పుడు కార్డులు తీస్తున్నారు. వాటికి 20 సంచుల సిమెంట్ ఇచ్చి దానిని ఆపివేశారు. ఇప్పుడు వాటి పరిస్థితి ఏమిటి? బిల్లులు ఇవ్వకుండా ఉన్నారు ఒకటి సార్. రెండవది ఈ బినామీ పేర్ల మీద చాలా చోట్ల ఉన్నాయి. సరే, పంపించమని మీరు అంటున్నారు. ఎవరైతే ఆల్‌రడీ ఇళ్లు కట్టుకున్నారో, బేస్‌మెంట్ లెవల్ గాని, లింటల్ లెవల్ గాని, లేచిందో ఇప్పుడు ఆ కార్డులో నెంబర్ తప్పు వచ్చిందని, లేదు ఇప్పుడు కొత్తగా కార్డు తీసివేస్తున్నామని అని ఆపినారు. ఇప్పుడు వాటి పరిస్థితి ఏమిటి? దాని వల్ల గవర్నమెంట్‌కు చెడ్డ పేరు, వాళ్లు ఆ డబ్బు ఎక్కడికి పోయిందో మరి రికవరీ చేసే పరిస్థితి లేదు. చాలాచోట్ల కలెక్టర్లకు అక్కడ ఉన్న అధికారులకు చాలా స్పష్టంగా ఇచ్చాం. ఈ ఇళ్లు కట్టలేదు ఈ కార్డు అప్పుడు లేకుండా ముఖ్యమంత్రి రాజశేఖర రెడ్డి గారి పేరు మీద లెటర్లు వచ్చాయి. కలెక్టర్ గారి పేరు మీద లెటర్లు వచ్చాయి. వారు వ్రాసిన లెటర్లు ఉన్నాయి. ఆ లెటర్లు వచ్చిన వారికి కూడా ఇప్పటికి బిల్లులు ఇవ్వకుండా ఆపి పెట్టారు. ఆ రోజు ఉన్న ఎంఎల్ఏ వ్యవస్థ వల్ల సిమెంట్ ఇచ్చారు, బిల్లు కొంత వరకు ఇచ్చారు. ఇప్పుడు వచ్చే ఐఏఎస్

అధికారులు మేము బాధ్యులం కాలేమనే మాటలు అంటున్నారు. దాని వల్ల అసలు లబ్దిదారులకు ఇబ్బంది వస్తుంది. దానికి ఏ క్రైటీరియ పెట్టి వాళ్లకు క్లియర్ చేస్తారో చెప్పండి.

ఉ. 11.20

శ్రీ కె.ఇ. ప్రభాకర్ : అధ్యక్షా, ఈ రోజు IAY క్రింద ఇండ్లు మంజూరు చేశామని వారు చెబుతున్నారు. నా నియోజక వర్గంలో కృష్ణగిరి మండలంలో స్వయంగా గవర్నర్ గారు వచ్చారు. IAY ఇళ్లు శాంక్షన్ చేస్తే దాంట్లో కూడా బినామీ పేర్లతో మోసం జరిగింది. మేము చెబుతున్నాము అట్లాటి మోసాలకు సంబంధించి ఆర్ఆర్ యాక్ట్‌ను ప్రయోగించి ఎంత పరకు రికవరీ చేశారు, ఇంత పరకు రాష్ట్రంలో ఆర్ఆర్ యాక్ట్‌ను ప్రయోగించి ఎంత సొమ్మును రాబట్టారనేది మంత్రి గారు క్లియర్‌గా చెప్పవల్సిన అవసరం ఉంది.

శ్రీ ఎం. కిషన్ రెడ్డిః సార్, రంగా రెడ్డి జిల్లాలో ఐఏవై ఇళ్ల విషయంలో శాంక్షన్స్ చేయడం జరుగుతున్నది. కాని, అది సపరేట్‌గా లేదు సార్. మొన్న రంగా రెడ్డి మానిటరింగ్ మీటింగ్‌లో కూడా స్వయాన ఎంపి గారు అధ్యక్షత వహించిన దాంట్లో కూడా ఎస్.సి.,లకు, ఎస్.టి., లకు మొత్తం అన్యాయం జరుగుతుందని చెప్పి ఖచ్చితంగా దీన్ని సపరేట్‌గా చేయాలన్నారు. ఈనాడు కూడా ఆఫీసర్స్ ఏమి చేస్తున్నారు? రిపోర్ట్ మాత్రం సపరేట్‌గా పంపిస్తున్నారు, శాంక్షన్స్ సపరేట్‌గా అవుతున్నాయని, కానీ మెర్జ్ చేసి వాళ్లు ఇష్టం వచ్చినట్లు వాళ్ల ఆలోచన పరంగా నడుస్తుంది. కాబట్టి ఖచ్చితంగా దీన్ని సరిజేయాలి. ఇంకొక్కప్రక్క నా నియోజక వర్గంలో రాజీవ్ గృహకల్ప విషయం కూడా ఒకసారి మీ దృష్టికి తెచ్చాను. ఇప్పటికీ వాళ్లకు ఎలాట్‌మెంట్ లేదు.

MR. SPEAKER: That is a different issue. There is a question about it today or tomorrow.

శ్రీ ఎం. కిషన్ రెడ్డిః సార్, అది ఉన్నది. వాళ్లకు ల్యాండ్స్ ఇచ్చి కూడా, 40 శాతం ఇళ్లు ఎస్సీ, ఎస్టీలకు ఇవ్వాలని చెప్పడం జరిగింది.

MR. SPEAKER: We will leave it here.

శ్రీ ఎం. కిషన్ రెడ్డిః సార్, ఇది కూడా చేయాలి. ఎందుకంటే నా దగ్గర అయిదు స్కీమ్‌ల క్రింద కొన్ని వేల ఇళ్లు కట్టారు. అక్కడ లోకల్ వారికి ఇవ్వకుండా, ఎక్కడో బయటి వాళ్లను తీసుకొని వచ్చి ఇవ్వడం జరుగుతున్నది.

MR. SPEAKER: Thank You, Kishan Reddy Garu. Yes, Venkat Veeraiah Garu.

శ్రీ. ఎస్. వెంకటవీరయ్య (సత్తుపల్లి): అధ్యక్షా, సత్తుపల్లి మండలం, గంగారం అనే గ్రామంలో థర్డ్ పార్టీ ఎంక్వైరీ చేసి ఇళ్లు కట్టకుండా ఒకే గ్రామంలో 60 లక్షల రూపాయలు అవినీతి జరిగిందని నివేదిక ఇచ్చి సంవత్సరం అయింది. ఇంతవరకు యాక్షన్ తీసుకోలేదు కారణం ఏమిటి? వేంసూర్ మండలములో 2,500 ఇళ్లు కట్టకుండా సత్తుపల్లి నియోజక వర్గములోనే ఇళ్ల బిల్లులు తీసుకున్నారు. అది కల్లూర్ గూడెం, చాలా గ్రామాలు వచ్చాయి. ప్రభుత్వం థర్డ్ పార్టీ ఎంక్వైరీని నియమించి ఏ గ్రామంలో అవకతవకలు జరిగాయని మీకు నివేదిక ఇచ్చారో వాటి మీద మీరు ఎంక్వైరీ చేయకపోవడానికి కారణమేమిటి? దాని బాధ్యుల మీద మీరు

ఎందుకు చర్యలు తీసుకోవడం లేదు? ఇంకా చాలా మంది అర్హత కలిగి ఇళ్లు కట్టకుండా ఎం.డి., మరియు కలెక్టర్ దగ్గరికి వచ్చింది. దాని మీద మీరు ఏమి చర్యలు తీసుకున్నారో స్పష్టంగా చెప్పాలి. ఈ అవినీతి చేసిన ఆ యొక్క గ్రూపుల మీద మీరు చర్యలు తీసుకోవల్సిందిగా, ఆర్ఆర్ యాక్ట్ క్రింద రికవరీ చేసి ప్రజాధనాన్ని ఆదా చేయవల్సిందిగా మీ ద్వారా కోరుతున్నాను.

శ్రీ సి. శిల్పా మోహన్ రెడ్డి ः అధ్యక్షా, ఇప్పుడు ప్రశ్నలు దగ్గరదగ్గర రావుల చంద్రశేఖర్ రెడ్డి గారు, శోభా నాగిరెడ్డి గారు, జూలకంటి రంగారెడ్డి గారు, పాషా ఖాద్రి గారు, మల్లేష్ గారు, సత్యవతి రాథోడ్ గారు, ప్రత్తిపాటి పుల్లారావు గారు, శ్రీనివాస్ గారు, సత్యానారాయణ రెడ్డి గారు, బాబూరావు గారు, శ్రీనివాసరెడ్డి గారు, కె.ఇ. ప్రభాకర్ గారు, కిషన్ రెడ్డి గారు, వెంకటవీరయ్య గారు వీరందరూ కూడా అడిగిన విషయంలో నాకు అర్థం అయింది ఏమిటంటే ఎస్.సి., ఎస్.టి., లకు ఐఏపై క్రింద వస్తున్నటువంటి మొత్తం సబ్సిడీని మీరు ఇందిరమ్మ పథకంలో కలిపివేశారు. అది కలపడం అన్యాయం అనేది అర్థం అవుతుంది. కాని, నేను ఒకటి అర్థము చేసుకోమనేది ఏమటంటే ఈ రూ.34,250 కాకుండా గౌరవ ముఖ్యమంత్రి రోశయ్య గారు గాని, దివంతగత ముఖ్యమంత్రి రాజశేఖర రెడ్డి గారు గాని ఆ రోజు ఇందిరమ్మ ఫేస్ – I,II,III కి రూ. 35,000 ఐఏపై క్రింద గాని, ఇందిరమ్మ పథకం క్రింద రూ.34,250 సరిపోదు అనే ఉద్దేశంతో అదనంగా ఇంకొక రూ.20,000 కేటాయించడం జరిగింది. ఇది లోన్ క్రిందా లేదా సబ్సిడీనా అనే విషయానికి వస్తే నేను ఒకటే గౌరవసభ్యులందరికీ చెప్పేది మా కార్పొరేషన్‌కు సంబంధించిన ఆన్‌లైన్‌లో వెబ్‌సైట్‌లోకి వెళ్లండి. ఏదైనా తేడా ఉంటే మమ్మల్ని నిలదీసి అడగండి. మీరు చూడకుండా కేటాయించలేదనేది అనవద్దు. 1. జిల్లాల వారిగా గౌరవసభ్యులు ఒకరూ అడిగారు. దీంట్లో ఈ ఒక సంవత్సరమే తీసుకుంటే జిల్లాల వారిగా చెప్పమని అన్నారు. 2. ఈ యొక్క ఐఏపై సబ్సిడీ ఎమౌంట్‌ను ఇందిరమ్మ పథకం క్రింద చేస్తే అధ్యక్షా, ప్రతి సంవత్సరం కూడా మీరు అబ్జర్వ్ చేసుకోండి 2004వ సంవత్సరం నుండి 2009 09 వరకు కూడా ప్రతి సంవత్సరం కూడా పెరుగుతూనే పోయాయి. ఐఏపై తప్ప, మీకు అక్కడ నుంచి వచ్చిన సబ్సిడీ గాని లేకపోతే వచ్చే ఎమౌంట్ గాని పెరుగుతూనే పోయింది తప్ప తగ్గలేదు. మేము తప్పు చేసి ఉంటే ఆడిట్‌లో బయట పడి ఆల్‌రడీ తగ్గిసార్. అదేమాదిరిగా జిల్లా వారిగా ఈ యొక్క సంవత్సరానిది చెప్పమని అడిగారు. మేము ఇంకా నాలుగు సంవత్సరాలది చెప్పమంటే కూడా చెబుతాను. ఈ సంవత్సరం 2009-10 నాకి కాను 3,71,982 కేటాయించడం జరిగింది. ఇందులో శ్రీకాకుళం జిల్లాకు సంబందించి 9,764, విజయనగరం జిల్లాకు సంబంధించి 2,370, విశాఖపట్టణం జిల్లాకు సంబందించి 11,904 ఇళ్లు మంజూరు చేయడమైనది.

MR. SPEAKER: Please conclude.

శ్రీ సి. శిల్పా మోహన్ రెడ్డి ः అధ్యక్షా, పశ్చిమ గోదావరి జిల్లాకు సంబందించి 38,314, కృష్ణా జిల్లాకు సంబందించి 30,131, గుంటూర్ జిల్లాకు సంబందించి 34,316 ఈ విధంగా ప్రతిదీ చెప్పమంటే చెప్పడానికి సిద్ధంగా ఉన్నాను. అధ్యక్షా, ఈ స్కీమ్ కాంగ్రెస్ ప్రభుత్వం కాదు, ఎన్‌టి రామారావు గారు ఇంతకంటే బాగా చేశారని చెప్పడం జరిగింది. నేను ఒకటే చెబుతున్నాను, చరిత్రను సృష్టించుకొని వెళ్లిపోయిన చరిత్రకారుడు, నవ శకానికి నాంది పలికిన నేత అపురూప, దార్శనికుడు, అసాధారణ ప్రజానాయకుడు, నిరుపేదల గుండెలలో నెలకొన్న మహనీయుడు దివంగత నేత డా. వై.ఎస్ రాజశేఖర రెడ్డి గారు ప్రవేశపెట్టిన ఇందిరమ్మ పథకం ద్వారానే రాష్ట్రంలో పేదలకు ఇళ్లు అందుతున్నాయి. ఈ రోజు గౌరవ ముఖ్యమంత్రి రోశయ్య గారు ఎస్.సి., ఎస్.టి., లకు అదనంగా కేటాయించిన రూ.20,000 ద్వారా మొత్తం ఇళ్లు కట్టుకోవడం జరుగుతుందనే విషయాన్ని మీ ద్వారా తెలియపరుచుతున్నాం.

(తెలుగు దేశం పార్టీ సభ్యుల నుండి అంతరాయం)

అదేవిధంగా లెటర్‌కు సంబందించిన విషయానికి వస్తే వాళ్లందరికీ తెలుసు సార్, ఆ రోజు పచ్చజెండ ఇంటికి కడితేనే ఇళ్లు ఇస్తామని అన్నారు. వాళ్లు మాట్లాడడానికి అస్కారం లేదు. నేను ఒకటే చెబుతున్నాను ఫ్లడ్ విషయంలో కూడా ఆ రోజు గౌరవ ముఖ్యమంత్రి రోశయ్య గారు కూడా జీఓ నెంబర్ 26 ద్వారా లక్ష ఇళ్లు కేటాయిస్తున్నాం, మే నెలలోపు పూర్తి చేస్తామని చెప్పిన విషయం వాస్తవం. దీనిలో తప్పుపట్టడానికి లేదు. అయితే మేము ఈ రోజు కూడా చెబుతున్నాం మే నెల బదులు జూన్ నెలలోపల పూర్తి చేసే బాధ్యత మాది. ఈ రోజు 50 కోట్ల రూపాయలు land acquisition కూడా జరుగుతుంది. ఒక ఇళ్లు కట్టాలంటే దెబ్బతిన్న ఇళ్లు దగ్గర ఇళ్లు కట్టడం లేదు. అదేవిధంగా మొత్తం రిహాబిలిటేషన్ చేసి గ్రామాన్ని గ్రామాన్ని ప్రక్కకు తరలించి మొత్తం 59 గ్రామాలకు రూ.50 కోట్లు వెచ్చించి ఈ రోజు ఇళ్ల స్థలాలు ఇవ్వడం జరుగుతుంది. ఈ ఇళ్ల స్థలాలు ఇచ్చిన దగ్గర ఇళ్లు కట్టడం మొదలు అయింది. రూ. 68,450 కాకుండా, NGOs ద్వారా కూడా అదనంగా రూ. 10,000 రాబోతుంది. అధ్యక్షా, ఇన్ని తుఫాన్‌లు వచ్చినాయి, ఇన్ని calamities వచ్చినాయి ఎప్పుడైనా ఇంత ఎమౌంట్ ఏ సభ్యుడైనా చూశాడా అని అడుగుతున్నాను. ఎవరైన చెప్పమనండి రూ. 68,450 కేటాయించినారంటే ఈ ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిది, పెద్దలు రోశయ్య గారిదని చెప్పి నేను ఈ సభ ద్వారా తెలియజేసుకుంటున్నాను.

ఉ. 11.30

డా. కె. రోశయ్య : అధ్యక్షా, నేను తమకు, తమ ద్వారా గౌరవనీయులైన సభ్యులకు ఒక మాట మనవి చేస్తున్నాను. చాలా ముఖ్యమైన ప్రశ్న ఇది. ప్రశ్నకు సప్లిమెంటరీలు రిలవెంట్‌గా ఉన్న వాటిని తమరు అనుమతించడం, సభ్యులు అడగడం జరిగింది. క్వశ్చన్‌కి ఇన్ఫర్మేషన్ రాబట్టడానికి ప్రయత్నం చేయాలి. కానీ వేస్తున్న సప్లిమెంటరీల సంఖ్య నేను లెక్క వేయలేదు. సప్లిమెంటరీలకు తమరు కూడా ఉదారంగా అనుమతించారు. సప్లమెంటరీలు ఎక్కడెక్కడికో వెళ్లాయి. అసలు ప్రశ్న ఏమిటి? కేంద్ర ప్రభుత్వ నిధులను రాష్ట్రంలోని ఇతర కార్యక్రమాలకు ప్రభుత్వం మళ్లించిన విషయం వాస్తవమేనా? అయినచో 'ఇందిరా ఆవాస్ యోజన' క్రింద లబ్దిదారులకు కేటాయించిన మొత్తం ఎంత? ఈ నిధులను మళ్లించడానికి కల కారణమేమిటి? ఇది మేజర్ క్వశ్చన్. దీనికి రిలవెంట్ సప్లమెంటరీలు అయితే ఫర్వాలేదు. రిలవెంట్ అనేకాకుండా, ఇంకా సమాచారాన్ని రాబట్టడానికి ప్రయత్నం చేశారు. ఎంతవరకు వెళ్లిందంటే, క్వశ్చన్ అవర్‌లోనే గౌరవనీయులు శ్రీనివాసుల రెడ్డి గారు స్వర్గీయ ఎన్.టి.రామారావు గారు పక్కా ఇళ్లు కట్టించడానికి ఆది పురుషుడు అన్నారు.

(అంతంరాయం)

వారన్న మాటను మనందరం విని చెపుతుంటే, దానికి అభ్యంతరం ఏమిటో తెలియడం లేదు. రామారావు గారు మొదలుపెట్టారని వారు చెప్పారు.

శ్రీ మోత్కుపల్లి నర్సింహులు : పర్మనెంట్ హౌసెస్ రామారావు గారు మొదలు పెట్టారు.

డా.కె. రోశయ్య : నర్సింహులు గారు ఆవేశం తగ్గించుకోండి. నేను పక్కా గృహాలనే చెప్పాను. స్వర్గీయ ఎన్.టి.రామారావు గారు పక్కా గృహాలకు శ్రీకారం చుట్టినటువంటి వారు అని, వారు చెప్పారని అంటున్నారు. శ్రీనివాసుల రెడ్డి గారు, మీరు కూడా మంత్రిగా చేశారు. మీరు సెక్రటేరియట్‌లో రికార్డు తీసుకోండి. ఈ రాష్ట్రంలో బ్రహ్మానందరెడ్డి గారు ముఖ్యమంత్రిగా ఉండి, పక్కా గృహాలకు శ్రీకారం చుట్టి, ఎల్.ఐ.సి. నుండి రూ.12 కోట్లు ఋణం తీసకువచ్చి మొదలు పెట్టారు. ఈ వాస్తవాన్ని దయచేసి మీరు రికార్డెడ్‌గా చూడండి. నేను వివాద పడడానికి కాదు. సమాచార నిమిత్తం ఇస్తున్నాను. క్వశ్చన్‌కి రిలవెంట్‌గా ఆన్సర్ ఉండాలి. సప్లమెంటరీల విషయంలో తమ అథారిటీని నేను క్వశ్చన్ చేయడం లేదు. ఒక క్వశ్చన్‌పై సప్లమెంటరీల నిమిత్తం 29 మందికి ఇస్తే... ఈ సభ ప్రారంభంలోనే అడ్జర్న్‌మెంట్ మోషన్స్, వాటి విషయమై సభని రెండు పర్యాయాలు వాయిదా వేసుకొన్నాము. దయచేసి ఉన్న సమయాన్ని అర్థవంతంగా వినియోగించుకొని, సభని నడుపుకోడానికి సభ వారిని సహకరించుకోవాలని కోరుతున్నాను. తమరు కూడా కొంచెం రెగ్యులేట్ చేయాలి. Question ఎంత వరకు రిలవెంట్‌గా ఉంటాయో సప్లమెంటరీలు అంతకు మించి, ఇది ఒక డిబేట్ కంటే కూడా ఎక్కువై పోయింది. చాలా కష్టం ఇది.

MR.SPEAKER: (to Dr. Nagam Janardhan Reddy) If I remember right, on the same subject you have protested before also.

డా. నాగం జనార్ధనరెడ్డి :అధ్యక్షా, రాష్ట్రంలో నిర్దిష్టంగా ఐ.ఏ.వై. హౌసింగ్ అనేది ఎక్కడా ప్రత్యేకంగా సాంక్షన్ చేయకపోవడానికి నిరసనగా, అంతే కాకుండా ఈ వరద బాధితుల ఇళ్లను ఐ.ఏ.వై. క్రింద నిర్మిస్తామని చెప్పి ఇంతవరకు చేపట్టనందుకు నిరసనగా, కేంద్ర ప్రభుత్వం 1300 కోట్ల రూపాయలు ఇవ్వగా, మీరు 1800 కోట్ల రూపాయలు మాత్రమే కేటాయించారంటే, కేవలం రూ. 500కోట్లు రాష్ట్ర ప్రభుత్వం కేటాయించింది. ఇళ్లు కట్టుకొన్న లబ్దిదారులు 'అయ్యో ఇళ్లు ఎందుకు కట్టుకొన్నామా'? అని నెత్తిన బట్టవేసుకొని, హైదరాబాద్‌కి కూలీ నిమిత్తం వస్తున్నందుకు నిరసనగా, లబ్దిదారుల ఎంపికలో వివక్షత చూపిస్తున్నందుకు నిరసనగా, ఇళ్లు నిర్మించి, బిల్స్ చెల్లించనందుకు చాలా మంది బాధపడుతున్నారు. దానికి నిరసనగా, నిన్న మొన్న వరకు రూ.170లు గా ఉన్న సిమెంట్ నేడు రూ.230లకు వెళ్లింది. స్టీల్ రూ. 3900లకు క్వింటాల్ అయింది. ఈ ధరలు పెంచినందుకు నిరసనగా, అవినీతి జరిగినా, వీరు విచారణ చేయించి సంబంధిత లబ్దిదారులు, అవినీతి చేసే వారు మీ పార్టీకి సంబంధించిన వారు. వీరిపై చర్యలు తీసుకోనందుకు నిరసనగా....

మిస్టర్ స్పీకర్ : మీరు ఇంతసేపు తీసుకొంటే నేను నిరసన తెలియజేయాల్సి వస్తుంది. Please conclude.

డా. నాగం జనార్ధనరెడ్డి :కట్టని ఇళ్లకు పెద్దఎత్తున బిల్స్ చెల్లించి, కేంద్ర, రాష్ట్ర నిధులను దుర్వినియోగం చేస్తున్నందుకు నిరసనగా, కేంద్ర ప్రభుత్వం నేడు పంపిస్తున్న నిధులను ఇతర కార్యక్రమాలకు మళ్లించడానికి నిరసనగా తెలియజేస్తూ, కూర్చొంటున్నాము.

మిస్టర్ స్పీకర్ : ప్రొటెస్ట్‌లో We do not allow the Minister to clarify. Only when they walk out..... Please leave it here.

ప్రశ్న నెం. 263 (1672)

MR.SPEAKER: Q.NO.1672 is postponed at the request of the Member.

చిన్న వ్యాపారస్థులకు రుణాలు

ప్రశ్న నెం.1623 (264)

సర్వశ్రీ కె. వెంకటరామి రెడ్డి (ధర్మవరం), ఆనం వివేకానంద రెడ్డి (నెల్లూరు రూరల్), ఎం.శ్రీధర కృష్ణా రెడ్డి (నెల్లూరు సిటీ), ఎం. ఉగ్ర నరసింహా రెడ్డి (కనిగిరి), జి. రవి కుమార్ (అద్దంకి), ఎం. మహీధర్ రెడ్డి (కందుకూరు), ఎం. చంద్రశేఖర్ రెడ్డి (ఉదయగిరి) – గౌరవనీయులైన మునిసిపలు పరిపాలన, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా ;

అ) రాష్ట్రంలోని వీధి అమ్మకం దారులు, చిన్న చినన అమ్మకందారులు, హాకర్లకు గుర్తింపు కార్డులను ఇస్తున్న విషయం వాస్తవమేనా ;

ఆ) అయితే, చిన్న చిన్న అమ్మకందారులను వడ్డీ వ్యాపారుల నుండి రక్షించడానికి వారికి బ్యాంకుల నుండి ఋణ సౌకర్యాన్ని సమకూర్చాలని ప్రభుత్వం ఉద్దేశిస్తున్న విషయం కూడా వాస్తవమేనా ;

ఇ) అయితే , ఆ వివరాలేమిటి?

మునిసిపలు పరిపాలన, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి (శ్రీ ఆనం రామనారాయణరెడ్డి):

అ) అవునండి.

ఆ) అవునండి.

ఇ) పై (అ) ప్రశ్నకు సంబంధించి, పది శాతం వీధి అమ్మకందారును సర్వే చేసి 2004, వీధి అమ్మకందారుల విధానాన్ని అనుసరించి అమ్ముకోవడానికి ఐడి కార్డులను జారీచేయడమయింది.

అర్హతగల వీధి అమ్మకందారులకు పావలా వడ్డీని వర్తింప చేసే విషయం ప్రభుత్వ పరిశీలనలో ఉన్నది.

శ్రీ ఆనం వివేకానంద రెడ్డి : అధ్యక్షా, అటు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు, ఇటువంటి పేద వారికి సహాయం చేయడం కోసం ఋణాలు మంజూరు చేసేటటువంటి ఈ ఇందిరమ్మ ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. ఈ నాలుగు చక్రాల బండిని నడుపుకొంటున్న వీధి అమ్మకందారులకు 'పావలా వడ్డీ

ఋణాలు' ఇచ్చిన ఈ ప్రభుత్వాలకు వారందరి తరఫున నేను ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. ఈ బళ్లపై వ్యాపారం చేసే వారు, ప్లాస్టిక్ సామాన్లు కానీయండి, చెక్క దువ్వెన్నలు కానీయండి ఏ వస్తువైనా రూపాయి చొప్పున అమ్ముతారు. వీరు ఈ విధంగా తమ జీవితాలు గడుపుకొంటున్నారు. కూరగాయల మార్కెట్ దగ్గర ఆకు కూరలు, పండ్లు అమ్ముకొనే వారు, మార్కెట్ల దగ్గర ఈ రొయ్య పొట్టు, ఎండు చేపలు అమ్ముకొనే వారు, పాత గుడ్డలు తెచ్చి అమ్ముకొనే వారు వీరందరికి మనం రక్షణ కల్పించాల్సిన అవసరం ఉంది. వీరి మీద దండల వ్యాపారస్థుల ప్రభావం ఉంది. రోజుకి పది, ఐదు రూపాయలు తీసుకొంటారు. అంటువంటి దండల వ్యాపారస్థుల బారి నుండి వీరిని కాపాడాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉంది. వీధి అమ్మకం దారుల గురించి సర్వే ఏమైనా చేయడం జరిగిందా? వీరిలో తెల్ల కార్డులు కల వారు ఎంతమంది ఉన్నారు. ఆరోగ్య శ్రీ కార్డు కలిగిన వారు ఎంత మంది ఉన్నారు. ఈ వ్యాపారులకు మనం ఏ రకమైన సదుపాయలు కల్పించబోతున్నాం? మునిసిపలు ఏరియాల్లో, మేజర్ పంచాయితీల్లో అద్దంకి, నెల్లూరు వంటి ప్రాంతాల్లో ఉన్నటువంటి వారికి ఇటువంటి సౌక ర్యమేమైనా ఉందా? మార్కెట్ యార్డు ఖాళీ స్థలాల్లో రోజూ వారి బాడుగకైనా వారికి ఇచ్చి, వ్యాపారాలు నిర్వహించుకోడానికి అవకాశం ఉందా?

శ్రీ ఆనం రామనారాయణరెడ్డి :అధ్యక్షా, ఈ రోజు, చిన్న చిన్న వీధి వ్యాపారస్థులు తోపుడు బళ్లు పెట్టుకొని వ్యాపారాలు చేసే వారికి సరైన గుర్తింపు గానీ, ప్రభుత్వ పరంగా వారికి ఒక నిబద్ధత గానీ, లేకపోతే శిక్షణ గానీ, ఆర్థిక వనరులను ఏర్పాటు చేయడానికి ఋణ సదుపాయాలు కానీ, ఇన్సూరెన్ వంటివేవీ లేకుండా, ఎవరికి వారుగా వ్యాపారాలు చేయడం వల్ల కొన్ని కొన్ని సందర్భాల్లో చాలా ఇబ్బందులకు గురౌతున్నారు. కొన్ని పురపాలక సంఘాల్లో, ఉన్న నిబంధనల మేరకు, అధికారుల వత్తిడి వల్ల, అలాగే ఈ రహదారులపైకి వచ్చి అమ్ముకోవడంలో, పోలీసు శాఖ యొక్క ఇబ్బందులు తదితరాలు ఎదుర్కొంటున్నారు. వీరు నష్టపోతున్నారన్న ఉద్దేశ్యంతో 2004వ సంవత్సరంలోనే కేంద్ర ప్రభుత్వం ప్రధానమంత్రి మన్మోహన్ సింగ్ గారు, 'స్ట్రీట్ వెండార్స్ 2004 పాలసీ' అనే ఒక విధానాన్ని భారతదేశంలో అమలు చేయాలని నిర్ణయించడం జరిగింది.

ఉ.11.40

అనేక సందర్భాలలో దీనిని అమలుచేయాలని ప్రయత్నం చేసినప్పటికీ కొన్నికొన్ని ప్రాంతాలలో చాలా ఇబ్బందులు ఎదురవ్వటం జరిగింది. ఇటీవల 2008లో కేంద్రప్రభుత్వం చట్టాన్ని రూపొందించాలనే ఒక డైరెక్షన్ ఇచ్చి 2009 స్ట్రీట్ వెండర్స్ పాలసి చట్టాన్ని తయారుచేయడానికి నిర్దేశికమైన ఆదేశాలు ఇచ్చింది. దానిపై రాష్ట్రప్రభుత్వం కూడా చర్యలు చేపట్టడం జరిగింది. మన రాష్ట్రంలో జరిగిన సర్వేగురించి అడిగారు. ఈ సర్వేలో దాదాపు 73,703 మంది స్ట్రీట్ వెండర్స్ 124 పురపాలకసంఘాలలో ఉన్నట్లు ఒక అంచనాకు రావటం జరిగింది. సర్వే పూర్తయ్యే సమయానికి ఈ సంఖ్య పెరగుతుందనేది ఈరోజుకు మనకు ఉన్న సమాచారం. 30 రకాల చిన్నచిన్న వ్యాపారస్తులగురించి కూడా దీంట్లో చూడటం జరిగింది. ఈ 73,703 మందిలో 66,141 మందికి తెల్లరేషన్ కార్డ్‌లు ఉన్నాయి. అందులో 58,730 మందికి ఆరోగ్యశ్రీ కార్డ్‌లు ఉన్నాయి. నిరుపేద కుటుంబాలనుండి వచ్చిన చిన్నచిన్న వ్యాపారస్తులకు చట్టబద్ధత కల్పించాలని, ప్రభుత్వపరంగా రక్షణ కల్పించాలని, వారు ఏ ప్రాంతంలో, ఎక్కడ, ఏ సమయంలో వ్యాపారం చేసుకోవచ్చనేదానిని నిర్దేశించటానికి ఈ చట్టం తీసుకురావటం జరుగుతుంది. డ్రాఫ్ట్ నోటిఫికేషన్ ఇవ్వటానికై ఈ చట్టం డ్రాఫ్ట్ కూడా తయారైనది. పూర్తిస్థాయిలో అధ్యయనం చేసిన తరువాత, మామూలుగా అయితే 2010 మార్చినాటికి ఈ చట్టం రావలసి ఉన్నది. కొన్ని పరిస్థితులలో ఆలస్యంవలన, సర్వేలో డిలేవలన ఈ చట్టం మరో రెండు, మూడు మాసాలపాటు

ఆలస్యం అవుతుంది. ఏదిఏమైనప్పటికీ అనతి కాలంలోనే సర్వే పూర్తిచేయటం, డ్రాఫ్ట్‌ను అప్రూవ్‌చేసి చట్టంగా రూపొందించి, శాసనసభ అంగీకారం తీసుకోవటంద్వారా పేదవర్గాలకు చెందిన చిన్న వ్యాపారస్థులకు న్యాయంచేసే విధంగా, రక్షణ కల్పించే విధంగా ప్రధానమంత్రిగారి సూచనమేరకు ఈ చట్టం తీసుకురావటానికి అన్ని చర్యలు తీసుకుంటుంది.

శ్రీ ఆనం వివేకానందరెడ్డి: అధ్యక్షా, 40,000 లేక 35,000 ఉండే మేజర్ పంచాయితీలకు, ఉదాహరణకు అద్దంకివంటి పంచాయితీలకు కూడా ఇటువంటి అవకాశం ఇందులో ఉందా అని మీద్వారా మంత్రిగారిని అడుగుతున్నాను.

శ్రీ ఆనం రామనారాయణరెడ్డి: అధ్యక్షా, పురపాలకసంఘాలకు సంబంధించినంతవరకు నావద్ద వివరాలు ఉన్నాయి. పురపాలకసంఘాలలో ఉన్నటువంటి చిన్నచిన్న వ్యాపారస్తులకుకొరకు ఈ చట్టం ఏర్పాటుచేయటం జరుగుతోంది. గ్రామపంచాయితీలు, గ్రామీణ ప్రాంతాలలో ఇప్పటికే ఇందిరాక్రాంతి పథకం అమలుజరుగుతోంది. దాంట్లో ఇవన్నీ కూడా ఉన్నాయి. పట్టణ ప్రాంతాలలో ఉన్నటువంటి నిరుపేద కుటుంబాలకొరకు ఈ చట్టాన్ని తయారుచేయటం జరుగుతోంది.

ప్రశ్న నెం.265 (1766),266(1766) మరియు 267 (2124).

MR. SPEAKER: Question No.2231 postponed at the request of the Member. Question No.1766 postponed at the request of the Member. Question No.2124 also postponed at the request of the Member. Now, Question No.1919, Minister for Law and Courts.

కంభంలో మున్సిఫ్‌కోర్టు

ప్రశ్న నెం.268(1919)

శ్రీ ఎ. రాంబాబు (గిద్దలూరు) – గౌరవనీయులైన న్యాయ, కోర్టులు, సాంకేతిక విద్య, పారిశ్రామిక శిక్షణసంస్థలశాఖా మంత్రిగారూ, దయచేసి ఈక్రింది సమాచారం తెలియచేస్తారా;

అ) అర్థవీడు, కంభం, బెస్తవారిపేట మండలాలకు వర్తింపచేస్తూ కంభంలో మున్సిఫ్ కోర్టున ఏర్పాటుచేసే ప్రతిపాదన ఏదైనా ఉందా;

ఆ) అయితే, ఎప్పటిలోగా దీనిని ఏర్పాటుచేస్తారు?

న్యాయ, కోర్టులు, సాంకేతిక విద్య, పారిశ్రామిక శిక్షణసంస్థలశాఖా మంత్రి (శ్రీ మోపిదేవి వెంకట రమణారావు):

అ) లేదండీ.

ఆ) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

మిస్టర్ స్పీకర్: ఎ. రాంబాబు.

(గౌరవసభ్యులు ఆ సమయంలో సభలో లేరు.)

MR. SPEAKER: Now Question No.2271, Minister for Revenue.

(గౌరవనీయులైన రెవెన్యూశాఖామంత్రి ఆ సమయంలో సభలో లేరు.)

We will go to the last Question. We will take it up later. Please call the Minister for Revenue in the House.

అంబర్‌పేటలో ఫ్లై ఓవర్ నిర్మాణం

ప్రశ్న నెం.270 (1805)

శ్రీ జి. కిషన్‌రెడ్డి – గౌరవనీయులైన మునిసిపల్ పరిపాలన, పట్టణాభివృద్ధిశాఖా మంత్రిగారూ, దయచేసి ఈక్రింది సమాచారం తెలియచేస్తారా;

అ) హైదరాబాదులోని అంబర్‌పేట ప్రాంతంలో సిక్స్ నంబరు, శ్రీరమణ కూడళ్ల మధ్య ట్రాఫిక్ జాములు, రోడ్డు ప్రమాదాలవల్ల ప్రజలు ఇబ్బందులను ఎదుర్కొంటున్న విషయం వాస్తవమేనా;

ఆ) ట్రాఫిక్ సమస్యను పరిష్కరించడానికి ఫ్లై ఓవర్‌ను నిర్మించాలనే ప్రతిపాదన ఉన్న విషయం కూడా వాస్తవమేనా; అయితే, దాని వివరాలేమిటి;

ఇ) ఫ్లై ఓవర్ నిర్మాణాన్ని ఎప్పటిలోగా ప్రారంభిస్తారు?

మునిసిపల్ పరిపాలన, పట్టణాభివృద్ధిశాఖా మంత్రి (శ్రీ ఆనం రామనారాయణరెడ్డి):

అ) అవునండీ.

ఆ) అవునండీ. ట్రాఫిక్ సమస్యను పరిష్కరించడానికి, రెండు కూడళ్ల పర్తింపుతో అంటే అంబర్‌పేట కూడలి (6వ నంబరు క్రాస్‌రోడ్డు), శ్రీరమణ కూడలిల మధ్య ఫ్లైఓవర్ నిర్మించడానికి, రెండు ప్రత్యామ్నాయ ప్రతిపాదనలను మెసర్స్ స్టప్ కన్సల్టెంట్స్ సమర్పించినది.

ఇ) ప్రతిపాదనలపై తుది నిర్ణయం తీసుకున్న తరువాత, నిధుల లభ్యత ఆధారంగా పనిని చేపట్టడం జరుగుతుంది.

శ్రీ జి. కిషన్‌రెడ్డి: అధ్యక్షా, చాదర్‌ఘాట్‌నుండి ఘట్‌కేసర్‌లో నిర్మిస్తున్న సింగపూర్‌సిటివరకు, గతంలో అక్కడ సింగపూర్ సిటి నిర్మించిన సందర్భంగా రోడ్డు వైడనింగ్ చేయటం జరిగింది. చే నంబర్ చౌరస్తానుండి శ్రీరమణ చౌరస్తావరకు రెండు సైడ్స్‌లో గ్రేవ్‌యార్డ్స్ ఉండటంవలన అక్కడ రోడ్డు వైడనింగ్ జరగలేదు. మూసిపైన రేస్‌కోర్స్ రోడ్డునుండి గోల్నాకకు ఒక కొత్త బ్రిడ్జి నిర్మాణం జరుగుతోంది. ఆ బ్రిడ్జి మరో రెండు, మూడు నెలల్లో పూర్తికావచ్చు. ఇప్పటికే ట్రాఫిక్ జామ్‌తో ప్రతి రోజు ప్రజలు నరకం అనుభవిస్తున్నారు. రెండు నెలల క్రితం ఒకే రోజు ముగ్గురు యాక్సిడెంట్‌లో చనిపోవటం జరిగింది. గంటల తరబడి ట్రాఫిక్ జామ్ అవుతోంది. అది ఇప్పుడు నేషనల్ హైవే అయినది. చాదర్‌ఘాట్‌నుండి ఘట్‌కేసర్, భువనగిరి, యాదగిరిగుట్ట, వరంగల్‌కు వెళ్లే రోడ్డు నేషనల్ హైవేగా కన్‌వర్ట్ అయినది. విపరీతంగా ట్రాఫిక్ ఉంటుంది. ఇది నా కాన్‌స్టిట్యుయెన్సీలోకి వస్తుంది. 16-6-07న స్టప్ కన్సల్టెంట్స్ రిపోర్ట్ సమర్పించింది. స్టప్ కన్సల్టెంట్స్ రిపోర్ట్ సమర్పించి మూడు సంవత్సరాలైంది. మూడు సంవత్సరాలైనప్పటికీ దీనిపై ఎటువంటి నిర్ణయం తీసుకోలేదు. వారు రెండు రకాల ఆల్టర్‌నేటివ్స్ ఇచ్చారు. నా కాన్‌స్టిట్యుయెన్సీకి ఆ సెంటర్ గుండెకాయ వంటిది. అక్కడ పూర్తిగా ట్రాఫిక్ జామ్ అవుతుండడంతో మొత్తం ప్రజాజీవనం ప్రతిరోజు స్తంభించే పరిస్థితి ఉన్నది. నా కాన్‌స్టిట్యుయెన్సీలో ఆల్టర్‌నేటివ్ రోడ్లు కూడా లేవు. అదొక్క సెంటరే ఉన్నది. మరొక బ్రిడ్జి వస్తుంది, అది పూర్తయినట్లయితే మరింత ఎక్కువగా ట్రాఫిక్ జామ్ జరుగుతుంది. ఎప్పటిలోపు ఆ బ్రిడ్జి నిర్మాణం పూర్తిచేస్తారు? పనులు ఎప్పుడు ప్రారంభిస్తారు?

జి.హెచ్.ఎమ్.సి. ఏర్పడిన తరువాత హైదరాబాద్‌కు కొత్త ఏరియాస్ యాడ్ అయ్యాయి. ఎల్.బి. నగర్, ఉప్పల్, హబ్సిగూడ, బైరాములగూడవంటి అనేక ప్రాంతాలలో ఫ్లై ఓవర్స్ అవసరం ఉన్నది. దాని విషయం ఆలోచించండి. ఈనాడు మీరు హైదరాబాద్ సిటీలో మాత్రమే ఫ్లై ఓవర్స్ నిర్మాణం చేస్తున్నారు. సబ్ అర్బన్‌లలో ఫ్లై ఓవర్స్ నిర్మాణం విషయంలో కూడా ఆలోచన చేయాలి. ఫ్లై ఓవర్స్ ప్రారంభించినప్పటికీ సంవత్సరాల తరబడి నిర్మాణంలో జాప్యం చేస్తున్నారు. హైదరాబాద్ చుట్టుప్రక్కల ఉన్నటువంటి కూకట్‌పల్లి వై జంక్షన్, మూసాపేట, బాలానగర్, షాపూర్‌నగర్, జీడిమెట్ల, బోయినపల్లి, తాడుబందు, తిరుమలగిరి మొదలైన ప్రాంతాలన్నింటిలో సర్వే చేశారు. ఫ్లై ఓవర్స్ అవసరం ఉందని అక్కడ సర్వే చేశారు. ఆయా ప్రాంతాలలో ఎప్పటిలోగా ఫ్లై ఓవర్స్ నిర్మిస్తారు? ప్రధానంగా నా కాన్‌స్టిట్యుయెన్సీకి సంబంధించిన ఫ్లై ఓవర్ ఎప్పటిలోగా పూర్తిచేస్తారో చెప్పాలని కోరుతున్నాను.

శ్రీ ఆనం రామనారాయణరెడ్డి: గౌరవసభ్యులు కిషన్‌రెడ్డిగారు చెప్పినట్లుగా ఈ ఫ్లై ఓవర్ నిర్మాణం కావాలని వారు ఏదైతే కోరారో అది నేషనల్ హైవే 2002 క్రింద కొత్త నేషనల్ హైవే రోడ్డులోకి రావటం జరిగింది. ఈ ఫ్లై ఓవర్ నిర్మాణానికి స్టప్ కన్సల్టెన్సీవారికి ఇచ్చిన తరువాత వారు 2007లో నివేదిక ఇచ్చిన మాట వాస్తవం. ఈ రహదారి నేషనల్ హైవేలోకి వచ్చిన తరువాత అది 4 లేన్ల రోడ్డుగా ఉన్నది. ఈ 4 లేన్ల నేషనల్ హైవేలో ఫ్లై ఓవర్ నిర్మాణం జరగాలంటే నేషనల్ హైవే వారు ఈనాడు నిర్ణయం తీసుకోవలసిన అవసరం ఉన్నది.

ఉ. **11.50**

అందుకనే జిహెచ్ఎమ్‌సి వారు ఇటీవల నేషనల్ హైవేస్ అథారిటీ వారికి ఒక లేఖ రాయాలన్న నిర్ణయం తీసుకోవడం జరిగింది. త్వరలోనే లేఖ వ్రాసి నేషనల్ హైవే 202 క్రింద ఉండే శ్రీరమణ టాకీస్ జంక్షన్ రోడ్ మరియు అంబర్‌పేట్ క్రాస్ రోడ్స్ రెండూ కలిసొచ్చేవిధంగా ఫ్లై ఓవర్ నిర్మాణం చేపట్టడానికి చర్యలు తీసుకోవడం జరుగుతుంది. వారు చెప్పినట్లు అక్కడ గ్రేవ్‌యార్డ్స్ ఉండటం వలన రోడ్డు వెడల్పు చేయలేని పరిస్థితి ఉంది. అందువలన ఫ్లైఓవర్ నిర్మించాల్సిన అవసరం ఉంది. దీనికి గాను నేషనల్ హైవే వారే నిధులు అందించాల్సిన అవసరం ఉంది. అందుకే నేషనల్ హైవే డిపార్టుమెంటు వారితో దీనిపై మాట్లాడిన తరువాత వారి సమాధానం కూడా చూసుకొని ఈ ప్రాజెక్టు టేకప్ చేయడానికి నేషనల్ హైవే వారితో తగు చర్యలు తీసుకోవలసిందిగా మా శాఖను కోరడం జరుగుతుంది.

మొయినాబాద్ మండలం, అజీజ్ నగర్ భూముల కొనుగోళ్లలో అవకతవకలు

ప్రశ్న నెం.269 (2271)

సర్వశ్రీ కె.ఎస్.రత్నం(చేవెళ్ల) , మంచిరెడ్డి కిషన్‌రెడ్డి (ఇబ్రహీంపట్నం), పి.మహేందర్ రెడ్డి (తాండూరు), జి.నగేష్(బోథ్) , పి.రాములు(అచ్చంపేట) – గౌరవనీయులైన రెవెన్యూ శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా ;

అ) రంగారెడ్డి జిల్లా మొయినాబాద్ మండలం అజీజ్ నగర్ గ్రామంలోని సర్వే నెం.177 లో గల అసైన్డ్ భూములు అనధికార వ్యక్తుల స్వాధీనంలో వుండి అక్రమ కొనుగోళ్లు చోటు చేసుకుంటున్న విషయం వాస్తవమేనా ;

ఆ) సదరు అసైన్డ్ భూములు కేటాయింపు పొందిన వారి స్వాధీనంలో లేనందున రెవెన్యూ శాఖ అసైన్డ్ భూములను ఇంకా స్వాధీనం చేసుకోవలసి ఉన్న విషయం వాస్తవమేనా ; అయితే ప్రభుత్వం తీసుకుంటున్న చర్య ఏమిటి ;

ఇ) అంతేకాక, అక్రమ స్వాధీనదారుల కార్యకలాపాల వల్ల చోటు చేసుకున్న అవకతవకలను, ఈ ప్రాంతంలోని ప్రజలు ఎదుర్కొంటున్న ఆరోగ్య సమస్యలను వివరిస్తూ ఈ విషయంలో రెవిన్యూ శాఖ ప్రతిపాదనలు సమర్పించిన విషయం వాస్తవమేనా ;

రెవిన్యూ, సహాయ, పునరావాస శాఖ మంత్రి (శ్రీ ధర్మాన ప్రసాదరావు) :

అ) అవునండీ.

ఆ) లేదండీ.

మొయినాబాద్ మండలం, అజీజ్‌నగర్ గ్రామంలోని సర్వే నెం.177 లో గల 162 ఎకరాల 8 గుంటల ప్రభుత్వ భూమికిగాను 146 ఎకరాల 13 గుంటల విస్తీర్ణం గల భూమి అసైన్డు భూమి. ఇందులో 112 ఎకరాల 31 గుంటల భూమిని ఇతరుల పేరిట అన్యాక్రాంతం చేయడం జరిగింది. ఈ భూములను అన్యాక్రాంతం చేయడం అక్రమ కొనుగోలు క్రిందకు వస్తుంది. అందువల్ల మొయినాబాద్ ఎంఆర్ఓ 28.02.2002 తేదీ గల ప్రొసీడింగుల నెం.బి/1294/2001 ద్వారా 112 ఎకరాల 31 గుంటల భూమిని తిరిగి తీసుకున్నారు. అయితే, కొంత మంది కొనుగోలుదారులు 42 ఎకరాల 03 గుంటల భూమి విషయంలో నిలుపుదల ఉత్తరువులు పొందారు.

ఇ) లేదండీ.

శ్రీ కె.ఎస్.రత్నం : అధ్యక్షా, మొయినాబాద్ మండలంలో సుమారు రెండు, మూడు వందల ఎకరాల అసైన్‌మెంటు ల్యాండు దళిత, బడుగు, బలహీన వర్గాల వారికి అసైన్ చేయడం జరిగింది. అయితే ఏ ఒక్క అసైన్‌మెంట్ ల్యాండు చూసినా ఇవాళ అందులో లబ్ధిదారులు లేరు. గవర్నమెంటు ఇచ్చిన భూములన్నింటినీ పెట్టుబడుదార్లు అనుకోండి, బడా వ్యాపారులు అనుకోండి, నిరక్షరాస్యులైన ఆ నిరుపేదలకు నామినల్‌గా కొంత మొత్తం ఇచ్చి రిజిస్ట్రేషన్ చేయించుకొని ఆ భూములను వారి కబ్జాలోకి తీసుకోవడం జరిగింది. అలా తీసుకోవడమే కాకుండా పెద్ద పెద్ద పరిశ్రమలు, బహుశ అంతస్థుల నిర్మాణాలు కూడా చేపట్టడం జరిగింది. హిమాయత్ సాగర్ మరియు గండిపేట జలాశయాలు మన హైదరాబాద్ నగరానికి తాగు నీటి సదుపాయాన్ని అందిస్తున్న సంగతి మనందరికీ తెలిసిందే. కానీ అక్కడ జీఓ నెం.111 మరియు ఇతర ప్రభుత్వ ఉత్తర్వులకు విరుద్ధంగా అనేక నిర్మాణాలు జరిగాయి, ఇంకా జరుగుతున్నాయి. రాణే ఇంజనీర్ వాలా అనే కంపెనీ నిర్మాణం వల్ల అక్కడ నీరు కలుషితం కావడమే కాకుండా వాళ్లు ఎయిర్ పొల్యూషన్ కూడా విడుదల చేయడంతో హిమాయత్ సాగర్ నీరు మరియు ఆ పరిసర ప్రాంతంలోని గ్రౌండ్ వాటరు కూడా పూర్తిగా కలుషితమై పోయింది.

MR.SPEAKER : You are asking the Revenue Minister with regard to pollution.... how can he help ?

శ్రీ కె.ఎస్.రత్నం ఃఅధ్యక్షా, అసైన్డు భూములు కబ్జా చేసుకున్న పెట్టుబడిదార్ల వల్ల జరిగిన పరిణామాలను మీ దృష్టికి తీసుకు వస్తున్నాను. అసైన్డు భూములనే కాకుండా వారు గవర్నమెంటు భూములను కూడా కబ్జాలు చేయటం జరిగింది. కోర్టులో ఉందనో, లేకపోతే అసైన్‌మెంటు కోసం వారు దరఖాస్తులు చేశారనో రెవెన్యూ వారు మాకు చెబుతున్నారు. గతంలో నేను ఎంఆర్ఓ మరియు జిల్లా కలెక్టర్ గార్ని కలిసి పరిస్థితి వివరించడం జరిగింది.

MR.SPEAKER : Please conclude.

శ్రీ కె.ఎస్.రత్నం ఃఅధ్యక్షా, ఇది చాలా ఇంపార్టెంట్ విషయం. ఎందుకంటే ప్రభుత్వం పేదలందరికీ భూములిస్తామని చెబుతున్నది. ఈరోజు రాష్ట్ర వ్యాప్తంగా దళిత, బడుగు, బలహీన వర్గాల వారికి వ్యవసాయం కోసం అసైన్‌మెంటు ల్యాండ్స్ ఇచ్చి ఆదుకుంటామని చెబుతున్న తరుణంలో వారికిచ్చిన భూములు బడాబాబులు, పెట్టుబడిదార్లు వారి నుండి ఏవిధంగా గుంజుకున్నారన్నది సభ దృష్టికి తీసుకు రావలసిన అవసరం ఉంది. ఈనాడు నిరుపేదలకు ఇళ్ల నిర్మాణం కోసం పది గజాల జాగా కూడా దొరకని పరిస్థితుల్లో వందల ఎకరాల ప్రభుత్వ భూములు అన్యాక్రాంతం అయిన పరిస్థితి ఉంది. అందువల్ల కబ్జాదార్ల నుండి ఆ భూమిని ప్రభుత్వం వాపసు తీసుకొంటుందా ? తీసుకొని ఎవరైతే నిజమైన లబ్ధిదార్లు ఉన్నారో వారికి తిరిగి ఇచ్చే చర్యలు తీసుకొంటారా అని నేను మీ ద్వారా మంత్రి గారిని అడుగుతున్నాను. అధ్యక్షా, ఇంకొక విషయం సంబంధం లేనిదే అయినా మీ దృష్టికి తీసుకు వస్తున్నాను. రాణేవాలా ఇంజనీర్ కంపెనీ వాళ్లు అసైన్‌మెంటు ల్యాండ్స్‌లో అంత పెద్ద ఫ్యాక్టరీ పెట్టి హిమాయత్ సాగర్ క్యాచ్‌మెంట్ ఏరియా మొత్తం చెరువులో నిర్మాణం చేశారు. దాని మీద ఏ విధమైన చర్యలు తీసుకొంటారో చెప్పాలని మీ ద్వారా మంత్రి గారిని అడుగుతున్నాను.

శ్రీ ధర్మాన ప్రసాదరావు ఃసార్, ఇది 162 ఎకరాల 8 గుంటల భూమి సర్వే నెంబరు 177 లో అజీజ్ నగర్ దగ్గర 1961 లో అసైన్ చేసినట్లు ఉంది. ఏమి జరిగిందంటే అసైన్డ్ చేసిన అసైనీలు రిజిస్టర్డ్ సేల్ డీడ్ ద్వారా అమ్మారు కానీ అది చెల్లదు. ఎప్పడెప్పుడు అమ్మారన్నది సేల్ డీడ్ ప్రకారమే జరిగింది. ప్రభుత్వం వాటిని గుర్తించింది. గుర్తించి లీగల్ యాక్షన్ ఇనిషియేట్ చేయడం జరిగింది. ఇంతకు ముందు ఆన్సర్‌లో చెప్పడం జరిగింది. కొంత మంది కోర్టుకు వెళ్లి స్టేలు తీసుకు వచ్చారు. కొంత ల్యాండ్‌ను గవర్నమెంటు ఆల్‌రెడీ రెస్యూమ్ చేసుకుంది. పెద్ద పెద్ద స్ట్రక్చర్స్ వచ్చాయి. సభ్యులు చెప్పింది కూడా కరెక్టే. దీని మీద లీగల్ యాక్షన్ కోసం మనం అన్ని చర్యలు తీసుకుంటున్నాము. స్టేలు వచ్చిన వాటి మీద హైకోర్టులో కౌంటర్స్ ఫైల్ చేయమని కలెక్టర్‌కు ఆదేశాలు ఇవ్వడం జరిగింది. హైకోర్టులో కౌంటర్స్ ఫైల్ చేశారు. మిగతా భూములు ఇతరత్రా ఇవ్వడానికి ఇంక వీలు పడదు. ఈ భూములన్నింటినీ వెనక్కు తీసుకోవలసి ఉంది. అసైన్‌మెంట్ చట్టంప్రకారం అసైన్ ల్యాండ్స్ ఎప్పుడు కూడా ఇతరులకు ఇవ్వడానికి ఎంత మాత్రం వీలుపడదు కనుక చట్ట పరిధిలో ప్రభుత్వం యాక్షన్ తీసుకొంటుందని గౌరవ సభ్యులకు తెలియచేస్తున్నాను. వారు పొల్యూషన్ ఇతరత్రా విషయాలు ప్రస్తావించారు. వారి దగ్గర ఉన్న సమాచారాన్ని, విజ్ఞప్తులను ఆ డిపార్టుమెంటుకు పంపించాలని తెలియచేస్తున్నాను. ఈ భూమిని మాత్రం హేండోవర్ చేసుకోవడానికి ప్రభుత్వం ఇనిషియేట్ చేయడం జరిగింది. ఇప్పటికే కొంత తీసుకోవడం జరిగింది. ఇంకా తీసుకోవలసింది కూడా తీసుకొంటామని, దానిపై తీసుకోవలసిన చర్యలన్ని తీసుకోవడానికి డిపార్టుమెంటు అధికారులకు ఇన్‌స్ట్రక్షన్స్ ఇస్తున్నాము.

మ.12.00

స్వల్ప వ్యవధి ప్రశ్నలు
అనంతపురంలో భూగర్భ విద్యుత్ వ్యవస్థ

స్వల్ప వ్యవధి ప్రశ్న నెం .270 ఎ (1533-జి)

సర్వశ్రీ బి. గురునాథరెడ్డి(అనంతపురం అర్బన్), కె.రామచంద్రారెడ్డి (రాయదుర్గం) , ఎస్.శైలజానాథ్ (శింగనమల) - గౌరవనీయులైన మున్సిపల్ పరిపాలన, పట్టణాభివృద్ధి శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా ;

అ) రాష్ట్రంలోని మున్సిపల్ కార్పోరేషన్‌లలో రోడ్ల మధ్యలో ఉండి ట్రాఫిక్‌కు అవరోధం కలిగిస్తున్న కరెంటు స్తంభాలను తొలగించడానికి ఏదైనా ప్రతిపాదన ఉందా ;

ఆ) వాటిని తొలగించడానికి అనంతపురం జిల్లాలో భూగర్భ విద్యుద్దీకరణ వ్యవస్థను ఏర్పాటు చేయడానికి ఏదైనా ప్రతిపాదన ఉందా ;

ఇ) అయితే, పనులను ఎప్పటిలోగా ప్రారంభించడమవుతుంది, ఎప్పటిలోగా పూర్తి చేయడమవుతుంది?

మున్సిపల్ పరిపాలన, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి(శ్రీ ఆనం రామనారాయణ రెడ్డి):

అ) అవునండీ

ఆ) అవునండీ. అనంతపురం మున్సిపల్ కార్పోరేషనులోని ఆరు ప్రదేశాల వద్ద.

ఇ) పనులను మూడు మాసాల కాల వ్యవధిలో పూర్తి చేయడమవుతుంది.

శ్రీ బి.గురునాథరెడ్డి : అధ్యక్షా, మొట్టమొదటగా మాట్లాడడానికి అవకాశం ఇచ్చినందుకు మీకు నా ధన్యవాదాలు తెలియజేసుకుంటున్నాను. అలాగే ముస్లిం సోదరులకు నాలుగు శాతం రిజర్వేషన్ కల్పించే విధంగా చర్యలు తీసుకున్నటువంటి గౌరవ ముఖ్యమంత్రిగారికి నా నియోజకవర్గ ప్రజల తరపున ధన్యవాదాలు తెలియజేసుకుంటున్నాను.

అధ్యక్షా, అనంతపురం పట్టణంలో ట్రాఫిక్ సమస్య తీవ్రంగా ఉంది. ట్రాఫిక్‌కు పూర్తి అడ్డంకిగా మారిన విద్యుత్ స్తంభాలు పట్టణ ప్రజలను ప్రమాదాలకు గురి చేస్తున్నాయి. ఆ విద్యుత్ స్తంభాలను తొలగించి తద్వారా ట్రాఫిక్ సమస్యను పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాను. అంతేగాకుండా పెద్దపెద్ద కాలనీలలో విద్యుత్ స్తంభాలకు, తీగెలకు అడ్డు వస్తున్నాయని చెప్పి చెట్లను నరికేస్తున్నారు. ఆవిధంగా చెట్లను నరకడం వల్ల పర్యావరణం దెబ్బతింటోంది. మా అనంతపురం పట్టణం వర్షపాతం చాలా తక్కువగా వున్న ప్రాంతం . ఈవిధంగా చెట్లను నరకడం మూలంగా వర్షపాతం ఇంకా తగ్గిపోయే ప్రమాదం వుంది. అనంతపురం పట్టణంలో మిద్దెలపై విద్యుత్ తీగలు వేలాడుతున్నందువల్ల ప్రజలు చాలా ప్రమాదాలకు గురవుతున్నారు. వీటి వల్ల చాలా మంది మృత్యువాత

పడిన మాట వాస్తవం . ఎలక్ట్రికల్ పోల్స్ రోడ్డు మధ్యలో ఉన్నందువల్ల పట్టణంలో చాలా చోట్ల ఎన్‌క్రోచ్‌మెంట్స్ జరుగుతున్నాయి. అనంతపురం పట్టణానికి సంబంధించి ఒక మాస్టర్ ప్లాన్ తయారుచేయడం జరిగింది. ఈ మాస్టర్ ప్లాన్ ప్రకారం రోడ్లు నిర్మించేటపుడు రోడ్ల మధ్యభాగంలో విద్యుత్ స్తంభాలను ఏర్పాటు చేస్తే ఏవిధమైన ఎన్‌క్రోచ్‌మెంట్స్ జరగడానికి అవకాశం ఉండదు. రోడ్ల అభివృద్ధికోసం ఈ మధ్యనే మాకు గౌరవ ముఖ్యమంత్రిగారు దాదాపుగా రూ.10కోట్లను ఇవ్వడం జరిగింది. ఆ పనులకు టెండర్లు కూడా పిలిచారు, పనులను త్వరలోనే ప్రారంభించడం జరుగుతుంది. అంతకు ముందే ఈ విద్యుత్ స్తంభాలను తొలగిస్తే, ప్రజల అవసరాలను తీర్చే విధంగా, ఇబ్బంది లేకుండా మెరుగైన రోడ్లను ఏర్పాటు చేయడానికి వీలవుతుంది, ఆ మేరకు చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను. విద్యుత్ స్తంభాలు రోడ్ల మధ్యలో ఉండడం మూలంగా అనంతపురం పట్టణంలో ప్రజలు తీవ్ర అసౌకర్యానికి గురవుతున్నారు. కావున ఈవిధంగా రోడ్డు మధ్యలో వుండే విద్యుత్ స్తంభాలను తొలగించి అనంతపురం పట్టణంలో అండర్‌గ్రౌండ్ కేబుల్‌ను ఏర్పాటు చేస్తే పట్టణం డెవలప్ కావడానికి అవకాశం ఉంటుంది. ఆ మేరకు చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాను. ఎలక్ట్రిసిటీ డిపార్టుమెంటు మరియు మున్సిపల్ డిపార్టుమెంటు వాళ్లు ఇద్దరూ కలిసి ఒక స్పెషల్ టీమును ఏర్పాటు చేసి ఈ ఆక్రమణలను తొలగించే విధంగా చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను.

డాక్టర్ యస్. శైలజానాథ్: అధ్యక్షా, ఈవిషయంపై కొంచెం సీరియస్‌గా ఆలోచించాలని మంత్రిగారిని కోరుతున్నాను. చాలాసార్లు ఈ అసెంబ్లీలో చెట్ల గురించి మనం మాట్లాడుకున్నాం . చెట్లను నిట్టనిలువునా విచక్షణా రహితంగా నరికేస్తుంటే పసిపిల్లలను నరికేసినంత బాధేస్తోంది. కొద్దిగా పెరగ్గానే కొడవలి/గొడ్డలితో నరికేస్తున్నారు. చెట్ల నరికివేతను నివారించడానికి విద్యుత్‌శాఖతో మాట్లాడి అండర్‌గ్రౌండ్ కేబుల్ వేయించండి. చెట్లకు అడ్డం లేకుండా వేయించండి. అసలే ఎడారిగా మారుతున్న అనంతపురంలో చెట్ట జోలికి వెళ్లకుండా విద్యుత్ మరియు మున్సిపల్ శాఖలకు ఆదేశాలు ఇవ్వాలని మంత్రిగారిని కోరుతున్నాను.

SRI AKBARUDDIN OWAISI (CHANDRAYANAGUTTA) : Mr. Speaker, Sir, as my learned friend has asked the Minister in this regard in many areas the main problem is after the road widening is taken up the electrical polls which need to be removed are not removed. The Municipal Corporations need to give the amount to the Electricity Department for removing the electrical polls. The problem is the road gets widened but the amount is not paid to the Electricity Department to remove the electrical polls. In many areas in Municipal Corporations and in GHMC and particularly, in the Old City in my Constituency roads have been widened after a long time but because of the electrical polls not being shifted it is not serving the purpose as the amount is not paid to the Electricity Department. Through you, I request the Hon'ble Minister for Municipal Administration to please take care of this and see that the electrical polls are immediately shifted so that the purpose of road widening is really served.

శ్రీ జి. కిషన్ రెడ్డి : అధ్యక్షా, హైదరాబాదు సిటీలో కూడా అండర్‌గ్రౌండ్ కేబుల్ వేస్తామంటున్నారు. దానికి సంబంధించి జిహెచ్‌యంసి-ఎలక్ట్రిసిటీ డిపార్టుమెంటుతో సమన్వయం చేసుకుని పనులు చేపట్టాలి. హైదరాబాదు సిటీలో చూడండి, రోడ్ల మధ్యలో వుండే ఎలక్ట్రిక్ పోల్స్ మీద కొన్ని వందల వైర్లు వేలాడుతుంటాయి. ఎవరి మీదా నియంత్రణ లేదు. ఆ వైర్లు అలా వేలాడుతూనో లేక ఊడి నేలమీద

పడుతున్నందువల్ల మోటారు సైకిళ్లపై వెళ్లేవారికి యాక్సిడెంట్స్ అవుతున్నాయి. కాబట్టి జిహెచ్‌యంసి దానిపై నియంత్రణ ఉంచుకోవలసిన అవసరం వుంది. హైదరాబాదులో లిబర్టీ నుంచి హిమాయత్‌నగర్ వరకు రోడ్డు వైడెనింగ్ జరిగి ఐదు సంవత్సరాలు అయింది. కానీ అక్కడ వున్న ఎలక్ట్రిక్ పోల్స్ మాత్రం షిఫ్ట్ కాలేదు . రోడ్ వైడెనింగ్ మీద కొన్ని వందల కోట్లు ఖర్చు పెడుతున్నామే తప్ప, సదరు రోడ్లను పూర్తి స్థాయిలో ఉపయోగించుకోలేకపోతున్నాం, రోడ్డు మధ్యలో ఉండే ఆ ఎలక్ట్రిక్ పోల్స్‌ను షిఫ్ట్ చేస్తే ఆ రోడ్లను పూర్తి స్థాయిలో ఉపయోగించుకోవచ్చు . శంకర్‌మఠ్ ఎదురుగా కూడా రోడ్ వైడెనింగ్ జరిగింది. అక్కడ కూడా విద్యుత్ స్తంభాలను షిఫ్ట్ చేయలేదు. ఆరో నెంబర్ చౌరస్తా(అంబర్‌పేట్) దగ్గర కూడా రోడ్ వైడెనింగ్ పూర్తి అయింది. అది నేషనల్ హైవే. రోడ్డు విస్తరణ కార్యక్రమం పూర్తయినా విద్యుత్ స్తంభాలను రోడ్డు మధ్యనుంచి షిఫ్ట్ చేయని కారణంగా ఆ రోడ్డును సరిగా ఉపయోగించుకోలేక పోతున్నాం . ఎక్కడెక్కడైతే రోడ్ వైడెనింగ్ జరిగిందో అక్కడ వెంటనే యుద్ధ ప్రాతిపదిక మీద ఎలక్ట్రిక్ పోల్స్‌ను షిఫ్ట్ చేయవలసిన అవసరం వుంది. ఈరోజు ఎలక్ట్రిక్ పోల్స్ మీద ప్రైవేటు కేబుల్స్ వాళ్లు వందల వైర్లు వేస్తున్నారు. అది చాలా వికారంగా వుంది, బ్యూటీ పోతోంది. వాటి మీద ఎవరి నియంత్రణ లేదు. ఇష్టం వచ్చినట్లుగా వేస్తున్నారు కాబట్టి దాని మీద పూర్తి నియంత్రణ తెచ్చుకునే విధంగా జియచ్‌యంసి ప్రయత్నం చేయాలని కోరుతున్నాను.

శ్రీ యల్. రమణ : అధ్యక్షా, మున్సిపల్ శాఖా మంత్రిగారు రోడ్ వైడెనింగ్ గురించి చెప్పారు. రోజురోజుకూ పట్టణ ప్రజానీకం పెరగడం, దాని మూలంగా ట్రాఫిక్ సమస్యలు పెరిగి అనేక ఇబ్బందులు వస్తున్నాయి. రోడ్ల విస్తరణ కార్యక్రమం చేపట్టిన చోట్ల తమ ఆస్తులను కోల్పోతున్న ప్రైవేటు వ్యక్తులు హైకోర్టు లేదా ఇతర కోర్టుల ద్వారా స్టేలు తెస్తుండడంతో పనులు నిలిచిపోతున్నాయి. దాని వల్ల అనుకున్న మేరకు పనులు జరగక, ఆశించిన ప్రయోజనాలు చేకూరడం లేదు. రోడ్ల విస్తరణ జరుగుతున్న చోట ప్రభుత్వ స్థలాలుంటే వాటిని నష్టపోతున్న వారికి ఇస్తే వారు స్వచ్ఛందంగా ముందుకు వచ్చే అవకాశం వుంది, అదే విధంగా ఆస్తులను కోల్పోయిన వారికి సముచిత నష్టపరిహారం చెల్లించే విధంగా చర్యలు తీసుకోవాలని మీద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను. అధ్యక్షా, మా జగిత్యాల పట్టణంలో నేషనల్ హైవే వుంది. అది ప్రధానమైన రహదారి . అక్కడి ప్రజలు ముందుకు వచ్చినా నిధులు లేవని ప్రభుత్వం ఇవ్వడం లేదు. కావున మా జగిత్యాల నియోజకవర్గంలో కూడా ఈ రోడ్ల కార్యక్రమం తీసుకోవాలని కోరుతున్నాను.

శ్రీ ఆనం రామనారాయణ రెడ్డి : అధ్యక్షా, గౌరవసభ్యులు అక్బర్‌గారు, కిషన్‌రెడ్డిగారు, అలాగే రమణగారు జిహెచ్‌యంసి పరిధిలో వున్న రోడ్లు, అలాగే జగిత్యాల పట్టణం గురించి జనరల్‌గా అడిగారు. వాస్తవమే, రోడ్డు వైడెనింగ్ జరిగినపుడు అనాదిగా అక్కడ వుండే ఎలక్రిక్ పోల్స్ అన్నీ రోడ్డు మధ్యకు రావడం జరుగుతుంది, వాటిని షిఫ్ట్ చేయడానికి ట్రాన్స్‌కో అధికారులతో – జిహెచ్‌యంసి అధికారులు గానీ, మున్సిపల్ అధికారులు గానీ సమన్వయం చేసుకోవలసిన అవసరం ఉంది. అలాగే పోల్స్ షిఫ్టింగ్‌కు కావలసిన ఎస్టిమేట్స్‌ను ట్రాన్స్‌కో అధికారులు ప్రిపేర్ చేసి ఇచ్చిన తర్వాత, ఆ మొత్తాన్ని మున్సిపల్ కార్పోరేషన్ అధికారులు చెల్లించవలసిన అవసరం వుంది. అది చెల్లించిన వెంటనే ట్రాన్స్‌కో అధికారులు ఆ పనులు చేపట్టి వెడల్పు చేసిన రోడ్లను పూర్తిగా ఉపయోగంలోకి తీసుకరావలసిన అవసరం వుంది. గౌరవ సభ్యులు చెప్పిన దాంట్లో వాస్తవం వుంది. ఎక్కడెక్కడ అలాంటివి మిగిలిపోయి వున్నాయో వాటి మీద జిహెచ్‌యంసి అధికారులు గానీ, జగిత్యాల మున్సిపల్ అధికారులు గానీ దృష్టి సారించి, ట్రాన్స్‌కో

అధికారులతో సమన్వయం చేసుకుని, ఎక్కడైతే రోడ్లు వెడల్పు చేశామో ఆ రోడ్లను ఉపయోగంలోకి తీసుకరావడానికి అన్ని చర్యలు తీసుకోవడం జరుగుతుంది.

ప్రధానంగా ఈ ప్రశ్నలో అనంతపురం పట్టణానికి సంబంధించిన విషయాలను గౌరవ సభ్యులు గురునాథరెడ్డిగారు, శైలజానాథ్‌గారు అడిగారు. అనంతపురం పట్టణంలో రోడ్లు వెడల్పు చేశాక 267 పోల్స్ అడ్డంకిగా వున్నాయన్నది మాకున్న సమాచారం . ఈ 267 పోల్స్‌ను షిఫ్ట్ చేయడానికి tentative గా రూ.21లక్షలు ఖర్చవుతుందని ట్రాన్స్‌కో అధికారులు అన్నారు. టౌన్‌లో చెట్లను నరికేస్తున్నారనే మాట శైలజానాథ్‌గారు చెప్పారు. ఎక్కడెక్కడైతే జంక్షన్స్ వున్నాయో వాటి పరిధిలో అండర్‌గ్రౌండ్ కేబుల్ వేయాలని అనంతపురం మున్సిపల్ కార్పోరేషన్ మరియు ట్రాన్స్‌కో అధికారులు సమన్వయం చేసుకుని ఆలోచన చేయడం జరిగింది. వాటికి కూడా ట్రాన్స్‌కో అధికారులు అంచనాలు తయారు చేస్తున్నారు. ఆ అంచనాలు కార్పోరేషన్‌కు వచ్చిన వెంటనే కార్పోరేషన్ ఆ నిధులను చెల్లించాలి. చెల్లించిన మూడు మాసాలలో పనులను పూర్తి చేయడం జరుగుతుంది. ట్రాన్స్‌కో అధికారులతో నేను కూడా మాట్లాడి, త్వరితగతిన వాళ్లు ఎస్టిమేషన్స్ ఇవ్వడానికి చర్యలు తీసుకుంటామని గౌరవ సభ్యులకు మీద్వారా తెలియజేస్తున్నాను.

స్వల్ప వ్యవధి ప్రశ్న నెం.270 బి (1532 యు)

MR. SPEAKER: The Short Notice Question No.1532-U is postponed at the request of the Member. Now, Statement by the Hon'ble Chief Minister.

నక్షత్రపు గుర్తులేని ప్రశ్నలు – వ్రాతపూర్వక సమాధానములు(అనుబంధం –1)

మ.12.10

ప్రకటన

ముస్లిమ్ మైనారిటీలకు నాలుగు శాతం రిజర్వేషన్‌ను వర్తింప చేయుటకై సుప్రీం కోర్టు ఉత్తర్వుల గురించి ముఖ్యమంత్రి ప్రకటన.

(అనుబంధం –2)

శ్రీ నారా చంద్రబాబునాయుడు(కుప్పం) : అధ్యక్షా, ఇదే హౌస్‌లో మనందరం మొదటి నుండి ముస్లిం మైనారిటీలకు రిజర్వేషన్ గురించి ఆవేదన చెందాము. ఈ విషయంలో అందరం సంఘీభావం తెలిపాము. అన్ని జాగ్రత్తలు తీసుకోమని అనేకసార్లు చెప్పాము. ఈరోజు సుప్రీంకోర్టు ఇంటీరియమ్ ఆర్డర్స్ ఇవ్వడం , అందులో స్టే ఇచ్చి కేస్ పోస్ట్ చేశారు. వారు చేసిన నిర్ణయాన్ని తెలుగుదేశం పార్టీ పూర్తిగా సమర్థిస్తూ అభినందిస్తుంది. దీనివల్ల కొంతవరకు రిలీఫ్ వచ్చింది. దీనివల్ల 11వేలమంది విద్యార్థులకు సీట్లు, ఉద్యోగాలలో నాలుగు శాతం రిజర్వేషన్ వచ్చే అవకాశం ఉంది. దీనిని మనస్ఫూర్తిగా స్వాగతిస్తున్నాము.

ఈ రిజర్వేషన్లు కంటిన్యూ అయ్యే విధంగా, సుప్రీంకోర్టులో మంచి అడ్వకేట్లును పెట్టి ఆర్గుమెంట్లు చేయించి, కేసు గెలిచేలా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాను. ముస్లింలు కూడా చాలా వెనుకబడి ఉన్నారు. వారిలో పేదవారు ఉన్నారు. విద్యావరంగా వెనుకబడిన వారున్నారు. దీనిని స్వాగతిస్తూ మనం కొన్ని నిర్ణయాలు తీసుకోవాలి. స్థానికసంస్థలలో రిజర్వేషన్లును కంటిన్యూ చేయడం కోసం నాలుగుశాతం మనం పెట్టాము. దానిని పెంచి పదిశాతం చేస్తే పూర్తిగా స్వాగతిస్తాము.15 శాతం అయితే మాకేమి అభ్యంతరం లేదు. మైనారిటీస్ కూడా మెజారిటీలతో సమానంగా అన్ని విధాలుగా ప్రాతినిధ్యం పహిస్తే వారిలో కాన్ఫిడెన్సు వస్తుంది. మహిళా రిజర్వేషన్లుకు సంబంధించి కేంద్రప్రభుత్వం రాజ్యసభలో బిజెపితో కలిసి ఎన్డిఎ సపోర్ట్‌తో పాస్ చేయించారు. మైనారిటీలకు, ఒబిసిలకు రిజర్వేషన్ వచ్చే విధంగా లీడ్ తీసుకొని పాస్ చేయించాలని కోరుతున్నాము. దీనికి సంబంధించి కేంద్రంలో పూర్తిగా ఎన్డిఎ సహకారంతో ఎలా చేశారో అలాగే సహకరించాలని కోరుతున్నాను. దీనికి తెలుగుదేశం పార్టీ పూర్తిగా సహకరిస్తుంది. దీనికి రాజ్యాంగ సవరణ చేపిస్తే అందరికంటే ముందుండి సహకరిస్తాము.

శ్రీ కురసాల కన్నబాబుః ముస్లిం మైనారిటీలకు సంబంధించి నాలుగుశాతం రిజర్వేషన్లు అమలు చేయడానికిగాను సుప్రీంకోర్టు ఇచ్చిన స్టే ఉత్తర్వులను ప్రజారాజ్యం పార్టీ స్వాగతిస్తుంది. ఇది చాలా మంచి పరిణామము. చిరకాలంగా ఇది న్యాయానికి సంబంధించిన వ్యవహారం మధ్యలో చిక్కుకుని ముస్లిం విద్యార్థులు ఫలితాలను పొందలేని పరిస్థితి ఏర్పడింది. ఈ స్టే వల్ల వచ్చే విద్యాసంవత్సరంలో దీనిని అమలు చేయడానికి ఎలాంటి చర్యలు తీసుకోవాలని, అవన్నీ ముందుగా ఆలోచించి న్యాయపరమైన అంశాలను కూడా పరిగణనలోనికి తీసుకొని వచ్చే విద్యా సంవత్సరంలో విద్యార్థులు నష్టపోకుండా చూడాలని కోరుతున్నాము. దీనిని ఖచ్చితంగా అమలుచేయడానికి ప్రభుత్వం కృషి చేయాలని ప్రజారాజ్యం పార్టీ కోరుకుంటుంది.

جناب اکبرالدین اویسی (Sri Akbaruddin Owaisi, Chandrayangutta Constituency): محترم اسپیکر صاحب! میں مجلس اتحادالمسلمین کی طرف سے ریاستی حکومت، بالخصوص وزیر اعلیٰ، جناب روشیا صاحب، ان کی ساری Cabinet ،بی۔سی۔ویلفیر منسٹر، جناب مکیش گوڑ صاحب اور منسٹر اقلیتی بہبود، جناب احمداللہ صاحب کو مبارکباد دیتا ہوں کہ یہ ایک بہت بڑی کامیابی ہے جو ریاستی حکومت نے حاصل کی۔ یہ بھی ایک حقیقت ہے کہ جب سے روشیا صاحب نے آندھراپردیش کے چیف منسٹر کی حیثیت سے ذمہ داری کو سنبھالا، وہ بڑے ہی آزمائش سے گذر رہے تھے، ہر روز نئے نئے مسائل تھے، اور میں سمجھتا ہوں کہ یہ ایک major کامیابی ہے، ایک major victory ہے روشیا صاحب کی، اور پہلی major victory ہے۔ میں یہ امید کرتا ہوں کہ یہاں سے میابی کا سلسلہ اور آگے بڑھے گا اور حکومت کو اور بھی کامیابیاں ملیں گی۔ لیکن یہ بھی ضرور ہے کہ اس فیصلہ کے بعد آج سارے ہندوستان میں وہ مایوس مسلمانوں کو ایک امید کی کرن ضرور نظر آرہی ہے کہ جب ریاستِ آندھراپردیش میں پسماندہ مسلمانوں کو تحفظات دئے جاسکتے ہیں، تو کیوں نہیں ہم کو بھی دئے جائیں۔ تو یہ message، یہ پیغام ریاستِ آندھراپردیش سے سارے ہندوستان کو بھی جارہا ہے، اور میں امید کرتا ہوں کہ یو۔پی۔اے۔ حکومت رنگناتھ مشرا کمیشن کی جو سفارشات ہیں، یعنی دس فیصد مسلمانوں کے لئے تحفظات دینا، اس پر بھی عمل کرے گی۔ تو میں چیف منسٹر صاحب کو، ان کی Cabinet کو اور ان کے وزراء کو، ساروں کو مبارک بادی دیتا ہوں اور یہ امید کرتا ہوں کہ آگے بھی ہم کو جو کامیابی ملنی ہے، ضرور موثر طریقہ سے اس کی نمائندگی ہوگی اور کامیابی ملے گی۔ میں آخر میں یہ بھی ضرور کہوں گا کہ مسلمانوں کے لئے یہ ایک بہت بڑی خوشی کا موقع ہے اور ساری ریاست میں مسلمانوں نے جشن منایا، مٹھائیاں تقسیم کیں اور خوشیاں منائیں۔ تاریخِ آزادی سے لے کر آج تک کئی مرتبہ مسلمانوں کو خوشیاں آئیں، لیکن میں سمجھتا ہوں کہ یہ خوشی جو ہمارے لئے بہت بڑی خوشی ہے، اس کے لئے میں حکومت کو مبارک بادی دیتا ہوں۔ آخر میں میں سمجھتا ہوں کہ میرا اخلاقی فریضہ بنتا ہے کہ میں مسلمانوں کی جانب سے چندرابابو نائیڈو صاحب اور تلگودیشم پارٹی کا بھی شکریہ ادا کروں کہ انہوں نے بھی مسلمانوں کے تحفظات کے تعلق سے ہمارا ساتھ دیا اور جدوجہد کی۔ سی۔پی۔آئی۔ اور سی۔پی۔ایم۔ نے بھی مسلمانوں کو تحفظات کے تعلق سے تائید کی، اور مجھے اس بات پر بھی مسرت ہے کہ بی۔جے۔پی۔ نے بھی اپنے موقف میں ترمیم لاتے ہوئے کہا کہ پچھڑے مسلمانوں کو ضرور تحفظات دئے جانے چاہئیں۔ تو میں اس ایوان کی پورے سیاسی جماعتوں کا شکریہ ادا کرتا ہوں اور امید کرتا ہوں کہ جو جو بھی benefits اور مراعات بی۔سیز۔ کو دئے گئے ہیں، وہ سارے مراعات اس ریاست میں بی۔سی۔ای۔ کیاٹگری کو بھی دئے جائیں گے۔ آپ تمام کا بہت بہت شکریہ۔ میں بھول چکا، پرجاراجیم پارٹی کا بھی میں شکریہ ادا کرتا ہوں اور ہمارے لوک ستا پارٹی کا بھی شکریہ ادا کرتا ہوں، کہ ساری پارٹیوں نے مسلمانوں کے لئے یہ جدوجہد کی ہے، اور آگے بھی امید کرتا ہوں کہ اسی طریقہ سے مسلمانوں کے مسائل کے سلسلہ میں تمام سیاسی جماعتوں کا تعاون رہے گا۔ شکریہ اسپیکر صاحب۔

మ 12.20

శ్రీ జి. మల్లేష్ ः సర్, ఎట్టకేలకు ఒక వివాదం పరిష్కారం కావడం మాకు ఆనందముగా వుంది. జ్యూడిషి యరీకి, లెజిస్లేచర్‌కి మధ్య ఒక విఘాతం ఏర్పడినటువంటి పరిస్థితి వచ్చి గందరగోళం అయినటువంటి పరి స్థితికి దారి తీసిన విషయం వాస్తవము. ఏమైనా సుప్రీం కోర్టు 25వ తారీఖు నాడు స్టే ఆర్డర్ ఇచ్చింది. ఇది చాలా ఆనందదాయకమైనది. అందుకు ప్రయత్నించినటువంటి ప్రభుత్వాన్ని మేము అభినందిస్తున్నాము. భారతదే

శంలోనే వామపక్షాలు అధికారంలో వున్న పశ్చిమ బెంగాల్‌లో పది శాతం చేసి ముస్లింల పట్ల విధేయత ప్రకటించి ఆదర్శనీయమైనటువంటి పాత్ర నిర్వహించడం జరిగింది. ఇవాళ క్రిమీలేయర్ అనే పేరుతో చాలా వివాదమైన టువంటి సమస్యలు వున్నాయి. అయితే ఇవాళ రాజ్యాంగానికి, రాజ్యాంగాన్ని ఇది చేసేటటువంటి చట్ట సభలకు మధ్యన వివాదం తొలగిపోవలసిన అవసరం అనేది వున్నది. అందుకు జనాభా ప్రాతిపదిక పైన మరిన్ని హక్కులు రావాలి. ఏమైనప్పటికీ మన ఆంధ్ర ప్రదేశ్‌లో ముస్లిం మైనారిటీలకు పది శాతం రావాలని మేము కోరుతున్నాము. కనీసం 4 శాతం అయినా ఈ క్రిమీలేయర్‌కు భిన్నంగా వచ్చిందానికి హర్షాన్ని వ్యక్తం చేయడం జరుగుతూ వున్నది.

శ్రీ జి. కిషన్ రెడ్డి : అధ్యక్షా, సుప్రీం కోర్టు ఇచ్చిన జడ్జిమెంట్ తాత్కాలికంగా ఈ విద్యా సంవత్సరం నిమిత్తం ఇవ్వడం జరిగింది. ఖచ్చితంగా ధర్మాసనం పూర్తి స్థాయి విచారించి న్యాయం చేకూరుస్తుందని అనుకుంటున్నాము. ఎందుకంటే, ఈ రోజు ఒక్క ముస్లింలలోనే కాదు మిగతా రిజర్వేషన్ పరిధిలో రానటువంటి కులాలు ఏవైతే వున్నాయో, ఆ కులాలలో కూడా పేదవాళ్లు వున్నారు. అందరికీ కలిపి ఎకనామికల్ బ్యాక్‌వర్డ్ క్రింద కల్పించాలన్నది నా స్టాండ్, కానీ మతం పేరిట రిజర్వేషన్ వుండకూడదు. ఖచ్చితంగా బిజెపి తరపున మేము వ్యతిరేకిస్తున్నాము ఎందుకంటే ఈరోజు డ్రాపవుట్స్, దళితులకు సంబంధించి ఈరోజు 10వ తరగతిలో డ్రాప వుట్స్ 70 శాతం వుంది. షెడ్యూలు ట్రైబ్స్‌లో 83 శాతం. .61 శాతం డ్రాపవుట్స్ ట్రైబల్‌లో వుంది ఈరోజు. కాబట్టి దళితులకు గానీ, గిరిజనులకు గానీ డ్రాపవుట్స్ చాలా వుంది. అదే విధంగా చిన్న విషయం. అన్ని రాజకీయ పార్టీలు ఆలోచన చేయాలి. ఈరోజు 4శాతం రిజర్వేషన్ పేరు మీద మనం చట్టం మార్చుకున్నా కూడా ఇటీవల జిహెచ్ఎంసి ఎన్నికలలో 33 శాతం బలహీన వర్గాలకు ఇస్తే వాళ్లకు ఇచ్చినటువంటి 50 సీట్లలో 18 సీట్లు బి.సియేతరులు గెలిచారు, ముస్లింలు గెలిచారు. ఆ రకంగా 4 శాతం కాదు, చాలా సీట్లలో వాళ్లు గెలిచారు. కాబట్టి ఇది బలహీన వర్గాలకు కూడా సపరేట్‌గా ఇస్తే ఆలోచన చేయవచ్చు. కానీ బిసిలకు ఇచ్చినటువంటి 33శాతంలోనే, బిసిలకు ఇచ్చినటువంటి 50 సీట్లలో 18 సీట్లు ముస్లింలు గెలిచారు. బిసిలకు అన్యాయం జరుగుతుంది. మీరు కావాలంటే 4శాతం వేరే ఆలోచన చెయ్యండి తప్ప బిసిలకు అన్యాయం చేసే విషయంలో వివిధ రాజకీయ పార్టీలు, శాసన సభ కూడా బలహీన వర్గాలకు జవాబు చెప్పవలసిన అవసరం వుందని చెప్పి నేను కోరుకుంటున్నాను.

శ్రీ ఆనం రామనారాయణ రెడ్డి : అధ్యక్షా, నేను గౌరవసభ్యులు చెప్పిందాని ఇస్యూలోకి పోయి కాంట్రావర్సీ చేయదలచుకోలేదు. వారు ఇప్పటికే రెండు, మూడు దఫాలు జిహెచ్ఎంసి ఎన్నికల కార్యక్రమంలో ఏదో తప్పు జరిగిందనే భావన వచ్చేట్లుగా మాట్లాడుతున్నారు. జిహెచ్ఎంసి ఎన్నికలు ఈ రాష్ట్ర ప్రభుత్వం మాకు వున్న పరిధిలో మేము చట్ట ప్రకారంగా ఎన్నికలు నిర్వహించడం జరిగింది. దీనిలో ఏ ఒక్క తప్పు జరగలేదనే విషయం తమ ద్వారా గౌరవ సభ్యులకు, సభకు తెలియజేస్తున్నాను.

శ్రీ జూలకంటి రంగారెడ్డి : అధ్యక్షా, ముస్లిం మైనారిటీ వర్గాలకు సంబంధించిన 4 శాతం రిజర్వేషన్ విషయంలో సుప్రీం కోర్టు ఇచ్చిన స్టే హర్షించదగినటువంటి విషయం. ఈ స్టే ఇవ్వడానికి ప్రభుత్వం తరపున సరైన న్యాయవాదులను పెట్టి, స్టే రావడానికి ప్రయత్నం చేసిన ప్రభుత్వాన్ని, గౌరవ ముఖ్యమంత్రి గారిని ప్రత్యేకంగా అభినందిస్తున్నాను. ఇప్పుడు దేశం మొత్తంలో పది శాతం రిజర్వేషన్‌ను ముస్లిం మైనారిటీలకు ఇవ్వడమనేది న్యాయమని చెప్పి ఇవాళ ప్రభుత్వం నియమించిన అనేక కమిటీలు సిఫార్స్ చెయ్యడం జరిగింది. దానికి అనుగుణంగానే వెస్ట్ బెంగాల్ గవర్నమెంటు వాళ్లు ఒక నిర్ణయం తీసుకున్నారు. జనాభా ప్రాతిపదిక పైన 11 శాతం

జనాభా వుంది కాబట్టి మన గవర్నమెంటు కూడా పది శాతం రిజర్వేషన్ కల్పించడానికి ఒక ఆలోచన చెయ్యాలి. అవసరమైతే రాజ్యాంగం సవరణ చేసి అయినా వాళ్లకు పది శాతం రిజర్వేషన్ కల్పించడం అనేది అవసరం. ఈ రిజర్వేషన్ల యొక్క అవసరం లేనటువంటి సమాజం ఏర్పడేంత వరకూ ఈ రిజర్వేషన్లు జనాభా ప్రాతిపదిక పైన వెనుకబడిన వర్గాలకు ఇవ్వడమనేది భావ్యం, న్యాయం. కాబట్టి ఆ పది శాతం విషయంలో ఆలోచన చేయాలని చెప్పి కోరుతున్నాను.

డా.యన్. జయప్రకాష్ నారాయణ(కూకట్‌పల్లి) : మతంతో సంబంధం లేకుండా, వెనుకబాటుతనంతో వున్నటువంటి వర్గాలన్నింటిని కూడా గుర్తించి ఈ రిజర్వేషన్ అమలు చెయ్యడానికి ప్రభుత్వం చిత్తశుద్ధితో ఆలోచన చేసింది. వారిని మనసారా అభినందిస్తున్నాను. ఇది మతానికి సంబంధించిన విషయం కాదు. మళ్లీ, మళ్లీ రాజకీయ లబ్ధి కోసం ముస్లిం మైనారిటీలు అనబోకండి. మతానికి అతీతంగా వెనుకుబాటుతనం వారిని గుర్తించితే సుప్రీం కోర్టు దానిని అంగీకరిస్తుంది గానీ మతం పేరుతో అంటే మళ్లీ ఇవ్వలేకపోతుంది. రెండవ అంశం ఏమంటే దయచేసి ఇప్పటికైనా దీనిలో ప్రతి వర్గానికి సంబంధించిన సమాచారాన్ని సేకరించండి. శాస్త్రీయంగా అర్హులైన పేదలకు ఫలితాలు వచ్చేట్లుగా చెయ్యండి. లేకపోతే మళ్లీ రేపొద్దున ఈ పేరుతో అర్హులైన పేదలు ఫలితం పొందకుండా వుంటే అన్యాయం జరుగుతుంది. 3వ అంశం ఏమంటే రాష్ట్రంలో ఈ వర్గాల జనాభా– అంటే ఏ వర్గాలకు అయితే 4 శాతం కేటాయించామో అది ఒక్కో ప్రాంతములో ఒక్కో రకంగా వుంటుంది. మన రాష్ట్రంలో నియామకాలు ఈ జోనల్ సిస్టం వల్ల ఒక జిల్లాకు గానీ, ఒక జోన్‌కు గానీ పరిమితం అవుతున్నాయి. కాబట్టి మళ్లీ ఈ వర్గాలలో ఆ జిల్లాలో, ఆ జోన్‌లో వున్న జనాభాను పరిగణనలోనికి తీసుకొని ఆ దామాషా ప్రకారం పంచినట్లయితే రాయలసీమ, తెలంగాణాలో ఎక్కువ సంఖ్యలో వున్న ఈ వర్గాలకు న్యాయం జరుగుతుంది. లేకపోతే ఊరికే గుడ్డిగా అమలు చేసినట్లయితే న్యాయం జరగదు. చివరి అంశమేమంటే 112 బిసి కులాలు మమ్ములను కూడా చేర్చాలని కోరుతున్నారు. వాటిని వెంటనే పరిశీలించమని దయచేసి బిసి కమీషన్‌ను కోరండి. దానిలో వున్నటువంటి సాధ్యా,సాధ్యాలను బట్టి అక్కడ వున్నటువంటి వాస్తవాలను బట్టి ఏ మేరకు వారికి ఇవ్వవచ్చో మనం నిర్ణయం చేసినట్లయితే త్వరగా ఊరట కలుగుతుంది. లేకపోతే కేవలం కొంత మందికి మీరు రాజకీయ లబ్ధి చేస్తున్నారు, మమ్ములను అన్యాయం చేస్తున్నారు అన్న భావం వచ్చి మళ్లీ సమాజంలో వైరుధ్యాలు వస్తాయి, వైషమ్యాలు లేకుండా చెయ్యండి. చివరగా వచ్చే 10,15 ఏళ్లలో విద్య మీద, ఆరోగ్యం మీద, పేదరిక నిర్మూలన మీద, నైపుణ్యం మీద నిజాయితీగా శ్రద్ధ పెట్టి ఈ రిజర్వేషన్ అవసరం లేని సమాజాన్ని నిర్మించండి గానీ, రిజర్వేషన్‌ను నిరంతరం కొనసాగించేలా చేసి ఆ పేరుతో ఓట్లు బ్యాంకులుగా మార్చేసే సమాజం మాత్రం ఈ దేశానికి మంచిది కాదు, రాజకీయానికి మంచిది కాదు, ఎల్లకాలం ఇది నిలవదు. కాబట్టి దాని మీద దృష్టి పెట్టమని కోరుతూ, మీకు నమస్కరిస్తూ సెలవు తీసుకుంటున్నాను.

جناب شاہ جہاں باشاہ (Sri Shahjahan Basha, Madanapalle Constituency): محترم اسپیکر صاحب! 2004ء کے الیکشن سے پہلے کانگریس پارٹی نے مسلمانوں سے جو وعدہ کیا تھا کہ ان کو چار فیصد تحفظات دئے جائیں گے، اپنے اس وعدہ پر باقی رہتے ہوئے، کورٹ کی جانب سے کئی احکامات کا سامنا کرتے ہوئے، کئی بار کورٹ کی جانب سے تکلیفات پیش آنے کے باوجود بھی پانچ فیصد تحفظات کو چار فیصد میں تبدیل کر کے غریب مسلمانوں کا حق ان کو دلانے میں کانگریس پارٹی 2004ء سے لے کر آج تک کامیاب ہے۔ پچھلے پانچ سالوں میں تقریباً 36,00,000 بچوں کو تحفظات دئے گئے ہیں، جس کی وجہ سے آج کئی بچوں کی زندگیوں میں خوشحالی ہے ۔ آج میں اس ایوان کے سامنے یہ بات بھی رکھنا چاہتا ہوں کہ مسلمانوں میں علم نہ ہونے کی وجہ سے، اور اپنی جائیدادوں سے متعلق درکار معلومات کے فقدان کی بنا پر انہوں نے اپنی قیمتی جائیدادوں کو گنوا دیا ہے۔ ڈاکٹر وائی۔ایس۔ راج شیکھر ریڈی صاحب نے اس وقت تحفظات کے سلسلہ میں مسلمانوں سے جو وعدہ کیا تھا، اس کو برقرار رکھنے میں کانگریس پارٹی کا ایک اہم کردار ہے۔ آج اسی کردار کو نبھانے کے لئے ہمارے چیف منسٹر، جناب روشیا صاحب بھی برابر کے شریک ہیں۔ جب میں ایک Delegation لے کر ہمارے چیف منسٹر صاحب کے پاس گیا، تو وہ ایک ہی آواز میں کہہ رہے تھے۔۔۔

ఏమైనా కానీ ఖచ్చితంగా నేను రిజర్వేషన్ కోసం వున్నాను, ఇది ఎట్టి పరిస్థితులలో కూడా ఆ రిజర్వేషన్‌కు సంబంధించి ఫేవరబుల్ ఆర్డర్ మాకు వస్తుంది. రాని పక్షంలో దానికి ఏ విధమైన చర్యలు, ఏ విధమైన సహాయం చేయాలో అవి ముస్లిం మైనారిటీల కోసం తప్పకుండా చేస్తున్నామనే పద్ధతిలో ముఖ్యమంత్రి గారు చాలాసార్లు చెప్పడం జరిగింది.

మ.12.30

అధ్యక్షా, నేను మా మైనారిటీ మినిస్టర్ గారిని కలిసినప్పుడు ఆయన అదే మాట చెప్పారు. ఈరోజు మైనారిటీలు వెనుకబడి ఉన్నారు. ఈ నాలుగు శాతం రిజర్వేషన్‌కి సంబంధించి కోర్టు ఇంటీరియం ఆర్డర్ వల్ల రిలీఫ్ దొరికింది. ఈ కేసుకు సంబంధించి ఫైనల్ ఆర్డర్ కూడా ఫేవరబుల్‌గా వస్తుందని కోరుకుంటున్నాను. ముస్లిమ్‌లకు శాశ్వతంగా నాలుగు శాతం రిజర్వేషన్‌ని ఇప్పిస్తారని కోరుతూ నాకు ఈ అవకాశం ఇచ్చినందుకు మీకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తూ సెలవుతీసుకుంటున్నాను.

MR. SPEAKER: Break for 10 minutes.

(The House then adjourned at 12.31 PM)

మ.12.40

(THE HOUSE REASSEMBLED AT 12-46 PM with HON'BLE SPEAKER IN THE CHAIR)

* * *

ప్రకటన

సమాచార మాధ్యమంచే సభా కార్య కలాపాల కవరేజ్ పై గౌరవ సభాపతి ఆదేశం

MR. SPEAKER: I would like to give a direction. This is with regard to media, covering the proceedings of the House.

During the course of various discussions and debates in the House, if any word or words are used which have defamatory or indecent or unparliamentary or undignified bearing, such word or words are expunged or removed from the Official Report of the proceedings of the House, the effect of such removal will be taken as if those word or words have not been spoken on the Floor of the House.

It is a well established practice in the parliamentary system that publication of expunged portions of the debate amounts to breach of privilege and contempt of the House. There are number of instances wherein such publications of expunged portions of the debate were considered as breach of privilege and contempt of the House and appropriate action was taken. The effect in law of an order of the Speaker expunging words, remarks or portions of the proceedings is, as if those words, remarks and portion of the proceedings have not been spoken on the Floor of the House.

Publication of expunged words or expressions would amount to breach of privilege. In view of the live-telecasting of the proceedings of the House, I would like to enlighten that when certain words or expressions have been ordered to be expunged or directed not to be recorded, the media is expected to take note of the orders and expunge or non-record such portion of the proceedings. The media

should also ensure that expunged proceedings are not being telecast in the recorded version by the electronic media or reported in the press, even though some part of the proceedings went on air at that point of time before ordering removal from the records.

In recent days, it is noticed that some of the print and electronic media have been publishing speeches made by the Members which were ordered for expunction or removal from the records. In this connection, I would like to make quite clear that now onwards serious notice will be taken of such lapses and prime facie it will be regarded as breach of privilege and contempt of the House.

MR. SPEAKER: All papers listed in the agenda deemed to have been laid on the Table.

సభా సమక్షంలో పెట్టిన పత్రం

A copy of the Statement as per the second proviso under Section-9(2) of Andhra Pradesh Fiscal Responsibility and Budget Management Act, 2005

ప్రభుత్వ ప్రతిపాదనలు

i) జోనల్/డివిజనల్ రైల్వే వినియోగదారుల సంప్రదింపుల కమిటీలకు సభ్యుల ఎన్నిక గురించి

SRI ANAM RAMNARAYAN REDDY (MINISTER FOR MUNICIPAL ADMINISTRATION) : Sir, on behalf of the Hon'ble Chief Minister, I beg to move:

"That as the railway administration at South Central Railway proposed to reconstitute the Zonal Railway Users Consultative Committee / Divisional Railway Users Consultative Committees and requested the Government to communicate the name of one Member of State Legislature to serve on each of the reconstituted Committees of ZRUCC/DRUCCs at respective places, the Assembly do proceed to elect one Member to serve on each of the ZRUCC/DRUCCs at the places detailed below.

South Central Railways:

ZRUCC	….	1 Member
DRUCC		
1) Secunderabad Division	…	1 Member
2) Hyderabad Division	…	1 Member
3) Vijayawada Division	…	1 Member
4) Guntakal Division	…	1 Member
5) Guntur Division	…	1 Member

MR. SPEAKER: Government motion moved. Now, the question is:

ము. 12.50

"That as the railway administration at South Central Railway proposed to reconstitute the Zonal Railway Users Consultative Committee / Divisional Railway Users Consultative Committees and requested the Government to communicate the name of one Member of State Legislature to serve on each of the reconstituted Committees of ZRUCC/DRUCCs at respective places, the Assembly do proceed to elect one Member to serve on each of the ZRUCC/DRUCCs at the places detailed below.

South Central Railways:

ZRUCC	….	1 Member
DRUCC		
1) Secunderabad Division	…	1 Member
2) Hyderabad Division	…	1 Member
3) Vijayawada Division	…	1 Member
4) Guntakal Division	…	1 Member
5) Guntur Division	…	1 Member

(Pause)

The motion was adopted.

ii) రాష్ట్ర కోఆర్డినేషన్ కమిటీ సభ్యులుగా ఇరువురు సభా సభ్యులను ఎన్నుకొనుట గురించి

SRI ANAM RAMNARAYAN REDDY: Sir, on behalf of the Chief Minister, I beg to move:

" That the Members of the House do proceed to elect two Members from among its Members to be members of the State Co-ordination Committee under Section 13(1)(g) of Persons with Disabilities Act, 1995."

MR. SPEAKER: Government motion moved. Now, the question is:

" That the Members of the House do proceed to elect two Members from among its Members to be members of the State Co-ordination Committee under Section 13(1)(g) of Persons with Disabilities Act, 1995."

(Pause)

The motion was adopted.

ప్రకటన

జోనల్/డివిజనల్ రైల్వే వినియోగదారుల సంప్రదింపుల కమిటీ సభ్యుల ఎన్నికలకు షెడ్యూల్ గురించి

MR. SPEAKER: I am to announce to the House that for the conduct of elections to the membership Zonal Railway Users Consultative Committee/ Divisional Railways Users Consultative Committee and for State Co-ordination Committee under Section 13 (1) (g) of Persons with Disabilities Act, 1995, I had fixed the following schedule.

1) Last date of filing nominations	….	Up to 2-00 PM of 27-03-2010
2) Date of scrutinizing the nominations	….	4-00 PM of 27-03-2010
3) Date of withdrawal of nominations	….	5-00 PM of 27-03-2010
4) Date on which poll (if necessary) will be held	….	29-03-2010.

ప్రభుత్వ బిల్లులు

i) 2010, పారిశ్రామిక వివాదాల (ఆంధ్రప్రదేశ్ సవరణ) బిల్లు

(ప్రవేశ పెట్టబడినది)

SRI R.VENKAT REDDY (MINISTER FOR COOPERATION, LABOUR AND EMPLOYMENT) : Sir, I beg to move :

"That leave be granted to introduce the Industrial Disputes (Andhra Pradesh Amendment) Bill, 2010."

MR. SPEAKER: Motion moved. The question is:

"That leave be granted to introduce the Industrial Disputes (Andhra Pradesh Amendment) Bill, 2010."

(Pause)

The motion was adopted and the Bill was introduced.

ii) 2010, ఆంధ్రప్రదేశ్ మోటారు వాహనాల పన్ను విధింపు (సవరణ) బిల్లు

(ప్రవేశ పెట్టబడినది)

SRI SATRUCHARLA VIJAYA RAMA RAJU (MINSITER FOR TRANSPORT) : Sir, I beg to move :

"That leave be granted to introduce the Andhra Pradesh Motor Vehicles Taxation (Amendment) Bill, 2010."

MR.SPEAKER: Motion moved. The question is:

"That leave be granted to introduce the Andhra Pradesh Motor Vehicles Taxation (Amendment) Bill, 2010."

(Pause)

The motion was adopted and the Bill was introduced.

iii) **2010,** ఆంధ్రప్రదేశ్ ఉద్యాన నర్సరీల రిజిస్ట్రేషన్ (క్రమబద్ధీకరణ) బిల్లు

(ప్రవేశ పెట్టబడినది)

SRI N. RAGHUVEERA REDDY (MINISTER FOR AGRICULTURE): Sir, I beg to move :

"That leave be granted to introduce the Andhra Pradesh Registration of Horticulture Nurseries (Regulation) Bill, 2010."

MR. SPEAKER: Motion moved. The question is:

"That leave be granted to introduce the Andhra Pradesh Registration of Horticulture Nurseries (Regulation) Bill, 2010."

(Pause)

The motion was adopted and the Bill was introduced.

2010-2011 సంవత్సరానికి వార్షిక ఆదాయ వ్యయ పట్టిక (బడ్జెట్) గ్రాంట్ల కొరకు అభ్యర్ధనలు

SRI R.VENKAT REDDY (MINISTER FOR COPERATION, LABOUR AND EMPLOYMENT, FACTORIES AND BOILERS) : Sir, I beg to move:

"That the Government be granted a sum not exceeding Rs.435,47,92,000/- under Demand No.XX (20) – Labour and Employment."

SRI GADE VENKATA REDDY (MINISTER FOR ENDOWMENTS AND STAMPS AND REGISTRATION) : Sir, I beg to move:

"That the Government be granted a sum not exceeding Rs.33,88,32,000/- under Demand No. XXVI (26) – Administration of Religious Endowments."

SRI P.RAMCHANDRA REDDY (MINISTER FOR FORESTS, ENVIRONMENT, AND SCIENCE AND TECHNOLOGY : Sir, I beg to move:

"That the Government be granted a sum not exceeding Rs.348,45,53,000/- under Demand No. XXIX (29) – Forest, Science, Technology and Environment."

SRI KANNA LAXMI NARAYANA (MINISTER FOR MAJOR INDUSTRIES) : Sir, I beg to move :

"That the Government be granted a sum not exceeding Rs.850,48,07,000/- under Demand No.XXXVI (36) – Industries and Commerce."

DR.J.GEETHA (MINISTER FOR INFORAMTION, PUBLIC RELATIONS AND TOURISM): Sir, I beg to move:

"That the Government be granted a sum not exceeding Rs.55,03,77,000/- under Demand No.XXXVII (37) – Tourism, Art and Culture."

SRI ANAM RAMNARAYAN REDDY (MINISTER FOR MUNICIPAL ADMINISTRATION) (ON BEHALF OF MINISTER FOR INFORMATION TECHNOLOGY, YOUTH SERVICES AND SPORTS): Sir, I beg to move:

"That the Government be granted a sum not exceeding Rs.68,17,44,000/- under Demand No.XXXIX (39) – Information Technology and Communications."

SRI KANNA LAXMI NARAYANA (MINISTER FOR MAJOR INDUSTRIES) : Sir, I beg to move:

"That the government be granted a sum not exceeding Rs.2,46,81,000/- under Demand No. XL (40) – Public Enterprises."

MR. SPEAKER: All Demands moved. Cut Motions Nos. 909 to 961 are deemed to have been moved. (అనుబంధం -3)

మ. 1.00

సభా కార్యక్రమం

జీరో అవర్, ప్రస్తావనల అనుమతి గురించి

MR. SPEAKER: We will go into NREGS. CPI..

SRI. G. KISHAN REDDY: Sir, Zero hour.

MR. SPEAKER: We will take it up tomorrow. Last day we will have a long zero hour. Next working day, we will have zero hour. Because, we have got less time. I request that we will take up the discussion on NREGS.

శ్రీ జి. కిషన్‌రెడ్డి : సార్, రెండు రోజులే కదా వుంది. అవకాశం ఇవ్వకపోతే ఎట్లా?

MR. SPEAKER: Last day we will have a long zero hour. సెకండ్ లాస్ట్ డే గాని, లాస్ట్ డే గాని.

డా. నాగం జనార్ధన్ రెడ్డి : సార్, ఏం లేదు సార్, ఇప్పుడే మీరు ప్రెస్ మీద ఏదైతే ప్రకటించారో, దానికి మాకేమీ అభ్యంతరం వుండదు. It is the Chair's discretion. మేము సబ్మిట్ చేసేదేమంటే, రిస్ట్రిక్షన్స్ మా ఆఫీస్‌లో టీడీఎల్పీలో గాని...

MR.SPEAKER: You have brought it to my notice, I will consider it.

SRI.G. KISHAN REDDY: Sir, Petitions.

MR.SPEAKER: We will take it up on the next working day. Yadagiri garu, from CPI.

లఘు చర్చ

ఆంధ్రప్రదేశ్‌లో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం అమలుపై చర్చ

(కొనసాగింపు)

శ్రీ వి. యాదగిరి రావు (మునుగోడు) : అధ్యక్షా, కేంద్ర ప్రభుత్వం ఒక మంచి ఉద్దేశంతో ఈ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని ప్రవేశ పెట్టింది. దాదాపు ఈ రాష్ట్రంలో 1 కోటి 17 లక్షల జాబ్ కార్డులను జారీ చేయడం జరిగింది. దాంట్లో 2009-10 ఆర్థిక సంవత్సరంలో 59,87,209 కుటుంబాలకు మాత్రమే పని కల్పించారు. అనగా జాబ్ కార్డులు ఇచ్చిన వాళ్లలో 50 శాతం మాత్రమే పని కల్పించారు. మరి హాజరైన 59 లక్షల 87 వేల కుటుంబాలలో కేవలం 11 లక్షల 93 వేల కుటుంబాలకు మాత్రమే వంద రోజుల పని కల్పించడం జరిగింది. అనగా మొత్తం జాబ్‌కార్డులు ఇస్యూ చేసిన దాంట్లో 10 శాతం మాత్రమే ఈ పని కల్పించడం జరిగింది. లేదా, హాజరైన దాంట్లో 20 శాతం మాత్రమే. ప్రాథమిక లక్ష్యమైన వంద రోజుల పని కల్పించడంలో ప్రభుత్వం విఫలం చెందింది. ప్రభుత్వం కనీస వేతనం రూ.100/- లేదా గరిష్టంగా రూ.120/-లుగా నిర్దేశించినారు. వాస్తవంగా 2009-10 సంవత్సరంలో సగటు వేతనం కేవలం రూ.86.89 పైసలు మాత్రమే ప్రభుత్వం ఇవ్వడం జరిగింది. ప్రభుత్వ కార్యక్రమంలో కూడా ప్రభుత్వం నిర్దేశించిన కూలీ అందించడంలో ప్రభుత్వం విఫలం చెందింది. ప్రతి వారం పోస్టాఫీస్ ద్వారా చెల్లింపులు చేయాలని నిర్దేశించడం జరిగింది. కానీ ప్రోగ్రామింగ్ అధికారి మూడు రోజులలో పే ఆర్డర్ జారీ చేయాలని నిర్ణయం చేశారు. కానీ, వాస్తవంగా ఈ ఆర్థిక సంవత్సరంలో కేవలం 63 శాతం మాత్రమే మూడు రోజుల్లో పే ఆర్డర్ జనరేట్ చేయబడింది. జనరేట్ చేయబడిన పే ఆర్డర్‌లో కూడా పోస్టాఫీసుల్లో చెల్లింపులు చేయడానికి చాలా సమయం తీసుకోవడం జరుగుతున్నది. దీంట్లో చెల్లింపుల్లో కూడా సమస్యలున్నాయి. పే ఆర్డర్‌లు పోస్టాఫీసుకు ఇచ్చిన తరువాత దాదాపుగా ఆ పోస్టాఫీస్ సబ్ పోస్టాఫీస్‌కు, బ్యాంకు నుంచి పోస్టాఫీస్‌కు, పోస్టాఫీస్ నుంచి చిన్న పోస్టాఫీసులకు

రావడానికి చాలారోజుల సమయం తీసుకొని కూలీలు తమ పని దినాలను కూడా నష్టపోయే విధానం ఉంది. దీన్ని సవరించడానికి బ్యాంకు స్మార్ట్‌కార్డులు ఇవ్వడం ద్వారా కూలీలు వారి పని దినాలను నష్టపోకుండా చూడాలని, ఈ విషయంలో ప్రభుత్వం వారు జాగ్రత్త వహించాలని కోరుతున్నాను.

అట్లాగే ప్రణాళికల తయారీ. ప్రధానంగా గ్రామ సభల ద్వారా ప్రణాళికలను తయారు చేయాలని, అలాగే గ్రామ సభల్లో ఏ పనులు తీసుకోవాలో ప్రభుత్వం వారు నిర్దేశించినారు. కానీ రాజకీయ ఒత్తిడులతో ఏదైతే మెటల్ రోడ్ల విధానం తీసుకొని, ఈ సంవత్సరం మొత్తం కూడా ప్రభుత్వం చేత నియమించబడ్డ అధికారులు, అధికార పార్టీ వాళ్లతో ఈ పనులు తీసుకుంటున్నారు. దాని వల్ల పథకం యొక్క ఉద్దేశమే నెరవేరడం లేదు. ప్రధానంగా చెల్లింపుల్లో కూడా సమస్యలున్నాయి. ఈ పథకంలో సామాజిక తనిఖీ అనేది పెట్టారు. ఈ సామాజిక తనిఖీల్లో కూడా నాలుగు సంవత్సరాల్లో ఒక్క సంవత్సరం కూడా మొత్తం తనిఖీ చేయలేక పోయారు. దాంట్లో కూడా టెక్నికల్ పర్సన్స్ గానీ లేదా ఎవరైతే చేయాలో వాళ్లుగానీ చేయడం లేదు. అక్కడి అధికారులు కొంత మంది ఏ మాత్రం కూడా టెక్నికల్‌గా నాలెడ్జ్ లేని వాళ్లను నియమించడం వల్ల, ఆ సామాజిక తనిఖీల్లో కూడా ఉద్దేశించిన లక్ష్యం నెరవేరడం లేదు. అట్లాగే సామాజిక తనిఖీల్లో ఫ్రాడ్ చేయబడ్డది అని గుర్తించబడిన మొత్తం సంబంధిత అధికారులు కానివ్వండి లేదా దాంట్లో ఇన్వాల్వ్ అయిన పొలిటికల్ వాళ్ల నుంచి గానీ, ఇంత వరకూ 10 శాతం కూడా రికవరీ చేయబడలేదు. ఈ పథకానికి సంబంధించి ప్రధానంగా ఇలాంటి ఆరోపణలు వస్తున్నాయి కాబట్టి, దీన్ని ప్రభుత్వం సరైన పద్ధతిలో చేయకపోతే ప్రజలకు ఏమాత్రం ఉపయోగం లేదని తెలియచేస్తున్నాను.

(ఈ సందర్భంలో గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి శ్రీ వట్టి వసంత కుమార్ గారు అభ్యంతరం వ్యక్తం చేయసాగారు)

శ్రీ జి.కిషన్‌రెడ్డిః మంత్రి గారూ వినండి, చెబుతాను. నేను అడిగేదానికి జవాబు చెబితే చాలు. జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం అమలు జరుగుతున్నటువంటి తీరు, ప్రభుత్వం ప్రకటించిన అంకెల గారడీతోనే బయట పడుతుంది. ఈరోజు సోషియో ఎకనామికల్ సర్వేలో ఒకలెక్క, బడ్జెట్‌లో ఒకలెక్క, శాసన సభలో మంత్రి గారిచ్చినటువంటి వివరణలో ఒకలెక్క మరి 10 రోజులకే, 5 రోజులకే మారిపోతుంది. లక్షలాది కార్డులు మారిపోతున్నాయి, లక్షలాది కుటుంబాలు మారిపోతున్నాయి. అధ్యక్షా, సోషియో ఎకనామికల్ సర్వేలో, బడ్జెట్‌లో మంత్రి ప్రకటనతో ఒకదాని కొకటి పొంతన లేకుండా ఈరోజు ఈ పథకం మీద మీరు రాసిచ్చారు. మొత్తం కార్డులు అధ్యక్షా..... సోషియో ఎకనామికల్ సర్వేలో 1 కోటి 19 లక్షలని పేర్కొన్నారు. మరి బడ్జెట్ ప్రసంగంలో 1 కోటి 15 లక్షలని పేర్కొన్నారు. మంత్రి గారు ఇచ్చిన దాంట్లో 1 కోటి 17 లక్షలని పేర్కొన్నారు. అంటే ముందేమో 1 కోటి 19 లక్షలన్నారు. అది బడ్జెట్ ప్రసంగంలో ముఖ్యమంత్రి రోశయ్య గారు చెప్పేసరికి 1 కోటి 17 లక్షలకు పడిపోయింది. మంత్రి గారు చెప్పేటప్పటికి 15 లక్షలకు పడిపోయింది. అంటే ఈ 5 నెలల్లో నాలుగు లక్షల కార్డులు తగ్గాయి, నెల రోజుల్లో 2 లక్షల కార్డులు పెరిగాయి. అంటే ఈ స్కీము ఏ విధంగా పనిచేస్తుందనేది దీన్నిబట్టి అర్థం చేసుకోండి.

ఒక ముఖ్యమంత్రికి–ఆర్థిక మంత్రికి, ఆర్థిక మంత్రికి–గ్రామీణాభివృద్ధి మంత్రికి ఉన్నటువంటి తేడా ఏ రకంగా ఉందో తెలుస్తూ వుంది. ఈ అంకెల గారడీ వాస్తవమా, కాదా అన్న విషయాన్ని తేల్చవలసింది ప్రభుత్వం అన్న విషయాన్ని మీ ద్వారా తెలియచేస్తున్నాను. అదేవిధంగా ఈ ప్రభుత్వం శాసన సభకు సమర్పించేటువంటి లెక్కలు కూడా ఇదేదో మీరు జిల్లా కలెక్టరేట్‌కో, లేకపోతే ఒక చిన్న కార్యాలయానికో ఇచ్చేవి కాదు. ఒక చట్ట సభకు

సమర్పిస్తున్న లెక్కల విషయంలో కూడా ఈ రోజు ఈ సోషియో ఎకనామికల్ సర్వేలో గాని, బడ్జెట్ ప్రసంగంలో గానీ, మంత్రి గారిచ్చిన వివరణలో కూడా ఒకదానికొకటి పొంతన లేకుండా ఉంది. అదేవిధంగా కార్డులు తగ్గినట్లు ప్రకటించిన ప్రభుత్వం, పనులు మాత్రం మూడున్నర లక్షలు పెరిగినట్లు చెప్పింది. ఒకదిక్కేమో, కార్డులు రిలీజ్ చేయడంలో చాలా పొరపాట్లున్నాయని చెప్పారు. కానీ పనులు మాత్రం మూడున్నర లక్షలు పెరిగినట్లు చూపించారు. ఇది ఏ రకంగా చూపించారో నాకర్థం కావడం లేదు. సర్వే పుస్తకంలో 18.75 లక్షల పనులను, మంత్రి గారి ప్రకటనలో 22.27 లక్షల పనులు మంజూరైనట్లు పేర్కొన్నారు. అదేవిధంగా ఈ కార్డులు తగ్గించినామని ఒక దిక్కు చెబుతూనే, మరో 3.26 లక్షల కుటుంబాలకు ఉపాధి అదనంగా కల్పించామని పేర్కోవడం, కార్డు తగ్గించిన తరువాత ఆ ఫ్యామిలీస్‌కు ఏ రకంగా పనులు కల్పించారో చెప్పవలసినటువంటి అవసరం వుంది. అదేవిధంగా 81 లక్షల 1 వెయ్యి కుటుంబాలకు ఇచ్చినట్లు సర్వేలో వుండగా, మంత్రి ప్రకటనలో మాత్రం 84 లక్షల 217 కుటుంబాలకు ఉపాధి కల్పించామని పేర్కొన్నారు. అంటే పథకం ప్రారంభమైనటువంటి ఈ 5 సంవత్సరాల్లో 23,719 కోట్ల పనులు మంజూరైనాయి. లాస్ట్ 5 ఇయర్స్‌లో 23,719 కోట్లు వర్క్స్ అయ్యాయని చెప్పారు. కానీ, లాస్ట్ 5 నెలల్లో శాంక్షన్ అయ్యింది 6 వేల కోట్లు. ఎందుకంటే ఈ బడ్జెట్ ఇయర్ అయిపోతుంది కాబట్టి, కేంద్ర ప్రభుత్వం మనకు శాంక్షన్ చేసింది కాబట్టి, ఏదో ఒక రకంగా ఈ వచ్చినటువంటి డబ్బును విడుదల చేయాలని, ఖర్చు పెట్టాలని లాస్ట్ 5 ఇయర్స్‌లో రూ. 6 వేల కోట్లు మంజూరు చేయడం ఏవిధంగా ఇది సాధ్యమో ఈ ప్రభుత్వం చెప్పవలసిన అవసరం వుంది.

మ.1.10

ఈరోజు గ్రామీణ ప్రాంతాలలో ఉన్న మన యంత్రాంగాన్ని చూస్తే, ఈ పనులు ఏ రకంగా జరుగుతున్నాయో తెలుస్తుంది. కాల్వలు త్రవ్వామని, మట్టిని పూడ్చామని చెబుతున్నారు. పనిముట్లు కూడా లేవు. పనిముట్లు లేకుండా చేతులతోటే కోట్లాది రూపాయల పనులు జరిపారని చెబుతున్నారు. కార్మికులు లేకుండా దొంగ లెక్కలు రాసి, సంఖ్యలు చూపుతున్నారు. అదేవిధంగా పనిముట్లు లేకుండా పెద్దపెద్ద బావులు పూడ్చామని చెబుతున్నారు. చేసినటువంటి పనులకే మరలా ఇందులో రాసుకుంటున్నారు. ఇప్పటికే వేరే డిపార్ట్‌మెంట్ చేసిన పనులన్ని కూడా ఈ డిపార్ట్‌మెంట్ క్రింద రాసుకొని చూపుతున్నారు. ఈ రకంగా కోట్లాది రూపాయలు ఇందులో దుర్వినియోగం జరుగుతున్న విషయం సమగ్రమైన దర్యాప్తు జరిపితే బయట పడుతుందని చెబుతున్నాను.

MR.SPEAKER: Please conclude.

శ్రీ జి.కిషన్ రెడ్డి : అదేవిధంగా ఈరోజు గ్రామాలకు మండలాలకు ఏదైతే రేషియో ఉండాలో ఆ రేషియోలో పనులు మంజూరు చేయడం లేదనే విషయాన్ని తమరి ద్వారా మనవిచేస్తున్నాను. గ్రామాలకు 75 శాతం, మండలాలకు 15 శాతం, జిల్లా హెడ్ క్వార్టర్స్‌కి 10 శాతం ఉండాలి. వాళ్ల పరిధిలో లేదు. పూర్తిగా ఇష్టమొచ్చినట్లుగా ఈ యొక్క స్కీము మంజూరు చేస్తున్నారనే విషయాన్ని మనవిచేస్తున్నాను. సోషల్ ఆడిట్ అన్నారు. ఈ సోషల్ ఆడిట్ పారదర్శకంగా ఉండాలి. అది జరగడం లేదు. గ్రామసభ ఆరు నెలలకు ఒకసారి క్రమం తప్పకుండా నిర్వహించాలని చెప్పారు. అది కూడా జరగడం లేదు. ఈ రిపోర్ట్స్ అన్నీ కూడా బహిరంగ పరిచేందుకు, అవి అందరికి అందుబాటులో ఉండే విధంగా నెట్‌లో పెడతామని చెప్పారు. అది కూడా సరిగ్గా జరగడం లేదు. అదేవిధంగా అంబుడ్స్‌మెన్ నియమించి మండల, జిల్లా, రాష్ట్ర స్థాయిలో ఫిర్యాదులను పరిశీలించి సత్వర పరిష్కారం కోసం కృషి చేస్తామని చెప్పారు. అంబుడ్స్‌మెన్‌ని కూడా ఏర్పాటు చేయాల్సిన

అవసరం ఉందని చెప్పి కోరుతున్నాను. అదేవిధంగా, ఈ యొక్క పనులను ఎవరైతే పర్యవేక్షిస్తారో, ఆ పర్యవేక్షణకు సబంధించి కూడా సరైన సిబ్బంది, అనుభవం ఉన్న సిబ్బంది, జవాబుదారీతనం ఉన్న అధికారులు లేరు. దాని కారణంగా ఈ ప్రభుత్వంలో ఏమి జరుగుతున్నది, దీనికి సంబంధించిన నిధులు ఎక్కడకు పోతున్నాయి, ఎంతమంది కార్మికులు వచ్చారు, ఏఏ పనులు చేశారు, నిజంగా పని చేస్తున్నారా, నిజంగా కార్మికులు వస్తున్నారా, ఇదేమి చూడకుండానే కోట్లాది రూపాయల ప్రజాధనం ఈ రకంగా దుర్వినియోగం జరుగుతున్నదనే విషయాన్ని తమరి ద్వారా మనవిచేస్తున్నాను. ఇది అవుట్ సోర్సింగ్ పద్ధతిలో ఇవ్వడం మూలాన పెద్దఎత్తున అవకతవకలు జరుగుతున్నాయి, అవినీతి జరుగుతున్నది. అదేవిధంగా, ఈ ప్రోగ్రాం చాలా స్పెషల్ ప్రోగ్రాం అన్నారు. నిజమే, అంత పెద్ద ప్రోగ్రాం డిజైన్ ప్రోగ్రాం అనేది వాస్తవం. ఇది పెద్ద అవినీతి కుంభ కోణాలతో కూడుకున్న పథకం. ఇంత పెద్ద అవినీతి, పచ్చిగా.. ఇంత పచ్చిగా.. ఈదేశంలో గతంలో ఎప్పుడూ జరగలేదు. మన రాష్ట్రంలో ఈ 5 నెలలలో రూ.6 వేల కోట్లు ఖర్చు పెట్టేటువంటి సత్తా మీకు ఉన్నదంటే, ఎంత పెద్ద అవినీతి జరిగిందో దీని ద్వారా అర్థమవుతుంది.

MR.SPEAKER: Please conclude

శ్రీ జి.కిషన్ రెడ్డి : అదేవిధంగా, దీని పైన నేను కోరేది ఒక్కటే, సమగ్రమైన విచారణ జరపాల్సిన అవసరం ఉన్నది. ఈ పథకం ఏ ఉద్దేశం కోసం పెట్టడం జరిగిందో ఆ ఉద్దేశం అమలు జరగాల్సిన అవసరం ఉంది. పూర్తిగా ఇది తప్పుదారి పడుతూవుంది. వందల వేల కోట్ల రూపాయలు దారి మళ్లుతున్నాయి. పేద ప్రజలకు చెందాల్సిన డబ్బు, ప్రజలకు చెందిన డబ్బు ఈరకంగా దారి మళ్లడం వలన, ఈ రోజు దీని మీద మనందరం కూడా దృష్టి కేంద్రీకరించాల్సిన అవసరం ఉంది. అదేవిధంగా, దీనిపైన నేను కోరేది ఒక్కటే, ఈరోజు వ్యవసాయ రంగం ఎదైతే ఉన్నదో దాని మీద మన దేశంలో అదే విధంగా ప్రపంచ దేశాలలో కూడా చర్చ జరుగుతుంది. ఆహార ధాన్యాల ఉత్పత్తి తగ్గుతున్నది.

MR.SPEAKER: Please conclude.

శ్రీ జి.కిషన్ రెడ్డి : అధ్యక్షా, చివరిగా, వ్యవసాయ రంగం దెబ్బతింటుంది, వ్యవసాయ రంగానికి సంబంధించి ఈరోజు కార్మికులు అందుబాటులో లేరు. చిన్నచిన్న కమతాలు ఏవైతే ఉంటాయో, ఆ కమతాలలో మెషిన్స్ పెట్టి పనిచేసుకోలేనటువంటి పరిస్థితుల్లో ఆహార ధాన్యాల ఉత్పత్తి రోజురోజుకు తగ్గుతున్నది. బడ్జెట్ ప్రసంగంలో కూడా 40 లక్షల టన్నులకు సంబంధించిన ఆహార ధాన్యాల ఉత్పత్తి తగ్గుతుందని ముఖ్యమంత్రిగారు చెప్పడం జరిగింది. కాబట్టి, ఈ పథకాన్ని అవినీతి లేకుండా మరింత సమర్థవంతంగా అమలు చేయడం కోసం, వ్యవసాయ పనులకు సంబంధించి ఫీల్డ్ పనులు ఏవైతే ఉన్నాయో, వాటిని మిళితం చేయాల్సిన అవసరం ఉన్నది. ఈ విషయంలో కేంద్ర ప్రభుత్వంతో మాట్లాడి గైడ్‌లైన్స్ మార్చుకొని, దీనికి సంబంధించిన పనులు చేయాల్సిందిగా తమరి ద్వారా కోరుతున్నాను.

MR.SPEAKER: We had discussion of one round of all parties.

శ్రీ పయ్యావుల కేశవ్ : అధ్యక్షా, అనంతపురం జిల్లా, ప్రధాన మంత్రిగారు వచ్చి ఈ పథకాన్ని ప్రారంభించిన జిల్లా, అటువంటి జిల్లా విషయాలు చెప్పకుండా ఎట్లా సార్.. (మైక్ లేకుండా)

MR.SPEAKER: We had discussion of one round of all parties Keshav garu.

శ్రీ వయ్యాపుల కేశవ్ ః అయిదే నిమిషాలు సమయం ఇవ్వండి సార్.

(ఈ సందర్భంలో గౌరవ సభ్యులు శ్రీ ఎర్రబెల్లి దయాకర్‌రావుగారు కూడా తమకు అవకాశం ఇవ్వవలసినదిగా గౌరవ సభాపతిగారిని అభ్యర్థించసాగారు)

MR.SPEAKER: Both of you decide, one of you can talk.

శ్రీ ఎర్రబెల్లి దయాకర్‌రావు ః అధ్యక్షా...

(ఈ సందర్భంలో గౌరవ సభ్యులు డా.సాకె శైలజనాథ్‌గారు కూడా తమకు అవకాశం ఇవ్వవలసినదిగా గౌరవ సభాపతిగారిని అభ్యర్థించసాగారు)

మిస్టర్ స్పీకర్ ః మీకు కూడా అవకాశమిస్తాను. I will give an opportunity to you also.

శ్రీ ఎర్రబెల్లి దయాకర్ రావు ః అధ్యక్షా, చాలా సంతోషం. నేను మంత్రిగారికి నా నియోజకవర్గ ప్రజల తరపున కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను. ఎందుకంటే నా నియోజకవర్గానికి సుమారు రూ.20 కోట్లు మంజూరు చేయించారు. అందుకు ప్రత్యేకంగా ఈ ప్రభుత్వానికి, గౌరవ మంత్రిగారికి కృతజ్ఞతలను తెలియజేస్తున్నాను. అయితే నా పర్మిషన్ ఉన్నా లేకపోయినా నా నియోజకవర్గంలో పనులు జరిగితే అంతేచాలు. అయితే, తొర్రూర్, కొడకండ్ల మండలాలలో 234 చెక్ డ్యాములను మంజూరు చేశారు. ఒక్కొక్క చెక్ డ్యాముకి రెండు లక్షలు నుండి రెండు లక్షల యాభైవేల వరకు మంజూరు చేశారు. అదేవిధంగా దేవరప్పుల మండలంలో కూడా దాదాపు 160 చెక్ డ్యాములు మంజూరు చేశారు. తొర్రూర్ మండలంలో కూడా మంజూరు చేశారు. రోడ్లకు సంబంధించి కూడా సుమారు రూ.10 కోట్లు ఖర్చుపెట్టారు. ఇప్పుడు కూడా వాటికి సంబంధించిన పనులు ఇంకా జరుగుతున్నాయి. నేను గతంలో కూడా మంత్రిగారికి విజ్ఞప్తి చేశాను. ఒక్క దేవరప్పుల మండలం గురించి చెబితే, వారు ఇన్స్‌పెక్షన్ చేయించి, వెంటనే ఎంపీడీవోగారిని, ఏఈగారిని సస్పెండ్ చేశారు. అంటే దీంట్లో లోపాలు రాష్ట్రస్థాయిలో ఎట్లా ఉన్నాయనేది కూడా ఒక్కసారి మంత్రిగారికి తెలియాలి. వారు ఉపన్యాసంలో చాలా పెద్దగా చెప్పారు. దయచేసి ఫీల్డ్ ఇన్స్‌పెక్షన్ చేయమని నేను మీకు విజ్ఞప్తి చేస్తున్నాను. మీరు ఇక్కడ ఉండి, క్రింద స్థాయి నుండి వచ్చే నోట్‌ను గాని, పేపర్లనుగాని చూచి, నిధులు బాగా ఖర్చవుతున్నాయి, చాలా బాగా కూలీలు పని చేస్తున్నారని సంతోషపడవద్దు. మా నియోజకవర్గాన్నే ఒక ఉదాహరణగా తీసుకుంటే, ఒక్కొక్క గ్రామానికి ఇరవై నుండి ముప్పై చెక్ డ్యాములు మంజూరు చేశారు. ఒక్కొక్క చెక్ డ్యాముకు రెండు నుండి రెండు లక్షల యాభైవేల వరకు మంజూరు చేస్తే, ఎక్కడా ఒక్క చెక్ డ్యాము కూడా ఫీజిబులిటీ కాలేదు, నీళ్లు ఆగడంలేదు. ఆ రైతుకు కూడా ఇష్టం లేదు. ఆ చెక్ డ్యాములు కూడా కూలిపోయాయి. రైతులు కూడా ఆ చెక్ డ్యాములన్నింటినీ దున్నేసుకున్నారు. ప్రతి ఒక్కరు రెండు లక్షల బిల్లులు తీసుకున్నారు, ఆ చెక్ డ్యాములు చెడకొట్టడం కూడా జరిగింది. ఇప్పుడు ఆ చెక్ డ్యాములను మనం చూస్తే, ఒక్క చెక్ డ్యాము కూడా లేదు. ఇది ఎవరి లోపం? ఆ డబ్బులు ఎవరు తిన్నారు? అందుకు మీరు ఎంపీడీవోని, ఏఈని సస్పెండ్ చేశారు. కాని దీని వెనుక ఎవరున్నారో, వాళ్ల మీద క్రిమినల్ కేసులు పెట్టి, వారిని జైళ్లకు ఎందుకు పంపించరని నేను అడుగుతున్నాను.

రెండవది రోడ్ల విషయంలో కూడా ఒక్కొక్క రోడ్డుకు కోటి రూపాయలు, కోటి ఇరవై లక్షలు మంజూరు చేశారు. మంజూరైన దానికి తగ్గట్లుగా పని చేయించండి నేను చాలా సంతోషిస్తాను. కాని ఆ రోడ్ల నాణ్యతను చూడండి. ఆ రోడ్ల విషయంలో మీరు విచారణ చేపిస్తే మీకే అర్థమవుతుంది. ఒక్క నియోజకవర్గంలోనే దాదాపు రూ.20 కోట్లు ఖర్చు పెడితే, నేను చాలా సంతోషపడుతున్నాను. కాని రోడ్ల విషయంలో నాణ్యత లేకపోయినా, చెక్ డ్యాముల విషయంలో పీజిబులిటీ లేకపోయినప్పటికీ బిల్లులు మొత్తం మాత్రం మంజూరు చేశారు. ఏ.ఇ. కూడా రికవరీ చేయకుండా, డైరెక్ట్‌గా ఎంపీడీవో డబ్బులు మంజూరు చేశారు. అయిదారు ఉదాహరణలు కూడా మీకు చెప్పారు. ఇది ఒక్క ఎంపీడీవోకు సంబంధించిన విషయం కాదు. జిల్లా వ్యాప్తంగా ఇలాంటి సమస్యలున్నాయి. మీరు ఒక్క దేవరప్పులి మండలంలో కొన్ని ప్రాంతాలలో ఇన్స్‌పెక్షన్ చేయిస్తేనే, మీకు అన్ని దొరికాయి. కొడకండ్ల మండలాన్ని మీరు చూస్తే, డాంబర్ రోడ్డు మీద చెక్ డ్యాము కట్టారు. అది తీసేశారు. మొన్న చెరువులోకి నీళ్లొచ్చినప్పుడు, చెక్ డ్యాములన్నీ చెరువులో మునిగిపోయాయి. అంటే చెక్ డ్యాములు ఎక్కడ కూడా ఫీజిబుల్‌గా లేవు. రోడ్ల పనుల విషయంలో కూడా నాణ్యత లేదు. అక్కడ అవినీతి జరిగిందని మీకు రిపోర్ట్ వస్తే, లేక ఇక్కడ రిప్రజెంటేషన్ మేం ఇచ్చినప్పుడు, మీరు కేవలం ఒక ఫీల్డ్ అసిస్టెంట్‌ని సస్పెండ్ చేస్తున్నారు. ఫీల్డ్ అసిస్టెంట్స్ తిన్నది తక్కువ. ఫీల్డ్ అసిస్టెంట్, ఫీల్డ్ ఆఫీసర్ అని టెన్త్ క్లాస్ క్వాలిఫికేషన్ ఉన్నవాళ్లను టెంపరరీగా క్రొత్తగా పెట్టుకున్నారు. వారికిచ్చే జీతాలు చాలా తక్కువ. కాని దీని వెనుక రాజకీయ నాయకుల హస్తమున్నది. నేను ఒక పార్టీని అనదల్చుకోలేదు. మీ దగ్గరకొచ్చి ఎవరైతే మంజూరు చేయిస్తున్నారో, వారు ఆ మంజూరైన మొత్తాన్ని తినడం జరుగుతున్నది. ఈ ఎన్‌ఆర్‌ఈజీఎస్ ప్రోగ్రాం విషయంలో కొన్ని సూచనలను నేను మంత్రిగారికి తెలియజేస్తాను. నేను కోరేది ఒక్కటే – ఈ పథకాన్ని సమర్థవంతంగా మీరు అమలుచేయించాలంటే, నేను తమరి దృష్టికి కొన్ని అంశాలను తీసుకువస్తున్నాను. మొదటిది, కంపల్సరీగా గ్రామ సభలు జరగాలి. గ్రామ సభలు ఎక్కడ కూడా జరగడం లేదు. ఏదో గ్రామ సభ జరిగినట్లు కాగితాల మీద సంతకాలు పెట్టి మీ దగ్గరకు తీసుకొస్తున్నారు. దయచేసి గ్రామ సభలు జరిగేటట్లు, తప్పకుండా ఏర్పాటుచేసే విధంగా కలెక్టర్‌గారు బాధ్యత తీసుకోవాలి.

మ.1.20

రెండవది కూలీ వారికి కూడా డబ్బులు ముట్టడం లేదు. కూలీ కూడా కేవలం అరవై, డెబ్భై రూపాయలు మాత్రమే ఇస్తున్నారు. దయచేసి కూలీలకు రోజు కూలీ వంద రూపాయలు చెల్లించే విధంగా చర్యలు చేపట్టాలని మంత్రిగార్కి మీ ద్వారా విజ్ఞప్తి చేస్తున్నాను.

ఇంకొక విషయమేమిటంటే ప్రొక్లైనర్స్‌తో పని నడుస్తున్నది, కావాలంటే మిమ్మల్ని సైట్ దగ్గరకు తీసుకెళ్లి చూపెడతాను. అన్ని పనులు ప్రొక్లైనర్స్‌తోనే చేస్తున్నారు. మస్టర్లన్నీ తయారు చేసి పెడుతున్నారు. ఆ విధంగా కాకుండా, కేంద్రం నుంచి NREGS కింద విపరీతమైన ఫండ్స్‌ను ఇస్తున్నారు కనుక వాటిని కూలీలకు చెల్లించే విధంగా చేయాలే తప్ప రాజకీయ నాయకులకో లేక మీ పార్టీ వారికో వచ్చేటట్లుగా చేయెద్దని ఈ సందర్భంగా నేను మంత్రిగారి దృష్టికి తీసుకొస్తున్నాను.

గ్రామాలలోని రైతులు కరవు వల్ల కూలీ పనులకు వెడితే వారికి ఇచ్చే కూలీ కేవలం నలభై, యాభై రూపాయలు మాత్రమే. అందువల్ల ఇంకొక పది రూపాయలు ఎక్కువ వస్తాయని బయటికి వెడితే వెడుతుండొచ్చును. రైతులకు కూడా లాభం అందే విధంగా మిరప తోటలు, మామిడి తోటలు వంటి వాటికి యాభై శాతం

పెట్టుబడిని భరించడానికి వారు సిద్ధంగా ఉన్నారు. మిగిలిన యాభై శాతం ఈ నిధుల నుంచి ఉపయోగపడేటట్లు అసెంబ్లీలో కూడా ఏకగ్రీవ తీర్మానం పెట్టండి. దీనివల్ల రైతులు సంతోషిస్తారు, కూలీలకు కూడా పనులు దొరుకుతాయి కనుక చాలా ఉపయోగకరమైనదని ఈ సందర్భంగా నేను విజ్ఞప్తి చేస్తున్నాను.

దీనికి సంబంధించిన తనిఖీలు కూడా సరిగా జరగడం లేదు ఎందుకంటే అందులో కూడా కొత్త కొత్త పిల్లలను తనిఖీలు చేయడానికి పెట్టారు. అందువల్ల వాళ్లను కూడా మేనేజ్ చేసే పరిస్థితి ఉన్నది. మా కొడగండ్ల మండలంలో వాళ్లు ఆడిట్ రిపోర్టు సబ్‌మిట్ చేసినప్పుడు నేను అక్కడే ఉన్నాను. ప్రతి గ్రామానికి ఫీల్డ్ అసిస్టెంటు వస్తాడు, యాభై లక్షల రూపాయల పనులుంటే అందులో యాభై శాతం అనినీతి జరిగింది. దీనికి సంబంధించిన ఆడిట్ రిపోర్టు ఉన్నా కూడా ఇంతవరకు ఒక్కరి మీద కూడా యాక్షన్ తీసుకోలేదు. మీరు మండల స్థాయిలో MPDO, MRO లను బాధ్యులుగా పేరుకే పెట్టారు. MPDO,MRO లు ప్రభుత్వ ఉద్యోగులు కాబట్టి వారికి భయం ఉంటుంది కనుక వారికే ఎక్కువ అధికారాలనిచ్చి ఈ కార్యక్రమం అమలు చేస్తే సక్సెస్‌ఫుల్‌గా కరవు పరిస్థితులలో కూడా కూలీలను ఆదుకున్నవారవుతారు. దేశంలోనే ఎక్కడా లేని విధంగా ఆంధ్రప్రదేశ్ ఒక్కటే గొప్పగా చేస్తుందని గొప్పలు చెప్పుకుంటున్నారు. దయచేసి మీరు జిద్దుకు పోకుండా ఉన్న లోపాలను సరిదిద్దుకొని, కూలీలకు రోజు కూలీ రూ.100 /-, రూ.110 /- ఇచ్చే విధంగా ఏర్పాటు చేసి నేరుగా కూలీలకు డబ్బులు అందే ఏర్పాటు చేయవలసిందిగా నేను మంత్రిగారిని మీ ద్వారా కోరుతున్నాను.

శ్రీ మల్లు భట్టి విక్రమార్క (మధిర) : మహాత్మాగాంధీ నేషనల్ రూరల్ ఎంప్లాయ్‌మెంట్ గ్యారంటీ స్కీమ్ మీద సభలో చర్చించుకుంటున్నాం. ఇటువంటి మహోన్నతమైన కార్యక్రమం మీద జరిగే చర్చలో పాలుపంచుకోవడానికి అవకాశం ఇచ్చిన మీకు నేను ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేసుకుంటూ నాకు తెలిసినంత వరకు ఈ రాష్ట్రంలో, దేశంలో ఉండే కోట్లాది మంది నిరుపేద ప్రజలకు ఇదొక పెద్ద వర ప్రదాయినిగా నేను భావిస్తున్నాను. మొట్ట మొదటిసారి ఈ స్వతంత్ర భారత దేశంలో గ్రామీణ ప్రాంతాలలో నివసిస్తున్న శ్రామికులకు, ప్రజానీకానికి, పేద వర్గాల వారికి వారు పుట్టినటువంటి గ్రామంలోనే పని కావాలని అడిగి సంపాదించుకునే చట్టాన్ని మొట్టమొదటిసారిగా ఈ దేశంలో తీసుకొచ్చిన ఒక మహోన్నతమైన చట్టంగా నేను భావిస్తున్నాను. నా దృష్టిలో ఇది ఒక విప్లవాత్మకమైన చట్టంగా నేను భావిస్తూ, ఇంత మహోన్నతమైన చట్టాన్ని ఈ భారత దేశంలో తీసుకొచ్చినందుకు భారత ప్రధాని శ్రీ మన్‌మోహన్‌సింగ్ గారిని అలాగే యు.పి.ఏ ఛైర్ పర్సన్ శ్రీమతి సోనియా గాంధీ గారిని , అలాగే ఎంప్లాయ్‌మెంట్ గ్యారంటీ స్కీమ్‌ను దేశ వ్యాప్తంగా పెద్దయెత్తున చేపట్టి శ్రామికులకు అండగా నిలబడటం కోసం సాక్షాత్తూ ప్రధాన మంత్రిగారి దగ్గరకు అనేక మంది యువ ఎంపీలను తీసుకొని వెళ్లి పెద్దయెత్తున దీనికి నిధులు కేటాయించడం కోసం ప్రయత్నం చేసినటువంటి పార్లమెంట్ సభ్యుడు శ్రీ రాహుల్ గాంధీ గార్కి నేను ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలియజేస్తున్నాను.

(టి.డి.పి సభ్యులు కొంత మంది ఆహా, ఆహా అని అన్నారు)

దేశంలో, రాష్ట్రంలో పేద ప్రజానీకం కోసం జరుగుతున్న మంచి పనుల మీద చర్చించుకునేటప్పుడు ఆ పనులు ఇష్టం లేనటువంటి వ్యక్తులు సహజంగా మాట్లాడే వైనాన్ని మరొక్కసారి ఈ సభలో చూపించుకుంటున్నారు. నేను దానికి చాలా చింతిస్తున్నాను. ఈ రాష్ట్రంలో, దేశంలో సంబంధిత స్కీమ్‌ను అమలు చేస్తుంటే భారత దేశంలో ఉండే అనేక రాష్ట్రాలు ఆంధ్ర ప్రదేశ్‌లో అమలు చేస్తున్న నేషనల్ రూరల్ ఎంప్లాయ్‌మెంట్ గ్యారంటీ స్కీమ్ జరుగుతున్న అమలును, తీరును, దాని మీద జరుగుతున్న పారదర్శకతను అద్భుతంగా

జరుగుతుందని చెప్పిన సందర్భాలున్నాయి. అనేక రాష్ట్రాల ముఖ్యమంత్రులు, వాటికి సంబంధించిన ప్రభుత్వ అధికారులు ఈ రాష్ట్రానికి వచ్చి దీనిని ఆదర్శంగా తీసుకొని దేశ వ్యాప్తంగా అమలు చేయాలని చెప్పిన దాఖలాలు మన రాష్ట్రంలో స్పష్టంగా చూశాం. దయచేసి పెద్దలు ఎవరికైనా అనుమానాలుంటే నేను తప్పనిసరిగా సభలో మీ దృష్టికి తీసుకురాదల్చుకున్నాను. ఈ దేశంలో ఉన్న అనేక రాష్ట్రాలు రాజస్థాన్, మహారాష్ట్ర, కర్నాటక, వెస్ట్ బెంగాల్, ఒరిస్సా, అస్సాం, మధ్యప్రదేశ్, ఉత్తర్ ప్రదేశ్, కేరళ, తమిళనాడు, బీహార్, ఛత్తీస్‌ఘడ్, జార్కండ్‌లాంటి అనేక రాష్ట్రాలకు చెందిన ముఖ్యమంత్రులు వారి ప్రతినిధులను ఇక్కడికి పంపించి ఆంధ్రప్రదేశ్‌లో NREGS అమలు జరుగుతున్న పనితీరు భేషుగ్గా ఉందని, నేరుగా శ్రామికులకు డబ్బుసందించే విధానం చాలా పారదర్శకంగా ఈ రాష్ట్రంలో జరుగుతున్నది కనుక దానిని మన రాష్ట్రంలో అమలు చేసే విధంగా ప్రయత్నం చేయండని పంపించిన దాఖలాలు స్పష్టంగా చూశాం. దీనిని తప్పనిసరిగా అభినందించాల్సిన అవసరమున్నదని సభలో ఉన్న సభ్యులందరికీ మీ ద్వారా తెలియజేసుకుంటున్నాను.

ఈ రాష్ట్రంలో నేషనల్ ఎంప్లాయ్‌మెంట్ స్కీమ్ కింద ఒక కోటి పదిహేడు లక్షల నాలుగు వందల డెబ్భై ఆరు మందికి నేరుగా జాబ్ కార్డులను ఇష్యూ చేశారు. రూ. 8,884 కోట్లు ఇప్పటి వరకు ఖర్చు పెట్టారు. ఇంత పెద్ద యెత్తున గ్రామీణ ప్రాంతాలలో నేరుగా శ్రామికులకు పోస్టాఫీసుల ద్వారా జాబ్ కార్డులనిచ్చి వారి చేతికి, వారు పడినటువంటి శ్రమకు నేరుగా భత్యం అందే విధంగా చేసిన ఘనత ఈ రాష్ట్ర ప్రభుత్వానిది, ప్రత్యేకంగా రూరల్ డెవలప్‌మెంట్ మంత్రిత్వ శాఖకు చెందుతుందని సభాముఖంగా నేను తెలియజేస్తున్నాను. సభలో ఉన్న అనేక మంది సభ్యులు మాట్లాడినప్పుడల్లా NREGS లో అవినీతి జరుగుతున్నది, తప్పుడు మార్గాన పోతున్నారని చెబుతున్నారు. నేను దీనికి చాలా చింతిస్తున్నాను. నేషనల్ రూరల్ ఎంప్లాయ్‌మెంట్ గ్యారంటీ స్కీమ్ ద్వారా రాష్ట్రంలో ఇన్ని వేల కోట్ల రూపాయలు మట్టి పిసికే శ్రామికుడికి నేరుగా అందించినటువంటి పరిస్థితులు ఉన్నాయి. ఈ దేశంలో గాని రాష్ట్రంలో గాని ఆర్థిక మాంద్యాన్ని గాని కరవును గాని తట్టుకొని నిలబడగలిగామంటే కేవలం ఈ పథకం ద్వారానే అని చెప్పడానికి నాకెటువంటి సందేహం లేదు.

రాష్ట్రంలో అస్సెట్స్ క్రియేట్ కావడం లేదని చెబుతున్నారు. ఈ రాష్ట్రంలోని అస్సెట్స్‌ను చూసినట్లైతే కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక అనేకమైన అస్సెట్స్ క్రియేట్ చేయబడ్డాయని తెలుస్తుంది. గ్రామీణ ప్రాంతాలలో ఉండే కూలీలకు కూలి దొరకడమే కాకుండా అక్కడ ఆస్తులను సృష్టించే విధానాన్ని కూడా చాలా స్పష్టంగా ఈ పథకం ద్వారా చేయడం జరిగింది.

ఇక ల్యాండు డెవలప్‌మెంట్ కింద దాదాపు ఏడు లక్షల ఎకరాలను అభివృద్ధి చేశారు. అలాగే సిల్ట్ అప్లికేషన్ కింద 6.7 లక్షల ఎకరాలను అభివృద్ధి చేయడం జరిగింది. హార్టీ కల్చర్ కింద నాలుగు లక్షల యాభై రెండు ఎకరాలు
చేయడం జరిగింది. అలాగే మినీ ఫర్కలేషన్ ట్యాంక్స్ తీసుకున్నట్లయితే 84,709 మినీ ఫర్కలేషన్ ట్యాంక్స్‌ను ఈ కార్యక్రమం కింద చేపట్టడం జరిగింది.

అలాగే restoration and deepening of wells ప్రతి గ్రామంలో అత్యవసరంగా ఉపయోగపడేందుకు దాదాపుగా ఇరవైవేల వెల్స్‌ను చేపట్టడం జరిగింది. డైవర్షన్ ఆఫ్ డ్రైన్స్ తీసుకున్నట్లైతే 37,958 కిలో మీటర్లు ఈ పథకం ద్వారా చేపట్టారు.

అలాగే, బయో డీజిల్ ప్లాంటేషన్ ద్వారా పెద్దయెత్తున ఈ రాష్ట్రంలో నేరుగా కూలీలకు డబ్బులను అందించడంతోపాటు ఆస్తులను సృష్టించే కార్యక్రమం కూడా చేపట్టడం జరిగింది. తప్పనిసరిగా ఈ కార్యక్రమాన్ని మన రాష్ట్రంలో తీసుకున్నప్పుడు ఇటువంటి తరహాలో ఉన్న మిగతా కార్యక్రమాలను దీనితో పోల్చుకుని చూసుకున్నప్పుడే మనకిది ఎంత పెద్ద మెరుగైన విధంగా చేస్తున్నామో చెప్పుకోవడానికి అవకాశముంటుంది.

మ. 1.30

అందుకోసమే తప్పనిసరిగా గతంలో ఇటువంటి కార్యక్రమాల మీద తీసుకున్నప్పటి పనులను కూడా మనం బేరీజు వేసుకోవాల్సిన అవసరం వుందని కూడా నేను భావిస్తున్నాను. కొంత మంది పెద్దలు, విజ్ఞులు మాట్లాడుతూ, నేను పేర్లు ప్రస్తావించను గానీ, సోషల్ ఆడిట్ సిస్టమ్ సరిగాలేదని, అలాగే సిబ్బంది సరిగాలేదని చెబుతున్నారు. ఇంత పెద్ద యెత్తున డబ్బులు ఖర్చు పెట్టి, పెద్ద యెత్తున పనులను చేస్తూ, ఇన్ని వేల మందికి పనికల్పించేటటువంటి విధానంలో చాలా స్పష్టంగా ఒక పద్ధతి ప్రకారం ఈ రాష్ట్ర ప్రభుత్వం అనేక అంచలవారీగా విధులు నిర్వహించేటటువంటి వ్యక్తుల్ని నియమించడం జరిగింది. ఒకసారి క్రింది స్థాయి నుంచి పై స్థాయి అధికారి వరకు కూడా, పని జరిగే ప్రతి దగ్గర నుంచి కూడా పారదర్శకంగా వుండడం కోసం ఫీల్డ్ అసిస్టెంట్స్‌ను దాదాపు 16,200 మందిని, అలాగే టెక్నికల్ అసిస్టెంట్స్‌ను 2,600 మందిని, అసిస్టెంట్ ప్రాజెక్ట్ ఆఫీసర్స్‌గా 960 మందిని, అసిస్టెంట్ ప్రాజెక్ట్ డైరెక్టర్స్‌గా 220 మందిని నియమించి చాలా స్పష్టంగా, పారదర్శకంగా చేసుకుంటూ పోతుంటే, దీనికి స్పష్టమైనటువంటి అధికార యంత్రాంగం గానీ, పనిచేసేటటువంటి విధానాన్నిగానీ ప్రభుత్వం ఎస్టాబ్లిష్ చేయలేదని ప్రతిపక్షాలు వాపోతున్నాయి. ఇది చాలా శోచనీయంగా నేను భావిస్తున్నాను.

అదేవిధంగా వెబ్‌సైట్‌లో ఈ రాష్ట్రంలో వున్నటువంటి పనులను, చేసేటటువంటి పనులను, జరుగుతున్నటువంటి పనులను తప్పనిసరిగా మనం సభలో ప్రస్తావించుకోవాల్సిన అవసరం వుంది. ఎందుకంటే ఇది ఉదాత్తమైన, ఉన్నతమైన పని కాబట్టి దీన్ని మనమందరం సమర్థిస్తూ, ముందుకు పోవాల్సినటువంటి అవసరం వుంది. వెబ్‌సైట్ విషయానికి వస్తే, ప్రభుత్వం చేసేటటువంటి పనిలో, అవినీతి జరగకుండా, అవినీతికి అవకాశం ఇవ్వకుండా, చాలా పారదర్శకంగా వుండడం కోసం ఈ రాష్ట్ర ప్రభుత్వం చక్కటి సాఫ్ట్‌వేర్‌ను డెవలప్ చేసింది. గతంలో తొమ్మిది సంవత్సరాలు అధికారంలో వున్నటువంటి, పరిపాలన చేసినటువంటి తెలుగుదేశం ప్రభుత్వం సాఫ్ట్‌వేర్ ఇండస్ట్రీని మేం గొప్పగా డెవలప్ చేసుకున్నామని చెప్పింది. మా ప్రభుత్వం ఈ సాఫ్ట్‌వేర్‌ను ఉపయోగించి, పేదప్రజలకు ఏ విధంగా ఉపయోగపడేలా దాన్ని ఉపయోగించుకోవాలనేటటువంటి ఆలోచన చేసి, అత్యున్నతమైనటువంటి సాఫ్ట్‌వేర్‌ను ''యన్ఆర్ఇజిఎస్.ఎపి.కాం'' అనే వెబ్‌సైట్‌ను ప్రభుత్వం ప్రారంభించింది. అత్యున్నతమైనటువంటి సాఫ్ట్‌వేర్‌గా, ఈ దేశంలోనే కాదు, ప్రపంచంలోనే అనేక మంది దీన్ని అభినందించినటువంటి విషయం కూడా నేను చెప్పదలచుకున్నాను. ఈ సాఫ్ట్‌వేర్‌కు, ఈ యన్ఆర్ఇసిఎస్ సాఫ్ట్‌వేర్‌కు ఇప్పటికే అనేక అవార్డులు కూడా వచ్చాయనే విషయాన్ని నేను ఈ సభ దృష్టికి తీసుకువస్తున్నాను. 2006వ సంవత్సరంలో ''Excellence E Governance'' అనే అవార్డును ఈ పథకానికి ఇవ్వడం జరిగింది.

అలాగే, 2007వ సంవత్సరంలో ''Manthan award for best content Website'' అవార్డును కూడా ఇచ్చారు. ఎక్కడ కూడా, ఏ మాత్రం అవినీతికి ఆస్కారం లేకుండా చేసినటువంటి పరిస్థితి ఈ విధంగా ఈ రాష్ట్రంలో ఉంది. అనేక సంవత్సరాలు, 2004వ సంవత్సరం కంటే ముందు వున్నటువంటి పరిస్థితులను కూడా మనం ఒకసారి బేరీజు వేసుకోవాల్సిన అవసరం వుంది. ఈ పనుల ద్వారా, ఈ ఎన్.ఆర్.ఇ.జి.ఎస్. పథకం ద్వారా రాష్ట్రంలో వున్న ప్రజానీకానికి ఏమి మేలు జరిగిందని, తప్పనిసరిగా తెలుసుకోవాల్సినటువంటి అవసరం వుంది. 2004వ సంవత్సరానికి ముందు ఈ రాష్ట్రంలో వున్నటువంటి పరిస్థితి, గ్రామాల్లో వున్నటువంటి పరిస్థితి ఏమిటంటే, పొట్టను చేతిలో పట్టుకుని, బిడ్డను చంకన ఎత్తుకుని, భార్యను వెంటబెట్టుకుని, వృద్ధులైనటువంటి తల్లిదండ్రులను ఆ యా గ్రామాల్లో వదలివేసి, పనులు దొరకక, వేరే ప్రాంతాలకు వలసలు పోయినటువంటి దురదృష్టకరమైనటువంటి పరిస్థితి ఆనాడు ఈ రాష్ట్రంలో వుండేది. కానీ, ఈనాడు, కేవలం ఈ స్కీమ్ వలన, ఈరోజు వారు పుట్టినటువంటి గ్రామంలోనే, వారు పెరిగేటటువంటి గ్రామంలోనే, వృద్ధులైన వారి తల్లిదండ్రులను కాపాడుకుంటూ, అక్కడే పనులు చేసుకుంటున్నటువంటి పరిస్థితి ఈనాడు వుంది. ఇంత గొప్పగా చేస్తున్నటువంటి ఈ కార్యక్రమాన్ని విమర్శించడమే ధ్యేయంగా, ఏకైక లక్ష్యంగా పెట్టుకుని, ఇంత ఉదాత్తమైనటువంటి కార్యక్రమాన్ని నీరుగార్చే విధంగా పెట్టుకుని, దీన్ని ఏదో ఒక విధంగా అభాసుపాలు చేసి, ఈ పనులు జరగకుండా, పేదవారికి డబ్బులు రాకుండా, ఏదో రకంగా బురదపూయాలనేటటువంటి లక్ష్యంతో వాళ్లు పనిచేస్తున్నారు.

వారి హయాంలో ఇటువంటి కార్యక్రమాన్నే, పనికి ఆహార పథకం పేరు క్రింద వారు తీసుకువచ్చినటువంటి బియ్యం ఎక్కడికిపోయాయో మీకు తెలియంది కాదు. ఇది నేను చెప్పేది కాదు. ఆరోజు ఈ రాష్ట్రంలో దాదాపు మూడు లక్షల టన్నుల బియ్యం.....

MR.SPEAKER: Please conclude.

శ్రీ మల్లు భట్టి విక్రమార్క: Sir, I am concluding. ముప్పై లక్షల టన్నుల బియ్యం దాదాపు మూడు కోట్ల రూపాయల విలువ చేసేటటువంటి పనికి ఆహార పథకానికి సంబంధించినటువంటి బియ్యాన్ని వాళ్లు దోచుకున్నారు. నోటి దగ్గరి పేద వాళ్ల ఆహారాన్ని కూడా దోచుకుని,

అధ్యక్షా, పేదవాళ్ల తిండిని కూడా దోచుకుని తిన్నారు. అది ఎక్కడెక్కడకు పోయిందో మీకందరికి తెలిసిందే. ఈ సభలో కూడా మనం అనేకసార్లు మాట్లాడుకున్నాం. పందికొక్కులాగ మెక్కి.....

(మైక్ కట్ చేయబడింది)

(అంతరాయం)

MR.SPEAKER: Please we will leave it there.

(తెలుగుదేశం పార్టీ సభ్యుల నుంచి అంతరాయం)

శ్రీ మల్లు భట్టి విక్రమార్క: I am concluding Sir. ఆ విధంగా ఆనాడు మెక్కి, పేదవాళ్ల ఆహారంతో సైకిల్ నుంచి స్కూటర్‌కు, స్కూటర్ నుంచి కార్లకు ఎదిగినటువంటి మీరు, ఆలోచన చేస్తామన్నారు. మేము ఏ పనైతే చేశామో, మా ఆలోచన ఏదైతే వుందో, అదే భ్రమతో ఈనాడు వున్నటువంటి ప్రభుత్వం కూడా, ఈనాడు

వున్నటువంటి పాలకులు కూడా అట్లాగే చేస్తున్నారనేటటువంటి భ్రమలో వున్న మీరు ఈ నాడు మా ప్రభుత్వంపై బురదజల్లే ప్రయత్నం చేస్తున్నారు తప్ప, నిజంగా మీరు పేదవాళ్లకు న్యాయం చేద్దామనేటటువంటి ఆలోచన లేదని చెప్పడానికి నాకు ఎటువంటి సందేహం లేదు. అధ్యక్షా.....

మిస్టర్ స్పీకర్: థ్యాంక్యు విప్ గారు. కేశవ్‌గారు మీరు మాట్లాడండి.

శ్రీ పయ్యావుల కేశవ్: స్పీకర్ సార్, రాష్ట్రంలోని అనంతపురం జిల్లా కోసం, పేదరికంలో మ్రగ్గుతున్నటువంటి అనంతపురం జిల్లాలో, వలసలు పోతున్నటువంటి జిల్లాలో.....

(అంతరాయం)

MR.SPEAKER: Keshav garu, only two minutes. Please two minutes only....

శ్రీ పయ్యావుల కేశవ్: ఇంక ఆకలిబాధలు వున్న జిల్లా విషయం గురించి మాట్లాడితే, కడుపునిండిన జిల్లాలు, కడుపునిండిన మాటలు, తిట్టడానికి ఇచ్చిన సమయం పేదల బాధలకు రెండే నిమిషాలంటే ఎట్లా సార్.

MR.SPEAKER: Keshav garu, don't misuse the mike. Please get into the subject.

శ్రీ పయ్యావుల కేశవ్: దయచేసి మరి కొంత సమయం ఇవ్వండి సార్. నేను ఒక్కటే చెబుతున్నాను. అనంతపురం లాంటి జిల్లాల కోసం వచ్చినటువంటి ఈ పథకం ఎన్నో సదుద్దేశాలతో వచ్చింది. అయితే ఆరోజు నుంచి ఈ రోజు వరకు సాగినటువంటి దాన్ని క్లుప్తంగా చూడాల్సినటువంటి అవసరం వుంది. మేము ప్రభుత్వాన్ని ప్రతి పథకంలోను ట్రాన్స్‌ఫరెన్సీ అడుగుతున్నాం. ఈ పథకాన్ని ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో వర్తింపజేస్తూ వచ్చినటువంటి జి.ఓ.ఎం.ఎస్. నెంబర్: 27 వున్నటు వుండి వెబ్‌సైట్‌లో నుంచి మాయమౌతోంది. మంత్రిగారిని ఇక్కడ ల్యాప్‌టాప్‌లో ఓపెన్ చేసి చూపించమనండి ఆ జి.ఓ.ను. వెబ్‌సైట్‌లో వుందేమో ఒకసారి చూద్దాం మనం. ఎందుకంటే ఆ జి.ఓ.లో వున్నటువంటి నిబంధనలను, అంటే వీళ్లు ఇచ్చుకున్నటువంటి నిబంధనల్ని సైతం వీళ్లే ఉల్లంఘించారు. ఆ జి.ఓ.లో ఏమి చెప్పారంటే సార్, ''20% of every work in every Village shall be plantations''. నూటికి నూరు శాతం నిబంధనలను ప్రభుత్వం ఉల్లంఘించింది. దాంట్లో ఇంకా మా జిల్లాలో అయితే బయోడీజల్ విధానం ద్వారా నూరు శాతం అవినీతి జరిగింది. "Rural Roads to be taken up as a last priority not exceeding 10% of the value''. యాక్చువల్‌గా అయితే ఏమి జరిగిందంటే సార్, 41% కు వెళ్లారు. వాళ్లు పెట్టుకున్న నిబంధనలను ఉల్లంఘించినటువంటి జి.ఓ.లను వెబ్‌సైట్‌లో మాయం చేశారు. పైగా వీళ్లు చెప్పిందేమిటంటే, విలేజ్‌కి ఒక వెబ్‌సైట్‌ను క్రియేట్ చేశామని చెప్పారు. ఎక్కడ సార్, ఒక నిమిషం మీరు క్రియేట్ చేసినటువంటి వెబ్‌సైట్‌లో ఎన్ని విలేజ్‌లకు సంబంధించిన వివరాలు వున్నాయో ఒకసారి మంత్రిగారిని ల్యాప్‌టాప్‌లో మాకు చూపించమని నేను మీద్వారా మంత్రిగారిని అడుగుతున్నాను.

రెండవ విషయమేమిటంటే, ఆ జి.ఓ.లో వున్నటువంటి ఇంకో నిబంధన, గ్రామ సభ, ఎం.పి.పి., లేకపోతే జెడ్.పి. ఈ మండలం నుంచి రావాలి 75:15: 10 నిష్పత్తి ప్రకారం. ఇక్కడ సార్, రివర్స్ యాటిట్యూడ్‌లో మంత్రిగారు క్రిందకు పంపిస్తున్నారు. ఆర్డర్‌లన్ని ఇచ్చి గ్రామ సభ ఆమోదం పొందితే చాలని చెబుతున్నారు. డిమాండ్ డ్రివెన్ అనే ప్రొగ్రామ్‌ను ఎపరి డిమండ్ డ్రివెన్ సార్. కాంగ్రెస్ పార్టీ వర్కర్స్ డిమాండ్ డ్రివెన్ గానీ, కార్మికుల డిమాండ్ డ్రివెన్ మాత్రం కాదు సార్.

(అంతరాయం)

సార్, మంత్రిగారు మీకు ఎట్లాగు అవకాశం వుంది. ప్రధానంగా మెటీరియల్ కాంపొనెంట్ 40%, లేబర్ కాంపొనెంట్ 60% అంటే , ఎంత దుర్మార్గమైనటువంటి విధానాన్ని ప్రభుత్వం ఈరోజున అవలంభించి 98% ను వర్క్స్ ఎస్టిమేట్స్ ప్రిపేర్ చేసింది. నేను ఛాలెంజ్ చేస్తున్నాను. వీళ్లు వేస్తున్నటువంటి రోడ్లల్లో 90%, 93%, 80% ఎస్టిమేట్లు మిషిన్ వర్క్‌తో చేస్తున్నటువంటివి. లేబర్ కాంపొనెంట్‌తో కాకుండా వుండేటటువంటి వాటిని నేను చూపిస్తాను ఈరోజు. దానికి వీళ్లిచ్చే అందమైన డెఫనేషన్ ఏమిటంటే, గత మూడు సంవత్సరాలల్లో కార్మికులు వంద శాతం పనిచేసారు కాబట్టి అవన్ని మా అకౌంట్‌లోకి తీసుకుని, ఈరోజున కేంద్ర ప్రభుత్వం ఇచ్చినటువంటి 60:40 వెసలుబాటును అది మా అకౌంట్‌లో వేసుకుని 80 శాతమో, 90 శాతమో పనులను ఈరోజున మిషన్‌లతో చేసుకుంటున్నామనేటటువంటిది. రాష్ట్రంలోని ఏ జిల్లాలో గానీ, ఏ మండలంలో గానీ మిషన్లు వర్క్ చేయడంలేదన్నటువంటి మాటను మంత్రిగారిని చెప్పమనండి. ఆ జిల్లాలో, ఆ మండలంలో మిషన్‌తో పనులు జరిగాయనేటటువంటిది.....

సార్, ఇది పేదల పాలిట సాగుతున్నటువంటి ఒక ప్రభుత్వ హింసగా భావించాలి. హాయమైనటువంటి ఒక ప్రభుత్వ హింసగా దీన్ని మనం భావించాల్సి వుంటుంది.

సార్, నేను సబ్జక్టు గురించి మాత్రమే మాట్లాడుతున్నాను. వేరే ఏమి మాట్లాడడం లేదు. మెటీరియల్ కాంపొనెంట్‌కు డెఫనేషన్ ఇవ్వాలి. అందంగా చెబుతున్నారు. దేశంలోని ఇతర రాష్ట్రాల కన్నా మేము మెటీరియల్ కాంపొనెంట్‌ను తగ్గించామనేటటువంటి మాటను చెబుతున్నారు. మెటీరియల్ కాంపొనెంట్‌కు వీళ్లను డెఫనేషన్ ఇవ్వమని చెప్పండి సార్. గ్రావెల్ వస్తుందా, మిషన్ క్రష్‌కు స్టోన్ మెటీరియల్‌ను ఈరోజు వాడుతూ, ఆ మెటీరియల్‌ను మనుషులు కొట్టినట్టుగా రికార్డుల్లో వీళ్లు చూపిస్తున్నారు. ఈ మెటీరియల్ కాంపొనెంట్‌కు ఈరోజు డెఫనేషన్ ఇవ్వమని మీద్వారా ప్రభుత్వాన్ని అడుగుతున్నాను.

మరి అట్లాగే, సార్, ఈరోజు ఈ ప్రభుత్వం..... ప్రధానంగా శ్రీ రాహుల్‌గాంధీగారు నిన్న ఉత్తర ప్రదేశ్ రాష్ట్రంలో జరిగిన ఒక కార్యక్రమంలో మాట్లాడుతూ చెప్పారు. ఇందాక వాళ్లు ప్రస్తావిస్తూ, రాహుల్‌గాంధీ గారి ద్వారా ఆ పథకం ప్రారంభమైందని చెప్పారు. ఎవరి ద్వారా ఆ పథకం ప్రారంభించబడిందో, చంద్రశేఖర్‌రెడ్డి గారు చెబుతారు. ఉపాధి అక్రమాలను వెలికితీయండని చెప్పారు. ఆ రాహుల్‌గాంధీ గారిని రమ్మనండి సార్. ఈ రాష్ట్రంలో కూడా అట్లాంటి డిమాండ్‌ను వారు చేస్తే, మేము సంతోషిస్తాం.

మ.1.40

లేదా మా డిమాండు ప్రకారం అక్రమాలు వెలికితీయండి. గ్రామ పంచాయతీ లెవెల్‌లో జరగాల్సిన దానిని క్యాబినెట్ మినిస్టర్సు చేసే పరిస్థితికి వస్తే, మంత్రులు గ్రామ సర్పంచ్‌లుగా మారిపోయే పరిస్థితి వస్తుంది. ఈ పథకంలో యంత్రాలపై జరుగుతున్న పనిని ఒక జిల్లా కలెక్టరు దృష్టికి తెస్తే రెండున్నర రోజులపాటు మెషిన్ ఆపలేదు. పేపర్లలో ఫొటోలు వచ్చాక కూడా యాక్షన్ తీసుకోలేదు. జిల్లా మంత్రి గారి దృష్టికి తీసుకు వెళ్లాము.

వారు ఏం సమాధానం చెబుతారో చూడాలి★★ * ఇది పేదరికంపై సాగుతున్న హింస. ప్రభుత్వం సమాధానం చెప్పవలసిన అవసరం వుంది. మనుషులు బియ్యం తింటే, ఈ రోజు ★★

MR.SPEAKER: That will not go on record.

(ట్రెజరీ బెంచీల నుంచి తీవ్ర అభ్యంతరాలు) (అంతరాయం)

MR.SPEAKER: I made it clear, that will not go into the record.

శ్రీమతి బి. శోభా నాగిరెడ్డి : అధ్యక్షా, యిది చాలా మంచి కార్యక్రమం . ఈ కార్యక్రమం చెడ్డదని దీని వల్ల ఉపయోగం లేదని ఎవరూ అనడం లేదు. మేమల్లా కోరేది యింత మంచి కార్యక్రమాన్ని మంచిగా జరపండని. అవినీతి లేకుండా జరపండని ప్రభుత్వాన్ని కోరుతున్నాం . మీ ద్వారా మంత్రి గారిని కోరుతున్నాం, యిప్పటి వరకూ ఈ జాతీయ ఉపాధి హామీ పథకంలో యిప్పటివరకూ ఎన్ని సోషల్ ఆడిటింగ్‌లు జరిగాయి? ఎన్ని పనులలో అవినీతి జరిగినట్లు మీరు ఐడింటిఫై చేయగలిగారు? ఎన్ని కోట్లు, ఎన్ని లక్షల అవినీతి జరిగింది? ఎంత డబ్బు మీరు రికవరీ చేయగలిగారు? ప్రభుత్వం సమాధానం చెప్పాలి.

అదే విధంగా గ్రామ స్థాయిలో ఈ పథకంలో చాలా అవినీతి జరుగుతోంది. ముఖ్యంగా ఫీల్డు అసిస్టెంట్లు ఎక్కడా కూడా గ్రామ సభలు పెట్టడం లేదు. ఆ గ్రామంలో సర్పంచ్‌కే తెలియడం లేదు ఎప్పుడు మొదలు పెడతారనేది. ఫీల్డు అసిస్టెంట్లు వాళ్ల యిష్టారాజ్యంగా పనులు చేస్తున్నారు. ఎక్కడా కూడా గ్రామ సభల ద్వారా గాని, గ్రామ సర్పంచుల ద్వారా గాని పనులు జరగడం లేదు. అదే విధంగా టెక్నికల్ నాలెడ్జి లేని పర్సన్స్‌ని పెట్టి యిన్ని కోట్ల రూపాయల పనులు చేయిస్తున్నారు. పనులు అంచనా వేయడంలో గాని, కొలతలు వేయడంలో గాని, టెక్నికల్ నాలెడ్జి లేని వాళ్లను పెట్టడం వల్ల చాలా అవినీతి జరుగుతోంది. దీనికి సంబంధించి మంత్రి గారు ఏ విధమైన చర్య తీసుకుంటారో చెప్పాల్సిన అవసరం వుంది. అదే విధంగా కర్నూలు జిల్లాలో చెప్పుకోవడానికి అయితే గొప్పగా ఎన్నో పనులు చేశామని, అవార్డులు పొందామని చెబుతున్నారు. నిజానికి చాలా అవకతవకలు జరిగాయి. నా నియోజక వర్గంలో కూడా సోషల్ ఆడిటింగ్‌లో అటువంటి పనులు చాలా వున్నాయి. ఆళ్లగడ్డ నియోజక వర్గంలో గాని, కర్నూలు జిల్లాలో గాని అంచనా వేసిన పనులు చేయకుండా, అంచనా వేయని పనులు చేయడం గాని, అలాగే ల్యాండ్ లెవలింగ్ ఎక్కడా జరగకపోయినా జరిగినట్లు చూపించి పెద్ద ఎత్తున అవినీతి చేస్తున్నారు. మీ ద్వారా మంత్రి గారిని అడుగుతున్నాను. ఎందుకంటే ఈ రోజే కర్నూలు జిల్లా న్యూస్ పేపర్సులో వచ్చింది, ఉపాధి తూచ్ అని. కర్నూలు జిల్లాలో వీటిపై విజిలెన్సు ఎంక్వయిరీ వేయించాలని కోరుతూ, మంత్రి గారికి లెటర్ పంపుతున్నాను. ఎంక్వయిరీ చేయించాలని కోరుతున్నాను.

మ. 1.50

• శ్రీ వట్టి వసంత కుమార్ (గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి) : స్పీకర్ సార్, So many issues have been raised. I need to give a detailed clarification. It may take one hour time also. ఎన్నో

---

* Expunged as ordered by the Chair

• An Asterisk before the name indicates confirmation by the Member.

రకాల అభియోగాలు చేశారు, ఎన్నో రకాల సందేహాలు వెలిబుచ్చారు. వాటన్నింటినీ నివృత్తి చేయాల్సిన అవసరం ఉంది. సభ్యులందరినీ సావధానంగా వినమని చెబుతున్నాను.

NREGA works గురించి సభ్యులు చాలా రకాల సందేహాలు వ్యక్తం చేశారు. దీనిని 2004 ఎన్నికల మేనిఫెస్టో సందర్భంగా యుపిఎ పార్టీలో ఆ రోజు ఇచ్చిన ఎన్నికల వాగ్దానం ప్రకారం 2005లో యుపిఎ ఛైర్‌పర్సన్ సోనియా గాంధీ గారి ఆధ్వర్యంలో, ప్రధానమంత్రి మన్మోహన్ సింగు గారు ఆంధ్ర రాష్ట్రంలో అనంతపురం జిల్లాలో దీనిని ప్రారంభించడం జరిగింది. ఇది దేశవ్యాప్తంగా చేపట్టబడిన కార్యక్రమం. ఈ కార్యక్రమాన్ని మొదటి నుంచీ కూడా ఆంధ్ర రాష్ట్రం ఒక రకమైన చురుకైన పాత్ర వహించి ఆదర్శవంతంగా మొదలు పెట్టడం జరిగింది. దీని మీద ఎప్పటికప్పుడు యావద్భారత దేశం కూడా ఆంధ్రప్రదేశ్‌లో జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం అమలు తీరుతెన్నులపై చాలా ఎమినెంట్ పర్సనాలిటీస్, ఎమినెంట్ ఎన్‌జీవోలు, ఎమినెంట్ న్యూస్‌పేపర్సు ఎప్పటి కప్పుడు క్రిటికల్‌గా రెవ్యూ చేసుకుంటూ ఆంధ్రలో జరుగుతున్న అమలు తీరును విశ్లేషించుకుంటూ, చాలా ఆర్టి కల్సు ప్రచురించడం జరిగింది. మొట్టమొదట ఈ దేశంలోనే ఎమినెంట్ పీపుల్ దృష్టిలో ఆంధ్రరాష్ట్రంలో జరుగు తున్న కార్యక్రమాలు గాని, విశ్లేషణలు గాని.... మీ ద్వారా ఎవరికెన్ని సందేహాలున్నాయో వాటిని నివృత్తి చేయడా నికి ప్రతీదీ కూడా నేను నోట్ చేసుకున్నాను. ప్రతి దానికి కూడా నేను సమాధానం చెబుతాను. మొట్టమొద టగా ఈ యాక్టు ఎనాక్టు చేయడంలో చాలామంది ప్రముఖులు పాత్ర వహించారు. చాలామంది ఈ దేశంలో బ్రతుకుతున్న నిరుపేదల సంక్షేమాన్ని కాంక్షించి వాళ్ల గురించి పోరాటం చేస్తున్న మిహర్‌షా, ఈ రోజు ప్లానింగ్ కమిషన్ మెంబరు. అరుణారాయ్ – యావత్ భారతదేశంలో చాలా పేరెన్నిక గన్న వ్యక్తి. నిరుపేద వర్గాలకు సంక్షేమం గురించి పోరాటాలు చేస్తున్నారు.

(తెలుగుదేశం పక్షం నుంచి అంతరాయం)

దయచేసి వినండి. I can understand political compulsions of the opposition people. చంద్రశే ఖర రెడ్డి గారూ, మీరు మాట్లాడుతున్నపుడు నేను అన్నీ విని నోట్ చేసుకున్నాను. ఓపికతో వినండి. నేను అన్నీ నోట్ చేసుకున్నాను. సమాధానం చెబుతాను. మీరు ప్రారంభించినప్పటి నుంచీ నోట్ బుక్ పెట్టుకుని అన్నీ నోట్ చేసుకున్నాను. Article titled “NREGA: Andhra Pradesh shows the way” in Hindu by Mihir Shah and Pramatesh Ambasta who are co-founders of National Consortium of Civil Society Organization on NREGA. చాలా క్లారిటీతోటి వారు చెప్పిన దానిలో

> “A key element that unexpectedly propelled the United Progressive Alliance (UPA) to power was the deep distress in India’s country side. The passage of the NREGA is an important part of UPA fulfilling Mandate-2004. But the report card on NREGA implementation has generally been poor. While many States report high expenditure, independent enquiries reveal massive leakages in money reaching the poor. Andhra Pradesh affords an extra ordinary counter example bucking this trend. What has happened in the state over the last few years is unparalleled in the history of Independent India but these “ Soul Stirring events have received surprisingly little attention”.
>
> The success of NREGA of Social Audits in Andhra Pradesh covering 12 Million people is brilliant example of Civil Society action enriching main stream politics.
>
> అని చెబుతూ Critical in what Andhra Pradesh has achieved is the extra ordinary support of top echelons of the political and bureaucratic leadership. It cannot be

denied that this thrust towards transparency and accountability has a potential to transfer Rural Governance not just in Andhra Pradesh but through out India.

అని ఆంధ్రాని మార్గదర్శకంగా చూపించడం జరిగింది. దీనిలోనే వారు చెబుతూవున్నారు. Cynics says that the leadership has found greener pastures to grace leaving NREGA alone. Quite irrespective of the means of such skepticism, it cannot be denied that the thrust towards transparency and accountability has potential to transform rural governance not just in Andhra Pradesh, but through out India. ఇది సభ్యులకు పంపిస్తాను. This is article has in Hindu Paper వాళ్లు చెబుతారు.

"Even in Rajasthan where Mazdoor Kisan Shakti Sangatan started its work main streaming social audit has remained a distant dream. There had been violent resistance from the vested interest threatened with exposure. and State support has been uncertain. This is with reference to Rajasthan"

In Andhra Pradesh instead of mutual ambivalence of hostility the Mazdoor Kisan Shakti Sanghatan and the Government are supporting each other to overcome the threshold of systematic defiance to such a radical initiative for transparence. The credit for this mask of course go to the State Government that has set a separate unit exclusively for the social audit, which enjoys great freedom of action. The work of this remarkable unit of this dedicated people has culminated in the truly historic roles recently passed by Andhra Pradesh Cabinet. This is what I am sending you sir.

దయచేసి వినండి. రంగారెడ్డి గారూ, దయచేసి వినండి. ట్రివియల్ ఇష్యూస్ మాట్లాడేరు. ఎన్ఆర్ఇజి ప్రోగ్రామ్ యావత్ భారతదేశంలో అమలు జరుగుతున్నపుడు మనం తీసుకున్న ఇనీషియేటివ్ను మీద చాలా పెద్ద పెద్ద వ్యక్తులు ఏం కామెంట్సు చేశారు? దూరంలో ఎ.సి. గదుల్లో కూర్చుని మాట్లాడిన మాట లు కాదు సార్. మీరందరూ అడిగిన ప్రతి చిన్న దానికి సమాధానం చెబుతాను. I request not to deviate me . **Article Titled "Corruption in NREGA: Myths and reality"** By Jean Dreze, Reetika Khera & Siddhartha who were associated with G.B. Pant Social Science Institute, Allahabad University, Published in the Hindu.

"The question remains whether NREGA funds actually reach the poor. In this connection, we report here some findings of recent "Muster roll verification exercise" coordinated by the G.B. Pant Social Science Institute, Allahabad. The survey teams consisted of carefully-trained students from Delhi University and elsewhere. The Muster rolls were selected through random sampling and obtained just before the surveys, leaving little scope for window dressing".

ఈయన ఈ ఎన్ఆర్ఇజిని సపోర్టు చేసిన మనిషి.

(ప్రతిపక్షాల నుంచి అభ్యంతరాలు)

వినండి సార్. మీరు వినడానికి సిద్ధంగా లేరంటే నేను చెప్పలేను. స్పీకర్ సార్, if they are becoming impatient by hearing the truth..... నేను వాస్తవాలు చెబుతూ వుంటే దానిని వారు తట్టుకునే శక్తి వారికి లేకపోతే నేను చెప్పలేను. అధ్యక్షా, with reference to Andhra Pradesh "A brief follow up visit to Andhra Pradesh enabled us to observe and appreciate various initiatives to prevent

corruption in NREGA. For instance, the Government of Andhra Pradesh has taken the bold step of paying all NREGA wages through post offices. This is a example of the "separation of payment agencies from implementing agencies", recommended in the NREGA guidelines. The system virtually removes any incentive the implementing agencies have to fudge muster rolls since the payments are beyond their reach. In addition Andhra Pradesh has put in place a system of institutionalized social audits, involving routine verification of NREGA records through participatory processes. Judging from our brief visit, and from the social audit reports, these safeguards are quite effective. While various forms of petty corruption have emerged from the social audits, there is no evidence of the sort of large scale fraud that plagued public works schemes in Andhra Pradesh just a few years ago.

The silver lining is that even in this corruption-ridden region, there were many indications of positive change. As checks and balances are put in place, the system is becoming harder for vested interests of manipulate and corruption is coming down".

నేను చెబుతానని చెబుతున్నాను. దయచేసి వినండి.

MR.SPEAKER: Please ignore their comments.

SRI VATTI VASANT KUMAR: Andhra Pradesh is competing with Rajasthan with respect to implementation of NREGA. మొదటి మూడు రాష్ట్రాలలో రాజస్థాన్ యావత్ భారతదేశంలోనే ముందుండేది. 4వ సంవత్సరం వచ్చేసరికి ఆంధ్రప్రదేశ్ రాజస్థాన్ కన్నా ఒకడుగు ముందుకు వేసింది.

మిస్టర్ స్పీకర్ : రెండు గంటల పైన చర్చ జరిగింది. దానికి మినిస్టరు గారు సమాధానం చెప్పనివ్వండి.

శ్రీ వట్టి వసంత కుమార్ : రాజస్థాన్ నుంచి రాజస్థాన్ స్పీకరు గారు, 15 మంది వారి ఎమ్మెల్యేలు మన రాష్ట్రం విజిట్ చేయడం జరిగింది సార్. వచ్చి వారు దాదాపుగా 4 రోజుల పాటు విజిట్ చేశారు. దానిలో అన్ని పార్టీల ఎమ్మెల్యేలు ఉన్నారు. బీజేపీ పార్టీ ఎమ్మెల్యే కూడా ఉన్నారు. వారి కామెంట్సు కూడా నేను చెబుతాను. రాజస్థాన్ స్పీకరు గారు తమరిని కలిసిన తర్వాత విలేఖరులతో మాట్లాడేటప్పుడు

Rajasthan Speaker said that this state has to learn a lot from experiments made in Andhra Pradesh.

The path-breaking initiatives to make the NREGA more effective and foolproof and within the reach of poor labourers is laudable and Rajasthan has to learn a lot from the experiments made in Andhra Pradesh.

"The information given to us is no different from what we have seen at the filed level. Introduction of biometric system for wage payments and improved social audit process make NREGS stand out here while the RTI is equally impressive".

Rajasthan MLAs – Rao Rajendra Singh (BJP), Rata devasi (Congress) – said the 15 – Member delegation from their State was impressed by the good practices in NREGA. Though Andhra Pradesh and Rajasthan are competing in NREGA implementation, we acknowledge that Andhra Pradesh Government has ensured better implementation at grassroots.

సార్, మరొక ఆర్టికల్ హిందులోనిది. **Article titled: "ANDHRA PRADESH TOPS IN EFFECTIVE IMPLEMTNATION OF RURAL JOB PLAN STUDY".**

PUBLISHED IN THE HINDU.

An independent study on the implementation of NREGS, conducted by the National Consortium of Civil Society Organizations, has ranked Andhra Pradesh above all other States.

"The main finding of the study is that the programme is being implemented in the State in an effective manner by employing information technology tools, techniques and through a robust social audit. Andhra Pradesh has emerged as the role model in successful implementation of the programme".

సార్, ఇవన్నీ మీకు పంపిస్తాను. Another item read for you. మీరు ఓపిక పట్టండి. Speaker sir, if they don't want my answer……

(Interruptions)

MR.SPEAKER: Chandra Sekhar Reddy garu you are asking for a point of order.

మ.2.00

శ్రీ రావుల చంద్రశేఖర రెడ్డి : అధ్యక్షా, మంత్రిగారి స్టేట్‌మెంట్ తరువాత జరిగిన డిబేట్ ఇది. మేము క్లారిఫికేషన్స్ అడిగాము. మంత్రి గారు మమ్మల్ని రాజస్థాన్ అసెంబ్లీలో కూర్చోపెడితే ఎట్లా? ఆంధ్ర ప్రదేశ్ శాసనసభకి రమ్మనండి సార్. పేపర్స్‌ని చదవద్దని మీరు అన్నారు. నిజంగానే పేపర్స్ చదివేట్లైతే నేనూ గెజిట్స్ తెచ్చి చదివి వినిపిస్తాను.

MR.SPEAKER : One minute. Quotations from the papers are allowed. That should not be the basis for argument.

శ్రీ రావుల చంద్రశేఖర రెడ్డి : ఈ స్కీమ్ పుట్టుపూర్వోత్తరాలు ఇప్పుడు చెపితే ఎట్లా. ఈ స్కీమ్ మంచిదే. కాకపోతే, అవకతవకలకు పాల్పడుతున్నారు, వీటి విషయమై క్లారిఫికేషన్ ఇవ్వాలని అడిగాము. దానికి కన్‌ఫైన్ కాకుండా, మేమేదో చప్పట్లు కొడితే, అప్రీసియేషన్ అనుకొంటున్నారు. మేము అపమని చప్పట్లు కొడుతున్నామని మంత్రి గారు తెలుసుకోవాలి.

MR.SPEAKER : Chandra sekhar Reddy garu, the press clippings or statements of prominent people which are connected with it, are relevant.

SRI VATTI VASANT KUMAR : I am once again reiterating. I can understand the opposition political parties are under the compulsion of winning a point over the Ruling Party. But here the programme which is concerned with crores of rural people and their

families, cannot be made a form in this kind of political game. ఈ స్కీమ్ కొన్ని కోట్ల కుటుంబాలకు ఉపయోగ పడుతున్నది. దీన్ని రాజకీయం చేయవద్దని రెండు చేతులు ఎత్తి, మీ ద్వారా నేడు పొలిటికల్ పార్టీలను కోరుతున్నాను. I can appreciate if they give valuable suggestions, like finding of any leakage in the implementation of the programme and whatever has come to their notice, if it is brought to my notice. గడచిన సంవత్సరం ఈ శాసనసభ తొలి బడ్జెట్ సమావేశాలప్పుడే అన్ని పార్టీల శాసనసభ్యులను ఆహ్వానించి, ఓల్డ్ అసెంబ్లీ హాల్లో ఈ ఎన్.ఆర్.ఇ.జి ఎస్. యింప్లిమెంటేషన్ విషయమై చర్చించడం జరిగింది. ఈ పథకంలో ఎక్కడైనా లోటుపాట్లు ఉంటే క్షమార్హం కాదిది. కొన్ని కోట్ల నిరుపేద కుటుంబాలకు సంబంధించిన కార్యక్రమం ఇది. దీంట్లో అధికార పార్టీ, ప్రతిపక్ష పార్టీ అన్న తారతమ్యాలు లేకుండా, ఎక్కడైనా సరే అవకతవకలకు, అవినీతికి పాల్పడితే వెంటనే నా దృష్టికి తీసుకురండి. వెంటనే కఠినమైన చర్యలు తీసుకొంటామని చెప్పడం జరిగింది.

(అంతరాయం)

వినండయ్యా. వినడానికి కూడా ఓపిక లేకపోతే ఎట్లా. ఈ మాట్లాడిన వారిలో ఎంత మంది అవకతవకలు జరిగినట్లు నా దృష్టికి తెచ్చారో చెప్పమనండి అధ్యక్షా. 23.3.2010న దయాకరరావు గారు, అసెంబ్లీలో నా ఛేంబర్‌కి వచ్చి తన నియోజకవర్గంలో దేవరుప్పుల మండలంలో ఏడెనిమిది కోట్ల రూపాయల పనులు జరుగుతున్నాయి, చెక్ డ్యామ్స్ వ్యవహారం సక్రమంగా లేదంటే, దయాకర్‌రావు గార్ని ఎదురుకుండానే పెట్టి, మరునాడు శ్రీరామనవమి అయినా కూడా, అధికారులకు లీవ్ ఇవ్వకుండా, నాలుగు టీమ్స్‌ని ఆ ప్రాంతానికి పంపించడం జరిగింది. వారు శ్రీరామనవమి నాడు వెళ్లి క్షుణ్ణంగా తనిఖీ చేసి, 25వ తేదీన, నేను శాసనసభకి వచ్చే సరికి రిపోర్టు ఇవ్వడం జరిగింది. దీంట్లో ఎమ్.పి.డి.ఓ., ఎ.ఇ.ల తప్పు ఉన్నట్లు నిర్ధారిస్తే, నేను వెంటనే పంచాయితీ రాజ్ మంత్రి గారితో మాట్లాడి, వారిద్దరిని సస్పెండ్ చేసి, ఆ ఆర్డర్ కాపీని దయాకరరావు గార్కి ఇవ్వడం జరిగింది.

(అంతరాయం)

శ్రీ ధూళిపాళ్ల నరేంద్రకుమార్ (పొన్నూరు) : మా జిల్లాలో ఏమి చేశారు. ఏ ఏ చర్యలు తీసుకొన్నారు. (మైక్ లేకుండా మాట్లాడారు)

శ్రీ వట్టి వసంత కుమార్ : మీ జిల్లాలో ఏమి జరిగింది, ఎటువంటి యాక్షన్ తీసుకొంది నేను చెపుతాను. మీరు వినడానికి సిద్ధంగా లేకపోతే ఎట్లా? నేనేమీ ఇంగ్లీష్‌లో చెప్పడం లేదు. ఈ విషయంలో తెలుగులోనే చెపుతున్నాను. దయచేసి అర్థం చేసుకోండి. నిన్న రాత్రి పది గంటలకు పయ్యావుల కేశవ్ గారు ఒక ఎస్.ఎమ్.ఎస్. పంపించారు. వజ్రకరూర్ మండలంలో వెంకటంపల్లి గ్రామంలో జె.సి.బి.లతో పనులు జరుగుతున్నాయని చెప్పారు. నేను మెసేజీని చూసిన వెంటనే ఆఫీసర్స్‌కి ఫోన్ చేసి ఒక టీమ్‌ని పంపించడం జరిగింది.

శ్రీ నారా చంద్రబాబునాయుడు : గంటలకొద్ది తీసుకొంటే ఎట్లా?

శ్రీ వట్టి వసంత కుమార్ : తీసుకొన్న చర్యల గురించి చెపుతుంటే వారు సహించకపోతే ఎట్లా? రాత్రికి రాత్రి టీమ్‌ని పంపించాను. దాని ఫైండింగ్స్ ఈ రోజు ఇస్తారు. ఈ పథకంలో ఏ రకమైన అక్రమాలను సహించేది లేదు.

(అంతరాయం)

శ్రీ ఎమ్. లింగారెడ్డి(ప్రొద్దుటూరు) :అధ్యక్షా, అధికారులు తప్పు చేస్తే..... (మైక్ లేకుండా మాట్లాడారు)

MR.SPEAKER : Linga Reddy garu listen. Please sit down. Be patient.

శ్రీ వట్టి వసంత కుమార్ : మీరు కూర్చోండి. నేను సమాధానం చెపుతా. చాలా విషయాలు మీ దృష్టికి తీసుకురావడం జరిగింది. రాష్ట్రంలో ఒక కోటి 15 లక్షల మందికి జాబ్ కార్డ్స్ ఇచ్చాము.

(అంతరాయం)

ఇంతకు ముందు శోభా నాగిరెడ్డి గారు మాట్లాడుతూ, ఎంత మంది పని చేసుకొంటున్నారు, ఎన్ని వర్క్స్ జరిగాయని, ఎంత మందికి జాబ్ కార్డ్స్ ఇచ్చారని అడిగారు.

శ్రీ నారా చంద్రబాబునాయుడు : మీ నోట్‌లో అవన్నీ ఉన్నాయి.

శ్రీ వట్టి వసంతకుమార్ : నోట్‌లో ఉన్నవి చెప్పవద్దు అంటే మానేస్తాను. ఈ పథకాన్ని దేశం యావత్తూ అభినందిస్తోంది. ఈ పథకానికి రాజకీయం చేసి, దీనిపై అవినీతి బురద చల్లి, దీనిలో పెద్దఎత్తున గోల్‌మాల్ జరిగిపోతోందంటే... ఇదొక ప్రచారం, రాష్ట్ర ప్రజలను అయోమయంలో పడేయడం కాకుండా.... దేశం మొత్తంలో ఈ ఎన్.ఆర్.ఇ.జి.ఎస్. అమల్లో ఆంధ్ర రాష్ట్రం అగ్రగామిగా ఉందని అన్నారు. దీనిపైన కూడా మాయని మచ్చ తెచ్చే ప్రయత్నం జరుగుతోంది. ఈ రాష్ట్రంలో ఈ రోజున దీని ద్వారా లబ్ధి పొందుతున్న కోట్లాది కుటుంబాలు కూడా ముక్త కంఠంతో నిరసించే పరిస్థితి ఉంది. 2003వ సంవత్సరం తరువాత, గడిచిన ఆరు సంవత్సరాల్లో ఎన్నడూ కనీ విని ఎరుగనంత దుర్భిక్ష పరిస్థితులు ఏర్పడ్డాయి. 50శాతం వరకు డెఫిసిట్ రెయిన్‌ఫాల్ ఉంది. ఈ రోజు ఇటువంటి పరిస్థితిలో కూడా, ఏ జిల్లాలో, ఏ గ్రామం నుండీ కూడా, మాకు ఇక్కడ పనులు లేవు. వ్యవసాయ పనులు లేవని వలసలు వెళ్లకుండా పూర్తిగా నిరోధించగలిగాము.

(అంతరాయం)

మహబూబ్‌నగర్ జిల్లాలో పెద్దఎత్తున కూలీలు వలస వెళుతున్నారని మేము గమనించాము. అక్కడ మేస్త్రీ లు రూ.25,000, రూ.50,000లు ఒక్కో కుటుంబానికి ఇంట్రస్ట్‌లేకుండా వడ్డికి ఇచ్చి, వారిని ఇతర రాష్ట్రాలకు, ఇతర ప్రాంతాలకు తీసుకు వెళ్లి అక్కడ భవన నిర్మాణ రంగంలో వారందరినీ కూలీలుగా వాడుకొంటుంటారు. వీరికి కనీస వేతనం కూడా ఇవ్వకుండా, ఒక పూట గంజి నీళ్లు పోసి, బాండెడ్ లేబర్‌గా వాడుకోవడం జరుగుతోంది. దీన్ని అరెస్ట్ చేసే నిమిత్తం ఆనాటి ముఖ్యమంత్రి, దివంగత నేత డా. రాజశేఖరరెడ్డి గారు, ఆనాడు వారి దృష్టికి రాగానే నాకు ఇన్‌స్ట్రక్షన్స్ ఇచ్చారు. నేను మొత్తం నా టీమ్‌తో వెళ్లి, ఆ బుణాల నుండి విముక్తి చేశాము.

Hundred days gap ఉన్న దాన్ని, మిగిలిన 50 days State Government భరించుకొంటుందన్న ఒక భరోసాతో, సంవత్సరంలో 150 రోజులు, అక్కడి వారికి ఉపాధి వంద శాతం కల్పించే విధంగా చర్యలు తీసుకొని రావడం జరిగింది. ఈ రోజు ఈ సభలో ఉన్న తెలుగుదేశం శాసనసభ్యులు కూడా ఆ రోజు అక్కడ ఉన్నారు. కాంగ్రేస్, తెలుగుదేశం వారి అందరి సమక్షంలోనే ఈ కార్యక్రమాన్ని చేయడం జరిగింది.

మ. 2.10

ఇవాళ ఈ పథకం ద్వారా ఈ రాష్ట్రంలో సుమారు ఒక 60 వేల మైనర్ ఇరిగేషన్ ట్యాంక్స్ వుంటే , చాలా కాలంగా ఈ మైనర్ ఇరిగేషన్ ట్యాంక్సుకు నిధులు కేటాయించబడక అవి ఆక్రమించుకోబడుతున్న పరిస్థితి వుంది సార్. మైనర్ ఇరిగేషన్ డిపార్ట్‌మెంట్‌తో కన్వర్జెన్స్ పెట్టి, దాదాపుగా 40 వేల మైనర్ ఇరిగేషన్ ప్రాజెక్టులను పూర్తి స్థాయిలో పునరుద్ధరించడం జరిగింది. ఉదాహరణకు విజయనగరం జిల్లాను తీసుకున్నట్లయితే, అక్కడ వ్యవసాయం లేక అక్కడ నుంచి శ్రీకాకుళం నుంచి ఎప్పుడూ కూడా తూర్పు, పశ్చిమ, కృష్ణా జిల్లాలకు వ్యవసాయ కూలీలుగా వలసలు వెడుతూ వుంటారు. వాళ్లను అక్కడ దొడ్డి కూలీలని పిలుస్తారు. వాళ్లందరికీ అక్కడ ఒక దొడ్లో అకామిడేషను ఇవ్వడం జరుగుతుంది. ఆ పూటకు వాళ్లకు వండుకోడానికి బియ్యం ఇచ్చి, మినిమం వేజ్ కాకుండా ఎంతో కొంత ఇచ్చి పంపిస్తూ వుండేవారు. ఆ రకంగా వారు పని చేస్తూ వుండేవారు. ఈవేళ శ్రీకాకుళం, విజయనగరం, వైజాగు జిల్లాల నుంచి ఒక్క కుటుంబం కూడా అలా వలస వెళ్లే పరిస్థితి లేదు.

ఈ రోజు విజయనగరం జిల్లాలో రోజుకు 3 లక్షల మంది ఉపాధి హామీ పథకం కింద పని చేసుకుంటున్నారు. ఎంత పెద్ద ఎత్తున అంటే, మైనర్ ఇరిగేషను ప్రాజెక్టులన్నీ కూడా విజయనగరం జిల్లాలో రిజువనేట్ చేశారు. ఇప్పుడు కొత్తగా మాకు పనులు చూపించమంటున్నారు కూడా. కారణం ఏమిటంటే, ఉపాధి హామీ పథకంలో వారికి పని అడిగే హక్కు కల్పించడం జరిగింది. పని ఎక్కడుంది చూపించలేను అని అనేందుకు ప్రభుత్వానికి గాని, అధికారులకు గాని అవకాశం లేదు. పెల్ఫ్ ఆఫ్ వర్క్స్ క్రియేట్ చేయాల్సిన బాధ్యత ప్రభుత్వానికి, అధికారులకు ఉంది. జిల్లా స్థాయి కలెక్టరు నుంచి కింది స్థాయి వరకూ ఏ రోజు చూసినా కూడా వారికి వంద రోజుల పనిని రెడీగా పెట్టి వుంచాల్సిన బాధ్యత మన మీద ఉంది. ప్రతి సంవత్సరం అక్టోబరు, నవంబరు ప్రాంతాలలో వ్యవసాయ పనులు సమృద్ధిగా వున్న టైములో ఈ ఫీల్డు లెవెల్ అసిస్టెంట్ స్టాఫ్ అంతా కూడా వర్క్సును ఐడెంటిఫై చేసి, పెల్ఫ్ కింద పెట్టి వుంచుతాము. అడిగినప్పుడు వాళ్లందరినీ కూడా మేము ఉపయోగిస్తూ వుంటాము.

జనవరి నుంచి మళ్లీ సీజను ప్రారంభం అవుతుంది. పీక్ సీజన్. అధ్యక్షా, మళ్లీ వర్షాకాలం వచ్చేవరకూ వ్యవసాయ పనులు ప్రారంభమయ్యే వరకూ ఈ కార్యక్రమాలు నడుస్తూనే వుంటాయి. ఇంత పెద్ద కార్యక్రమం, ఇంత పెద్ద ఎత్తున జరుగుతూ వుంది.

అధ్యక్షా, మీరు ఈ రోజు కూడా న్యూస్ పేపరులో చూసే వుంటారు. దీనిలో ఎప్పటికప్పుడు డే బై డే మేము ఇంప్రొవైజ్ చేస్తున్నాము. విశాఖపట్నం జిల్లాలో ఒక నెలన్నర క్రితం ఒక పైలట్ ప్రాజెక్టు తీసుకోవడం జరిగింది. ఆనందపురం మండలంలో ఉన్న అన్ని గ్రామాలలోనూ ఎంతమంది కూలీలైతే పనికి ప్రతి రోజూ వస్తూ వుంటారో వాళ్లందరికీ కూడా ఈ మస్టర్ వెరిఫికేషన్‌లోనో, ఈ మస్టర్ రోల్సు వేయడంలోనో ట్యాంపరింగ్ జరుగుతోందనే ఒక అభియోగం వుంది. దీనిని అరెస్టు చేసే నిమిత్తం ప్రతి ఫీల్డు అసిస్టెంటుకు కూడా సెల్ ఫోనును

ఇచ్చి, ఆ గ్రామంలో ఎంతమంది అయితే జాబ్‌కార్డు పెట్టుకుని పనులు చేస్తున్నారో వాళ్లందరి పేర్లనూ కూడా ఆ సెల్‌ఫోనులో ఎంటర్ చేసి, పనికి వెళ్లిన మొదటి గంటలోనే ఎంతమందైతే కూలీకి అటెండ్ అయ్యారో వాళ్లందరినీ కూడా సెల్‌ఫోను ద్వారా టిక్ చేసి, సెంట్రలైజ్డ్ కంప్యూటరైజ్ చేయడం జరుగుతోంది. ఆ విధంగా కంప్యూటర్‌కి వెంటనే ఫస్టు అవర్లోనే ఐటి ద్వారా మస్టర్‌కి చేరిపోతోంది.

అలాగే పేమెంట్సు విషయం వచ్చేసరికి చాలా చోట్ల కంప్లయింట్సు ఉన్నాయి. అవి సక్రమంగా జరగడం లేదు, ఇన్‌టైము జరగడం లేదు అని చాలా కంప్లయింట్సు పోస్టు మాస్టర్సు ద్వారా కూడా వచ్చాయి. పోస్టు మాస్టర్సు వారందరికీ సక్రమంగా పే చేయకపోవడం చాలా చోట్ల సబ్‌పోస్టు ఆఫీస్ లెవెల్లో కొన్ని చోట్ల వారికి అన్యాయాలు జరగడం వంటివి. అలాంటి కొన్ని వందలాది కంప్లయింట్సును మేము ఆల్‌రెడీ పోస్టుమాస్టర్ జనరల్ దగ్గర టేకప్ చేసి, మీ పోస్టు ఆఫీసుల ద్వారా చేస్తున్న ఈ కార్యక్రమంలో సక్రమంగా చెల్లింపులు జరగడం లేదు, దీని వల్ల కూలీలు చాలా నష్టపోతున్నారని చెప్పడం జరిగింది. అందుకని మేమే వాటిని టేకప్ చేయడం కూడా జరిగింది. పేమెంట్సు గురించి, పేమెంట్సు జరిగే చోట అక్రమాలు జరుగుతున్నాయని గుర్తించి, మరి ఈ ఐటి పేమెంట్సు అన్నిటినీ కూడా తీసుకొచ్చి, బ్యాంక్సు ద్వారా, స్మార్ట్ కార్డు ద్వారా యిస్తున్నాము. దాదాపుగా ఇప్పుడు 60 శాతం ప్లేసెస్‌లో ఈ చెల్లింపులు చేయడం జరుగుతోంది. Not only NREGS payments, ప్రతి నెలా క్రమం తప్పకుండా, 1వ తేదీన విడోస్‌కి, ఓల్డ్ ఏజ్ పీపుల్‌కి, డిజేబుల్డ్ పీపుల్‌కి మనం పెన్షన్సు ఏవైతే ఇస్తున్నామో అవి ప్లస్ ఈ జాతీయ గ్రామీణ ఉపాధి పథకం ద్వారా ఇచ్చే వేతనాలు అన్నీ కూడా ఈ స్మార్ట్ కార్డుల ద్వారా యివ్వడం అనే ఈ కార్యక్రమాలను ఈ రోజు మనం చేయడం జరుగుతోంది.

అధ్యక్షా, మే నెల నాటికి ఈ రాష్ట్రం యావత్తు సెల్‌ఫోన్లు ద్వారా మస్టర్ రోల్సు ఎనలైజ్ చేయడం, స్మార్ట్ కార్డు ద్వారా ప్రతి పేమెంటు జరపాలన్న ఖచ్చితమైన నిర్ణయం తీసుకోవడం జరిగింది. దానిని చాలా త్వరితగతిన మేము అమలులోకి తీసుకువస్తున్నామని కూడా తమ ద్వారా తెలియజేస్తున్నాను.

అధ్యక్షా, 2009 జులై , ఆగస్టు మాసాలలో చాలా వర్షాభావ పరిస్థితులు ఏర్పడ్డాయి. ఆ నాటికి యింకా మనం డ్రౌట్ ప్రోన్ ఏరియాస్‌గా డిక్లేర్ చేయనప్పటికీ కూడా ఆగస్టు మాసంలో జరిగిన క్యాబినెట్ మీటింగులో అప్పటి ముఖ్యమంత్రి రాజశేఖరరెడ్డి గారు కొన్ని నిర్ణయాలు తీసుకుని ఈ ఫీల్డు స్థాయిలో ఫీల్డు అసిస్టెంట్సు, టెక్నికల్ అసిస్టెంట్సు ద్వారా మిత్రులు ఆరోపించినట్లు మస్టరు రోల్సు వేసే దానిలో అవకతవకలు జరుగుతున్నాయి, పేమెంట్సు చేయడంలో అవకతవకలు జరుగుతున్నాయి, ఎక్సెస్ మస్టర్ రోల్సు జరుగుతున్నాయని నిర్దిష్టంగా జీవోఎంఎస్ నెం.249 రిలీజు చేయడం జరిగింది. ఈ జీవోలో డైరెక్టుగా కలెక్టర్సును అడ్రెస్ చేస్తూ, ఆయా జిల్లాలలో కలెక్టర్సును రెస్పాన్సిబుల్ పర్సన్సుగా బాధ్యతలు అప్పజెబుతూ, ఏ మండలంలో పని జరిగినా కూడా MPDO is the Nodal person. ఎంపిడివో దాని మీద బాధ్యత వహించాలి. ఇందాకా వారు కోరారు. ఆల్‌రెడీ దాని మీద ఇన్‌స్ట్రక్షన్సు ఇవ్వడం జరిగింది. ఒక మండలంలో జరుగుతున్న అన్ని పనులలోను ఎంపిడివో, ఎమ్మార్వో స్థాయి అధికారులు కనీసం ప్రతి గ్రామంలోనూ వారానికి రెండు సార్లు సర్‌ప్రయిజ్ మస్టర్ రోల్స్ వెరిఫికేషన్ జరిపితీరాలి అని చెప్పడం జరిగింది.

(తెలుగుదేశం పక్ష సభ్యులు ఎమ్. లింగా రెడ్డి నుంచి అభ్యంతరం)

(శ్రీ ఎం. లింగా రెడ్డి గారిని ఉద్దేశించి) మీరు రాసి పంపించండి. నేను సమాధానం చెబుతాను.

మిస్టర్ స్పీకర్ : లింగారెడ్డి గారూ ఎక్సైట్ కాకండి. మీకు మైకు లేదు. ప్లీజ్. సీట్లో కూర్చోండి. మీరు చెప్పేదానికి అర్థం లేదు. ఊరికినే అరుస్తున్నారు. మళ్లీ కావాలంటే మీకు మైకిస్తాను మాట్లాడుదురు గాని. సిట్ డౌన్. మినిస్టరు గారిని మాట్లాడనివ్వండి.

శ్రీ పట్టి వసంత కుమార్ : వారిది ఆక్రోశమో, ఆవేదనో నాకు తెలియదు. నేను వారికి క్లియర్‌గా చెప్పాను. కాగితం మీద రాసి పంపండి, నేను సమాధానం చెబుతాను అన్నాను. అంతకు మించి నేను నిస్సహాయుడిని. మీరిలా కేకలేస్తే నేను సమాధానం చెప్పను.

కేవలం మస్టర్ రోల్సు వెరిఫికేషనే కాదు. ఏవైతే అక్కడ పనులు జరుగుతున్నాయో ఆ పనులు సక్రమంగా జరగడమే కాకుండా పని చేసుకునే కూలీలకు మాగ్జిమం వేతనం వచ్చేలాగా చూడాల్సిన బాధ్యత కూడా ప్రభుత్వం మీద ఉందని చెప్పి, ప్రతి వర్క్ కూడా ఎస్టిమేట్స్ జనరేట్ చేయడం దగ్గర్నించి, మెజర్‌మెంట్సు, చెక్ మెజర్‌మెంట్సు చేయడం దగ్గర నుంచి, ప్రతీదీ కూడా బాధ్యతాయుతంగా వ్యక్తం చేయాలన్న ఉద్దేశ్యంతో జిల్లాలో ఏఏ డిపార్టుమెంట్సుకైతే ఇంజనీర్సు ఉన్నారో – పంచాయతీరాజ్ గాని, ఇరిగేషను గాని, ఇతర డిపార్టుమెంట్సు వారు గాని వాళ్లందరినీ కూడా కలెక్టర్సు పూలప్ చేసుకుని, ప్రతి మండలానికి ఒక ఇండిపెండెంట్ ఇంజనీరుని బాధ్యుడిని చేయాలి అని నిర్దిష్టమైన ఆదేశాలు ఇవ్వడం జరిగింది.

మ.2.20

ప్రతి మెజర్‌మెంట్, ప్రతి ఎస్టిమేట్ మరియు చెక్ మెజర్‌మెంట్ పేమెంట్‌కు ముందు చూస్తున్నాము. పోస్ట్‌మాస్టర్స్‌తో క్రింది స్థాయి అధికారులైన వి.ఆర్.ఓ.లు, ఆర్.ఐ.లు, తహసిల్దారులు వెళితే వినటంలేదనే ఉద్దేశ్యంతో ఆర్.డి.ఓ.లను బాధ్యులను చేశాము. రెవెన్యూ డివిజన్‌లో ఎవరైనా పోస్ట్‌మాస్టర్‌వద్ద పేమెంట్స్‌కు ఇబ్బందివస్తే వాటన్నింటికీ ఆర్.డి.ఓ.లను బాధ్యులను చేశాము. పోస్ట్‌మాస్టర్స్‌తో మాట్లాడుతూ ఏవైనా ఇస్యూస్ ఎరైజ్ ఐతే రిజాల్వ్ చేయమని చెప్పాము. దీనిని ఒక డ్రైవ్ మోడ్‌లో తీసుకుని ఎన్ని లక్షల కుటుంబాలు ఉన్నప్పటికీ పనిచేసుకుంటామని కోరే ప్రతివ్యక్తికి పని కల్పించమని కలెక్టర్స్‌కు ఆదేశాలు ఇవ్వటం జరిగింది. ప్రతి మండలానికి ఒక ఇంజనీర్‌ను ఇందులో పెట్టాలని మనం అనుకున్నప్పుడు వారి రెస్పెక్టివ్ లైన్ డిపార్ట్‌మెంట్స్ అయిన పంచాయితీరాజ్ లేక మైనర్ ఇరిగేషన్ లేక మేజర్ ఇరిగేషన్ లేక ఆర్ అండ్ బి వారు మా పనులు దెబ్బతింటున్నాయి, ఈ వేతన కార్యక్రమం సంవత్సరం పొడవునా నడుస్తుంది, ఇది మాకు ప్రైమరి జాబ్ అవుతోంది, మా లైన్ డిపార్ట్‌మెంట్ జాబ్ మాకు సెకండరి అయిపోతోంది, దీంట్లో ఇబ్బంది కలుగుతోందని వారు చెప్పినప్పుడు గౌరవ ముఖ్యమంత్రి రోశయ్యగారి పర్మిషన్ తీసుకుని 1500 మంది ఇంజనీరింగ్ కన్సల్టెంట్స్‌ను, 2006 తరువాత ఇంజనీరింగ్ గ్రాడ్యుయేషన్ పూర్తిచేసిన వారిని, ఇప్పుడు క్యాంపస్‌నుండి బయటకు వచ్చినవారిని, క్యాంపస్ రిక్రూట్‌మెంట్ బాధ్యత తీసుకున్నాము. అపార్డ్‌లో నిష్ణాతులైనవారు ఉన్నారు కాబట్టి అపార్డ్‌ద్వారా, మా డిపార్ట్‌మెంట్‌తో సంబంధం లేకుండా అపార్డ్‌ద్వారా for a fixed tenure of 2 year, రూ.12,000 నుండి 14,000 జీతం ప్రతినెల అందచేస్తూ ఇంజనీరింగ్ కన్సల్టెంట్స్‌ను అపాయింట్ చేసుకోవటం జరిగింది. దాదాపు 700 మంది రిక్రూట్ అయ్యారు. మిగిలినవారి రిక్రూట్‌మెంట్ చేస్తున్నాము. ఎంత ప్రాధాన్యత ఇచ్చి ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నామో ఆలోచించాలి. బహుశా సభ్యులలో చాలా అపోహలు

ఉన్నాయి. నా ఉద్దేశ్యంలో శాసనసభ్యులకు, శాసనమండలి సభ్యులకు, పార్లమెంట్ సభ్యులకు ఒక సెమినార్‌వంటిది కండక్ట్ చేయవలసిన అవసరం ఉన్నదని ఇప్పుడు నాకు అర్థమౌతోంది.

శ్రీ ఎమ్. లింగారెడ్డి: సెమినార్ మేము మీకు కండక్ట్ చేయాలి.

శ్రీ వట్టి వసంత్‌కుమార్: మీరంతా కలసి గతంలో చేసినవి చెప్పదలచుకున్నారు. ఇదేమి పద్ధతి? నేను గౌరవంగా సబ్జక్ట్ డీవియేట్‌కాకుండా చెబుతున్నాను. ఈరకంగా అప్రస్తుత ప్రసంగాలు చేసేవారు ఉంటే మంచి కూడా వినలేరు. నేను వారి సలహాలు, సూచనలు ఇన్‌వైట్ చేస్తున్నానని చెప్పాను. వారు లేవనెత్తిన ప్రతి అంశానికి క్లారిఫికేషన్ ఇస్తానని చెప్పాను. దానికి నేను సిద్ధంగా ఉన్నాను. మీకు ఇప్పుడు కావాలంటే ఇప్పుడు ఇస్తాను, రేపు కావాలంటే రేపు ఇస్తాను. మీరే చెప్పండి. స్పీకర్‌గారు ఏది ఆదేశిస్తే అది శిరసావహిస్తాను. మీరు సుదీర్ఘంగా మాట్లాడి, దాదాపు 3 గంటలపాటు మాట్లాడి నన్ను ప్రశ్నించారు. ప్రతి ప్రశ్నకు జవాబు చెప్పవలసిన బాధ్యత నాకు ఉన్నది. అవన్నీ చెప్పాలంటే నాకు కూడా రెండు, రెండున్నర గంటల టైమ్ పడుతుంది. Let us be patient, please hear me.

చాలామంది మాట్లాడుతూ ఫలానాచోట అవకతవకలు జరిగాయి, నా నియోజకవర్గంలో, నా జిల్లాలో అవకతవకలు జరిగాయని చెప్పారు. నేను కాదనటంలేదు. క్లియర్ కట్‌గా మేము సోషల్ ఆడిట్ ఎప్పటికప్పుడు జరిపిస్తున్నాము. దాదాపు ఇప్పుడు మూడవ రౌండ్ సోషల్ ఆడిట్ కార్యక్రమం జరుగుతోంది. ఈ సోషల్ ఆడిట్ కార్యక్రమం is not a small task. ఈ సోషల్ ఆడిట్‌లో వచ్చిన కంప్లైంట్స్ ఏమంటే వేసవి కాలంలో పనులు ఎక్కువ జరుగుతాయి, వేసవి కాలంలో పనులు జరిగిన తరువాత 6 మాసాలకో, 8 మాసాలకో సోషల్ ఆడిట్ టీమ్ వస్తోంది, వర్షాలు వచ్చిన తరువాత చేసిన పనులలో చాలావరకు డిస్టర్స్ అవ్వటమో లేక పూడుకుపోవటమో జరుగుతోంది, సోషల్ ఆడిట్‌లో మెజర్‌మెంట్స్ తీసుకునేప్పుడు తప్పులు వస్తున్నాయి, అవకతవకలు జరిగినవి కనపడకుండా పోతున్నాయి, అవకతవకలు లేనిచోట అవకతవకలు ఉన్నాయని చెబుతున్నారు అనే అభిప్రాయాలు వచ్చినప్పుడు సోషల్ ఆడిట్‌గురించి కూడా నిర్దిష్టంగా మేము నిర్ణయాలు తీసుకున్నాము. ఈ రాష్ట్రంలో జరుగుతున్న అన్ని పనులకు ప్రతి 6 మాసాలకు ఒకసారి కంపల్సరిగా సోషల్ ఆడిట్ జరిగి తీరాలి. ఈలోగా జిల్లాస్థాయిలో, మండల స్థాయిలో ఉన్న సోషల్ ఆడిట్ టీమ్స్ జరుగుతున్న పనులను గమనిస్తు ఎప్పటికప్పుడు కంకరెన్స్ సోషల్ ఆడిట్ చేయిస్తున్నాము. So that, ఇటువంటి అభియోగాలు మోపటానికి అవకాశం ఉండదు. ఫాల్స్ కేసెస్ ఇంప్లికేట్ చేయటానికి అవకాశం ఉండదు. ఎవరైతే తప్పుచేశారో వారు ఎక్కువ కాలం తప్పించుకుపోవటానికి అవకాశం ఉండదు. మరొక ముఖ్యమైన కంప్లైంట్ ఏమంటే సోషల్ ఆడిట్ టీమ్‌లో టెక్నికల్‌గా ఎనేబుల్డ్ పర్సన్స్ లేరు, ఎక్కడైనా పనుల మెజర్‌మెంట్స్ తీసేప్పుడు దానిగురించి అవగాహన లేనివారు ఉన్నట్లయితే అక్కడ పని సక్రమంగా జరిగినా జరగలేదనే రిపోర్ట్‌లు పంపుతున్నారనే విమర్శ వచ్చింది. సోషల్ ఆడిట్ టీమ్‌లో నిర్దిష్టంగా టెక్నికల్ పర్సన్ ఉండి తీరాలని మేము ఆదేశాలు ఇచ్చాము, అమలులోకి కూడా తీసుకువచ్చాము.

కన్వర్జెన్స్‌గురించి రకరకాలుగా మాట్లాడారు. కన్వర్జెన్స్ అనేది ఈరోజు ఎంత ఇంపార్టెంట్ ఫ్యాక్టర్ అయిపోయిందంటే ఇందాక ఎమ్.ఐ. ట్యాంక్‌ల వ్యవహారంగురించి చెప్పారు. మైనర్ ఇరిగేషన్‌కు సుమారుగా రూ.250 కోట్లు కన్వర్జెన్స్‌క్రింద పెట్టాము. ఆవిధంగా మైనర్ ఇరిగేషన్ ట్యాంక్స్ అన్నీ పునరుద్ధరించే కార్యక్రమం చేయటం జరుగుతోంది.

శ్రీ నారా చంద్రబాబునాయుడు: మంత్రిగారు చట్టం తప్ప అన్నీ మాట్లాడారు. నేను మైనర్ ఇరిగేషన్‌కు ఇచ్చానని, జిల్లాలకు ఇచ్చానని ఇప్పుడే అంటున్నారు. మీరే ఈ యాక్ట్‌ని ప్రింట్‌చేసి మొత్తం డిస్ట్రిబ్యూట్ చేశారు. మీరు ఏ అధికారంక్రింద, ఏ యాక్ట్‌క్రింద జిల్లాలకు లేక డిపార్ట్‌మెంట్‌లకు లేక కాన్‌స్టిట్యుయెన్సీలోని వ్యక్తులకు ఎలాట్ చేశారు? ఈ యాక్ట్ పర్మిట్ చేస్తుందా? It is a demand driven programme. రెండు నిమిషాలు నాకు మాట్లాడటానికి అవకాశం ఇస్తే I want to explain him. Basic questions అడుగుతాను.

MR. SPEAKER: After he finishes, you can ask clarifications.

శ్రీ నారా చంద్రబాబునాయుడు: వారు అన్నీ చెప్పారు. పది పేజీలు ఇచ్చారు, అన్నీ చదువుకున్నాము. అందరం చదువుకుని వచ్చాము. కొన్ని క్వశ్చన్స్ మీద్వారా వారిని అడుగుతున్నాను. అప్పుడు క్లారిటి వస్తుంది.

MR. SPEAKER: Let the Minister finishes his reply.

శ్రీ నారా చంద్రబాబునాయుడు: అయిపోయింది, చాలా చెప్పారు. చెప్పిందే చెప్పే స్థితికి వచ్చారు. ఇప్పుడు రిపిటీషన్‌లో ఉన్నారు.

శ్రీ వట్టి వసంత్‌కుమార్: నేను జవాబు చెప్పిన తరువాత ఫర్‌దర్‌గా నేను చెప్పనివి ఏమైనా ఉంటే వారు క్లారిఫికేషన్స్ రూపంలో అడిగితే చెబుతాను. In between interrupt అయి క్లారిఫికేషన్స్ అంటే is it the procedure? What he said is the procedure?

MR. SPEAKER: Please try to finish the reply as soon as possible.

శ్రీ వట్టి వసంత్‌కుమార్: అధ్యక్షా, బేసిక్‌గా రెండు, మూడు తీవ్రమైన అభియోగాలు మోపారు. They are very serious in nature in the national perspective. First let me address them. This leads to a very wrong impression at the national level that Andhra Pradesh is failing.....(అంతరాయం)
దయచేసి వినండి. సోషల్ ఆడిట్‌కు సంబంధించి రావుల చంద్రశేఖరరెడ్డిగారు చాలా తీవ్రమైన అభియోగం చేశారు. సోషల్ ఆడిట్ చేసినదానిని వెబ్‌సైట్‌లో పెట్టలేదని మాట్లాడారు. అంబుడ్స్‌మన్‌గురించి కూడా మాట్లాడారు. Everything is kept in Website. నేను వెబ్‌సెట్ అడ్రస్ కూడా ఇస్తున్నాను. It is there for the last one and half years.

శ్రీ నారా చంద్రబాబునాయుడు: ఎక్కడ పెట్టారండీ? ల్యాప్‌టాప్‌లో చూపించండి.

శ్రీ వట్టి వసంత్‌కుమార్: వినండి, ...ఒక్క నిమిషం సర్.....నా ల్యాప్‌టాప్ తీసుకురండి.

MR. SPEAKER: What is this?

SRI VATTI VASANTH KUMAR: Sir, if you permit me, I will show it in the Website.

మిస్టర్ స్పీకర్: మినిస్టర్‌గారూ, ఇంకా ఎంత సమయం పడుతుంది?

మ. 2.30

డాక్టర్ కె.రోశయ్యః అధ్యక్షా, సభ్యులు చాలా మంది మాట్లాడిన వారి కంటే ఇంకా చాలా మందికి మాట్లాడాలన్న ఆసక్తి ఉన్నట్లుగా కనపడుతోంది. ఇప్పుడు రెండున్నర అయ్యింది. కనుక తమరు ఆలోచించండి. మామూలుగా గవర్నమెంటుకు సంబంధించి సాయంత్రం కార్యక్రమాలు పెట్టుకుంటాము. వారికి కూడా వారి వారి పనులుంటాయి.

(మాకేమీ పనులు లేవని తెలుగుదేశం సభ్యులు శ్రీ పి.రాములు ఈ సందర్భంగా వ్యాఖ్యానించారు.)

సార్, సాయంకాలం పూట వారికి ఏమీ పని ఉండదని నేను అనలేదు. వారికి కూడా వారి వారి పనులుంటాయంటే మాకేమి పని లేదండీ అని ఎవరు చెప్పమన్నారండి? నేను ఒకటే మనవిచేస్తున్నాను. ఒక సీరియస్ ఇష్యూ మీద డిస్కషన్ జరుగుతుంది. ఇప్పుడే కంప్లీట్ అయ్యేలాగ కనపడడం లేదు. వారు ఇంకా మాట్లాడడానికి వారి దగ్గర సమాచారం ఉంది. ఇంకా కొంతమంది సభ్యులు మాట్లాడతామని అంటున్నారు. ల్యాప్‌టాప్ కూడా తీసుకొచ్చి ప్రెజెంట్ చేస్తామని అంటున్నారు. అక్కడి వాళ్లలో కొంతమందికి, ఇక్కడి వాళ్లలో కొంతమందికి ల్యాప్‌టాప్‌లో ప్రెజెంట్ చేసే నాలెడ్జ్ ఉంది. కాని ఆ నాలెడ్జ్ లేని మా లాంటి వాళ్లం చూస్తూ ఉండవలసిందే. నేను ఒకటే మనవి చేస్తున్నాను. చర్చ ఇంకా కొనసాగవలసి ఉందని నేను భావిస్తున్నాను. కాబట్టి మండేకి వాయిదా వేసి కొనసాగించండి.

MR. SPEAKER: Chandrababu Naidu garu, how much time do you require? He is suggesting about the time.

శ్రీ నారా చంద్రబాబు నాయుడు: అధ్యక్షా, నేను ముఖ్యమంత్రి గారికి, మీకు విజ్ఞప్తి చేస్తున్నాను. మేము చాలా వరకూ కో ఆపరేట్ చేస్తూ వస్తున్నాము. ఈ సబ్జెక్ట్ మీద ముఖ్యమంత్రి గారు హామీ ఇచ్చిన మేరకు అయిదు రోజుల కంటే ముందు అయిపోయి మళ్లీ ప్రైస్ రైస్, డ్రౌట్, కృష్ణా వాటర్ ఇవన్నీ చర్చకు తీసుకురావలసి ఉంది. ఇంకా ఒక్క వర్కింగ్ డే మాత్రమే ఉంది. లాస్ట్ డే మన వాళ్లందరికీ జీరో అవర్‌లో స్పెషల్ మెన్షన్స్ ఇచ్చి నేరుగా అప్రాప్రియేషన్ బిల్‌ను తీసుకుంటామన్నారు. ఇలాంటి సందర్భంలో ఈ హౌస్‌లో చర్చకు మేము కో ఆపరేట్ చేశాము. ఇప్పుడు మేము మంత్రి గారిని అడిగేది మేము క్లారిఫికేషన్స్ రిలవెంట్‌గా అడుగుతాము. దాని మీద సమాధానమివ్వమని అడుగుతున్నాము. కాని, మంత్రి గారు తన సమాధానం పూర్తి చేయడానికి ఇంకా గంటన్నర, రెండు గంటలు కావాలని అన్నారు. ముఖ్యమంత్రి గారైతే మండే రోజు తీసుకోమన్నారు. అంటే ఈ ఇష్యూ పూర్తి చేయకుండా ఇంతటితో క్లోజ్ చేసుకొని వెళ్లాలని ప్రయత్నం చేస్తున్నారు. చాలా బాధ వేస్తుంది. సీరియస్‌నెస్ లేకుండా పోతుంది. ముఖ్యమంత్రి గారూ, పార్లమెంట్‌లో రాత్రిపగలు జరిగే పరిస్థితిని మీరు చూశారు. రోజూ మీరు మధ్యాహ్నం రెండు, రెండున్నర గంటలకే వెళ్లిపోయినా మేము ఏమీ అనలేదు. కనీసం ఈ చివరి రోజుల్లోనైనా ఈ రోజున, మండే రెండు రోజులు మాత్రమే వర్కింగ్ డేస్ ఉన్నాయి. ఆ తరువాత మళ్లీ అప్రాప్రియేషన్ బిల్ తీసుకొస్తారు. మీరు ఇచ్చిన హామీలను కూడా మీరు నిలబెట్టుకోలేకపోయారు. మేము పూర్తిగా సహకరిస్తున్నాము. ప్రైస్ రైస్ గురించి, NREGS గురించి ఈ రెండూ పూర్తి చేద్దామని స్పీకర్ గారు పదే పదే చెప్పారు. కనీసం మీరు ఒకటి కూడా పూర్తి చెయ్యకుండా

మధ్యలో వెళ్తామంటే కరెక్ట్ కాదు. ఒకటైనా కంప్లీట్ చేయకపోతే రాంగ్ మెసేజ్ పోతుంది. దయచేసి మీరు కూడా ఆలోచించాలని కోరుతున్నాను.

డా.కె. రోశయ్య: అధ్యక్షా, రెండు అంశాల గురించి ఇవ్వాళ పూర్తి చేస్తామనే మాట నేను వినలేదు. వినకపోవడం నా తప్పు కాబట్టి నేను సరిదిద్దుకుంటున్నాను. సార్, వారు నేను చాలా బాగా కో ఆపరేట్ చేస్తున్నానమని అన్నారు. బాగానే చేస్తున్నారు. క్వశ్చన్ అవర్‌లో గోల చెయ్యకుండా ప్రతిరోజు రెండు గంటల వరకూ చాలా బాగా కోఆపరేట్ చేస్తున్నారు.

(INTERRUPTIONS)

SRI NARA CHANDRABABU NAIDU: This is not the way.

డా.కె. రోశయ్య: చంద్రబాబు నాయుడు గారు దయచేసి బాగా ఆలోచించండి. మీరు కో ఆపరేట్ చేస్తే సమస్యలు ఎందుకు చర్చకు రావు? ఎందుకు చర్చించలేకుండా పోతున్నాము? చర్చించలేకపోవడానికి కారణం మేమా మీరా? ఇది పద్ధతి కాదు.

శ్రీ నారా చంద్రబాబు నాయుడు (మైకు లేకుండా): మేము ప్రతిరోజు కో ఆపరేట్ చేస్తున్నాము. We are very clear. కాని, మీరు కాస్త సహనం చూపించాలి.

డా.కె. రోశయ్య: సార్, నేను చూపించవలసిన సహనం కంటే ఎక్కువే చూపిస్తున్నాను. మీకు ఇవ్వవలసిన గౌరవంలో ఏ మాత్రం లోపం లేకుండా గౌరవిస్తున్నాను. నేను మనవి చేసేది ఒక్కటే. ప్రతిరోజు గంటల సమయాన్ని వృధా చేసుకుంటున్నాము. ఎవరి వలన సమయం వృధా అయ్యింది అన్నది ఎవరి గుండెల మీద వారు చెయ్యివేసుకొని ఆత్మపరిశీలన చేసుకుంటే మంచిది. సార్, నేను ఎన్ని సార్లు తమ దగ్గర చెప్పాను. వారికీ చెప్పాను. మా ప్రమేయం లేకుండా టైం ప్రకారం చెయ్యండి అని.

శ్రీ నారా చంద్రబాబునాయుడు: మంత్రి గారు ఆన్సర్ చెప్పడానికి మూడు గంటల సమయం అవసరమా?

(INTERRUPTIONS)

MR. SPEAKER: Please resume your seats. Please resume your seats. Please resume your seats.

డా.కె.రోశయ్య: ఆన్సర్ చేసే పద్ధతిని గురించి మిమ్మల్ని అడిగి మంత్రి గారు నేర్చుకోవలసిన అవసరం లేదు. మంత్రి గారు అన్నింటికీ సమాధానం ఇవ్వవలసిన అవసరం ఉంది. ఇస్తున్నారు.

SRI NARA CHANDRABABU NAIDU: Is it the way to answer?

MR. SPEAKER: Please resume your seat.

డా.కె. రోశయ్య: ఏది ఏమైనా సార్, I leave it to you. మీరు ఎలా నడిపితే అలా నడుచుకోడానికి సిద్ధంగా ఉన్నాము.

MR. SPEAKER: I would like to clarify. ఈ హౌస్‌లో సబ్జెక్ట్స్ జరిగేది విత్ ది కో ఆపరేషన్ అఫ్ ది మెంబర్స్. With the co-operation of the Members I can complete the agenda. If you do not co-operate it is not possible. You should not understand that. Without your co-operation I cannot complete the business. మీరు ప్రామిస్ చేసిన ప్రకారం మీ కోఆపరేషన్ లేకుండా ఉంటే it keeps on extending. We are trying our level best to finish the business of the House. I think we will try to finish as soon as possible.

SRI VATTI VASANTH KUMAR: Sir, if you permit me I will complete. A lot of mudslinging has happened. వాళ్లు ప్రభుత్వం మీద బురద చల్లడం జరిగింది. దాని గురించి వివరంగా ప్రజానీకానికి చెప్పుకోవాలి కదా?

శ్రీమతి బి. శోభానాగిరెడ్డి : సార్, మండే ఫుల్ డే పెట్టి జరిపించేటట్లయితే ఇప్పుడు వాయిదా వేయండి. అలా కాకపోతే ఇప్పుడే క్లోజ్ చెయ్యండి.

శ్రీ మల్లు భట్టి విక్రమార్క: అధ్యక్షా, ఇది చాలా ఉదాత్త మైన కార్యక్రమం. కోట్ల మంది ప్రజానీకానికి మరీ ముఖ్యంగా కూలీ జనాలకు, శ్రామికులకు సంబంధించిన విషయం కాబట్టి దీనిపై రకరకాలైన సమస్యలను, ఆరోపణలను వారు ఊహించిన భ్రమల్ని ఈ సభ ద్వారా ప్రజానీకానికి చేరవేసారు కాబట్టి తప్పనిసరిగా ఈ రాష్ట్రంలోని కోట్లాది మంది నిరుపేద ప్రజలకు సంబంధించిన ఈ విషయంపై మంత్రి గారి వివరణను ఈ సభ ద్వారా స్పష్టంగా తెలియజేయవలసిన అవసరం ఉంది. దీనికి గాను..... (మైక్ కట్ చేయబడింది)

(శ్రీ మల్లు భట్టి విక్రమార్క తమకు ఇంకా మాట్లాడడానికి అవకాశం ఇవ్వాలని పట్టుబట్టారు)

MR. SPEAKER: Please resume your seat. We are discussing the time. Nothing else.

శ్రీ జూలకంటి రంగారెడ్డి : సార్, మీరు చెబితే చీఫ్ విప్ కూడా వినకపోతే ఎట్లా సార్? సార్, నిజంగా ఈ సభలో డిమాండ్స్ మీద డిస్కషన్ జరగనందుకు చాలా బాధ కలుగుతుంది.

మిస్టర్ స్పీకర్: ఈ ఇష్యూ మీద మాట్లాడండి. We will finish with in half-an-hour.

శ్రీ జూలకంటి రంగారెడ్డి : అధ్యక్షా, గౌరవ మంత్రి గారు మేము సూటిగా అడిగేదానికి క్లుప్తంగా సమాధానం చెబితే ఈరోజు దీనిని క్లోజ్ చేసుకోవచ్చు. మనకు ఇంకా ఒక సోమవారం మాత్రమే ఉంది. ఇంకా చాలా ఇష్యూస్ ఉన్నాయి. కాబట్టి అర్ధగంటలో దీనిని పూర్తి చేసుకుందాము. మంత్రి గారు మా క్లారిఫికేషన్స్‌కి సూటిగా సమాధానం చెప్పమనండి.

MR. SPEAKER: You try to finish it as soon as possible.

శ్రీ వట్టి వసంత్‌కుమార్: సార్, తమరికి నేను గుర్తు చేసేదేమంటే 23వ తేదీన స్టేట్‌మెంట్ చేయడానికి నాకు అవకాశం ఇచ్చారు. నేను కూడా పూర్తిగా, ప్రిపేర్డ్‌గా 23న స్టేట్‌మెంట్ ప్రారంభించాను. రెండు పేరాలు చదివానో లేదో అందరూ లేచి ముస్లిమ్ రిజర్వేషన్ అంశం కావాలని అన్నారు. I conceded it. మళ్లీ 25వ తేదిన నేను స్టేట్‌మెంట్ ఇచ్చాను. ఇచ్చిన తరువాత ఎన్నో రకాల అభ్యంతరాలు ఈ ప్రభుత్వం మీద, నా మీద ప్రతిపక్షాలు చేయడం జరిగింది.

మ.2.40

25 తర్వాత 26న వస్తుందని అనుకున్నాం . గడచిన ఐదు రోజుల నుంచీ నేను, నా మొత్తం డిపార్టుమెంటు కూడా ఇక్కడే ఉండి సమాధానం చెప్పాలని ప్రయత్నం చేస్తున్నాం . ఎన్ని రకాలుగానైతే ఈ స్కీము అమలుకు సంబంధించి అభియోగాలు మోపబడ్డాయో వాటికి సమాధానం చెప్పవలసిన బాధ్యత నా మీద వుంది సార్. ప్రజలకు ఈ పథకం అమలు మీద ఏవైతే తప్పుడు అభిప్రాయాలు కలిగించారో వాటిని తొలగించుకోవలసిన బాధ్యత కూడా నామీద వుంది సార్. దీని విషయంలో మీరు నన్ను రీస్ట్రిక్ట్ చేసి అరగంటలో చెప్పండి, పావు గంటలో చెప్పండని అంటే అది జరిగేది కాదు సార్. I need minimum one hour.

MR. SPEAKER: Monday we will have a full day for this. On Monday, we will take up this issue and price rise.

శ్రీ వట్టి వసంతకుమార్ ః మీరు ఎప్పుడు సమయం ఇస్తే అప్పుడు పూర్తి చేస్తా సార్.

శ్రీ నారా చంద్రబాబు నాయుడు ః సోమవారం మాపార్టీ anniversary వుంది. 29వ తేదీ మా పార్టీ ఆవిర్భవించిన దినం కాబట్టి మాకు కొన్ని ఫంక్షన్స్ వున్నాయి. కాబట్టి సోమవారం ఫుల్ డే కూర్చోలేం . దయచేసి దీన్ని ఈరోజే కంప్లీట్ చేద్దాం .

MR. SPEAKER: I think we will leave it here. We will try to finish it off on Monday.

శ్రీ మండవ వెంకటేశ్వరరావు(నిజామాబాద్ రూరల్)ః అధ్యక్షా, మేమందరమూ మనస్ఫూర్తిగా కోరుకునేది ఏమంటే–ఈరోజు రాష్ట్ర వ్యాప్తంగా గ్రామాలలో కనీసం ఏ పనైనా జరుగుతోందంటే అది ఈ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ఒక్కటే కనబడుతోంది. దీని విషయంలో ఎవరికీ అర్థం గాకుండా అక్కడ అయోమయం జరుగుతోంది. అటువంటి పరిస్థితుల్లో మీరు చర్చలో ఏమైనా వివరంగా మాకు చెబితే గ్రామాలలో గానీ, జిల్లాపరిషత్, మండల్ మీటింగులలో గానీ మేము సభ్యులుగా అక్కడ వ్యవహరించడానికి అవకాశం ఉంది. మీ లెక్కల ప్రకారం, మీరు చెప్పిన దాని ప్రకారం ఇది demand driven programme. గ్రామాలలో మాకు ఆ పరిస్థితి కనబడడం లేదు. కనుక మీరు సవివరంగా చెప్పండి. ఇంకా గంటన్నర, రెండు గంటలైనా ఫర్వాలేదు, ఓపిక వుంది, వింటాం. కానీ మీప్రక్కన వున్న మీ సహచరులు గానీ, ముఖ్యమంత్రిగారు గానీ – టైము అయిపోతోంది, పోస్టుపోన్ చేయమని అంటున్నారు. సోమవారం కూడా పూర్తిగాకుండా

మిగిలిపోయి లింగారెడ్డిగారిలా మేము కూడా అశక్తులుగా మిగిలిపోతాం . మాబోటి వాళ్లంతా చాలా ఆందోళనగా వున్నారు. మేము బురద పెట్టిన దానికి మీరు తర్వాత సమాధానం చెప్పండి. ఇంకా గంటైనా, రెండు గంటలైనా మేము కూర్చుంటాం . లెంగ్తీగా సమాధానం చెబుతూ, అసలు సమాధానం చెప్పకపోతే మాత్రం బాధాకరం .

డాక్టర్ కె.రోశయ్య : అధ్యక్షా, సభలో అందరి అభిప్రాయం కూడా ఈ అంశంపై చర్చ జరిపి పూర్తి చేయాలని. 29వ తారీఖున వారికి పార్టీ కార్యక్రమాలు వున్నాయన్నారు కాబట్టి వారిని కూడా accommodate చేయాలి, దానికి అభ్యంతరం లేదు. వీలైనంతవరకు మంత్రిగారు వివరించడానికి ప్రయత్నం చేస్తారు, వారు కూడా టైమ్ రీస్ట్రిక్ట్ చేసుకోవాలి. మిగిలిన వారు కూడా ఇప్పటికే చాలా మాట్లాడారు. వారి జవాబు అయిపోయిన తర్వాత మళ్లీ ప్రశ్నలు, ఉపప్రశ్నలు అడుగుతూపోతే అది ఎంతవరకు పోతుందో చూడండి. ఏమైనా మీరు ఎలా ఆదేశిస్తే ఆ రకంగా సభను నడుపుకోవడానికి మేము సిద్ధంగా ఉన్నాం . సభ అభిప్రాయాల ప్రకారం నడిపించండి, నాకు అభ్యంతరం లేదు.

MR. SPEAKER: Minister garu, please try to finish your reply as soon as possible.

శ్రీ వట్టి వసంతకుమార్: సార్, With your permission, I am straight away coming to clarifications. సార్, రావుల చంద్రశేఖర్ రెడ్డిగారు మాట్లాడుతూ, ఈ వారం ఏదో రూ.2500కోట్లు క్రిందకు పుష్ చేస్తున్నారని, ఇది demand driven progrmamme అని చెప్పడం జరిగింది. రాజస్థాన్ వాళ్లు ఎలోకేషన్స్ కంటె రెట్టింపు తెచ్చుకున్నారు, మీరేమో ఇచ్చిన డబ్బులను ఈ సంవత్సరం ఖర్చు పెట్టలేకపోయారని మాట్లాడడం జరిగింది. NREGS Act ను blatant గా violate చేశారన్నారు. 75:15:10 ratio ను violate చేశారన్నారు. ఇప్పటి వరకు రూ.8871కోట్లు వస్తే, రూ.7351కోట్లు మాత్రమే మీరు wage component కు ఖర్చు పెట్టారు, రూ. 1520కోట్లు administrative expenditure చేశారు in violation of norms అని బేసిక్‌గా మీరు చెప్పడం జరిగింది. అనంతపురం జిల్లాలో బండ్లపల్లి నుంచి మొదలు పెట్టి, సోషల్ ఆడిట్ రిపోర్టులను మీరు పబ్లిష్ చేయలేదని, గవర్నమెంట్ ఆఫ్ ఇండియా 12ఆగస్టు, 2009 నాడు మీకు ఉత్తరం రాశారని, సెక్షన్-27 క్రింద Ombudsman of independent agency ఏర్పాటు చేయలేదని, grievance cell కు టోల్‌ఫ్రీ నెంబర్ ఇవ్వలేదని, ఎన్ని కాల్స్ వచ్చాయి, ఎన్ని కాల్స్‌ను redress చేశారని అడగడం జరిగింది. గ్రామ పంచాయతీ తీర్మానాలు లేకుండా పనులు చేస్తున్నారని చెప్పారు. చాలా గ్రామాలను కోట్ చేయడం జరిగింది. మీరు ఒక సలహా కూడా ఇచ్చారు. Field Assistants, Technical Assistants, APOs, Computer Operators-ఈ నలుగురూ కలిసి ఈ పథకాన్ని swindle చేస్తున్నారు, ప్రక్కదారి పట్టిస్తున్నారు, దీన్ని బాధ్యులైన అధికారుల చేతుల్లో పెడితే బాగుంటుందని చెప్పారు. మీరు అడిగిన ప్రతి దానికి one by one సమాధానం చెబుతాను.

మనకు 2009-10 కు సంబంధించి గవర్నమెంట్ ఆఫ్ ఇండియా రూ. 4800కోట్ల బడ్జెట్ ఎలోకేట్ చేసింది. అయితే ఈ కరవు పరిస్థితులు వచ్చిన తర్వాత బడ్జెటు ఎలోకేషన్‌ను రూ.6000కోట్లకు పెంచడం జరిగింది. గత సంవత్సరం అయిన ఖర్చు రూ.2800కోట్లు . ఈ సంవత్సరం దాదాపుగా రూ.4వేలకోట్ల wage component generate అయింది ఇప్పటి వరకు. per day almost Rs.33crores to 35 crores మనం wage component లో ఖర్చు పెడుతున్నాం . Day to day information

తెప్పిస్తున్నాం . I am confident that by the end of March 31, we will be crossing Rs.4000crores. ఇప్పటి వరకు రూ.3900కోట్లుగా వుంది, మిగిలిన మూడు రోజుల్లో వంద కోట్లు ఖర్చు పెడతాం . మరొక ముఖ్యమైన విషయం మీరు అడిగారు, ఈ సంవత్సరం మీకు రూ.6వేల కోట్లు ఇస్తే మీరు ఖర్చు పెట్టలేకపోయారని, కేవలం రూ.4వేల కోట్లకే మీరు పరిమితం అయ్యారని అన్నారు. సార్, మీ అనుమతితో గౌరవ సభ్యులకు ఈ మ్యాప్‌ను చూపించదలుచుకున్నాను(తన దగ్గర వున్న మ్యాప్ కాపీని చూపిస్తూ). This is the map of Andhra Pradesh Wage Component. I will be sending this to the Hon'ble Members through the Hon'ble Speaker. ఆగస్టు వరకు wage component బాగా జనరేట్ అయింది. ఆగస్టు తర్వాత డాక్టర్ వై.యస్. రాజశేఖర్‌రెడ్డిగారు చనిపోయిన తర్వాత, subsequent గా వచ్చిన వరదలు, ప్రాంతీయ విభేదాల మూలంగా మన రాష్ట్రంలో wage component చాలా తగ్గుతూ వచ్చింది. మళ్లీ జనవరి నుంచి, పండగ వెళ్లిన తర్వాత, పూర్తిగా effort పెట్టి, దీన్ని ఒక డ్రైవ్ మోడ్‌లో తీసుకుంటే ఫిబ్రవరి-మార్చి మాసాలలో wage component పెరగడం జరిగింది. పై కారణాల మూలంగా ఈ సంవత్సరం NREGS project implementation ద్వారా సుమారుగా ఒక ఐదు మాసాలపాటు మాత్రం నిరుపేద వర్గాలకు పూర్తి లబ్ధి చేకూరలేదని మనవి చేస్తున్నాను. ఆగస్టు మాసంలో రూ.1200కోట్లను జిల్లాపరిషత్‌ల ద్వారా, మండల పరిషత్‌ల ద్వారా కేటాయింపులు చేయడం జరిగింది. నిర్ధిష్టంగా 22 జిల్లాలకు అక్కడ జనరేట్ అయిన previous years wage component ను దృష్టిలో పెట్టుకుని, ఈ సంవత్సరం wage component expectation తో, in anticipation of what could be spent, రూ.700కోట్లను జిల్లాపరిషత్‌లకు ఇవ్వడం జరిగింది. మండలానికి రూ.50లక్షల చొప్పున రూ.550కోట్లు మండలాలలకు ఇవ్వడం జరిగింది. ఆ రూ.700కోట్లకు నిర్ధిష్టమైన కండిషన్ ఏమంటే 70% of it అంటే రూ.500కోట్లు కేవలం యస్సీ, యస్టీ habitations connectivity కు మీరు ఖర్చు చేయాలని చెప్పడం జరిగింది. NREGS చట్టాన్ని మేము violate చేశామని అంటున్నారు. Sir, NREGS Act ను ఒకసారి చూడండి.

మ.2.50

శ్రీ వట్టి వసంత కుమార్: ఏమి పద్ధతి సర్ ఇది?

శ్రీ నారా చంద్రబాబు నాయుడు: ఏ సెక్షన్ క్రింద ఇచ్చారు?

శ్రీ వట్టి వసంత కుమార్: యాక్ట్‌లో స్పెసిఫిక్‌గా ఉంది అది.

శ్రీ నారా చంద్రబాబు నాయుడు: మేము చాలా రోజులు చదువుకొని వచ్చాము.

శ్రీ వట్టి వసంత కుమార్: మీరు చాలా రోజుల నుండి చదువుకున్నారు. నేను ఈ మధ్యనే చదువుకున్నాను. అయినా, యాక్ట్‌లో అక్షరాలైతే మారవు కదా. 2 లో ఎఫ్ District implementing agency includes any department of Central Government or State Government. చాప్టర్

-1లో ప్రిలిమినరీలో జి మరియు ఇ ఉంటుంది. జిల్లాపరిషత్‌లో, మండల పరిషత్‌లో, గ్రామ పంచాయితీలో 75 – 15 – 10 ఏదైతే చెప్పారో.....

శ్రీ రావుల చంద్రశేఖర్ రెడ్డిః మంత్రిగారు, Kindly read 13 (i). It says that the pancyats at district, intermediate and village levels is the authority for planning and implementation of the scheme.

శ్రీ వట్టి వసంత కుమార్ః మీరు ఇంప్లిమెంటింగ్ ఏజన్సీ 75–15 –10 గురించి మాట్లాడారు. అగ్రీడ్. థాంక్యు సర్. ఇది మీకు ప్రపోర్షన్ ఆఫ్ ది 75–15–10 అనేది నాన్ నెగోషియబుల్ యాక్ట్, గవర్నమెంట్ ఆఫ్ ఇండియాలో లేదండీ. ఈ ప్రపోర్షన్ ఏదైతే క్యాటగిరైజ్ చేస్తామో అది స్ట్రెయిట్ స్కీమ్‌లో పెట్టాము.

శ్రీ రావుల చంద్రశేఖర్ రెడ్డిః మీరు పట్టుకున్న పుస్తకం నా దగ్గర కూడా ఉంది.

శ్రీ వట్టి వసంత కుమార్ః స్టేట్ స్కీమ్‌లో .. in Section-11…

శ్రీ నారా చంద్రబాబు నాయుడుః అధ్యక్షా, ఈ యాక్ట్ గవర్నమెంట్ ఆఫ్ ఇండియా ఎనాక్ట్ చేసిన యాక్ట్ అండి. స్టేట్ గవర్నమెంట్సు కాని, ఏజన్సీస్ కాని ఈ యాక్ట్‌ను ఫాలో కావాలి. మంత్రిగారూ ఇది గవర్నమెంట్ ఆఫ్ ఇండియా యాక్ట్. కాని రాష్ట్ర ప్రభుత్వం సెపరేట్ యాక్ట్ ఇచ్చి మేము వ్రాసుకున్నాము గైడ్‌లైన్స్ అంటే... they can not implement. Over riding powers ఎవరికీ లేవు. గవర్నమెంట్ ఆఫ్ ఇండియా చాలా క్లియర్‌గా చెప్పింది. దీనిని ఇంప్లిమెంట్ చేయడానికి గైడ్‌లైన్స్ ఇచ్చారు. యాక్ట్‌లో చాలా స్పష్టంగా చెప్పారు. ఎవరు వర్క్స్ ప్రిపేర్ చేయాలి, ఏ గ్రామసభ ఫైనలైజ్ చేయాలి, ఎలా ఎగ్జిక్యూట్ చేయాలి, ఆడిట్ ఎలా చేయాలి, పేమెంట్స్ ఎలా చేయాలి, ఎవరు సూపర్‌వైజ్ చేయాలి, స్టేట్ కౌన్సిల్ ఏ విధంగా యాక్ట్ చేయాలి, మొదలైనవన్నీ చాల స్పష్టంగా ఉన్నాయి. మీరు ఇటీవల కాలంలో రు.1650కోట్లు పనులకు ఇచ్చారు. ఇక్కడ నుండి ఆర్డర్స్ ఇచ్చారు. మీ నియోజకవర్గానికి రూ.26.50కోట్లు మీరు ఇచ్చుకున్నారు. మనం డిమాండ్ డ్రివెన్ ప్రోగ్రామ్ అని పెట్టుకుని హైదరాబాదు నుండి మీరు ఆర్డర్స్ ఇస్తే ఈ స్పిరిట్‌కు ఏవిధంగా సరిపోతుంది? దాని గురించి స్పష్టంగా చెబితే బాగుంటుంది.

శ్రీ వట్టి వసంత కుమార్ః దిసీజ్.....మీరు చెబుతున్న దాని ప్రకారం ఏవైతే పనులు జరుగుతున్నాయో జిపిల ప్రమేయంతో జరగడం లేదని అంటున్నారు. only with the recommendations of Panchayat Raj Institutions, the works have been sanctioned. The works are being sanctioned at ZPs and MPPs level. జిల్లాపరిషత్ మరియు ఎమ్‌పిపిలు కలిపి 25 శాతం ఫండ్సును శాంక్షన్ ఇవ్వడానికి అధికారం ఉంది. Whatever eligibility is there under wage component and material component is being sanctioned accordingly. There is no violation of NREGS Act at all.

(Interruptions)

Sir, I want to clarify one more thing. Whatever assets are being created, they are being created at Gram Panchayat Level only. ఈ రోజు గ్రామ పంచాయితీలు ఎగ్జిక్యూట్ చేస్తున్నాయి. The monies are going to the gram panchayat level. దయచేసి దీనిని

వక్రీకరించి చెప్పే కార్యక్రమాలు చేయవద్దని కోరుతున్నాను. యాక్చువల్‌గా యాక్ట్ ప్రకారం 16-5 చూడండి. The Act prescribes that at least 50% of the works will be implemented by Gram Panchayats. But Sir, in the AP State, we allotting 75% of the works. నన్ను సమాధానం చెప్పనివ్వమని దయచేసి సభ్యులను కోరుతున్నాను.

MR. SPEAKER : Please finish it as fast as possible.

శ్రీ ఎన్.రఘువీరారెడ్డిః నేను రెక్వెస్ట్ చేసేదేమంటే, మంత్రిగారు కంప్లీట్ చేసిన తరువాత క్లారిఫికేషన్స్ అడిగితే బాగుంటుంది. వారు క్లారిఫికేషన్ అడగడం, మంత్రిగారు సమాధానం చెప్పడం బాగుండదు. ముందుకు, వెనుకకు వెళ్లడం బాగుండదు.

శ్రీ వట్టి వసంత కుమార్ఃతరువాత then I was very clear about it. స్టేట్ స్కీమ్‌లో గ్రామ పంచాయితీకి 75 శాతం, ఎమ్‌పిపికి 15 శాతం, జెడ్‌పికి 10 శాతం వెరసి 25 శాతం . ఆ ఎల్జిబిలిటీలోనే ఈ పనులను చేయడం జరుగుతుంది. Expenditure incurred will not cross that percentage mentioned by me. I am assuring the House on that.

సోషల్ ఆడిట్ గురించి మాట్లాడారు. అసలు దేశం మొత్తంలో ఇంత పకడ్బందీగా సోషల్ ఆడిట్ అమలు జరుగుతుందని చెప్పి యావత్ భారతదేశం ప్రశంసిస్తూ ఉంటే ఇక్కడ సోషల్ ఆడిట్ జరగడం లేదని అంటున్నారు. 1500 సోషల్ ఆడిట్స్ చేసి పబ్లిక్ డొమెయిన్‌లో పెట్టాము**. www.social audit.A.P.Gov.in,** అనే వెబ్‌సైట్‌లో పెట్టాము. దయచేసి దీనిని చూసుకోమని కోరుతున్నాను. నేను నిన్న కూడా చూశాను. It is not created yesterday or today. It was created long back.

మ.3.00

www.social audit.ap.gov.in. ఈ రిపోర్ట్సును మీరు ఎప్పుడు అడిగితే అప్పుడు ....

(అంతరాయం)

మధ్యలో చెప్పము సార్, నేను రిప్లయ్ ఇచ్చిన తరువాత వారు ఏమడిగినా ...

MR. SPEAKER: Please try to finish as fast as possible.

SRI VATTI VASANTHA KUMAR: I am answering to whatever question they posed to me. మళ్లీ మధ్యలో ఇది చెప్పు, అది చెప్పు అంటే ఇదా సభ నడుపుకొనే పద్ధతి? Is it proper? నేను అష్టావధానిని కాదు, శతావధానిని కాదు. అవధానం వున్న వాళ్లకు తెలుసేమో కానీ I only want to give answer to the very straight questions. సర్, ఆంబుడ్స్‌మెన్‌కు తక్కువ రెమ్యూనరేషన్ వస్తుందని, నియమించుకోమని చెప్పారు నాతో. ఈ రెండు ఇస్యూలను చంద్రశేఖర రెడ్డి గారు కాగ్ రిపోర్టు చూసి మాట్లాడి వుంటారు. But that Report pertains to 2008. అయితే అంబుడ్స్‌మెన్ గురించి, వారిని పెట్టాలని మాట్లాడుతున్నారు కానీ అంబుడ్స్‌మెన్ గురించి గవర్నమెంట్ ఆఫ్ ఇండియా క్లారిటీ ఇవ్వలేదు.

(అంతరాయం)

వినండి సార్ ఒక్క నిమిషం, చెప్పడానికి సిద్ధముగా వున్నాను. నన్ను కొంచెం కాగితం అయినా తీసుకోనివ్వండి. నన్ను కాగితం కూడా తీసుకోనివ్వకుండా మీరు ఎందుకంత కంగారు పడతారు. గవర్నమెంట్ ఆఫ్ ఇండియా ఎప్పుడు నోటిఫికేషన్ ఇచ్చింది అంబుడ్స్‌మెన్ గురించి? ఎప్పుడు జరిగింది, ఏమిటి? ఇవన్నీ కూడా మీకు చెప్పాలి కదా. సర్, అంబుడ్స్‌మెన్ గురించి Order under Section 27(1) of National Rural Employment Guarantee Act. 07.09.2009 నాడు ఇచ్చారు. దీనిలో చాలా క్లియర్‌కట్‌గా.....

(అంతరాయం)

సర్, నేను చెబుతున్నాను, దయచేసి వినండి. ఈ అంబుడ్స్‌మెన్ గురించి, దానికి కావలసిన ప్రీ రిక్విజిషన్స్ చాలా రకాలుగా దీనిలో క్లియర్‌కట్‌గా ఇన్‌స్ట్రక్షన్స్ ఇవ్వడం జరిగింది. వారేమి చెప్పారు? నేను చూపిస్తున్నాను తమరికి, వినండి. మీకు కావలసిన పేరాలు మీరు చదువుతారు, నేను అన్ని పేరాలు చదివి వినిపిస్తాను తమరికి. Sir, - Establishment of the office of the NREGS Ombudsman - వీళ్లు ఒక కమిటీని కాన్‌స్టిట్యూట్ చెయ్యమన్నారు. Chief Secretary as a Chairman with two other Members belonging to Union Rural Development and Civil Society person nominated by Union Minister. దీనిలో క్లియర్‌కట్‌గా persons of eminence –

(INTERRUPTIONS)

మీరు వినండి సార్ కొంచెం. ఒక పని చెయ్యండి మీరు జవాబు చెప్పండి. అంబుడ్స్‌మెన్ powers గురించి చెప్పాడు. దీనిలో చాలా క్లియర్ కట్‌గా Remuneration గురించి అంబుడ్స్‌మెన్ అన్నాడు. ఆయన చాలా పెద్ద క్వాలిటీ కలిగినటువంటి, person of eminence, వారికి ఏ రాజకీయ పార్టీతో సంబంధం లేకుండా చాలా అనుభవం వున్న వ్యక్తి. అడ్మినిస్ట్రేషన్‌లో, సొసైటీలో చాలా పెద్ద వ్యక్తి కావాలన్నారు. వాళ్లేమి చెప్పారంటే అంబుడ్స్‌మెన్‌కి ఏరకమైన రెమ్యూనరేషన్ గానీ or even retirement పెట్టకుండా కేవలం పర్ సిట్టింగ్ 500 రూపాయలు సిట్టింగ్ ఫీజు ఇవ్వమని చెప్పారు. చెబితే దీని మీద మేము గవర్నమెంట్ ఆఫ్ ఇండియాకి లెటర్ రాయడం జరిగింది. కానీ అంబుడ్స్‌మెన్ అన్నాడు. ఒక జిల్లా స్థాయిలో గానీ, ఒక రాష్ట్ర స్థాయిలో పెట్టినప్పుడు నేరుగా 20 రోజులు ఆయన ఈ redressal mechanisamలో involve అయ్యి వుంటాడు. వారికి ఒక ఫిక్స్‌డ్ రెమ్యూనరేషన్ గానీ, or Rs.500/- Sitting Fees per day ఫిక్స్ చెయ్యండి. ఆయనకు కావలసిన ఫెసిలిటీస్ ఇవన్నీ మనం ఇవ్వకుండా రోజుకు 500 రూపాయలు సిట్టింగ్ ఫీజు ఇస్తామంటే వారు రారండి. దీనిని మీరు దయచేసి రిలాక్స్ చేస్తూ permit us to fix up remuneration, we asked. దాని మీద వాళ్లు కూడా అవును, ఇటువంటి డిమాండ్ అన్ని రాష్ట్రాల నుండి వుంది other than Uttarakhand, no other State in this country has started ombudsman establishment in the country - అని చాలా చెప్పారు. ఒక్క ఉత్తరాఖండ్ మాత్రమే అంబుడ్స్‌మెన్ పెట్టారు. అది కూడా ఒకే ఒక్క సిట్టింగ్ జరిగింది. దీనిమీద క్లియర్‌కట్‌గా మేము కూడా చెప్పేదేమంటే మనం ఈ స్థాయిలో అంబుడ్స్‌మెన్ వ్యవహారం చేస్తూ - person with all powers without there being any appellate authority - కాబట్టి ఆంబుడ్స్‌మెన్ నిజాయితీతో పనిచేసుకోవాలంటే దానికి సరిపడా వాళ్లకు కావలసినటువంటి remuneration, internship, other facilities అన్నీ కూడా

ప్రొవైడ్ చేయవలసిన బాధ్యత మనమీద వుంది. Otherwise ఈ ఎస్టాబ్లిష్‌మెంట్ అనేది మళ్లీ దారి తప్పే పరిస్థితి వుందని చెప్పి మేము చెప్పడం జరిగింది.

(అంతరాయం)

సర్, ఏమిటి? ఆయన లీడర్ ఆఫ్ ది అపోజిషన్, 9 సంవత్సరాలు ముఖ్యమంత్రిగా చేసిన మనిషి. నేను జవాబు చెబుతా వుంటే క్లారిఫికేషన్ అంటే పోనీ కొత్త సభ్యుడు అన్నా అర్థం చేసుకుంటాను.

శ్రీ నారా చంద్రబాబు నాయుడు : ఆయన ఏం చెబితే అది మేము వినలేము కదా?

శ్రీ వట్టి వసంత కుమార్ : సర్, మేము మీకు అబద్ధాలు చెప్పడం లేదు, వున్నవన్నీ వాస్తవాలే చెబుతున్నాము. దయచేసి మీరు చెప్పినవన్నీ అబద్ధాలో, వాస్తవాలో నాకు చెప్పండి. సోషల్ ఆడిట్ నెట్‌లో పెట్టలేదని అన్నారు, ఏడాదిన్నర నుండి నెట్‌లో వుంది.

మిస్టర్ స్పీకర్ : సత్య దూరం, సత్య దూరం

శ్రీ వట్టి వసంత కుమార్ : ఆంబుడ్స్‌మెన్‌ను నేను నియమించలేదు. కారణాలు ఏమిటో మీకు చెబుతున్నాను. కాల్ సెంటర్స్ గురించి అడిగారు. కాల్ సెంటర్ నెం.155321. That is in operation for quite some time. డైలీ బేసిస్ మీద ఇది ఎక్స్‌క్లూజివ్‌గా NREGA కాకుండా NREGA & IKP రెండూ కలిపి కాల్ సెంటర్స్ పెట్టడం జరిగింది. మహిళా సంఘాల వాళ్లకు గానీ లేదు ఈ NREGA వేతనాలు పొందడంలో గానీ, పని చూపించడంలో గానీ ఏ రకమైన కంప్లెయింట్ వున్నా కూడా వాళ్లను ఆ కాల్ సెంటర్స్‌కు టోల్ ఫ్రీగా ఫోన్ చేయమని చెప్పి విస్తృతంగా ప్రచారం నిర్వహించడం జరిగింది. NREGAకు 2,800 కంప్లెయింట్స్ వస్తే 2,232 రెడ్రెస్ చెయ్యడం జరిగింది.

పంచాయితీ రాజ్ ఆడిట్ గురించి ఇందాక చెప్పాను. అప్రూవల్ లేదని అంటున్నారు. అది మీ అపోహ మాత్రమే. దీనిలో డెలిబరేట్‌గా ఈ రాష్ట్రంలో ఏ పని శాంక్షన్ అయినా కూడా పంచాయితీ రాజ్ ఇన్‌స్టిట్యూషన్స్ రికమెండ్ చేసిన పనులే కలెక్టర్స్ శాంక్షన్ చేస్తున్నారు. అది మేము కాదు చేసేది. Execution is done by Gram Panchayat. తరువాత మహబూబ్ నగర్ డిస్ట్రిక్ట్‌లో అన్నీ కూడా మేము ఎవరికి ఇచ్చినా కూడా Subject to PR approval and execution of Gram Panchayat. Kindly make a note of it.

మ.3.10

చాలా అభియోగాలు చేశారు. మహబూబ్‌నగర్ జిల్లా పెద్దపల్లి విలేజ్, తెల్కపల్లి మండలానికి సంబంధించి ఏడు లక్షల రుపాయలు మిస్ అప్రాప్రియేషన్ జరిగిందని అన్నారు. ఫీల్డ్ అసిస్టెంట్స్‌ని, టెక్నికల్ అసిస్టెంట్స్‌ని టెర్మినేట్ చేసి, వారి పై క్రిమినల్ కేసులను పెట్టడం జరిగింది. అదిలాబాద్ జిల్లా కుబేర మండలానికి సంబంధించి 8.94 లక్షల రూపాయలు మిస్ అప్రాప్రియేషన్ జరిగిందిని అన్నారు. అందులో 78 వేల రూపాయలను రికవరీ చేయడం జరిగింది. 4 ఫీల్డ్ అసిస్టెంట్స్‌ని

టెర్మినేట్ చేయడం జరిగింది, ముగ్గురి పై క్రిమినల్ కేసులను పెట్టడం జరిగింది. నల్గొండ జిల్లా మోత్కూరు మండలానికి సంబంధించి ముప్పై మూడు లక్షల రూపాయలు మిస్ అప్రాప్రియేషన్ జరిగింది. MPDO, AE ల సస్పెన్షన్‌కి రికమండ్ చేయడం జరిగింది. వరంగల్ జిల్లా తొర్రూరు మండలానికి సంబంధించి 15.65 లక్షల రూపాయలు మిస్‌అప్రాప్రియేషన్ జరిగింది. 48 వేల రూపాయలను రికవరీ చేయడం జరిగింది. ఇద్దరు ఫీల్డ్ అసిస్టెంట్స్‌ని రిమూవ్ చేయడం జరిగింది. దేవరపల్లి మండలానికి సంబంధించి, ఇందాక నేను చెప్పిన దానికి అదనంగా 15.86 లక్షల రూపాయలు మిస్ అప్రాప్రియేషన్ జరిగింది. 78 వేల 324 రూపాయలను ఇప్పటికే రికవరీ చేయడం జరిగింది. MPDO, AE లను సస్పెండ్ చేయడం జరిగింది. 16 మంది ఫీల్డ్ అసిస్టెంట్స్‌ని, 3 టెక్నికల్ అసిస్టెంట్స్‌ని రిమూవ్ చేయడం జరిగింది. కొడంగల్ మండలానికి సంబంధించి దాదాపు 22 లక్షల రూపాయలు మిస్ అప్రాప్రియేషన్ జరిగితే, రికవరీకి చర్య తీసుకోవడం జరిగింది. ముప్పై అయిదు వేల కేసులకు రిడ్రస్ అయినవి సుమారు ఎనిమిది వేల కేసులు. నేను జిల్లా వారీగా అంకెలు ఇస్తాను. మొన్న జరిగిన కలెక్టర్స్ కాన్ఫరెన్స్‌లో స్పెసిఫిక్‌గా ప్రతి జిల్లా కలెక్టర్‌కి చెప్పడం జరిగింది. మీ జిల్లాలో ఎన్ని కేసులు పెండింగ్ ఉన్నాయి, ఇమ్మీడియేట్‌గా రిడ్రసల్ మెకానిజాన్ని activate చెయ్యాలి, అది మీ ప్రైమరీ రెస్పాన్సిబిలిటీ అని వారికి ఆదేశాలు ఇవ్వడం జరిగింది.

అధ్యక్షా, ఎక్కడైనా దీనిలో ఇటువంటి లీకెజెస్ జరిగితే ప్రభుత్వం చూస్తూ ఊరుకోడానికి సిద్ధంగా లేదు. ఏ అధికారి అయినా, నాయకుడు అయినా నిరుపేదకు చెందవలసిన డబ్బును మధ్యలో కైంకర్యం చేస్తే ఆ తప్పిదాన్ని భుజాన వేసుకుంటాము కాని వారిని కాపాడటానికి, వారిని సపోర్ట్ చెయ్యడానికి ఈ ప్రభుత్వం సిద్ధంగా లేదని నిర్ధిష్టంగా చెబుతున్నాను. సోషల్ ఆడిట్‌తో, రికవరీ ప్రాసెస్‌తో ఆగకుండా తప్పు చేసిన వారిపై ఎక్కడిక్కడ క్రిమినల్ కేసులను పెట్టమని జిల్లా యంత్రాంగానికి ఆదేశాలను ఇవ్వడం జరిగింది. రెవెన్యూ రికవరీ యాక్ట్‌ని ఇన్వోక్ చేసి , రికవరీ చేయమని ఆదేశాలు ఇవ్వడం జరిగింది. ఈ ప్రాసెస్ జరుగుతుంది. శ్రీనివాస రెడ్డి గారికి నేను నిర్ధిష్టంగా చెప్పాను, సభ్యులందరికీ కూడా చెప్పాను, మళ్లీ ప్రత్యేకంగా చెబుతున్నాను. ఇలాంటి స్పెసిఫిక్ ఇష్యూస్ ఉన్నప్పుడు, దయచేసి మా దృష్టికి తీసుకొస్తే తప్పకుండా దర్యాప్తు చేయిస్తాము, చర్య తీసుకుంటాము. ఇందాక ఉదాహరణకు చెప్పాను. మీ సీనియర్ శాసనసభ్యులు చెప్పిన విషయాన్ని మీ దృష్టికి తీసుకొచ్చాను. ఈ NREGS వర్క్స్ తీసుకొని వాళ్లు, అసిస్టెంట్స్‌ని పెట్టుకుంటున్నారని చెప్పారు. ఇది గ్రామపంచాయతీకి అసిస్టెన్స్ ఇవ్వడం తప్ప ఇంకొకటి కాదు. ఇప్పుడు MPDO స్థాయిలో, గ్రామ పంచాయతీ ఆఫీసుల్లో ఉన్న సిబ్బందికి ఓవర్‌లోడ్ అవుతున్నట్లు కనబడుతుంది. NREGS గైడ్ లైన్స్ ప్రకారం టోటల్ కంట్రోల్ అఫ్ వర్క్స్, సూపర్‌విజన్ అంతా MPDO కంట్రోల్ ఉంటుంది. Payments are being generated by MPDOs, చెక్ మెజర్‌మెంట్స్ కూడా చేయిస్తున్నాము. ఏదైనా వర్క్‌లో అసిస్టెన్స్ కావాలంటే .... NREGS Act itself has provided to have an assistant in execution of these works. గ్రామసభలను, గ్రామ పంచాయతీలను నిర్వీర్యం చేస్తున్నారని అన్నారు. ఇది కేవలం అపోహ మాత్రమే. అన్నీ చట్ట పరంగా చేస్తున్నాము.

ఎగ్జిక్యూషన్ అంతా గ్రామ పంచాయతీలో చేస్తున్నాము. NREGS యాక్ట్ ప్రకారం కన్వర్జెన్స్ గురించి మాట్లాడారు. డిఫరెంట్ డిపార్ట్‌మెంట్స్‌తో కన్వర్జెన్స్ పెట్టామంటే చాలా మంది విమర్శించారు. డ్యూరబుల్ అసెట్స్‌ని క్రియేట్ చేయడానికి ఇతర డిపార్ట్‌మెంట్స్‌తో కన్వర్జెన్స్‌కి మనకి ప్రొవిజన్ ఉంది. కాఫీ ప్లాంటేషన్‌కి విశాఖపట్నంలోని పాడేరు, అరకు ప్రాంతాలలో లక్ష ఎకరాలకు కన్వర్జెన్స్ ఇచ్చాము. రంపచోడవరంలో రబ్బర్ ప్లాంటేషన్‌కి ఇచ్చాము. ఆ ప్రాజెక్టుకి దాదాపు 5507 ఎకరాలు కావాలి. ఆ ప్రాజెక్ట్ కూడా మెదలయింది. ఇతర డిపార్ట్‌మెంట్స్‌కి ఆర్.ఓ.ఎఫ్.ఆర్ ల్యాండ్స్ ఇస్తున్నాము. మైనర్ ఇరిగేషన్ ఉంది, వాళ్లకి కన్వర్జెన్స్ ఇచ్చాము. మైనర్ ట్యాంక్స్‌కి ఇందులో ప్రొవిజన్ ఉంది. స్కూల్ ప్లే గ్రౌండ్స్‌కి, గ్రామ పంచాయతీ బిల్డింగ్స్ ఈ విధంగా అన్నీ ఉన్నాయి. NREGS క్యాలెండర్ గురించి మాట్లాడారు. ఈ క్యాలెండర్ గురించి నిర్ధిష్టంగా చెప్పడం జరిగింది. మనకు తెలుసు ఇక్కడున్న 90 శాతం మంది రైతులే. ఈ NREGS పర్క్స్ వచ్చిన తరువాత లేబర్ స్కార్సిటీ ఏ రకంగా వచ్చిందో మనకు తెలుసు. But, at the same time వీరికి ఉపాధి కొరత ఉండకూడదనే ప్రైమరీ ప్రిన్సిపుల్ మాది. దాని మూలంగా, district as a unit గా కాకుండా, mandal as a unit గా కాకుండా గ్రామాల వారీగా అగ్రికల్చర్ కేలెండర్స్ ఆర్ బిఫోర్‌ది కమెన్స్‌మెంట్ ఆఫ్ కరీఫ్ సీజన్, ఇవి పెట్టడం జరిగింది. పంటలు లేని కాలంలో అగ్రికల్చర్ కేలెండర్స్‌ని తయారుచేయమని జిల్లా కలెక్టర్లకి నిర్ధిష్టంగా చెప్పడం జరిగింది. ఆ గ్రామాలలో, ఆ ప్రాంతాలలో వ్యవసాయ పనులు ఉన్న రోజులలో ఉంటాయి, పనులు లేనప్పుడు కచ్చితంగా ఇవ్వండి అని చెప్పాము. ఆ రోజులలో వంద రోజులు పని కల్పించాలని, ప్రతి ఒక్కరికీ ఈ విధంగా ఉపాధి కల్పించే కార్యక్రమాన్ని చేపట్టాలని కలెక్టర్లకు ఇప్పటికే చెప్పడం జరిగింది. చంద్రశేఖర రెడ్డి గారు కొన్ని ప్రశ్నలు అడిగారు. బండారు సత్యానందరావు గారు మాట్లాడుతూ అనేక కొత్త పనులను శాంక్షన్ చెయ్యాలని కోరారు. దీనిలో భాగంగా ఈ మధ్య కాలంలో డీసిల్టింగ్ అఫ్ డ్రింకింగ్ వాటర్, డీసిల్టింగ్ అఫ్ కేటిల్ పాండ్స్, రోడ్స్ టు బరియల్ గ్రౌండ్స్, రోడ్స్ టు అగ్రికల్చరల్ ఫీల్డ్స్ ల్యాండ్ డెవలప్‌మెంట్ అండ్ బరియల్ గ్రౌండ్స్, ల్యాండ్ డెవలప్‌మెంట్ అఫ్ పబ్లిక్ ఇన్‌స్టిట్యూషన్స్, ఫిల్లింగ్ అఫ్ లో లైయ్యింగ్ ఏరియాస్ ఇన్ ఇందిరమ్మ కాలనీస్, ఇందిరమ్మ కాలనీలలోని రోడ్లకు, గుర్రపు డెక్క తొలగింపు .... ఇది చాలా పెద్ద సమస్య. వీటన్నిటికీ వేజ్ కాంపొనెంట్‌లో ఉపాధికి ప్రొవిజన్ ఉంది. ఫిక్స్‌డ్ లేబర్ గ్రూప్స్ కి సంబంధించి ఇరవై లక్షల మంది బెనిఫిషరీస్ ఉన్నారు. ఈ స్కోప్‌ని ఎస్.సి, ఎస్.టిలకు పరిమితం చేయకుండా మిక్స్‌డ్ గ్రూప్‌గా మిగిలిన వారికి కూడా ఇవ్వాలని బండారు సత్యానందం గారు చెప్పడం జరిగింది. ఇప్పటికే ఈ యాక్ట్‌లో ఆ రిలాక్సేషన్‌ని ఇవ్వడం జరిగింది. కమ్యూనిటీ ల్యాండ్ డెవలప్‌మెంట్ లేదంటే RIDF ఇంప్లిమెంటేషన్‌కి సంబంధించి మొదట్లో ఈ యాక్ట్‌ని ఎనాక్ట్ చేసినప్పుడు కేవలం ఎస్.సి, ఎస్.టి వర్గాలకే పరిమితం చేశారు, దీనిని స్మాల్ అండ్ మార్జినల్ ఫార్మర్స్‌కి ఎక్స్‌టెండ్ చేయమని వారు చెప్పడం జరిగింది. ఈ ఫిక్స్‌డ్ లేబర్ గ్రూప్స్ .. ఎంత మంది అయితే ఫూరెస్ట్ అఫ్ ది ఫూర్ ఉంటారో వాళ్లకు ఫిక్స్‌డ్ లేబర్ గూప్స్ ద్వారా లబ్ధి పొందే విధంగా మనం చేయడం జరుగుతుంది.

మ.3.20

I am thankful to Sri Ravula Chandrasekhara Reddy. He has not passed any kind of sweeping remarks. కానీ సీనియర్ శాసనసభ్యుడైన గౌరవనీయులు రంగారెడ్డిగారు ఈ సభలో ఒక నేషనల్ పార్టీకి ప్రాతినిథ్యం వహిస్తున్నారు. What kind of sweeping remarks he has made? This is going to have an effect in the national scenario. ఈ నాలుగు సంవత్సరాల కాలంలో 2,000 కోట్ల రూపాయలు తినేశారని అన్నారు. అవినీతి జరిగిందని మాట్లాడితే నిజంగా it is very disheartening అనేది సీనియర్ శాసనసభ్యులుగా ఉండి కూడా అర్థం చేసుకోలేకపోయారు. సమయం వచ్చిందని మాట్లాడితే ఎలా? మనం ప్రజా ప్రతినిధులం. We have more access to information than anybody else. ఎవడో రోడ్డుమీద పోయేవాడు అట, అట అని ట భాషలో మాట్లాడుకోవడానికి మనం మాట్లాడడానికి చాలా వ్యత్యాసం ఉంది. దయచేసి ఎవరో మాట్లాడినవి పట్టుకొని ఈ రకంగా మాట్లాడడం బాగా లేదు. చాలా ప్రతిష్టాత్మకంగా ఈ రాష్ట్రంలో ఈ పథకం అమలవుతున్నది.

శ్రీ రావుల చంద్రశేఖరరెడ్డిः (మైక్ లేకుండా)అధ్యక్షా, ఎవరో కాదు, బాధ్యత గల శాసనసభ్యులు సార్.

MR.SPEAKER: He has praised you.

SRI VATTI VASANT KUMAR: With due apologies, I am saying మనం గౌరవ శాసనసభ్యులం. Such kind of remarks చాలా అన్‌వారెంటెడ్. ఏది ఏమైనా కానీ వారు కూడా కొన్ని విషయాలు చెప్పారు. అనంతపురం జిల్లా గుత్తి మండలంలో 17.7 లక్షల రూపాయల మిస్‌అప్రాప్రియేషన్ జరిగిందని, ఇంకా చాలా విషయాలు అన్నారు. తప్పకుండా, I am reiterating. ఇందులో ఎవరు నిందితులుగా ఉన్నా కూడా వారిని భుజాన వేసుకోవడానికి మేం సిద్ధంగా లేము. మీకు ఎంత బాధ్యత ఉందో as a watch dog, we are little more responsible for the public money. మేం కూడా మనస్సాక్షిగా నూటికి నూరు పాళ్లు బాధ్యులందరిపైన చర్య తీసుకుంటాం. వారు మరొక అలిగేషన్ చేశారు. కేవలం కేంద్ర ప్రభుత్వం నుంచి వస్తున్న నిధులను మాత్రమే రాష్ట్ర ప్రభుత్వం ఉపయోగించుకుంటుంది తప్ప రాష్ట్ర ప్రభుత్వం పది శాతం మ్యాచింగ్ గ్రాంటు పెట్టడంలేదని అన్నారు. ఇదొక అపోహ మాత్రమే. దాదాపుగా 3300 కోట్ల రూపాయలు ఈ నెల చివరివరకు రిలీజ్ అయితే 300 కోట్ల రూపాయలను మ్యాచింగ్ గ్రాంట్‌గా రాష్ట్ర ప్రభుత్వం నుంచి విడుదల చేయడం జరిగింది. మ్యాచింగ్ మనం ఖర్చు పెట్టకుండా తరువాత వాయిదా మరలా కేంద్ర ప్రభుత్వం విడుదల చేయదు. ఈ పథకంలోనే ఈ విధానం ఉందని మీకు గుర్తుచేస్తున్నాను.

MR.SPEAKER: Please conclude.

శ్రీ వట్టి వసంతకుమార్ः చెబుతున్నాను సార్. ఈ పథకంలో చాలా చోట్ల వేజ్ జనరేట్ కావడంలేదని, అరవై, డెబ్భై రూపాయలు మాత్రమే వస్తుందని అంటున్నారు. ఇది కూడా సబబు కాదు. కారణమేమంటే ఈ మొత్తం సిస్టంను ఎవాల్వ్ చేసినపుడు పూర్తిగా కంప్యూటర్‌ద్వారా బ్యాచెస్ పంపడం జరుగుతుంది. ఆ బ్యాచెస్‌లో నిర్థిష్ట పరిమాణంలో నిర్థిష్ట సమయానికి వారు ఆ పని చేసుకుంటే కచ్చితంగా వందరూపాయల వేతనం వచ్చే లాగా దీనిలో ఎస్ఎస్ఆర్ ప్రకారం రూపొందించడం జరిగింది. ఎక్కడైనా అవకతవకలు జరిగితే మాత్రం .....

MR.SPEAKER: Please conclude.

శ్రీ పట్టి వసంతకుమార్‌: అధ్యక్షా, నేను చాలా విషయాలు వివరించాలి. రెండు చేతులెత్తి వేడుకుంటున్నాను. తమరు దయచేసి నన్ను తరమవద్దు. నన్ను తరమడానికి తమరికి హక్కు లేదు. కారణమేమంటే నన్ను డీటైల్డ్‌గా చెప్పమన్నారు.

MR.SPEAKER: As soon as possible, please conclude.

శ్రీ పట్టి వసంతకుమార్‌: అధ్యక్షా, తమరు ఎపుడు అవకాశమిస్తే అప్పుడు చెబుతానని ఉదయం రాగానే అన్నాను. దయచేసి నన్ను చెప్పనివ్వండి. ఎక్కడైనా యాభై, అరవై మంది గుంపుగా ఒకచోట పనిచేస్తున్న చోట వేజ్ జనరేట్ కావడం లేదని, అరవై, డెబ్భై రూపాయలు మాత్రమే వస్తుందని చెప్పారు. ఉన్నవారిని పది, ఇరవై మందిని ఒక బ్యాచ్‌గా పెట్టి ఉదయం వారు పనికి రాగానే వారికి, మీ పది మందికి కలిపి ఇంత పొడవు, వెడల్పు, లోతుతో పని ఉందని, ఆ పని చేస్తే మీకు వంద రూపాయల కూలీ జనరేట్ అవుతుందని వారికి చెప్పమని చాలా స్పష్టంగా చెప్పాం. ప్రతి చోట కూడా వంద, నూట ఇరవై రూపాయలపైన వస్తుంది. మరీ ముఖ్యంగా ఇపుడు వేసవి వచ్చింది. వేసవి అలవెన్స్ ఇప్పటికే అమలులోకి వచ్చింది. ఇపుడు ఈ మార్చి నెలాఖరుకు వారికి వచ్చిన కూలిపై ఇరవై అయిదు శాతం అదనంగా వారికి ఇస్తున్నాం. ఏప్రిల్, మే నెలల్లో 30 శాతం అదనంగా సమ్మర్ అలవెన్స్ ఇవ్వడం జరుగుతుంది. వారు వంద రూపాయలు పని చేసుకుంటే 130 రూపాయలు వస్తుంది. సైట్‌లో పనిచేస్తున్నవారికి మంచినీటి సదుపాయం, నీడ, మహిళలు ఎక్కువ మంది పని చేస్తుండే చోట చిన్న పిల్లలు ఉంటే వారిని చూసుకోవడానికి ఆయా, ప్రథమ చికిత్సకు అవసరమైన మందులు ప్రొవైడ్ చేస్తున్నాం. ఇటీవల మేం జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ పెట్టి వారికి నిర్దిష్టంగా ఆదేశాలు ఇవ్వడం జరిగింది. కొన్ని చోట్ల ఈ పథకం సక్రమంగా అమలుకావడంలేదని తెలుస్తున్నందున ఇప్పటికే వార్న్ చేయడం జరిగింది. నిన్న కొంత మంది సభ్యులు మాట్లాడుతూ అడిగారు. దాదాపు 15 లక్షల అసైన్డ్ భూములున్నాయని, వాటిని ఎన్ఆర్ఈజీఏ కింద, సీఎల్‌డిపి కింద ఆయా భూములను అభివృద్ధి చేయాలన్నారు. Already this is an ongoing programme. NREGSతో అనుసంధానం చేసి కమ్యూనిటీ అసైన్డ్ ల్యాండ్స్ గానీ, ఆర్ఓఎఫ్ఆర్ ల్యాండ్స్ అన్నింటినీ కూడా అనుసంధానం చేశాం. సీఎల్‌డీపీలో డెవలప్ చేయడం జరుగుతుంది. ఆర్ఐడిఎఫ్‌లో వాటర్ కన్జర్వేషన్‌కు పెట్టుబడులు పెట్టడం, బోర్లు వేసుకోవడానికి ఎనర్జీతో సహా ఎన్ఆర్ఈజీఎస్ నుంచి నిరుపేద వర్గాలకు చెందేలా చేస్తున్నాం. జయప్రకాశ్ నారాయణ్‌గారు ఒక మాట మాట్లాడారు. మిగిలినవి బాగా చెప్పారు. కొన్ని జిల్లాల్లో బస్తాలకు బస్తాలు జాబ్ కార్డులున్నాయన్నారు. సభా ముఖంగా నేను మిమ్మల్ని అందరినీ కోరుతున్నాను. అటువంటివి మీ దృష్టికి వస్తే, అటువంటి సంఘటనలు జరిగినట్లైతే వెంటనే మా దృష్టికి తీసుకరండి. ఒక బస్తానా, పది బస్తాలా అన్నది కాదు. అటువంటివి జరిగితే మా దృష్టికి తీసుకు రండి. మామూలుగా మేం అటువంటివాటిమీద చర్యలు తీసుకోవడానికి వెనకాడమని చెబుతున్నాను. The whole team is very conscious. మేం ఎంతో కమిట్‌మెంట్‌తో పని చేస్తున్నాం. Let us not demoralise the administration by making such sweeping remarks. అసెట్స్ అన్ని పబ్లిక్ డొమైన్‌లో పెట్టమన్నారు. ఏ గ్రామానికి ఆ గ్రామంలో గ్రామ పంచాయతీలలో క్రియేటెడ్ అసెట్స్ వివరాలు పెడుతున్నాం.

(అంతరాయం)

All assets are being created. దయచేసి ఇందులో చాలావరకు కనీస అవగాహన లేకుండా మాట్లాడుతున్నారు. దయాకరరావుగారు ఇందాక మాట్లాడారు. వారొక విలువైన సలహా ఇచ్చారు. మీరు ఇక్కడ

కూర్చొని చూడడం కాదు, ఫీల్డ్ విజిట్స్‌కు వెళ్లమని చెప్పారు. వారు చెప్పినట్లుగా నేను ఈ శాఖ బాధ్యతలు చేపట్టిన దగ్గరనుంచి ఏ జిల్లాకు వెళ్లినా ఫీల్డ్ విజిట్స్‌కు వెళుతున్నాను. ఈ మధ్య యాజిటేషన్స్ పీరియడ్‌లో మూడు, నాలుగు నెలలు నేను ఫీల్డ్ విజిట్స్‌కు వెళ్లలేదు. We have been continuously sending our teams and monitoring. నేను తప్పకుండా వారిచ్చిన సలహా ప్రకారం ఎక్కడికి వెళ్లినా ఫీల్డ్ విజిట్స్ చేయడం, సర్‌ప్రైజ్ చెక్స్ చేయడం చేస్తున్నాను. చెక్‌డ్యామ్‌ల గురించి కూడా ఎర్రబెల్లి దయాకరరావుగారు 23వ తేదీన నా దృష్టికి తీసుకరాగానే జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించడం జరిగింది. బాధ్యులపై చర్య తీసుకోవడమే కాదు, ఎంక్వైరీ రిపోర్టుకూడా తెప్పించుకుంటున్నాం. చాలా తప్పులు రిపోర్ట్ అయ్యాయి. వాటిమీద ఇమ్మిడియట్‌గా యాక్షన్ తీసుకుంటాం. ఎంపీడీఓ, ఏఈలను సస్పెండ్ చేయడమే కాకుండా జిల్లా కలెక్టర్లకు వీడియో కాన్ఫరెన్స్‌ద్వారా వెంటనే ఆదేశాలు ఇవ్వడం జరిగింది. మీ మీ జిల్లాల్లో ఎక్కడైతే డిపిఇపి ప్రాజెక్టులలో, ఏన్‌ఆర్‌ఈజీఎస్‌లో చెక్‌డ్యామ్, వాటర్‌షెడ్ పనులు ఎక్కడెక్కడ జరుగుతున్నాయో, వాటన్నింటిమీద కూడా దయచేసి విజిలెన్స్‌గా ఉండండని, రీచెక్ చేయండని చాలా చోట్ల ఫిర్యాదులు వస్తున్నాయని, అవసరంలేని చోట్ల చెక్‌డ్యాంలు కడుతున్నారని మా దృష్టికి వచ్చిందని జిల్లా కలెక్టర్లను హెచ్చరించడం జరిగింది. మా శాఖా సిబ్బందిని కుడా అలర్ట్ చేసి, ఈ బడ్జెట్ సెషన్ అయిన తర్వాత ప్రతి జిల్లాలో పెద్దఎత్తున కార్యక్రమాలు జరుగుతున్న చోట పెరిఫై చేయమని చెప్పాను. కూలివారికి డబ్బులు గిట్టడంలేదని అంటున్నారు. కూలివారికి డబ్బులు గిట్టకపోవడంలాంటి ఏమైనా ఉంటే శాసనసభ్యులుగా మీ స్థాయిలో మీరు సంబంధిత ప్రాజెక్ట్ డైరక్టర్‌తో, కలెక్టర్‌తో ఆయా అధికారులు, సిబ్బంది నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని తెలియజేయండి. వారు ఆ విషయాల పట్ల నిర్లక్ష్యం చేస్తారని నేను అనుకోను. అయినా కానీ అటువంటి ఇన్సిడెంట్స్ ఉంటే రాష్ట్ర స్థాయిలో మా కమీషనర్, సెక్రటరీలు ఉన్నారు, లేకపోతే నేనున్నాను. దయచేసి మా దృష్టికి తీసుకరండి. చాలా మంది మంచి సలహాలు ఇచ్చారు. I will get them verified. This is the assurance I am giving to the House. Convergence with agriculture farmer is very much in vogue. ఇప్పటికే ఈ తొమ్మిది, పది మాసాలలో రెండు, మూడు సార్లు కేంద్ర గ్రామీణాభివృద్ధిశాఖ మంత్రిగారిని కలవడం జరిగింది. మనమే కాదు, దాదాపు పది, పదకొండు రాష్ట్రాలకు సంబంధించి సెమినార్ జరిగినపుడు కేంద్ర మంత్రిగారి వద్ద ఈ డిమాండ్‌ను పెట్టడం జరిగింది. రైతులు ఇబ్బంది పడుతున్నారని, రైతులతో కూడా కన్వర్జెన్స్ పెట్టండని, ఎన్‌ఆర్‌ఈజిఎస్‌లో పేరింగ్ వేజ్ కాంపొనెంట్‌లో వారికి కూడా పేర్ పెడితే బాగుంటుందనే ప్రతిపాదన పెట్టడం జరిగింది. He said, he is for it. He will consider it. కానీ ఈ నిర్ణయం మంత్రి స్థాయిలో తీసుకొనేది కాదు. There is a National Council. అల్టిమేట్‌లీ ఈ పాలసీ డెసిషన్స్ అన్నీ కూడా నేషనల్ కమిషన్ స్థాయిలో తీసుకోవాలి.

మ.3.30

పయ్యావుల కేశవ్ గారు మళ్లీ అదే డిమాండు పెట్టారు which I have already clarified. ఈ మెటీరియల్ కాంపొనెంట్, వేజ్ కాంపొనెంట్ విషయంలో కొంత అవగాహన లోపం ఉందని అనిపిస్తున్నది. ఏదైతే రూ.4000 కోట్లు ఈ రాష్ట్రంలో వేజ్ కాంపొనెంట్ జనరేట్ అయిందో ఈ వేజ్ కాంపొనెంట్ వలే 45 శాతం మెటీరియల్ కాంపొనెంట్‌కు ఉపయోగించుకొనే ఒక అవకాశం మన రాష్ట్రానికి ఉంది. మనం ఈ ఫైనాన్షియల్ ఇయర్‌లో ఉపయోగించుకోగలిగితే అది ఉపయోగపడుతుంది. If we don't utilize it in time, it gets lapsed. అది ల్యాప్స్ అయిపోతుంది. It does not get carry forward ఈ మెటీరియల్ కాంపొనెంట్ ఏదైతే వచ్చిందో మళ్లీ దాంట్లో 60, 40 మెయిన్‌టైన్ కావడం లేదని ఒక సందేహాన్ని వారు ఎక్స్‌ప్రెస్ చేయడం జరిగింది. దీంట్లో క్లియర్‌కట్‌గా..... స్టేట్ స్కీములో... అంటే గవర్నమెంట్ ఆఫ్ ఇండియా యాక్టులో సెక్షన్ 12

ప్రకారం..... Usage of machinery తప్పనిసరి పరిస్థితుల్లో అయితే వాడుకోవచ్చని చెప్పడం జరిగింది. స్టేట్ స్కీములో మనం క్లియర్‌కట్‌గా కొంత మెషినరీ గురించి డిస్కైన్ చేయటం కూడా జరిగింది. మన మెటీరియల్ కాంపోనెంట్ చేస్తున్నప్పుడు. దీంట్లో చాలా మందికి ఒక అపోహ ఉంది. ఇందులో 60, 40 మెయిన్‌టెయిన్ కావడం లేదని. You know pretty well, ఇవాళ మనం రోడ్ కనెక్టివిటీ అన్నది NREGS యాక్టు వచ్చిన 5 వ సంవత్సరంలో మన రాష్ట్రంలో మనం చేపట్టాం. గడచిన నాలుగు సంవత్సరాల్లో ప్రతి రాష్ట్రం కూడా చాలా పెద్దయెత్తున road connectivity projects ఆల్‌రెడీ చేసుకున్నారు. వేలాది కోట్ల రూపాయల ప్రాజెక్టులు మిగతా అన్ని రాష్ట్రాల్లో చేశారు.

MR.SPEAKER: Please conclude.

శ్రీ వట్టి వసంత కుమార్ : మనం మొదటిసారిగా దీంట్లో కూడా ఎస్సీ, ఎస్టీ కనెక్టివిటీ అన్న దాన్ని మనం ప్రయారిటీ ఇస్తూ ఈ కనెక్టివిటీని రూపొందించుకునే కార్యక్రమాన్ని మనం చేశాం. The wage component was already generated. Whatever the fund is available, it has to be only utilized for material component. దయచేసి దీని మీద ఏ రకమైన అపోహ ఉండవలసిన అవసరం లేదు. షెడ్యూల్‌లో సెక్షన్ 4(3) లో 12 ప్రకారం "as far as possible, a task funded under the scheme shall be performed by using manual labour and not machine". మనం స్టేట్ స్కీములో ఆల్‌రెడీ ..... సార్ మనం Compendium of Important Government Orders and CIrculars Volume.III చంద్రశేఖర్‌రెడ్డి గారూ మీ దగ్గర ఈ బుక్ ఉంది. ఆంధ్రప్రదేశ్ స్కీములో వాల్యూమ్ 3 లో పేజీ నెం.10 లో ఇది జీఓఎంఎస్ నెం.38, dated 31.01.2007, దీనిలో క్లియర్‌కట్‌గా the following are classified under materials in this programme. Materials like cement, metal, sand, stone, sluice, shutters, bricks, steel, etc. hire charges of tractors, roller, tanker, vibrator, concrete mixer, bullock cart, oil engines, etc. and rental charges of godowns hired, ఇవన్నీ కూడా మనం కేటగారికల్‌గా చెప్పడం జరిగింది.

SRI PAYYAVULA KESHAV (without mike) : Not for JCBs.

శ్రీ వట్టి వసంత కుమార్ : జేసీబీ అంటే never we have taken up a connectivity programme. కనెక్టివిటీ ప్రోగ్రామ్ తీసుకున్నాం కాబట్టి where it is mandate like you know, అనంతపురం జిల్లా ఉంది, లేదా శ్రీకాకుళం, విజయనగరం జిల్లాలు ఉన్నాయి. చాలాచోట్ల పెద్ద పెద్ద బౌల్డర్లు, రాకీ ఏరియాలు ఉంటాయి. అవి ఉన్నచోట మీరు పూర్తిగా అవి తీసి అక్కడున్న ఆ 10 ఇంచెసో, ఎంతో తొలగించి వీటికి చేస్తేనే తప్ప longevity of that asset రాదు. మీరు పైపైన దాని మీద చేస్తే.....

శ్రీ పయ్యావుల కేశవ్ (మైకు లేకుండా) : బారోడ్ సాయిల్ మీరు పర్మిట్ చేస్తారా ?

శ్రీ వట్టి వసంత కుమార్ : లేదు, బారోడ్ సాయిల్‌కి వాడరు. అట్లా వాడటానికి లేదు. నేను చెబుతున్నాను. అటువంటిదేమన్నా ఉంటే బారోడ్ సాయిల్‌కి కాదు where it is necessitated, only where it has become essential అక్కడంతా చేస్తున్నాం. మరొక అభియోగం మీరు చేశారు. మెటల్ విషయంలో మెటల్ హ్యాండ్ బ్రోకెన్ అని రాశారు అన్నారు. దయచేసి గమనించండి. నేను స్పెసిఫిక్‌గా మొదట్లో 60ఎంఎం మెటల్ అన్నదే క్రషర్‌లో రాదు. 40 ఎంఎం వరకే క్రషర్‌లో వస్తుంది. 60 ఎంఎం మెటల్ అన్నది only

it has to be hand broken. ఇవన్నీ కూడా with such kind of transparency we have been doing. I understand మీకు నా మీద ఏమన్నా కోపం ఉంటే నా మీద అభియోగం మోపండి. ప్రభుత్వం మీద ఏమన్నా కోపం ఉంటే ప్రభుత్వం మీద అభియోగం మోపండి. మేము కాదనం కానీ దయచేసి మీరు ఈ ప్రోగ్రామ్ ఏదైతే ఉందో, దాన్ని దెబ్బతీసే విధంగా మాత్రం దయచేసి మీరు ఈ రకంగా కామెంట్లు చేయడం మంచిది కాదని తెలియచేస్తూ సెలవు తీసుకొంటున్నాను.

శ్రీ నారా చంద్రబాబు నాయుడు : అధ్యక్షా, చాలా స్పష్టంగా గవర్నమెంటు ఎంత ప్రిపేర్డ్‌గా ఉందో, వాస్తవాలకు ఎంత దూరంగా ఉందో స్పష్టంగా అర్థమవుతున్నది.

శ్రీ వట్టి వసంత కుమార్ (మైకు లేకుండా) : నేను వాస్తవాలు చెప్పాను.

శ్రీ నారా చంద్రబాబు నాయుడు : నేనందుకే మీరు చెప్పిన దాంట్లో వాస్తవాలు ఎంత కరెక్ట్‌గా ఉన్నాయంటే మీరొక మాట చెప్పారు (శ్రీ వట్టి వసంత కుమార్‌నుద్దేశించి). అధ్యక్షా, మినిస్టర్ గారు ఎంత ప్రిపేర్ అయ్యారంటే మాకందరికీ సబ్జెక్ట్ తెలియదని వర్క్ షాపులు పెడతామని వారు మాట్లాడుతున్నారు. ఫస్టు మీకే (మంత్రి గారిని ఉద్దేశించి) వర్క్ షాపు పెట్టాలి. మీరు మొత్తం మీ లెటర్లన్నీ, కరెస్పాండెన్స్ అంతా చదవాలి. నేనిప్పుడు మిమ్మల్ని అడుగుతున్నాను. మీరు అంబుడ్స్‌మెన్ గురించి చెప్పారు. "మాకు కొన్ని డౌట్లు వచ్చాయి, మనుషులు రారు కాబట్టి మేము పెట్టుకోలేక పోయాం, క్లారిఫికేషన్ అడిగామని" అన్నారు. మేము అపోజిషన్‌లో ఉండి ఇవన్నీ సంపాదిస్తే గవర్నమెంటులో ఉండే మీరు డిపార్టుమెంటు ఒకటి ఉండి మీరంతా ఎంత వరకు స్టడీ చేశారో ఇది ఒక ఎగ్జాంపుల్ మాత్రమే. 21.01.2010 తేదీన మీకు రిప్లై లెటరు వచ్చింది. అందులో మీరు స్పష్టంగా అడిగిన ప్రశ్న ఏమిటంటే "Request to increase the remuneration of Ombudsmen from Rs.500/- to Rs.1000/-. అది మీరు అడగలేదు చత్తీస్‌గఢ్, రాజస్థాన్ రాష్ట్రాలు అడిగాయి. వాళ్లు ఏమి చెప్పారంటే " Remuneration costs are consciously kept low so as to invite those with public spirit as opposed to monitory inclination" అంటే వాళ్లు ఒక స్పిరిట్‌తో దీన్ని పెట్టారు. అది మీకు చెప్పారు. జనవరిలో చెబితే మీరింత వరకూ చదువుకోలేదంటే.... ఈ సభలో ఇన్ని రోజుల నుంచి డిబేట్ జరుగుతుంటే మీరు చదువుకోలేదంటే, మాకు రాలేదని మీరింగా బుకాయిస్తున్నారంటే కాన్షియస్‌గా ఈ సభనన్నా మిస్‌లీడ్ చేయాలి, లేకపోతే మీకు తెలియకుండన్నా ఉండాలి, లేకపోతే మీ అధికారులు మీకు బ్రీఫ్ చేసే పరిస్థితుల్లో కూడా లేరు. కాబట్టి మినిస్టర్ గారూ ఈ యాక్టుని గానీ ఈ రూల్స్ గానీ మీరే చదువుకోవలసిన అవసరం ఉంది. అధ్యక్షా, ఈరోజు spirit is very clear. ఈ యాక్టుని గానీ ఈ ప్రోగ్రామ్‌ని గానీ ఎవ్వరూ అపోజ్ చేయడం లేదు.

మిస్టర్ స్పీకర్ : క్లారిఫికేషన్ల వరకే చెప్పండి. Previously also, it was a Statement and was limited to clarifications. I request you to confine to clarifications.

శ్రీ నారా చంద్రబాబునాయుడు : అంటే అధ్యక్షా, కనీసం ఆయన (మంత్రి గారు) మూడు గంటలు మాట్లాడితే మేము కూర్చున్నాం. మీరు ఒక్క నిమిషానికే ప్యారలల్‌గా రన్నింగ్ కామెంటరీకి వచ్చారు.

MR.SPEAKER: I am not doing running commentary. That is not correct on your part.

శ్రీ నారా చంద్రబాబునాయుడు ః నేను....

MR.SPEAKER: I am just giving a suggestion seeing the mood of the Members and try to finish as soon as possible.

శ్రీ నారా చంద్రబాబునాయుడు ః మంత్రి గారు చెప్పిన తరువాత మేము చాలా ఓపికగా విన్నాం, మీరు కూడా చాలా ఓపిగ్గా ఉన్నారు. ఇంక విధిలేని పరిస్థితుల్లో ఏమి చేయాలని ఆలోచించుకుంటూ మీరు కూర్చున్నారు. నిస్సహాయ స్థితిలో మీరున్నారు కాబట్టి .....

MR.SPEAKER: I am enjoying the discussion.

SRI NARA CHANDRABABU NAIDU: You are enjoying. We are very happy. మీ ఓపిక కూడా పరీక్షించారు. అయినా మీరు ఎంజాయ్ చేశారు. మాకేమీ బాధ లేదు. మేము చెప్పేది కూడా విని ఎంజాయ్ చేయండి. అధ్యక్షా, నేను నిర్దిష్టంగా ఇప్పుడే అంబుడ్స్‌మెన్ విషయం కూడా చెప్పాను.

మ.3.40

అధ్యక్షా, నేను నిర్దిష్టంగా ఇప్పుడే ఆంబుడ్స్‌మన్ విషయం చెప్పాను. ఇది సెంట్రల్ యాక్టు కాబట్టి దాన్ని బైపాస్ చేసే అధికారం స్టేట్‌కు లేదు, ఏ స్టేట్‌కూ లేదు. ఓవర్ రైడ్ చేసే అధికారాలు అంతకంటే కూడా లేవు. ఇది డిమాండ్ డ్రివెన్ ప్రోగ్రాం. చాలా స్పష్టంగా ఈ యాక్టు యొక్క స్పిరిట్ ఏమంటే ఉపాధి కల్పించాలి. అదేమాదిరిగా అసెట్స్ క్రియేట్ చేయగలిగితే అసెట్స్ కూడా క్రియేట్ చేయాలని చెప్పి చాలా స్పష్టంగా వుంది. ఇది డిమాండ్ బేస్డ్ ప్రాజెక్టు అయినప్పుడు రాష్ట్ర స్థాయి నుంచి డైరెక్షన్స్ ఇవ్వడానికి అవకాశం లేదు. ఇందులో యాక్టులో చాలా క్లియర్‌గా Responsibility of Gram panchayaths లో చాలా స్పష్టంగా చెప్పారు. 'Every Gram panchayat shall after considering the recommendations of the Gram Sabha and the Ward Sabha, prepare Development Plan, and maintain a shelf of all possible works to be taken up under the scheme, as and when demand for work arises." That is the spirit of the Act అధ్యక్షా. ఆ యాక్టు యొక్క స్పిరిట్‌ని మీరు ఎక్కడా ఫాలో అయినట్లు లేరు. దానికొక ఎగ్జాంపుల్ మీరు చూస్తే, ఇక్కడ నుంచి మీరు ఇష్ట ప్రకారం ఇవన్నీ కూడా శాంక్షన్ చేశారు. ఎంత దారుణమంటే .. మీరిప్పుడే ఒక మాట చెప్పారు. రూ. 1650/- కోట్లు మీరు శాంక్షన్ చేశారు. ఒకట్రెండు కాదు. దీంట్లో రూ. 700 కోట్లు జిల్లా పరిషత్తులకు, రూ. 550 కోట్లు మండల పరిషత్తులకు, రూ. 400 కోట్ల రూపాయలు మీరు రికమెండేషన్లు పెట్టి మొత్తం శాంక్షన్ చేశారు. మీ రికమెండేషన్లు చూస్తే... జీఓలిచ్చారు. ఎక్స్ ఎమ్మెల్యేల పేరుతో, ఎమ్మెల్యేల పేరుతో, కడాన మీ వర్కర్ పేరుతో మీరు వాళ్లడిగితే అవి రిఫర్ చేస్తూ మీరు జీఓలు ఇష్యూ చేశారు. డిమాండ్ డ్రివెన్ ప్రోగ్రాం మీక్కాదు. ఇది ఉఛ్ఛర్ఫుఛీ ఛీటజీర్ఫి ఇటొఱుర్ఫుర్ఫు జొట ర్ఛీజ్ఞి ర్ఫుఇజూొఱుర్ఫుట్టు కోసం ఇచ్చింది తప్ప, ఇంకొకటి కాదు.

ఎంత దారుణమంటే మంత్రి గారు మీరు చెప్పాలి. పోయిన సంవత్సరం మీ పంచాయితీ. నేను అంతా కూడా మాట్లాడను, మీ పంచాయతీకే వస్తున్నాను. ఈ ప్రోగ్రాం ఎంత దారుణంగా వుందంటే - పూళ్ల మీ పంచాయతీనే అనుకుంటాను. మీ గ్రామమే. పోయిన సంవత్సరం ఊరంతా కలిసి జాబ్ కార్డు వుండే వాళ్లు లేబర్ 1602 మంది. రూ. 11,46,554/- లాస్ట్ ఇయర్ మీరు ఖర్చుపెట్టింది. ఈ ఇయర్ మీరు శాంక్షన్ చేసింది ఒక కోటి 88 లక్షలు ఇక్కడ నుంచి శాంక్షన్ చేశారు. మరి ఇది డిమాండ్ డ్రివెనా అధ్యక్షా? మీరు

చెప్పండి పోని. ఏం చెబుతారు అధ్యక్షా? 200 రోజులు కాదు, ఇంకా కూడా వాడికి నాలుగేళ్లు చేసుకోవాలి. అంటే మెషీన్లు పెడతారన మాట. నేను అడుగుతున్నానిప్పుడు. ఒక్క మీ నియోజకవర్గంలోని నాలుగుమండలాలకు కలిసి భీమడోలు 4 కోట్ల 21 లక్షలు, నిడమర్రు 6 కోట్ల 2 లక్షలు, ఉంగుటూరు 7 కోట్ల .. ఐ ర్రు టౌటుడ. 6 కోట్ల 2 లక్షలు, ఉంగుటూరు మండలం 7 కోట్ల 7 లక్షలు, గణపవరం మండలం 8 కోట్ల 38 లక్షలు. మొత్తం కలిసి 25 కోట్ల 68 లక్షల రూపాయలు ఇక్కడి నుంచి శాంక్షన్ చేసిన మీరు దీన్ని ఏ విధంగా సమర్థిస్తారు అధ్యక్షా? అక్కడ పనుండాలి కదా!

నేను చాలా స్పష్టంగా అడుగుతున్నాను అధ్యక్షా. ఈ చట్టం యొక్క స్ఫూర్తిని పూర్తిగా మీరు నిలుపునా పాతేశారు. రెండవది, 75 పర్సంట్ పంచాయతీలకు, 15 పర్సంట్ మండలాలకు, 10 పర్సంట్ జిల్లా పరిషత్తులకు అన్నారు. జిల్లా పరిషత్తులకు 10, మండల పరిషత్తులకు 15. మీరు చెప్పింది చాలా స్పష్టంగా వుంది 75 పర్సంట్ గ్రామ పంచాయతీలకు. దాని ప్రకారం అధ్యక్షా, ఆ రేషియో కూడా మెయింటెయిన్ కాలేదు. చాలా స్పష్టంగా మీరిచ్చిన శాంక్షన్లు చూస్తే, ఇప్పుడంటున్నారు ప్రతి ఒక్క పంచాయితీలు వాళ్లే శాంక్షన్ చేసుకుంటారు మాకు సంబంధం లేదని. నేను అడుగుతున్నాను. ఈ రోజు ఇక్కణ్ణించి నేరుగా వెళాదాము ఒక పంచాయితీకి. ఆ పంచాయతీలో మీరు చేస్తున్నారా, వాళ్లు చేస్తున్నారా, అక్కడ గ్రామ సభ పెట్టారా, గ్రామ సభలో పాస్ చేశారా మొత్తం డిసైడ్ అయితే, ఈ ప్రోగ్రాం ఎంత బ్రహ్మాండంగా అమలవుతున్నదో మనకు అర్థమైపోతుంది. మేము చాలెంజ్ చేస్తున్నాం మంత్రి గారికి.

MR. SPEAKER : No challenges here.

శ్రీనారా చంద్రబాబు నాయుడు : పోనీ రిక్వెస్ట్ చేస్తున్నాం. O.K. We will request him. మీరూ రండి పోదాం. మీరు చెప్పినట్టు ఇవన్నీ గాని గ్రామాల్లో అమలుచేస్తుంటే మేము ఏం చెప్పినా వినడానికి సిద్ధంగా వున్నాము. మేమేదో రాజకీయం చేస్తున్నామని మాట్లాడుతున్నారు. ఇక్కడ రాజకీయాలు అవసరం లేదు, ఈ ప్రోగ్రాం సక్రమంగా అమలుచేయాల్సిన అవసరముంది. అధ్యక్షా, ఇక్కడ చూస్తే కరీంనగర్‌లో నూకపల్లి అనే ఒక విలేజ్. ఇది మల్యాల మండలంలో వుంది. ఇక్కడ చూస్తే మంత్రి గారిన్ని చెప్పారు. గ్రామసేవలు గాని సక్రమంగా జరిగిస్తే, గ్రామంలో ఆడిట్ కరెక్టుగా జరిగితే అన్యాయాలు జరిగే అవకాశం లేదు. మంత్రి గారూ.. నేను రెండు మూడు ఎగ్జాంపుల్స్ మాత్రం క్వోట్ చేస్తున్నాను. ఇక్కడ 521 వ సర్వే నెంబర్, కలకట్ల జలంధర్ అనే వ్యక్తి ఆరుసార్లు ఒకే భూమి, ఒకే పని మీద మొత్తం బిల్లు చేసుకుని రూ. 3,06,926 డ్రా చేశాడు. వర్క్ కోడ్ – 137, 136, 138, 40, 126, 12. ఇంకొక పక్క పని చేయకుండానే సర్వే నెంబరు – 494 లో, మొత్తం రూ. 3,34,105 డ్రా చేశాడు. వర్క్ కోడ్ 162, 69, 161, 139, 140, 56, 126, 110. ఇంకొక పక్క కనీసం వర్క్ యొక్క సైట్‌ని మెయింటెయిన్ చేయడం కోసం పనిచేయకుండా రూ.67, 340 డ్రా చేశారు. ఇది వర్క్ కోడ్ వచ్చి 5.

మిస్టర్ స్పీకర్ : ప్లీజ్ కంక్లూడ్.

శ్రీనారా చంద్రబాబు నాయుడు : అధ్యక్షా.. నేనేమీ ఇది చేయడం లేదు. కొన్ని ఎగ్జాంపుల్స్ మాత్రమే..ఈ రోజు న్యూ హార్టీకల్చర్ పనిచేయకుండా ఇవన్నీ చేశారు.

MR. SPEAKER: Yes, please send it.

శ్రీనారా చంద్రబాబు నాయుడు : ఈ ఊర్లో రూ. 98,62,840 శాంక్షన్ చేసి 42,50,240 డ్రా చేసి, ఇందులో రూ. 23 లక్షల అవినీతి జరిగింది. చాలా స్పష్టంగా ఇది క్లియర్‌గా వుంది. నేను అడుగుతున్నాను. చనిపోయిన వాళ్లని.. మీరు ఒక ఊళ్లో చూస్తే ఇది వర్లి మండలం, అక్బర్‌నగర్ గ్రామం. ఈ గ్రామంలో అనాస్ అనే వ్యక్తి రెండు సంవత్సరాల వయస్సు అయితే, 2 ఫ్లుటట ఫ్లుఊ అతని వయస్సు వచ్చి 44 సంవత్సరాలు వేశారు... 24 సంవత్సరాలు వేశారు.ఇంకొక పక్క చదువుకునే పిల్లవాళ్లు అతఫ్ అని, 16 సంవత్సరాల కుర్రవాడు చదువుకుంటుంటే, అతని వయస్సు 18 సంవత్సరాలు వేసి అతని పేరుతో బిల్లులు డ్రా చేశారు. రవికాంత్ అనే వ్యక్తి 20 సంవత్సరాల స్టూడెంట్ అయితే, అతని పేరుతో కూడా డ్రా చేశారు. ఎందుకంటే అధ్యక్షా, మేము డిఫెక్ట్స్ చెబుతున్నాము. ఈ రోజు ఇంకొక పక్కనచూస్తే, రవి తాలుద్దీన్ అనే ఆతను చనిపోయాడు. చనిపోతే, అతని పేరుతో డబ్బులు డ్రా చేశారు. ఈ విధంగా చూస్తే, కొంతమందైతే రిటైర్డ్ డాక్టర్ పేరుతో డబ్బులు డ్రా చేశారు. మొత్తం ఇవన్నీ చూసినట్లైతే, ఇంకొక ఎగ్జాంపుల్ మీరు చూస్తే, బొల్లాపల్లి మండలం ఒక కోటి 20 లక్షల రూపాయలు మిస్ అప్రాప్రియేషన్ జరిగింది. అన్ని మండలాల్లో వుంది. ఇది కంప్లైంట్ చేశారు, సస్పెండ్ చేశారు, మళ్లా రీఓక్ చేశారు. వాళ్లే పనిచేసే పరిస్థితి వచ్చింది. అనంతగిరి మండలంలో అయితే, చనిపోయిన వాళ్ల ఏజ్‌తో కూడా బిల్ డ్రా చేసి, వారం రోజులు, పది రోజులు ఈ విధంగా మొత్తం డబ్బులు డ్రా చేసే పరిస్థితి వచ్చింది.

అధ్యక్షా, ఇక్కడ నేను మిమ్మల్ని అడిగేది. ఈ చట్టం ప్రకారం ఏదైతే వుందో, అది జరగడం లేదు. మీరు సోషల్ ఆడిట్.. చాలా స్పష్టంగా సోషల్ ఆడిట్ చేయాల్సింది గ్రామ పంచాయతీ వాళ్లు చేయాలి. మీరు వాళ్లకు సహాయం చేయాలి, అసిస్ట్ చేయాలి. కానీ మీరు పార్ట్‌టైం వాళ్లని పెట్టారు. మంత్రి గారు చెప్పారు మా డిపార్టుమెంట్లో మనుషులు లేరు కాబట్టి, మేము పార్ట్‌టైం క్రింద రెండు సంవత్సరాలు కాంట్రాక్టు తీసుకున్నామన్నారు. కడాన వాళ్లకు ఏ మాత్రం బాధ్యత లేదు. కోట్లు తినేస్తున్నారు, వాళ్లను అడిగే పని లేదు. వాళ్లను సస్పెండ్ చేసినా, ఉద్యోగంలో నుంచి తీసివేసినా మళ్లా వస్తున్నారు. కాబట్టి, బాధ్యత లేని వ్యక్తులను మీరు పెట్టుకుని, మీకు ఏ మాత్రం కూడా గ్యారంటీ లేకుండా చాలా సమస్యలు వచ్చే పరిస్థితి వచ్చింది. అదేమాదిరిగా ఈ రోజు మంత్రిగారిని నేను అడిగేది – హైకోర్టులో ఇందిరమ్మ కమిటీలు ద్వారానే చేయకూడదు, ఇది కరెక్టు కాదు, టఞజీటబ్జీౌజ్ట జ్ఛి అచ్చి చాలా క్లియర్ గా వుంది, పంచాయతీలే చెయ్యాలని చెప్పినా ఇప్పటికి కూడా మీరు ఏమాత్రం పంచాయతీలకు ఇచ్చే పరిస్థితిలో లేరు.

MR. SPEAKER : Please conclude Chandrababu Naidu garu.

శ్రీ నారా చంద్రబాబు నాయుడు : అదే అధ్యక్షా... నేను..

శ్రీ మోత్కుపల్లి నర్సింహులు : సార్, 5 మినిట్స్ సార్. మాకు క్లారిఫికేషన్‌కు టైం ఇవ్వరా?

మిస్టర్ స్పీకర్ : ఇది క్లారిఫికేషన్ పైన క్లారిఫికేషన్. ఇప్పుడూ... ఇంతకుముందు జరిగింది క్లారిఫికేషను. ఇది క్లారిఫికేషన్‌పైన క్లారిఫికేషన్.

శ్రీ మోత్కుపల్లి నర్సింహులు: అలాగంటే ఇప్పటిదాకా మేమెందుకు కూర్చున్నాం సార్. లీడర్ ఆఫ్ ది ఆపోజిషన్ కనీసం 5 నిమిషాలు కూడా మాట్లాడరా?

మిస్టర్ స్పీకర్ ః ఇది క్లారిఫికేషన్ పైన క్లారిఫికేషన్. Please sit down. We are on the Statement. స్టేట్‌మెంట్‌పైన క్లారిఫికేషన్, క్లారిఫికేషన్ పైన క్లారిఫికేషన్. Please sit down. Yes, Chandrababu Naidu garu, please conclude..

(అంతరాయం)

శ్రీ నారా చంద్రబాబు నాయుడు ః అధ్యక్షా, నేను సబ్జెక్టుకు ఇర్రిలవెంట్ మాట్లాడటం లేదు. నేను ఆరోపణలు....

MR. SPEAKER: See, Chandrababu Naidu garu, you are talking on a Statement. స్టేట్‌మెంట్‌పైన క్లారిఫికేషన్స్ అయిపోయినాయి. మీ పార్టీ తరపున మాట్లాడారు. ఇప్పుడు మళ్లా Minister has clarified. Again you are asking for clarification. That you keep in mind. This is not the first time clarification. C¨ second time clarification. Yes...

మ.3.50

శ్రీ నారా చంద్రబాబు నాయుడుః కాదు అధ్యక్షా, మేం కూడా ఈ హౌస్‌లో చాలా సంవత్సరాల నుంచి ఉన్నాం. ప్రొసీజర్ ఇప్పుడు మీరు చెప్పినట్లయితే చాలా ఇబ్బంది కలుగుతుంది. మాలాంటి వాళ్లను మీరు..

మిస్టర్ స్పీకర్ ః ఇప్పుడూ.. ప్రొసీజర్‌ని ఫాలో జేస్తే, స్టేట్‌మెంట్ పైన అసలు క్లారిఫికేషనే లేదు.

శ్రీ నారా చంద్రబాబు నాయుడు ః మాట్లాడొద్దని మీరు చెప్పండి. కూర్చుంటాను లేకపోతే ప్రొటెస్ట్ చేసి వెళతాం. మీరు ఆ మాట చెప్పండి. This is not the way.

MR.SPEAKER: This is the only way.

SRI NARA CHANDRABABU NAIDU: If this is the way, I am not interested to participate. మీ ఇష్టం.

MR. SPEAKER : It is left to you, I can't help it.

శ్రీ నారా చంద్రబాబు నాయుడు ః మీరు ఇదేమాదిరిగా ట్రీట్ చేస్తే, ప్రొటెస్ట్ చేసి ఇదే మాదిరిగా కూర్చుంటామండి. మీరు కావాలంటే ఏమైనా చేయండి. ఎట్లండిది? ఇది పద్ధతి కాదండీ.

మిస్టర్ స్పీకర్ ః ఏది పద్ధతి కాదండీ? ఏది పద్ధతి కాదండీ?

శ్రీ నారా చంద్రబాబు నాయుడుః మీరు గంటల తరబడి మాట్లాడితే అవకాశం ఇస్తారు. ఏమండీ మీరు చెప్పేది? What is this? ఎట్లా సార్ మీరు అధ్యక్షులుగా ఉండి. ఆ స్థానంలో ఉండి మాట్లాడటం కరెక్ట్ కాదు.

MR.SPEAKER: Chandrababu Naidu garu, I don't want aspersions from you.

SRI NARA CHANDRA BABU NAIDU : Every minute ఏందండీ మీరు.

MR.SPEAKER: I have been very patient with you.

శ్రీ నారా చంద్రబాబు నాయుడు : మేము యాస్పర్షన్స్ ... ఏం చేస్తారండి.. ఏం చేస్తారండి..

MR.SPEAKER: This is not correct. Every time you are trying to **blackmail** the Chair.

శ్రీ నారా చంద్రబాబు నాయుడు : సార్, every time ఏంటండీ మీరు?

MR. SPEAKER : I will not take such things.

శ్రీ నారా చంద్రబాబు నాయుడు : ఏం చేస్తారండీ?

MR. SPEAKER : Please confine to your subject. I have been noticing your behavior since lot of days. This is not the way. స్టేట్‌మెంట్ పైన క్లారిఫికేషన్స్ అయిపోయినాయి. మళ్లా క్లారిఫికేషన్స్ అడుగుతున్నారు, దానికి రిప్లై ఇస్తారు. You cannot go on doing like this.

శ్రీ మోత్కుపల్లి నర్సింహులు : ఒక్క పది నిమిషాలు మీరు స్పేర్ చేయలేకపోతే ఎట్లా సార్?

(ప్రధాన ప్రతిపక్ష సభ్యులచే అంతరాయం)

MR.SPEAKER: Please sit down. Chandrababu Naidu garu, please finish it.

(ఈ సందర్భంలో గౌరవ మంత్రివర్యులు శ్రీ ఎన్.రఘువీరారెడ్డిగారు తమకు అవకాశం ఇవ్వాల్సిందిగా గౌరవ సభాపతిగారిని అభ్యర్థించసాగారు)

శ్రీ ఎన్.రఘువీరారెడ్డి : అధ్యక్షా, మా లాంటి వాళ్లకు అర్థంకానిదేమంటే, ఇంతకు ఏం జరుగుతుంది ఇప్పుడు? సభలో ప్రొసీజర్ ఏమిటి?

మిస్టర్ స్పీకర్ : ప్రొసీజర్‌ని మనము వైడెన్ చేసి, we have allowed discussion. All of you have agreed for that. We will leave it there.

శ్రీ ఎన్.రఘువీరారెడ్డి : మంత్రిగారు రెండు గంటలు మాట్లాడారు కాబట్టి, నేను క్లారిఫికేషన్‌కి కూడా గంట మాట్లాడతాను.. అంటే వాళ్లు చెప్పినట్లే సభ జరగాలంటే ఎట్లా సార్? సాధ్యమేనా ఇది. ఇక్కడ 1978 నుంచి ఎమ్మెల్యేగా ఉన్నారు వారు. 1978 నుంచి మంత్రిగా, ముఖ్యమంత్రిగా, ప్రతిపక్ష నాయకుడిగా ఉన్నారు మీరు. సార్.. మీమ్మల్ని చూసి మేం నేర్చుకోవాలి. This is not the way.

MR.SPEAKER: Please sit down.

శ్రీ ఎన్.రఘువీరారెడ్డి : అధ్యక్షా, క్లారిఫికేషన్‌కు రెండు మూడు నిమిషాలు సమయం ఇవ్వండి క్లోజ్ చేయండి. క్లారిఫికేషన్‌కు 25 నిమిషాలా?

MR.SPEAKER: Yes, Chandrababu Naidu garu, please conclude.

(ఈ సందర్భంలో ప్రతిపక్షం మరియు అధికార పక్ష గౌరవ సభ్యుల మధ్య వాగ్వివాదం చోటుచేసుకుంది)

శ్రీ నారా చంద్రబాబు నాయుడు : అధ్యక్షా, ఇప్పుడు దీంట్లో ఏవైతే ఉన్నాయో, ఒక మంచి ఉద్దేశంతో తీసుకొచ్చిన ఈ యాక్ట్‌లో, అమలులో మాత్రం చాలా సమస్యలు, చాలా మిస్ అప్రాప్రియేషన్ ఉంది. మేం ఉదాహరణలతోసహా చాలా చెప్పాం. ప్రభుత్వానికి అధికారం లేకపోయినా జీవోల పైన జీవోలు ఇష్యూ చేసి వీళ్లు అలాట్‌చేసే పరిస్థితి వస్తున్నది. అది కూడా చట్ట విరుద్ధం. ఎందుకంటే, ఇది డిమాండ్ డ్రివెన్ ప్రోగ్రాం. అక్కడ ఏజ్ ఎంప్లాయ్‌మెంటును బట్టి ఎంతమందికి ఉపాధి కావాలో అంత మందికి ఉపాధిని కల్పించి అక్కడ ఎంప్లాయ్‌మెంటును చేస్తారు తప్ప ఇంకొకటి కాదు.

రెండవదేమిటంటే ఈ యాక్ట్‌లో కూడా సోషల్ ఆడిట్‌ను తీసుకొచ్చారు, అంబూడ్స్‌మెన్‌ను తీసుకొచ్చారు. అది కూడా పదే పదే చెప్పినా ఇంతవరకు చేయలేదు. ప్రతి ఒక్క పనికి సోషల్ ఆడిట్ ప్రతి ఆరు నెలలకొకసారి చేయాలి. గవర్నమెంట్ ఆఫ్ ఇండియా వారి వెబ్‌సైట్‌లో ఇంత వరకు సోషల్ ఆడిట్ చేయలేదని చాలా స్పష్టంగా చెబుతున్నారు. మేం అడిగేదేమిటంటే, ఇప్పటి వరకు ఎన్ని ఆడిట్లు చేయాలి? ఈ ప్రోగ్రాం వచ్చిన తర్వాత ఎన్ని ఆడిట్లు మీరు చేశారు? చేయకపోతే ఎప్పటిలోగా చేస్తారు? ఒకవేళ చేస్తే ఆ రిపోర్టులను, ఆడిట్లను మీరు చేస్తున్నారా? గ్రామ సభలో పెట్టి సర్పంచుల ఆధ్వర్యంలో చేస్తున్నారా? అదే మాదిరిగా మీరు ఇచ్చిన జీవోలన్నీ చట్ట విరుద్ధం. ఆ జీవోలన్నీ మీరు క్యాన్సిల్ చేసుకోవడానికి సిద్ధంగా ఉన్నారా? చేసి, డిమాండ్ డ్రివెన్ ప్రోగ్రాం కాబట్టి అక్కడే అమలు చేసే విధంగా మీరు చేయాలి.

మీకుండే ఒకే ఒక్క అవకాశం ఏమిటంటే స్టేట్ కౌన్సిల్ ఒకటి పెట్టుకోమన్నారు. ఆ కౌన్సిల్లో కూడా పదిహేను మందిని ఎమినెంట్ పర్సన్స్‌ను పెట్టుకోమన్నారు. వన్ థర్డ్ ఉమెన్‌ను పెట్టుకోమన్నారు. మిగిలిన వన్ థర్డ్ ఎవరైతే లేబర్ ఆర్గనైజేషన్స్ ఉన్నాయో, వాళ్లను పెట్టుకోమన్నారు. వాళ్లను పెట్టుకొని మీరు రెవ్యూ చేసే అవకాశం ఉంది తప్ప, ఏదైనా వర్స్స్ పైన మీరు సలహాలు ఇచ్చే అవకాశం ఉంది. దానికి కూడా ప్రావిజన్ పెట్టారు. అందుకని నేను స్పష్టమైన డిమాండ్స్‌ను తమరి ద్వారా మినిస్టర్ గారిని అడుగుతున్నాను. NREGS లో ఏవైతే పనులున్నాయో గ్రామాలకు 75,10,15,10 రేషియోలలో గ్రామ, మండలం, జిల్లా స్థాయిలో పనులు కావడం లేదు. ఇది మీరు సరిచేస్తారా లేదా? సోషల్ ఆడిట్ పారదర్శకంగా గ్రామ సభలు ఆధ్వర్యంలో జరగాలి. ప్రతి ఆరు నెలలకొకసారి నిర్వహించాలి. అంతే కాకుండా సంబంధిత రిపోర్టును బహిర్గతం చేయాలి. అందరికీ అందుబాటులో పెట్టాలి. అందుబాటులో పెట్టే విధంగా మీరు చేస్తారా? అంబుడ్స్‌మెన్‌ను, వెంటనే మీరు నియమించాల్సిన అవసరముంది. మండల, జిల్లా, రాష్ట్ర స్థాయిలో కూడా ఫిర్యాదులను పరిశీలించి, మంత్రిగారు చెప్పినట్లు ఫిర్యాదులను నాకు పంపించమంటే, మొత్తం వారికి పంపించి, అ ఫిర్యాదులన్నీ పరిష్కారం అయ్యే అవకాశం లేదు. ఆ ఫిర్యాదులన్ని పరిష్కారం చేయడం కోసం ఎక్కడికక్కడ అంబుడ్స్‌మెన్‌ను ఎస్టాబ్లిష్ చేస్తారా లేదా? అదేమాదిరిగా పనుల పర్యవేక్షణ, నిర్వహణ బాధ్యత కల్గిన అధికారులతో చేయాలి. కాంట్రాక్టు

ఉద్యోగులతో కాదు. వాళ్లు కోట్ల రూపాయల మిస్‌యూజ్ చేసిన తరువాత ఉద్యోగం తీసివేస్తే, వాళ్లు వెళ్లిపోయే పరిస్థితి వస్తోంది.

MR.SPEAKER: Please conclude.

శ్రీ నారా చంద్రబాబు నాయుడు : ఔట్ సోర్సింగ్ పద్ధతిలో కాకుండా, అవకతవకలు, అవినీతి లేకుండా డిపార్టుమెంట్ నుండి కొందరిని డిప్యూట్ చేసి వారి ద్వారా చేస్తారా? ఒక బాధ్యతగా ఈ కార్యక్రమాన్ని చేయాల్సిన అవసరముంది. రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన ఈ జీవోలన్ని చెల్లవు. మీరు జీవోలన్నింటిని క్యాన్సిల్ చేసి, గ్రామ స్థాయిలో, మండల స్థాయిలో, జిల్లా స్థాయిలో చేసే విధంగా మీరు చేస్తారా లేదా?

మిస్టర్ స్పీకర్ : చంద్రబాబు నాయుడు గారు that is enough.

శ్రీ నారా చంద్రబాబు నాయుడు : అధ్యక్షా, అదేవిధంగా ఈ కార్యక్రమంలో ఇప్పటి వరకు చాలా అవినీతి జరిగింది. అవకతవకలు జరిగాయి. అందుకే మిమ్మల్ని మేము కోరేది ఏమిటంటే, వీటన్నింటిపైన చర్యలు తీసుకోవాలి. వీటన్నింటిపైన చర్య తీసుకోవాలంటే ఒక హౌస్ కమిటీని వేయండి. The House Committee will investigate all these details. అన్ని చేసి, ఎవరు తప్పుచేస్తే వారిని శిక్షిస్తూ భవిష్యత్తులో ఈ కార్యక్రమాన్ని సక్రమంగా నిర్వహించడం కోసం మేము కూడా సహకరిస్తాం. దయచేసి ఈ చర్య తీసుకోవల్సిందిగా, వెంటనే హౌస్ కమిటీ వేయవలసిందిగా మేము ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాం.

శ్రీ వట్టి వసంత్ కుమార్ : అధ్యక్షా, పొలిటికల్ మైలేజ్ కోసం చాలా రకాల అభియోగాలు చేస్తున్నారని నేను నిర్ధిష్టంగా చెప్పడం జరిగింది. క్లియర్ కట్‌గా సోషల్ ఆడిట్‌ను నెట్‌లో పెట్టామని చెప్పడం జరిగింది. లేదని బుకాయించారు. ఇదిగో I am sending it to you. Social Audit is on the website. All the details are placed on the website.

(At that juncture, Sri Vatti Vasanth Kumar exhibited his mobile phone)

లేనివి ఏమైనా ఉంటే దయచేసి చెప్పమనండి. Time and again. ఈ రకంగా మాట్లాడటం కరెక్ట్ కాదు. తరువాత ఎమ్మెల్యేల పేర్ల మీద ఏదో జీవోలిస్తున్నారు రద్దు చేయండి అన్నారు. ఏ ఎమ్మెల్యేల పేర్ల మీద జీవోలివ్వలేదు. దయచేసి గౌరవ సభ్యులు వెరిఫై చేసుకొని మాట్లాడమని కోరుతున్నాను. మరొకటి ఏమిటంటే బ్లాటెంట్ ★★ * సోషల్ ఆడిట్లంట, గ్రామ పంచాయితీలంట.

మిస్టర్ స్పీకర్ :★★ అనేది పార్లమెంటరీ కాదండి, సత్యదూరమైన మాట అనండి.

శ్రీ వట్టి వసంత్ కుమార్ : సత్యదూరమైన మాట.

MR.SPEAKER : That word will not go into the record.

* Expunged as ordered by the Chair

SRI VATTI VASANTH KUMAR : I withdraw the word ★★ I am telling సత్యదూరమైన మాట. సామాజిక ప్రక్రియ, తనిఖీ ప్రక్రియ అంటే సోషల్ ఆడిట్ గ్రామపంచాయితీలు చేస్తారని చెబుతున్నారు. దాని మీద ఆయనకు అంత అవగాహన ఉంది. దయచేసి దీని ప్రొసీజర్ కూడా చదువుతాను. ఇది ఏస్ఆర్పీలు, డీఆర్పీలు అంట్ స్టేట్ రిసోర్స్ పర్సన్స్, డిస్ట్రిక్ రిసోర్స్ పర్సన్స్ జిల్లాల వారీగా వెళ్ల, ఈ పథకంలో కూలీలుగా ఉన్న లబ్దిదారుల కుటుంబాల నుంచి చదువుకున్న యువతీయువకులను విలేజ్ సోషల్ ఆడిటర్లుగా ఎంపిక చేస్తారు. విలేజ్ సోషల్ ఆడిటర్లు ప్రత్యేకంగా సొంత గ్రామాలకు కాకుండా మిగతా గ్రామాలలో సామాజిక తనిఖీ ప్రక్రియకు వెళ్లవలసి వస్తుంది. గ్రామాలలో సామాజిక తనిఖీ బృందం గ్రామమంతా తిరిగి వార్డుల వారీగా సమావేశాలు నిర్వహించి వాస్తవాలు కనుక్కుంటారు. మరి ఈ రకంగా మాట్లాడుతున్నారు. పైగా నేనేదో నా నియోజకవర్గంలో ఏదో ఇచ్చేశాను అని.. ఆయనకి తెలియనిఇది కాదు. District as a unit, ఎంత వేజ్ కాంపొనెంట్ జనరేట్ అవుతుందో, దానిలో ఉన్న 40 పర్సెంట్ని ఆ జిల్లాలో పెట్టుకోవడానికి.. ఎదో ఈ గ్రామంలో ఇంత జరిగింది, ఇంత మంది పని చేశారు కాబట్టి, ఇంతే పనులిస్తున్నారు అనే విధంగా మాట్లాడుతున్నారు. మరి మేము గతంలోకి వెళ్లవలసి వస్తే, కుప్పం నియోజకవర్గంలో 60 వేల టన్నుల బియ్యం ఆరోజు పనికి ఆహార పథకంలో ఆయన...

(ఈ సందర్భంలో గౌరవ మంత్రివర్యులు శ్రీ వట్టి వసంత్ కుమార్ గారు తమ వద్ద ఉన్న న్యూస్ పేపర్ ప్రతిని గౌరవ సభాపతిగారికి చూపించారు)

MR.SPEAKER : That will not go into the record.

శ్రీ వట్టి వసంత్ కుమార్ ః అధ్యక్షా, నేను మరొకసారి చెబుతున్నాను. దీనిలో ఏ రకమైన అవకతవకలు లేవు. ఏ రకమైన హౌస్ కమిటీలు కూడా అవసరం లేదు. నిర్ధిష్టంగా వారి దగ్గర ఏమైనా సమాచారం ఉంటే మాకు పంపించమని కోరుతూ, సెలవుతీసుకుంటున్నాను.

MR.SPEAKER : The House is adjourned to meet again at 9.00 AM on Monday the 29th day of March, 2010.

(The House then adjourned at 3.58 P.M. to meet again at 9.00 AM on Monday, the 29th day of March, 2010)